ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, మార్చి 20, 2017,

ఇరవై ఎనిమిదవ సమావేశం, సంపుటం-1, నంబరు-5,

దుర్ముఖినామ సం.ఫాల్గుణ బ.8

**MONDAY, THE 20TH DAY OF MARCH, 2017,**

**TWENTY EIGHTH SESSION, VOLUME - 1, NO.5**

**29TH, PHALGUN 1938 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

వెలగపూడి,

అమరావతి – 522503.

**LEGISLATURE SECRETARIAT,**

**VELAGAPUDI,**

**AMARAVATHI - 522503.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవిందరెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## సోమవారం, మార్చి 20, 2017.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

**(1)** ప్రశ్నోత్తరాలు

**(2)** సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు:

1. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, 2014-2015, 2015-2016 సంవత్సరాలకు, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, వార్షిక నివేదిక ప్రతులను, 2013, కంపెనీల చట్టంలోని 394 సెక్షను క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతుల సమర్పణ.
2. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, 2015-2016 సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్, వార్షిక నివేదిక ప్రతిని, 2013, కంపెనీల చట్టంలోని 394 సెక్షను క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.
3. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, 2014-2015 (01.04.2014 - 02.11.2014) (పూర్వపు ఎపిఇఆర్‌సి కి చెందిన), 2014-15 (03.11.2014-31.03.2015), 2015-16 సంవత్సరాలకు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్, 16వ,1వ,2వ, వార్షిక నివేదిక ప్రతులను, 2003, విద్యుత్ చట్టంలోని 104, 105 సెక్షన్ల క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతుల సమర్పణ.
4. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, వ్యవసాయ, సహకార (వ్యవసాయ. III) శాఖ, 2016, మే 24వ తేదీ నాటి జీ.ఓ.ఎం.ఎస్.నం.42లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రతిని, 1963, ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టంలోని సెక్షను 39 (6) క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.
5. కార్మిక ఉపాధికల్పన శాఖ మంత్రి శ్రీ కె. అచ్చెన్నాయుడు, 2015-16 సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి వార్షిక నివేదిక ప్రతిని, రాబడులు, వ్యయాల ఆడిట్ నివేదికను ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టం, 1987 మరియు నియమావళి 1988 లోని సెక్షన్ 31 క్రింద 24వ నిబంధనతోపాటు ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

6. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పి. నారాయణ, 2015-2016 (29.10.2015 -31.03.2016) సంవత్సరానికి, అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్, 1వ వార్షిక నివేదికను 2013, కంపెనీల చట్టం (2013 సంవత్సరపు కేంద్ర చట్టం నం.18) లోని 395 సెక్షన్ క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతి సమర్పణ.

**(3)** ప్రభుత్వ ప్రతిపాదనలు

**(4)** సభా కార్యక్రమం – ప్రకటన

**(5)** 2017-18 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) పై సాధారణ చర్చ

**(6)** గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**MONDAY, THE 20TH MARCH, 2017**

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Question Hour.

**1.ప్రశ్నోత్తరాలు:**

## చంద్రన్న బీమా పథకం

ప్రశ్న నెం.9461(51)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇటీవల చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశ పెట్టడమయిందా?

ఆ) అయితే, ఈ పథకం క్రింద వర్తింప చేసిన కార్మికుల సంఖ్య ఎంత?

ఇ) ఇప్పటి వరకు చేసిన క్లెయింల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు (శ్రీ కె. అచ్చెన్నాయుడు):

అ) అవునండీ.

ఆ) ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సాధికార సర్వే ద్వారా లెక్కించిన 2.10 కోట్ల మంది అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపచేయడమయింది.

ఇ) ఇప్పటి వరకు 29,719 క్లెయిమ్‌లు అందాయి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు ( స్థానిక సంస్థలు – గుంటూరు): అధ్యక్షా, ప్రభుత్వం మంచి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. రెండవది 2.10 కోట్ల మంది అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపచేశామన్నారు. మరి దాదాపు 5.50 కోట్ల మంది జనాభా ఉన్నారు. ఇప్పటి వరకు 29,719 క్లెయిమ్‌లు అందాయన్నారు. ఇందులో సాధారణ మరణం పొందిన వారు ఎంతమంది? రూ.5 లక్షల సొమ్ము వచ్చిన వాళ్లు ఎంతమంది? ఇందులో ఇంకా ఏమైనా క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయా? అవి ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారో మంత్రి గారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా, అక్టోబరు 2వ తేదీ నుండి ఈ పథకం మన రాష్ట్రంలో అమలు జరుగుతున్నది. చాలామంది రూ.15/- ప్రీమియం క్రింద ప్రభుత్వానికి కట్టాలని అనుకుంటున్నారు. ప్రభుత్వానికి రూ.15 కట్టాల్సిన అవసరం లేదు. ఈ యాక్టివిటీస్ అన్ని జరగాలంటే మనం సెర్ప్ ఆర్గనైజేషన్‌కు ఇచ్చాం కాబట్టి సర్టిఫికేట్స్ అన్ని సేకరించి క్లెయిమ్స్ అందించడానికి రూ.15/- ఖర్చవుతుంది కాబట్టి అది రిజిస్ట్రేషన్ ఫీజు క్రింద వసూలు చేస్తున్నాము. చాలా మందికి తెలియక రిజిస్ట్రేషన్స్ కావడం లేదని, ప్రభుత్వం ముందడుగు వేసి 2కోట్ల 15లక్షల మందికి ఒకేసారి ప్రీమియం కూడా చెల్లించాము. దానివల్ల ఎక్కడా సమస్యలు రావడం లేదు. ఈ రోజు వరకు చూస్తే ఎల్.ఐ.సి ద్వారా మనం సహజ

మరణానికి రూ.30,000/- ఇస్తున్నాము. సహజ మరణం పొందిన క్లెయిమ్‌లు ఇప్పటివరకూ 29,500 కేసులు నమోదయితే అందులో 25,460 కేసులు పూర్తి చేసి సొమ్మును అందచేశాము. అందుకొరకు సుమారుగా రూ.76,38,00,000/- చెల్లించడం జరిగింది. అదేవిధంగా 4,071 మంది ప్రమాదంలో మరణించారని కేసులు నమోదవగా, అందులో 902 కేసులను ఇప్పటికే పూర్తి చేశాము. రూ.45,10,00,000/-పేమెంట్ కూడా ఇచ్చాము. ఇవి ఎక్కువగా పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలేమంటే యాక్సిడెంటల్ డెత్ జరిగితే చాలా సర్టిఫికేట్స్ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఎఫ్.ఐ.ఆర్, లీగల్ హెయిర్, డెత్ సర్టిఫికేట్ ఇవన్నీ సేకరించేసరికి కొంత సమయం పడుతుంది. ఈ మధ్య కాలంలోనే రివ్యూస్ ఎక్కువగా చేసి ఆ ప్రాసెస్‌ని స్పీడప్ చేస్తున్నాము. వాటికి సంబంధించిన సర్టిఫికేట్స్ కూడా ఆలస్యం కాకుండా ముఖ్యమంత్రి గారు పోలీసులకు, పంచాయితీరాజ్‌కు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు స్పష్టమైన ఆదేశాలిచ్చి అన్నీ ఆన్‌లైన్‌లో పెట్టమని చెప్పారు. ఆన్‌లైన్‌లో పెట్టడం ద్వారా ఈ ప్రాసెస్ అంతా ఈజీగా జరుగుతుంది కాబట్టి వీలైనంత త్వరగా పెండింగ్ ఫైల్స్ కూడా పూర్తి చేసి ప్రతీ ఒక్కరికీ ఈ సహాయం అందించడానికి చర్యలు తీసుకుంటాము.

MR. CHAIRMAN: Next question [Q.No.9419(52)] postponed as the Member is not available. Reddappa Reddy garu, we will take up your question later as the Minister is answering on the Floor of other House. Murthy garu, your question also we will take-up later. Next Question [Q.No.9545(55) is postponed as the Member is not available. Next question [Q.No.9572(56)], Chandrasekhar Rao garu please put your question.

## ఆయాలు, స్వీపర్ల జీతాలు పెంపుదల

ప్రశ్న నెం. 9572(56)

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మునిసిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలు, స్వీపర్ల వేతనాలను పెంచడానికి జి.ఓ.నెం.193 ద్వారా ఆదేశాలు జారీ చేయడమైనదా?

ఆ) అయితే, జిల్లా వారీ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన శాఖ మంత్రివర్యులు (శ్రీ పి.నారాయణ):

అ) అవునండీ.

ఆ)

| వరుస సంఖ్య | జిల్లా పేరు | మునిసిపల్ పాఠాశాలలో పనిచేస్తున్న ఆయాల సంఖ్య | మునిసిపల్ పాఠాశాలలో పనిచేస్తున్న స్వీపర్ల సంఖ్య |
|---|---|---|---|
| 01. | శ్రీకాకుళం | 0 | 33 |
| 02. | విజయనగరం | 0 | 26 |
| 03. | విశాఖపట్టణం | 0 | 3 |
| 04. | తూర్పు గోదావరి | 19 | 210 |
| 05. | పశ్చిమ గోదావరి | 0 | 220 |
| 06. | కృష్ణ | 102 | 92 |

| | | | |
|---|---|---|---|
| 07. | గుంటూరు | 0 | 208 |
| 08. | ప్రకాశం | 0 | 43 |
| 09. | నెల్లూరు | 0 | 65 |
| 10. | అనంతపురము | 0 | 248 |
| 11. | చిత్తూరు | 0 | 148 |
| 12. | కడప | 0 | 69 |
| 13. | కర్నూలు | 0 | 42 |
| | వెరసి మొత్తం | 121 | 1407 |

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతమున్న 110 యుఎల్‌బిలకు గాను 59 యుఎల్‌బిలలో మాత్రమే మునిసిపల్ పాఠశాలలు ఉన్నాయి. 59 యుఎల్‌బిలకు గాను 40 యుఎల్‌బిలు పెంచిన వేతనాలను చెల్లిస్తున్నాయి. 11 యుఎల్‌బిలలో ఇది పురోగతిలో ఉంది. మిగిలిన 8 యుఎల్‌బిలోని మునిసిపల్ పాఠశాలలో ఆయాలు, స్వీపర్లు ఎవ్వరూ పనిచేయడం లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, మున్సిపల్ స్కూల్స్‌లో ఆయాలు, స్వీపర్లు contingent employees గా నా చిన్నప్పటినుండి ఉన్నారు. నేను చదువుకున్న స్కూల్‌లో కూడా ఆయాలు, స్వీపర్లు ఉన్నారు. అయితే వారికి వంశపారంపర్యంగా మొదట్లో ఆయాలు గాని, స్వీపర్లు గాని వాళ్ల పిల్లలు లేదా వాళ్ల తల్లులు పనిచేసేవారు. ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు అవకాశం ఇచ్చేవారు. ఉదయాన్నే తాళాలు తీయడం, చిమ్మడం, నీళ్లు పెట్టడం, పిల్లలు ప్రార్థన చేసేందుకు లైన్లు గీయడం, హెడ్ మాస్టర్ దగ్గరి నుండి తాళాలు తీసుకుని వెళ్లి ఇవ్వడం, ఈ బాధ్యతలలో ఉన్నవాళ్లు ఇప్పటికీ కొనసాగుతున్నారు. గతంలో వీరియొక్క వేతనాల గురించి, సర్వీస్ కండీషన్స్ గురించి, డిపార్టుమెంటుకు రావడానికి ఎలిజిబుల్ క్వాలిఫికేషన్స్ ఉన్నవారిని నియమించుకోవడానికి కొంత అవకాశం ఉంది. తరువాత దానిని తీసేసారు. ఈ నేపథ్యంలో మొదట్లో స్కూల్ ఓపెన్ చేయడం, సాయంత్రం తాళాలు వేయడం మాత్రమే చేసేవారు. తరువాత కాలంలో అనేకరకాలైన పనులు అప్పజెప్పిన తరువాత టీచర్స్ లాగానే వీరు కూడా ఎక్కువ కాలం పనిచేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. మున్సిపల్ స్కూల్స్ అర్బన్ ఏరియాస్‌లో ఉంటాయి కాబట్టి ప్రక్కనే ఉండే గ్రామాలకు సంబంధించిన వారు వచ్చి ఆ స్కూల్స్‌లో పనిచేసి వెళ్లిపోవడం జరుగుతున్నది. ఇటీవలి కాలంలో వారందరూ కూడా అర్బనైజ్ అయిపోయి, మున్సిపల్ ఏరియాలలోనే ఉంటున్న క్రమంలో జనరేషన్స్ దాటిపోతున్నాయి కాని, ఈ వ్యవస్థలో మార్పు రావడం లేదు. వారి ఉద్యోగాలకు, వారియొక్క సర్వీస్ కండీషన్స్‌కు, భవిష్యత్తుకు మరియు కనీస వేతనాలకు తీవ్రమైన నిర్లక్ష్యం జరుగుతున్న నేపథ్యంలో వీరికి ఒక శాశ్వతమైనటువంటి పరిష్కారాన్ని చూపించమని నేను గౌరవ మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను. ఈలోగా వారికి చెల్లించే వేతనాలలో కొంత మెరుగుదల చూపించేదానికి అదే స్కూల్‌లో పనిచేసే టీచర్స్‌కు, మిగిలిన వాళ్లకు 43శాతం పెంచాము. అదే స్కూల్‌లో వారి క్రింద పనిచేస్తున్న వాళ్లకు ఏ మాత్రం కన్సిడరేషన్ లేకుండా అసలు వాళ్లు ఉద్యోగస్తులే కాదు అన్నట్లుగా చూడటం ప్రభుత్వానికి సరైనది కాదు. ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారు పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

ఉ.10.10

డా. పి. నారాయణ: అధ్యక్షా, తేది. 30-12-2010, జీ.ఓ.నెం.370 ప్రకారం గతంలో క్యాజువల్ లేబర్‌కి రూ.100/-లు ఇచ్చేవాళ్లు, అదేవిధంగా ఫుల్‌టైమ్ వాళ్లకి రూ.2,600/-లు, పార్ట్‌టైమ్ వారికి రూ.1623/-లు ఇచ్చేవాళ్లు. అయితే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, తేది.7-10-2016 అంటే గత

సంవత్సరం అక్టోబరు నెల, ఏడవ తేదీన ఆర్థిక శాఖ ఇచ్చిన జీ.ఓ.నెం.193, ప్రకారం క్యాజువల్ లేబర్‌కి రూ.100/-లకు బదులు రూ.300/-, పార్ట్‌టైమ్‌వర్కర్లకు రూ.1,623/-లకు బదులు రూ.4000/-లు, ఫుల్‌టైమ్ వాళ్లకి రూ.2,600/-లకు బదులు రూ.8000/-లు ఇవ్వడం జరుగుతోంది. గత సంవత్సరం అక్టోబరు 7వ తేదీనుండి వీరందరికీ పెంచడం జరిగింది.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, రూ.100/-లకు బదులు రూ.300/- లు ఇస్తున్నామని చెబుతున్నారు. అది కనీసం ఒక్కరోజు కూలీ అంత కూడా లేదు. ఆ రూ.300/-లతో నెలరోజులు పని చేయించుకోవడం చాలా దుర్భరంగా ఉంది. అది వినడానికి కూడా బాగా లేకుండా ఉంది. నెలకు మూడొందలు ఇవ్వడం ఏమిటి సార్? వాళ్లు వచ్చి వెళ్లడానికి బస్ టిక్కెట్లకే ఆ మూడొందలు ఖర్చవుతాయి.

డా. పి. నారాయణ: అధ్యక్షా, మెజారిటీ వర్కర్లు ఫుల్‌టైమ్ కానీ, పార్ట్‌టైమ్ కానీ ఉంటారు. పార్ట్ టైమ్ అంటే మినిమమ్ 4 గంటలు, ఫుల్‌టైమ్ అంటే మినిమమ్ 8 గంటలు పని చేస్తున్నారు. మొత్తం మునిసిపాలిటీలను పరిగణనలోకి తీసుకుంటే, 59 మునిసిపాలిటీలలో మున్సిపల్ స్కూల్స్ ఉన్నాయి. వాటిల్లో దాదాపు 40 మున్సిపాలిటీలలో ఈ చెల్లింపులు చేస్తున్నారు. ఇంకా మరొక పది మున్సిపాలిటీలలో ప్రాసెస్ చేస్తున్నారు. ఆ మున్సిపల్ కౌన్సిల్స్ నుంచి అప్రూవల్ రాగానే దానిని ఇంప్లిమెంట్ చేయడం జరుగుతుంది. ఎనిమిది మున్సిపాలిటీ స్కూల్స్‌లో మాత్రం పబ్లిక్ హెల్త్ వర్కర్స్ ద్వారా చెల్లింపులు చేయడం జరుగుతోంది.

## కోళ్ళ పరిశ్రమ ఏర్పాటు విధానం

ప్రశ్న నెం. 9406 (53)

శ్రీ ఆర్.రెడ్డప్ప రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) గ్రామాల సమీపంలో కోళ్ళ ఫారాల ఏర్పాటును నియంత్రిస్తూ ఏదైనా విధానం ఉన్నదా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

(గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు ఎన్‌ఆర్‌ఇజిఎస్ శాఖ మంత్రివర్యులు (శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు):

అ) అవునండీ.

ఆ) ప్రకటిత గ్రామ పంచాయతీలలో కోళ్ళ ఫారాలను ప్రారంభించడానికి లైసెన్స్‌లను జారీ చేయడానికి సంబంధించి 04-07-1978 తేదీగల పంచాయతీరాజ్ శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.748 లో ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. మార్గదర్శకాల సారాంశాన్ని అనుబంధంగా జతపరచడమయింది.

## ప్రశ్న నెం.9406 కు అనుబంధం

### 04-07-1978 తేదీగల పంచాయతీరాజ్ శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం. 748లో సంబంధిత భాగం యొక్క సారాంశం.

ప్రకటిత గ్రామ పంచాయతీలలో కోళ్ళ ఫారాలను ప్రారంభించడం కోసం లైసెన్స్‌లు జారీ చేయటానికి సంబంధించిన మార్గదర్శకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి ః

(I) **షెడ్లు నిర్మాణం :– పొరుగువారి నివాసానికి 20'.0"** దూరానికి తగ్గకుండా ఒక శాశ్వత కోళ్ళ షెడ్డు నిర్మించాలి. ఆ షెడ్డు అగ్ని ప్రమాదాల నుండి రక్షించేదిగాను మంచి నాణ్యమైన సామగ్రి మరియు గాలి, వెలుతురు బాగా వచ్చే విధంగా ఉండాలి.

(II) **పెంచాల్సిన కోళ్ళ సంఖ్య :–** నివాస ప్రాంతంలో పెంచే కోళ్ళ సంఖ్య 25 కు మించకుండా ఉండాలి. వ్యవసాయ మరియు గ్రామీణ అవసరాలకు ఉద్దేశించిన ప్రాంతాలలో మాత్రమే 25 కోళ్ళకు మించిన కోళ్ళ ఫారాలు వుండాలి.

(III) **పెంచే విధానం :–** పంజరం పద్ధతిలోగానీ లేదా డీప్–లిట్టర్ గ్రౌండ్‌లో గాని సాంద్ర విధానంలో కోళ్ళను పెంచాలి. ఆ గడ్డిని ఎల్లప్పుడూ పొడిగానూ, పరిశుభ్రంగానూ ఉంచాలి.

(IV) **ఇతర విషయాలు** :– ప్రాంగణాన్ని పరిశుభ్రంగా వుంచాలి. ఆసుపత్రులు, మసీదులు, దేవాలయాలు మరియు చర్చిల సమీపంలో కోళ్ళ ఫారాలను ఏర్పాటు చేయకూడదు.

(V) చనిపోయిన కోళ్ళను పూడ్చి పెట్టడానికి ఆవరణలో కోళ్ళను పూడ్చిపెట్టే గుంతలు వుండాలి.

(VI) వ్యక్తిగత వినియోగం కోసం గ్రుడ్లను ఉత్పత్తి చేయడానికి డీప్–లిట్టర్ విధానంలో 25 లేక 30 కోళ్ళ కన్నా తక్కువ కోళ్ళను పెంచుతున్నప్పుడు ఎలాంటి లైసెన్సు లేదా తనిఖీ అవసరం లేదు.

(VII) ప్రకటిత గ్రామ పంచాయితీలలో కోళ్ళ ఫారాలను ప్రారంభించడానికి లైసెన్స్‌లు జారీ చేసేటప్పడు రాష్ట్రంలోని ప్రకటిత గ్రామ పంచాయితీలు పై మార్గదర్శకాలను పాటించాలి.

శ్రీ ఆర్.రెడ్డప రెడ్డి (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, చిత్తూరు జిల్లా, మదనపల్లి సబ్‌డివిజన్‌లో పౌల్ట్రీఫామ్‌లు ఎక్కువగా కట్టారు. ఎందుకంటే, అక్కడ వేసవిలో తక్కువ ఉష్ణోగ్రతలు ఉంటాయి. కానీ, పారిశుద్ధ్యానికి వచ్చినట్లయితే ఎవరూ పట్టించుకోవడం లేదు. అక్కడ పౌల్ట్రీ నుంచి వచ్చే దుర్వాసన చాలా ఎక్కువగా ఉంది. అలాగే ఈగలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. సాధారణంగా మామిడిపండ్లు వచ్చే కాలంలో ఈగలు ఎక్కువగా ఉంటాయి, కానీ పౌల్ట్రీల వల్ల ఆ గ్రామాలలో సంవత్సరం మొత్తం ఈగలు ఉంటున్నాయి. దానివల్ల అంటువ్యాధులు రావడం జరుగుతోంది. నేను స్వయంగా మా గ్రామంలోని పరిస్థితిని చూసి ఈ ప్రశ్న అడగడం జరుగుతోంది. పారిశుద్ధ్య విషయంలో ఈ ప్రభుత్వం ఒక పాలసీ తీసుకువచ్చి, ఒక అకౌంటబుల్ ఏజెన్సీని పెట్టాలి. ఎందుకంటే, అక్కడ సంవత్సరానికి ఒక్కసారి కూడా లిట్టర్ క్లీన్ చేయడం లేదు, కాబట్టి దీనికి పరిష్కార మార్గంగా, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టి, సంబంధిత అధికారులకు మీరు గైడ్‌లైన్స్ ఇస్తే బావుంటుంది. Otherwise, it is becoming a big menace.

రెండవది, కార్మికశాఖామంత్రి గారు కూడా ఈ సభలోనే ఉన్నారు. ఆ లేబర్ షెడ్స్‌కి కూడా ఆస్‌బెస్టాస్ షీట్లు వేస్తున్నారు. వాటివల్ల ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చాలా దేశాలు వీటిని రద్దు చేయడం జరిగింది. అలాగే, పౌల్ట్రీఫామ్‌ల దగ్గర చాలా దుర్వాసన వస్తుంది. ఒరిస్సా నుంచి వచ్చిన లేబర్స్ ఆ పౌల్ట్రీ ఫామ్‌లలో ఆ పరిస్థితుల్లో, ఆస్‌బెస్టాస్ షీట్లతో వేసిన షెడ్ల కింద నివసిస్తున్నారు.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చాలా మంచి ప్రశ్న వేశారు. ఎందుకంటే మేము కూడా ఆ రంగాన్ని చూస్తున్నాము. ఈ పౌల్ట్రీ పరిశ్రమ అనేది చిన్న పరిశ్రమగా ప్రారంభమై రానురానూ పెద్ద పరిశ్రమగా తయారైన సంగతి అందరికీ తెలుసు. అయితే ఈ పరిశ్రమలలో మన రాష్ట్రంలో సుమారు 5 కోట్ల గుడ్లు పెట్టే కోళ్లు పెంచుతున్నారు. అదేవిధంగా ఒక కోటి బ్రాయిలర్ కోళ్లు కూడా ఉన్నాయి. ఈ పరిశ్రమలు సంవత్సరానికి 40,000 కోట్ల టర్నోవర్‌తో నడుస్తున్నాయి. ఇవి చాలా మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ పరిశ్రమలలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఆరోగ్య రీత్యా ఆలోచిస్తే గ్రామాలకు, టౌన్‌షిప్‌లకు ఇవి చాలా దగ్గర్లో ఉంటున్నాయి. వాటినుండి దుర్వాసన రావడం, ఈగలు ఎక్కువగా రావడం, ఫుడ్‌పాయిజన్ జరగడం తద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతోంది. దీనిమీద అనేక ఫిర్యాదులు ప్రభుత్వానికి రావడం జరుగుతుంది. ఈమధ్యనే మా సెక్రటరీ

గారు, డిపార్టుమెంటు వారందరం కూర్చొని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి 1978వ సంవత్సరంలో గైడ్‌లైన్స్ ఇచ్చారు. అవే గైడ్‌లైన్స్ ఇప్పటికీ కూడా వెళుతున్నాయి. అందుచేత ఎప్పుడో వచ్చిన గైడ్‌లైన్లు కాకుండా ఇప్పుడున్న పరిస్థితుల్ని బట్టి, గౌరవసభ్యులు చెప్పిన సమస్యల్ని దృష్టిలో పెట్టుకుని, కొత్త గైడ్‌లైన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికోసం ఒక నిర్ణయం తీసుకుని పంచాయితీ రాజ్ శాఖ, ఆరోగ్యశాఖ, మున్సిపాలిటీలు, పంచాయితీలు కలిసి ఒక కమిటీ వేసుకుని దాని ద్వారా ఏవిధంగా దీనిని పరిష్కరించాలి, ఏవిధమైన గైడ్‌లైన్లు ఇవ్వాలో చర్చించి, ఒక నెల రోజులలోపే కొత్తగా గైడ్‌లైన్స్ ఇచ్చి, దీనిని కంట్రోల్ చేయడానికి తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్‌ఛైర్మన్: పౌల్ట్రీ మన రాష్ట్రంలోనే లీడ్ తీసుకుంది. పౌల్ట్రీ ఎక్స్‌పాన్షన్ అంతా కూడా through Andhra. Venkateswara Hatcheries, Pune also took a lead.

## ఎకో-టూరిజం హబ్

ప్రశ్న నెం.9448(54)
డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రాన్ని పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పర్యావరణం, అడవులు, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానం మరియు సహకార శాఖమంత్రివర్యులు (శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డి) :

అ) అవునండీ.
ఆ) ఈ క్రింది ప్రాంతాలలో అటవీ భూమితో ప్రమేయమున్న పర్యావరణ పర్యాటక కేంద్రాలను అటవీ శాఖ అభివృద్ధి చేసింది.

1) ఆత్మకూరు డివిజనులోని బైర్‌లుటీ.
2) మార్కాపూర్ డివిజనులోని తుమ్మలబైలు
3) నంద్యాల డివిజనులోని పచ్చెర్ల.
4) కాకినాడ డివిజనులోని మారేడుమిల్లి
5) వన్యప్రా ణి నిర్వహణ డివిజనులోని తలకోన, తిరుపతి
6) విశాఖపట్నం డివిజనులోని కంబాలకొండ, వన్యప్రాణి నిర్వహణ డివిజనులోని మమ్మందూరు, తిరుపతి; చిత్తూరు తూర్పు డివిజనులోని ఉబ్బల మడుగు, పశ్చిమ గోదావరి డివిజనులోని కొరటూరును అభివృద్ధి చేయడమవుతున్నది.

డా.ఎం.వి.వి.ఎస్ మూర్తి ( స్థానిక సంస్థలు - విశాఖపట్నం): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం సమగ్రంగా లేదు. ఎందుకంటే, కేంద్రప్రభుత్వం ఎకో-టూరిజం కోసం, కోరంగి వన్యప్రాణి రక్షణ కోసం కొంత డబ్బు ఇచ్చింది. కో-పైలెట్‌కి కొంత డబ్బు ఇచ్చింది. వారిచ్చిన సమాధానంలో నాకు ఈ రెండు కనిపించడం లేదు. అది నిజమా, కాదా? అసలు ఎకో-టూరిజానికి కేంద్రప్రభుత్వం నుండి ఎన్ని నిధులు

వచ్చాయి?  వాటితో ఏఏ ప్రాజెక్టులు ఎక్కడెక్కడ టేకప్ చేశారనేది సమగ్రంగా చెబితే బావుండేది. ఎందుకంటే ఈ సభకు కూడా కొంత సమాచారం ఉంటుంది.  తరువాత, ఆంధ్రప్రదేశ్‌లో హరితవనం తగ్గిపోతోంది.  దేశవ్యాప్తంగా హరితవనం 5% పెరిగితే మన రాష్ట్రానిది సుమారు 2% పెరిగింది.  దానికి కూడా తీవ్రమైన చర్యలు తీసుకోకపోతే, ఇప్పుడు మన అమరావతి హాట్ బెడ్ కింద ఉంది.  తీవ్రమైన వేడి ఉంది. చాలా విషయాలలో మన రాష్ట్రమే ముందుంటుంది.  అలాంటప్పుడు ఈ హరితవనాలను పెంచడంలో కూడా దేశవ్యాప్తంగా 5% ఉంటే, ఒక ప్రణాళిక ప్రకారం మనం దానిని 6%కి పెంచగలిగితే మనం అందరికంటే ముందున్నట్లు కనపడుతుంది.  ఈ ఉష్ణతాపం తగ్గుతుంది.

ఉ. 10.20

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి: గౌరవ మంత్రిగారు మూడు నేషనల్ పార్కులు ఉన్నాయని చెపుతున్నారు. వాటిల్లో నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు, పాపికొండలు, వేంకటేశ్వర నేషనల్ పార్కు – తిరుపతి. అంతకంటే పెద్ద ఫారెస్ట్ పార్కు కంబాలకొండలో ఉంది. విశాఖపట్టణం జూ పార్కు కూడా ఉంది. హుద్–హుద్ తుఫాను తర్వాత ఆ జూపార్క్‌ని అభివృద్ధి చేయమని వరల్డ్ బ్యాంకు కొంత లోన్ కూడా ఇచ్చింది. అసలు అక్కడ పనులే ప్రారంభించలేదు. ఆ జూ పార్క్‌ని అభివృద్ధి చేస్తే చాలా మంది పర్యాటకులు వస్తారు, తద్వారా ఆదాయం వస్తుంది. అసలు అక్కడ పనులే ప్రారంభించకపోతే ఎలా? అధ్యక్షా, వాటికి తగిన చర్యలు తీసుకుంటే బావుంటుంది. అదేవిధంగా, దేశవ్యాప్తంగా చూస్తే, మనం హరితవనంలో కూడా వెనుకబడి ఉన్నాము.  ఇటువంటి పరిస్థితులలో మీరు ఎకో–టూరిజాన్ని ఎలా పెడతారని అనుకుంటున్నారు. వాటికి డబ్బులు ఉన్నాయా, లేవా?  మిగిలిన వాటికి కూడా డబ్బులు ఇచ్చారో లేదో వాటి గురించిన వివరాలు చెప్పండి.

శ్రీ ఆర్.రెడ్డప రెడ్డి (నామినేటెడ్):  అధ్యక్షా, ఎకో టూరిజంను అభివృద్ధి చేయడానికి.... In several States there is a separate Corporation for Eco-Tourism like Jungle Lodges in Karnataka State.  ఇక్కడేమో Andhra Pradesh Forest Development Corporation...  వాటికి అంత ఫోకస్ రావడం లేదు. స్టాండింగ్ కమిటీలు మొదలైన వాటిల్లో ఈ అంశాలను చాలా సందర్భాలలో చెప్పాము.  To have a separate Corporation means to give focus to Eco-Tourism in Andhra Pradesh. ఆ ప్రపోజల్‌ని మీరు ఏమైనా పర్స్యూ చేస్తారా?

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి:  అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము. వాస్తవానికి అటవీశాఖను అభివృద్ధి చేయమని చెప్పి, వారి యొక్క ఆదుర్దాని,  ఆతృతని చూపించారు. చాలా సంతోషం. గౌరవ సభ్యులు ఎక్కువగా హరిత అభివృద్ధి గురించి ప్రశ్న వేశారు.  మేము చేపట్టే ప్రాజెక్టుల గురించి ఏవైతే చెప్పామో, వాటిని తప్పకుండా అభివృద్ధి చేస్తాము.  ఆత్మకూరు డివిజనులోని బైర్లుటీ, మార్కాపూర్ డివిజనులోని తుమ్మల బైలు, నంద్యాల డివిజనులోని పచ్చెర్ల, కాకినాడ డివిజనులోని మారేడుమిల్లి, వన్యప్రాణి నిర్వహణ డివిజనులోని తలకోన, తిరుపతి, విశాఖపట్నం డివిజనులోని కంబాల కొండ, వన్యప్రాణి నిర్వహణ డివిజనులోని మమ్మందూరు, తిరుపతి; చిత్తూరు తూర్పు డివిజనులోని ఉబ్బల మడుగు, పశ్చిమ గోదావరి డివిజనులోని కొరటూరును అభివృద్ధి చేయడమవుతున్నది. వీటికి సంబంధించిన అంశాలను అభివృద్ధి చేస్తాము.  అదేవిధంగా గౌరవ సభ్యులు అడిగిన హోప్ ఐలాండ్‌కు కూడా దాదాపు రెండు కోట్లరూపాయల నిధులను కేటాయించడం జరిగింది. WS 1.5 crore will be implemented during the year 2017-18. మొదటగా అదే చేస్తాము.  ఇది 2017–18 సంవత్సరానికి సంబంధించినవి.  వీటిని తప్పకుండా చేస్తాము.

# విజయవాడలో ఇంటి అద్దెలు

ప్రశ్న నెం. 9467 (57)

శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) విజయవాడ నగరంలో ఇంటి అద్దెలు అసాధారణంగా పెరిగాయా?

(ఆ) అయితే, ఇంటి అద్దెల నియంత్రణకు తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు (శ్రీ పి. నారాయణ):

(అ) సాధారణంగా ఇంటి అద్దె విలువను డిమాండు, సరఫరా యంత్రాంగం ద్వారా మార్కెటు వర్గాలు నిర్ణయిస్తాయి. ఈ నగరం అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాత్కాలిక రాజధానిగా మారిన తరువాత విజయవాడ నగరంలో ఖచ్చితంగా ఇదే జరిగింది. ప్రభుత్వం 2017, ఆంధ్రప్రదేశ్ నివాస, నివాసేతర ప్రాంగణాల కౌలుదారీ బిల్లును తెచ్చింది. ఈ బిల్లును చట్టంగా చేయడం కోసం ఈ ప్రతిష్ఠాత్మక సభ సమక్షంలో ఉంచనుంది. చట్టం ఒకసారి అమలులోకి వచ్చిన మీదట, ఈ విధానాన్ని క్రమబద్ధం చేయడమవుతుంది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గుండుమల తిప్పేస్వామి (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత, అమరావతిని విజయవాడ ప్రక్కనే రాజధానిగా చేయడం జరిగింది. కానీ, విజయవాడ – గుంటూరులో పరిస్థితి ఎలా ఉందంటే, చిన్న ఉద్యోగస్తులు ఇళ్ళు తీసుకోవడానికి అవకాశం లేదు. మా ప్రక్కనే ఉన్నటువంటి కర్ణాటక రాజధాని బెంగుళూరు కావచ్చు, చెన్నై, హైదరాబాదు కావచ్చు. ఆ ప్రాంతాలలో డబల్ బెడ్ రూం ఇళ్ళు రూ.6,000లు కావచ్చు, రూ.7,000లకు వస్తుంటే, ఈ ప్రాంతాలలో దాదాపు రూ.15,000ల వరకూ ఉన్నాయి. చిన్న ఉద్యోగులకు వచ్చేటటువంటి జీతాలు చాలా తక్కువ. వారికి వచ్చేటటువంటి జీతాలను అద్దెలకు ఇచ్చి, పస్తులు పడుకోవలసిన పరిస్థితులు ఉన్నాయి. అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. నేను తమ ద్వారా గౌరవ మంత్రిగారిని ఏమి అభ్యర్థిస్తున్నానంటే, వెంటనే అధికారులు ఏ విధమైన సమావేశాలను నిర్వహిస్తారో తెలియదు కానీ, ఈ అద్దెలను నియంత్రించకపోతే రాజధానిలో ఉండడానికి చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. చిన్న ఉద్యోగస్తులు చాలా ఏడుస్తున్నారు. నిన్న క్యాంటిన్‌లో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఏడ్చింది అధ్యక్షా. మాకు వచ్చే జీతాలన్నీ అద్దెలకే సరిపోతున్నాయి, మా గురించి పట్టించుకునే వాళ్ళే లేరని ఏడుస్తున్నారు. ఆ విధంగా వాళ్ళు చాలా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేదేమిటంటే – దయచేసి వెంటనే సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, గుంటూరు–విజయవాడ పరిధిలో ఉన్నటువంటి అద్దె ఇళ్ళను కనుక నియంత్రించకపోతే, మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఏదైతే అమరావతి రాజధానిని త్వరితగతిన అభివృద్ధి చేయాలని చూస్తున్నారో దానికి విఘాతం కలిగించినట్లవుతుంది. కాబట్టి, ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే, ఈ అద్దెలను నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ఈ రాష్ట్ర విభజన జరిగిన తరువాత విజయవాడలో అద్దెలు చుక్కలు చూపిస్తున్నాయి. ఎందుకంటే డబల్ బెడ్ రూం ధర

రూ.30,000లు. అదే మూడు పడకలు ఉన్న ఇళ్ళు అద్దెకు అంటే గౌరవ మంత్రిగారు వాళ్ళు ఉంటున్న ప్రాంతాలలో ఇళ్ళు అయితే, దాదాపు రూ.40,000లు, రూ.50,000లుగా ఉంటున్నాయి. రూ.50,000లకు తక్కువగా ఇళ్ళు అద్దెకు రావడం లేదు. రూ.50,000లు ఇచ్చినా కానీ, మధ్యాహ్నం నుంచి విపరీతమైన దోమలు. ఒక్కొక్క దోమ నా లావున ఉంటున్నాయి అధ్యక్షా.

(గౌరవ సభ్యుల నవ్వులు)

ఆ దోమల బాధలు భరించాలా? ఈ అద్దెల బాధలు భరించాలా? ఏమీ అర్థంకాని పరిస్థితిలో ఉన్నాము అధ్యక్షా. ఇక మా సంగతే ఇలా ఉంటే, అట్టడుగు స్థాయిలో, క్లర్కుల స్థాయిలో ఉన్న వాళ్ళు ఏ రకంగా అద్దెలు కట్టగలరో ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే, గౌరవ మంత్రిగారు కూడా అద్దె ఇళ్ళలో ఉంటున్నారు కాబట్టి, ఆయనకు బాగా విశదంగా ఈ అంశాలన్నీ తెలుసు. ఆయన ఇంటి దగ్గరే మేము ఉన్నాము కాబట్టి, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే – ఎంత తొందరగా వీటిని కంట్రోల్ చేస్తే, అంత బావుంటుంది. లేకపోతే, చాలా కష్టపడవలసిన అవసరం వస్తుంది. అద్దెలకే అన్నెన్ని డబ్బులు కడితే, ఇక అన్నానికి ఎక్కడ నుంచి వస్తుందో మీరు తగిన ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నేను త్రీ బెడ్ రూం ఇల్లు తీసుకున్నాను. ఇంతకు ముందు ఆంధ్రా సిమెంట్స్ ఏరియా దగ్గర తీసుకున్నాము. విజయవాడ రైల్వే స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. త్రీ బెడ్‌రూం ఇల్లు అది. అద్దె రూ.25,000లు. గత సంవత్సరం డిశంబరు నెలలోనే తీసుకున్నాను.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY: The Hon’ble Chairman is also not happy.

శ్రీమతి పమిడి శమంతకమణి: చాలా తక్కువ అద్దె అధ్యక్షా. అలా అయితే, మాకు కూడా చూడండి. రూ.25,000లకు త్రీ బెడ్‌రూం ఇల్లు ఎక్కడా రాదు. గౌరవ మంత్రిగారు ఉన్న ప్రాంతంలో అయితే, దాదాపు రూ.40,000లకు తక్కువకు లేదు.

మిస్టర్ ఛైర్మన్: నేను అగ్రిమెంట్ వ్రాసుకున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి: మీతోపాటు మేము కూడా వ్రాసి ఇస్తాము అధ్యక్షా.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: ట్రిబుల్ బెడ్ రూం ఇల్లు రూ.50,000లకు ఎక్కడా రావడం లేదు. అద్దెలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. దయచేసి గౌరవ మంత్రిగారు వీటిని మొదటి ప్రాధాన్యతగా గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే సార్, ఇక్కడ కూర్చున్న సిబ్బందిని అంటే రిపోర్టర్లను కానీ, క్లర్కులను కానీ కావాలంటే అడగండి. ఈ రోజున వాళ్ళంతా ఏడుస్తున్నారు. దయచేసి ఈ అద్దెలను నియంత్రించడానికి గౌరవ మంత్రిగారు త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, ప్రస్తుతం A.P. Rent Control Act, 1960 ఉంది. 2011వ సంవత్సరంలో కంట్రోల్ బిల్లు ఒకటి తీసుకువస్తే, అది చట్టంగా రూపొందించలేదు. అయితే, సెంట్రల్ గవర్నమెంట్ వారు Draft Model Tenancy, 2015 బిల్లును పంపించారు. దానిని ఆధారం చేసుకుని, మన రాష్ట్ర ప్రభుత్వం ఈరోజున Draft A.P Rent Control, 2016 బిల్లును ఒకటి తయారు చేసింది. దానిని త్వరలో చట్ట రూపంలోకి తీసుకువచ్చి, వీటన్నింటిని కంట్రోల్ చేయడం జరుగుతుంది.

శ్రీ జి. తిప్పేస్వామి: సార్, చట్ట రూపంలోకి తరువాత తీసుకువద్దురు గాని. ముందు తక్షణమే సంబంధిత అధికారులతో తగిన నిర్ణయాలు తీసుకోకపోతే సామాన్యులకు చాలా ఇబ్బందులు

ఎదురవుతాయి. వారికి చాలా కష్టాలు ఉన్నాయి. చాలా బాధలు ఉన్నాయి. కాబట్టి, గౌరవ మంత్రిగారు శ్రీ పి. నారాయణ గారు ఈ రాజధానిని చాలా బ్రహ్మాండంగా అభివృద్ధి చేయాలని అనుకున్నారు. మన సభ కూడా చాలా బ్రహ్మాండంగా కట్టారు. కానీ, ఈ సభలోకి వచ్చే ఉద్యోగస్తులు కానీ, సభ్యులు కానీ, ఈ సభలోకి వచ్చే ఇతరులు కానీ వారిని సక్రమంగా చూసుకోవలసిన బాధ్యత వారిపైన ఉంది. అంతేగాకుండా ఈ చట్టసభలను చూసుకునే బాధ్యత కూడా గౌరవ మంత్రివర్యులపైనే ఉంటుంది. కావున గౌరవ మంత్రిగారు వెంటనే సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, సాధ్యమైనంత త్వరలో ఆ అద్దెలను తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, కేవలం అద్దె కాదు, దోమల గురించి కూడా తగిన చర్యలు తీసుకోవాలి. దోమలు కూడా చాలా పెద్ద సైజులో ఎక్కువగా ఉన్నాయి. నేను అనుకునేదేమిటంటే వాళ్ళకి దోమలు కుట్టవేమోనని. ఎందుకంటే వాళ్ళే పెంచి పోషిస్తున్నారు కాబట్టి. ఆ దోమలు కూడా కృతజ్ఞతతో వాళ్ళకి కుట్టవేమోనని అనుకుంటున్నాను. అయితే, ఇప్పుడు వాళ్ళని కూడా కుడుతున్నాయని అంటున్నారు కాబట్టి, వాటికి ఏమీ పక్షపాతం లేకుండా కుడుతున్నాయని అర్థమైంది. వాటిని ఏ విధంగా నివారిస్తారో దయచేసి గౌరవ మంత్రివర్యులు ఏ ఏ చర్యలు తీసుకుంటున్నారో వాటి గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, ఆ దోమలను భరించలేని పరిస్థితి ఉంది. దయచేసి వాటి గురించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

## ఎన్‌టిఆర్ జలసిరి పథకం

ప్రశ్న నెం.9544 (58)

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ఎన్‌టిఆర్ జలసిరి పథకాన్ని సక్రమంగా అమలుచేయడం లేదన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ, పారిశుద్ధ్య శాఖ మంత్రివర్యులు
(శ్రీమతి కిమిడి మృణాళిని):

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధించి ఇంప్లిమెంటేషన్ ప్రాపర్‌గా జరుగుతోందని తెలియజేస్తున్నాను. ఇక మరొక ప్రశ్నకు సమాధానం does not arise అని చెపుతూ, ఇది క్రొత్త కార్యక్రమం కనుక గౌరవ సభ్యులకు తమ ద్వారా కొన్ని వివరాలను తెలియజేస్తాను. ఆ తరువాత గౌరవ సభ్యులు తమ అనుమానాలకు క్లారిఫికేషన్స్‌ను అడగవచ్చు.

ప్రధానంగా ఎన్.టి.ఆర్. జలసిరి కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క అనంతపూర్ జిల్లాకు తప్ప, మిగిలిన 12 జిల్లాలలో కూడా 1,24,349 బోర్‌వెల్స్‌ను ఇవ్వడం జరిగింది. ఇందులో దాదాపు 1,28,859 వరకు దరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో 1,04,597 దరఖాస్తులను గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటుకు ఫీజిబులిటీ కోసం పంపించడం జరిగింది. ఆ ఫీజిబులిటీ నివేదిక 35,615కి మాత్రమే రావడం జరిగింది. 2016-17లో దాదాపు

30,000 బోర్‌వెల్స్‌ను డ్రిల్ చేసుకోవడానికి ఒక టార్గెట్ పెట్టుకున్నాము. అదేవిధంగా, 2017-18వ సంవత్సరంలో దాదాపు 50,000 బోర్‌వెల్స్‌ను డ్రిల్ చేయడానికి టార్గెట్‌గా తీసుకోవడం జరిగింది.

మ.10.30

అధ్యక్షా, ఇప్పటికి సక్సెస్‌ఫుల్‌గా డ్రిల్ చేసిన బోర్‌వెల్స్ 12,826. వీటిలో జిల్లాల వారీగా చూస్తే, చిత్తూరులో 888, తూర్పు గోదావరిలో 972, గుంటూరులో 521, కడపలో 263, కృష్ణాలో 16, కర్నూలులో 171, ప్రకాశంలో 5,566, నెల్లూరులో 955, శ్రీకాకుళంలో 55, విశాఖపట్టణంలో 474, విజయనగరంలో 2,400, పశ్చిమ గోదావరిలో 3,355 బోర్‌వెల్స్ మొత్తం కలిపి దాదాపుగా పన్నెండు, పదమూడు వేలకుపైగా బోర్లను తవ్వడం జరిగింది. ప్రధానంగా ఎన్‌టిఆర్ జలసిరి పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో పేదరికంలో ఉన్న ఎస్టీ, ఎస్సీ మరియు బీసీ కులాల్లోని చిన్న, సన్నకారు రైతులు ఎవరైతే ఉంటారో వారికి ఈ బోర్‌వెల్స్ శాంక్షన్ చేయడం జరుగుతోంది. గ్రామస్థాయిలో రైతులు పెట్టుకున్నటువంటి దరఖాస్తులను పరిశీలించేందుకు మండల స్థాయిలో ఆరుగురు అధికారులతో కూడిన స్క్రీనింగ్ కమిటీ ఒకటి ఉంటుంది. అందులో స్థానిక ఎంఆర్‌ఓ, ఎండిఓ, అగ్రికల్చర్ ఆఫీసర్ మరియు ఎ.ఇ. ఎపిఇపిడిసిఎల్, ఎ.ఇ. ఇరిగేషన్, మహాత్మాగాంధీ నరేగాకు సంబంధించిన ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్ ఉంటారు. వీళ్లందరూ కూడా బోర్‌వెల్ మంజూరు చేసే ముందు ఆ రైతుకి ఎలిజిబులిటీ ఉందా, లేదా అని వెరిఫికేషన్ చేసిన తరువాత వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది. వీటిని గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ ఫీజిబులిటి రిపోర్ట్ కోసం పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం క్రింద డ్రిల్లింగ్ కోసం 200 అడుగుల వరకు అనుమతిస్తున్నాము. దానికి సంబంధించి ఒక్కొక్క అడుగు డ్రిల్లింగ్‌కి రూ.100 చొప్పున ఇస్తున్నాము. కేసింగ్ 20 మీటర్లకి ఒక్కో మీటర్‌కు రూ.600 చొప్పున సుమారు రూ.32,000 నుండి రూ.34,000 వరకు ఆ జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితులను బట్టి కలెక్టర్లు, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తున్నారు. ఇదంతా కూడా మహాత్మాగాంధీ నరేగాలో మెటీరియల్ కాంపోనెంట్ నుంచి ఇవ్వడం జరుగుతుంది.

అధ్యక్షా, అదేవిధంగా మోటార్ ఎలక్ట్రిఫికేషన్ కోసం సోలార్ పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా నుంచి లోన్ క్రింద ట్రాన్స్‌కోకి రూ.3,60,000 రావడం జరుగుతోంది. ఈ రూ.3,60,000 రూ.55,000 బెనిఫిషియరీ కాంట్రిబ్యూషన్ పెట్టాలి. బెనిఫిషియరీ రూ.55,000 పెట్టడం కష్టం కనుక రూ.27,000 బెనిఫిషియరీ కాంట్రిబ్యూషన్ పెట్టి, రూ.30,000 బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ఆరు జిల్లాల్లో ఇవ్వడం జరుగుతోంది. మిగతా ఆరు జిల్లాలకు గవర్నమెంట్ ఆ డబ్బులు ఇవ్వడం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీలకు బెనిఫిషియరీ కాంట్రిబ్యూషన్ రూ.6,000, మిగతా రూ.49,000 బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్ లేదా గవర్నమెంట్ ఫండ్ నుంచి ఇవ్వడం జరుగుతోంది. ప్రతిరోజు 25 నుండి 35 వరకు బోర్లు డ్రిల్ చేయడం జరుగుతుంది. ఈ విధంగా స్టేట్‌లో కార్యక్రమం జరుగుతోంది.

అధ్యక్షా, ఎలక్ట్రిఫికేషన్ విషయానికి వచ్చేసరికి ఇంకా చేయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో సోలార్ ఎనర్జీకి సంబంధించి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తున్నటువంటి టార్గెట్స్ కన్నా అదనంగా చేయడం వల్ల మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని అడిగి మేము ఈ విధంగా తీసుకుంటున్నామని అన్నాము కానీ, ఫార్మల్ పర్మిషన్ తీసుకోవటానికి మేము కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పర్మిషన్ కోసం చూస్తున్నాము. ముందు అనుకున్నట్లుగా ఈ 30,000 బోర్‌వెల్స్ తవ్వాలన్న టార్గెట్ ఏదైతే ఉందో, అది ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో పూర్తి చేయటం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఇంకా ఏదైనా అదనంగా గౌరవసభ్యులు అడగవలసి ఉంటే దానికి మరలా సమాధానం చెబుతానని తెలియజేస్తున్నాను.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు (స్థానిక సంస్థలు – విజయనగరం): అధ్యక్షా, ఇక్కడ రెండు అంశాలు తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మొదటి ప్రశ్నకు సమాధానంగా లేదని అన్నారు. రెండవ ప్రశ్నకు doesn't arise అన్నారు. అది నో అన్నప్పుడు, doesn't arise అన్నప్పుడు అసలు ఆ ప్రశ్నకు ఉన్న శాంక్టిటీ ఏమిటో అర్థం కావడంలేదు. నేను జూనియర్ సభ్యుడ్ని. ఏదైనా తప్పులుంటే క్షమించండి. The question itself is infructuous. మరి అధికారులు ఆ విధంగా సమాధానాలు తయారుచేస్తున్నారా అనేది చూడాలి. మా దగ్గరైతే సమాచారముంది. కావాలంటే తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి కూడా అందచేస్తాను. రెండవ అంశమేమంటే మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఆశయంతో ఎన్.టి.రామారావుగారి పేరుపెట్టి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. రైతులకు ఖచ్చితంగా అన్నివిధాలా కూడా ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా ఈ పథకాన్ని తీసుకురావాల్సిన అవసరముంది. మా జిల్లాలోనే తీసుకుంటే ముందు చాలా ఫార్మాలిటీస్ పూర్తిచేయాలి. అలా చేసినప్పుడు రైతులు ఇబ్బంది పడుతున్నారు. మార్గదర్శకాలు కూడా మారుస్తున్నారు. ముందు ఐదెకరాలు అన్నారు. తరువాత రైతు సర్టిఫికేట్ కావాలన్నారు. ఇవన్నీ అయిపోయిన తరువాత ఫైనల్‌గా రైతు డిమాండు డ్రాఫ్ట్ కట్టి ఒక సంవత్సరం అయిపోయినా ఈరోజుకి రైతుల బోర్‌వెల్స్‌కు మోటార్లను ఎనర్జైజేషన్ చేయడంలేదు. రైతులపేర్లు, డిమాండు డ్రాఫ్టు నెంబర్లు కూడా ఉన్నాయి. తమద్వారా మంత్రిగారికి అందచేస్తాను. సంవత్సరం నుండి కూడా రైతులు డబ్బులు కట్టి వాళ్ల బోర్‌వెల్స్‌కి మోటార్లు ఎనర్జైజేషన్ చేయని పరిస్థితి ఉంది. ఈ విషయంలో మంత్రిగారిని క్లారిటీ ఇవ్వాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.డి. జనార్థన్ (నామినేటెడ్): అధ్యక్షా, ఎన్.టి.ఆర్ జలసిరి పథకం రైతుల పాలిట వరం. చంద్రబాబునాయుడుగారు మహోన్నతమైనటువంటి ఆశయంతో రైతులను ఆదుకోవాలని ఈ పథకాన్ని పెట్టారు. అయితే, అమలులో కొన్ని ఇబ్బందులున్నాయి. మంత్రిగారు జిల్లాల వారీగా ఎన్ని బోర్‌వెల్స్ తవ్వారనే వివరాలు ఇచ్చారు. ప్రతీవారం ఫైల్ మూమెంట్స్ చూస్తే ఒకసారి రైతు అర్జీ పెట్టిన తరువాత వారం, పదిహేను రోజుల్లో బోర్‌వెల్ మంజూరు చేయకపోతే దీనికి శాంక్టిటీ లేదు. కాగితాలన్నీ ఇచ్చాక సంవత్సరమైందని ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు. అది సీరియస్‌గా తీసుకోవాల్సినటువంటి అంశం. అంతేగాకుండా ఇంకొక ముఖ్యమైన అంశం ఉంది. రైతు బోరు వేసిన తరువాత నీళ్ళు పడితేనే డబ్బులిస్తామని, నీళ్ళు పడకపోతే డబ్బులివ్వమని అంటున్నారు. ఈ సమస్య మొదట్లో వచ్చింది. కానీ, తరువాత కొంత క్లారిటీ ఇచ్చారు. అయితే, ఈ క్లారిటీ పై స్థాయిలో ఉంది కానీ, క్రింది స్థాయికి వెళ్ళలేదు. ఈ పథకం మొదలుపెట్టడమే పెద్ద అవరోధాలతో మొదలయ్యింది. నీళ్ళు పడతాయో, లేదో జియలాజికల్ డిపార్టుమెంటు వాళ్ళు చెప్పాలి. వాళ్లు సర్టిఫికేట్ ఇస్తే, మీరు బోరు వేస్తే, నీరు పడకపోతే రైతుకు బాధ్యత ఏంటి అధ్యక్షా? ఇది చాలా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి. మంత్రిగారు తక్షణమే డిపార్టుమెంట్‌లో క్రింది స్థాయిలో క్లారిటీ ఇచ్చి ఇప్పుడు ఎండాకాలం వచ్చింది కనుక యుద్ధ ప్రాతిపదికన ఈ పథకాన్ని అమలుచేసి రైతులందరికీ మేలు చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, గౌరవ సభ్యులు జగదీశ్వర్ రావు గారు అడిగినట్లుగా ఎనర్జైజేషన్ అనేది ట్రాన్స్‌కో ద్వారా సోలార్ సిస్టమ్‌లో చేయాల్సింది కనుక మొదట్లో రైతులు ఈ సోలార్ సిస్టమ్‌మీద అనుమానాలు వ్యక్తంచేస్తే, వారికి క్లారిటీ ఇచ్చి ఇది సక్సెస్‌ఫుల్ స్కీము, ఇది తీసుకుంటే బాగుంటుందనే విధానంలో వారిలో అవేర్‌నెస్ తీసుకురావడానికి కొంత ఆలస్యమైందే తప్ప, మరే ఇబ్బందీ లేదు. గౌరవ సభ్యులు జనార్థన్‌గారు చెప్పినట్లుగా సన్న, చిన్నకారు రైతులకు ఇదొక మహోన్నతవరమైన వరం. తప్పకుండా డ్రిల్లింగ్ సక్సెస్‌ఫుల్‌గా జరుగుతుంది. అదే స్పీడులో ఎనర్జైజేషన్ కూడా చేసే విషయంలో ప్రతీవారం గ్రామస్థాయిలో మేము కో–ఆర్డినేట్ చేసుకుంటూ, ట్రాన్స్‌కోతో కో–ఆర్డినేట్ చేసుకుని వెళ్తామనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఫెయిల్యూర్ అయిన బోర్‌వెల్స్‌కు కూడా

డబ్బులిస్తారా, లేదా అనే విషయంలో సభ్యులు అనుమానం వ్యక్తంచేశారు. వాటికి కూడా డబ్బులివ్వడం జరుగుతుంది. ఒక బోర్‌వెల్ ఫెయిల్ అయ్యి, ఇంకొకటి సక్సెస్‌ఫుల్ అయినా కూడా దానికి కూడా ఇవ్వడం జరుగుతుంది. కనుక ఫెయిల్యూర్ బోర్‌వెల్‌కు డబ్బులు ఇస్తారా, లేదా అన్న అనుమానమైతే లేదు. ఇది మెటీరియల్ కాంపొనెంట్ నుండి ఇస్తున్నాము. తప్పకుండా డ్రిల్ చేసిన ప్రతీ బోర్‌వెల్‌కు కూడా ఏదైతే బిల్లింగ్ అమౌంట్ ఉందో దానిని ఇవ్వడం జరుగుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైతాంగానికి ఈ సభద్వారా, మీద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఉద్దేశంతో సన్నకారు, చిన్నకారు రైతులకు ఈ ఎన్.టి.ఆర్. జలసిరి బోర్‌వెల్స్ ఇవ్వడం జరిగిందో, వాటికి సంబంధించిన టార్గెట్స్‌ను జూన్ మాసాంతానికల్లా ఎనర్జైజేషన్‌తోసహా పూర్తిచేస్తామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు, రైతాంగానికి తెలియజేయడం జరుగుతోంది.

ఉ.10.40

## గృహ నిర్మాణ పథకం క్రింద గృహాలలో కనీస వసతులు

ప్రశ్న నెం. 9593 (59)
శ్రీ బి.నరేష్ కుమార్ రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గృహ నిర్మాణ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో పేదలకు సమకూర్చిన ఇళ్ల స్థలాలకు మౌలిక వసతులు కొరవడిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, తీసుకున్న చర్యలను వివరించండి ?

గౌరవనీయలైన సాంఘిక సంక్షేమం మరియు సాధికారత, గిరిజన సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రివర్యులు (శ్రీ రావెల కిషోర్‌బాబు)

అ) సాంఘిక సంక్షేమ భూ సమీకరణ పథకం క్రింద పట్టణ మరియు గ్రామీణ ఈ రెండు ప్రాంతాలలోను అర్హులైన పేద ప్రజలకు పంచడం కోసం అనువైన ప్రైవేటు భూమిని సమీకరించడం కోసం సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కలెక్టర్లకు బడ్జెట్‌ను సమకూరుస్తుంది.

ఆ) సాంఘిక సంక్షేమ భూ సేకరణ పథకం క్రింద కేటాయించిన ఇంటి స్థలాలలో నిర్మితమైన గృహాలు / హౌసింగ్ కాలనీలకు మౌలిక వసతులను కల్పించడం కోసం సంబంధిత గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు మరియు మునిసిపల్ కార్పోరేషన్లు బాధ్యత వహిస్తాయి.

సాంఘిక సంక్షేమ శాఖ సంబంధిత జిల్లా కలెక్టర్లకు బడ్జెట్‌ను సమకూరుస్తుంది. హౌస్ సైట్స్‌కు ల్యాండ్ అక్వైర్ చేయడం కోసం బడ్జెట్‌ను జిల్లా కలెక్టర్లకు ఇస్తాము. ఈ స్కీమ్ పేరు కూడా సోషల్‌వెల్ఫేర్ ల్యాండ్ అక్విజిషన్ స్కీమ్. అర్బన్ ఏరియాలలో గాని, రూరల్ ఏరియాలలో గాని ఎస్సీలకు ఇళ్లు కట్టి ఇవ్వడానికి హౌసింగ్ డిపార్టుమెంట్‌కు భూసేకరణ చేసి ఇస్తాము. అందుకోసం జిల్లా కలెక్టర్లకు బడ్జెట్‌ను ఇస్తాము.

గౌరవ సభ్యులు శ్రీ బి.నరేష్ కూమార్ రెడ్డిగారు కనీస సదుపాయాలు సరిగ్గా లేవని అడిగారు. ఈ సదుపాయాలకు సంబంధించినంతవరకూ మున్సిపాలిటీలు గాని, గ్రామపంచాయతీలు గాని, మున్సిపల్ కార్పొరేషన్లు గాని, ఇళ్లు కట్టించడానికి ఏ డిపార్టుమెంటుకి అయితే మేము హౌస్ సైట్స్ అక్వైర్ చేసి ఇస్తామో,

ఆ డిపార్టుమెంట్లు బాధ్యత వహిస్తాయి. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించినంత వరకూ సోషల్ వెల్ఫేర్ ల్యాండ్ అక్విజిషన్ స్కీమ్ క్రింద భూమిని సేకరించి ఇవ్వడం మా బాధ్యత.

SRI B. NARESH KUMAR REDDY (Local Bodies – Chittoor): Sir, here the concerned Gram Panchayats, Municipalities and Municipal Corporations are responsible for providing basic amenities అని అన్నారు. అసలు నేను ప్రశ్న వేసిందేమిటంటే, హౌసింగ్ డిపార్టుమెంట్‌దా అని అడిగాను. దానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు సమాధానం ఇచ్చారు. నేను వేసిన ప్రశ్న ఏమిటంటే where the beneficiaries under the Housing Scheme are residing in the urban areas and where the land is allotted to them in rural areas. Are there any measures to provide basic amenities to the beneficiaries? Here, one peculiar situation ఏమంటే మున్సిపాలిటీస్‌లో హౌసింగ్ స్కీమ్ క్రింద 7,500 ఇళ్లను మదనపల్లిలో తీసుకోవడం జరిగింది. అది రూరల్ ఏరియాలలో ఇచ్చారు. వాటికి కనీస సదుపాయాలు కల్పించాలంటే విజిలెన్సు ఇబ్బందుల వల్ల మున్సిపాలిటీ వారు ప్రొవైడ్ చేయలేదని చెబుతున్నారు. అదే రూరల్ ఏరియాలలో సంబంధిత పంచాయతీలకు వెళితే ఆ పంచాయతీలలో మాకు నిధులు లేవని అన్నారు. ఎందుకంటే అంత ఎక్కువ మౌలికసదుపాయాలు కల్పించడమంటే మావల్లకాదని కనీసం త్రాగునీరు ఇవ్వడానికే వీలు పడడంలేదని అన్నారు. ఓటర్లు, ఓటు వేయలేదని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీలు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. దీనికి సరైన పరిష్కారం ఏదైనా ఉంటే ఈ సభలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్ డిపార్టుమెంటు మంత్రులు వున్నారు కాబట్టి ఈ సమస్యను త్వరగా పరిష్కరించవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు, సాంఘిక సంక్షేమం మీరు ఫాలో అవుతున్నారా?

శ్రీ రావెల కిషోర్‌బాబు: అధ్యక్షా, వాస్తవానికి ఈ ప్రశ్న హౌసింగ్ డిపార్టుమెంటుకు బదిలీ అవ్వాల్సింది. రూరల్ ఏరియాలో, అర్బన్ ఏరియాలలో కట్టిన ఇళ్లకు కనీస సదుపాయాలు వుండడంలేదని వారు అడిగింది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించినంత వరకూ భూమిని సేకరించడానికి బడ్జెట్‌ను కేటాయిస్తాము. ఇళ్ల నిర్మాణం, కనీస సదుపాయాలు మొదలైన వాటిని హౌసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌లు చూస్తాయి. అధ్యక్షా, మీరు అనుమతిస్తే దానికి సంబంధించిన మంత్రివర్యులు సమాధానం చెబుతారు.

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రశ్న హౌసింగ్ డిపార్టుమెంటుకు సంబంధించి రాలేదు. ఇళ్ల స్థలాలు అన్నప్పటికి అది సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు వెళ్లడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ కూడా గౌరవ సభ్యులు అడిగినటువంటి ప్రశ్నకు నా దగ్గర వున్నటువంటి సమాచారం ప్రకారం నేను సమాధానం చెబుతాను.

అధ్యక్షా, ఇప్పటికే ఈ రూరల్ హౌసింగ్‌లో 8,205 కాలనీలలో పనులు చేపట్టడం జరిగింది. దాని విలువ దాదాపు రూ.422కోట్లు ఇప్పటికే పూర్తి చేసిన గృహ నిర్మాణాలు 7,111. ఇంకా 590 గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి వుంది. మౌలిక సదుపాయాల కోసం మనం అనుకున్నటువంటి అదనపు విద్యుత్‌గాని, వాటర్ సప్లైగాని, ఫ్లోరింగ్ మొదలైన పనులు చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, నా ప్రశ్న మాత్రం సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంటుకి సంబంధించింది. ప్రకాశం జిల్లాలో ఉన్న మూడు రెవెన్యూ మండలాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ పూరర్ సెక్షన్‌కు

సంబంధించినటువంటి భూమిని సేకరించి అక్కడ స్మశానాలు ఇళ్లు కట్టుకునే దానికి ఇతర గ్రామాలలోని సర్వేనెంబర్లతో సహా గత మూడు సంవత్సరాల నుంచి అంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జిల్లా కలెక్టర్ల దగ్గర వాటికి సంబంధించిన నిధులు కూడా వున్నాయి. దాదాపు రూ.9 కోట్లు ఆర్.డి.ఓ పేరు మీద కూడా వున్నాయి. మాకు భూమిని సేకరించే దానికి అనుమతి ఇవ్వమని జిల్లా కలెక్టర్ల నుండి సాంఘిక సంక్షేమ శాఖకు ప్రతిపాదనలు కూడా వచ్చాయి. మూడు సంవత్సరాల నుండి దానిని అలానే పెట్టి ఏమాత్రం పట్టించుకోకుండా వుంటే ఇంకా ఆ భూసేకరణకు, భూమి అమ్మేటటువంటి వారు గాని, భూములు కావాల్సిన వారు కాని, పెద్ద గొడవ చేస్తునటువంటి నేపథ్యంలో ఈ విషయాన్ని నేను కమీషనర్, సోషల్‌వెల్ఫేర్ మరియు ముఖ్యకార్యదర్శిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. కానీ, ఇప్పుడు 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమిని సేకరించాలంటే అది సోషల్ ఇంప్యాక్ట్ లాంటివన్నీ చూసి చేయాలంటున్నారు. అందుకు చాలా సమయం కావాలంటున్నారు. అందులోనూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు మా ప్రకాశం జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా కూడా ఉన్నారు. మా జిల్లాలో ఉన్నటువంటి మూడు రెవెన్యూ మండలాలలో ఎస్సీలకు, ఎస్టీలకు ఇళ్ల పట్టాలకు, అలాగే ఇళ్ల స్థలాలకు, స్మశాన వాటికలకు సంబంధించి భూమిని సేకరించవలసి ఉంది. వాటికి సంబంధించినటువంటి వివరాలన్నీ వచ్చిన తరువాత, ఉన్న ఆ నిధులను, ఆర్.డి.ఓలను ఆర్గనైజ్ చేయడం కోసం , నేను వారం, పది రోజుల క్రితం అధికారులను కూడా కలవడం జరిగింది. భూసేకరణ చట్టం ప్రకారం దీనికి ఒక ప్రొసీజర్ ఉన్నది. ఈ ప్రొసీజర్ ప్రకారంగా ఏమి చేయాలన్నది ఇప్పుడు ప్రయత్నిస్తున్నాము.

అడ్మినిస్ట్రేషన్ యొక్క ఎఫెక్టివ్‌నెస్, సీరియస్‌నెస్ ఎట్లా ఉంటున్నదనేది ప్రత్యేకించి పేదవారికి సంబంధించినటువంటిది. బాగా నోరున్నవాళ్లు, రాజకీయ పలుకుబడి ఉన్నటువంటి వారైతే వారిది ఫటాఫట్‌గా అయిపోతుంది. ఎస్సీ, ఎస్టీలకు నోరు లేదు కాబట్టి మూడు సంవత్సరాలనుండి డబ్బులు ఉన్నా కూడా ఎందుకు భూసేరణ చేయలేదు? ఎందుకు ఇవ్వలేదనే వాటికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిషోర్‌బాబు: అధ్యక్షా, గత మూడు సంవత్సరాలలో చూసినట్లయితే 2014-15వ సంవత్సరంలో భూసేకరణ క్రింద సాంఘిక సంక్షేమ శాఖ రూ.27.8 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. 2015-16వ సంవత్సరంలో రూ.50.17 కోట్లు ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ కొరకు వాటిని ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం కూడా నిధులు ఉన్నాయి. అయితే, చిన్న టెక్నికల్ ఇష్యూ ఒకటి సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. కొత్త భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేయడానికి ఒక కాంపిటెంట్ అథారిటీని మనం నోటిఫై చేయాలి. కొత్త భూసేకరణ చట్టం ప్రకారం ఆర్.డి.ఓ కాంపిటెంట్ అథారిటీ. ఆర్.డి.ఓ ద్వారా భూసేకరణ జరగాలి. రెవెన్యూ డిపార్టుమెంటుకు ప్రపోజల్స్ పంపించాము. ఆర్.డి.ఓను కాంపిటెంట్ అథారిటీగా నోటిఫై చేయాలి. రెండు వారాల్లో ఈ నోటిఫికేషన్ వస్తుంది. ఆర్.డి.ఓ కాంపిటెంట్ అథారిటీ అని నోటిఫికేషన్ రాగానే ప్రాసెస్ మొదలు పెడతాము. గౌరవ సభ్యులు చెప్పినటువంటి అంశాలను కూడా నోట్ చేసుకున్నాను. తప్పకుండా ఈ సమస్యను పరిష్కారం చేసి భూసేకరణ చేస్తాము.

## నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు

ప్రశ్న నెం.9520 (60)

సర్వశ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మేకా శేషుబాబు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) జాతీయ ప్రాజెక్టులుగా ప్రకటించబడిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014 నుండి, భారత ప్రభుత్వం నుండి అందిన నిధుల వివరాలు ఏమిటి?

ఆ) ఇప్పటి వరకు ఖర్చు చేసిన వ్యయం వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రివర్యులు (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు):

అ) రాష్ట్రంలో ఏకైక జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కోసం భారత ప్రభుత్వం నుండి, 2014వ సంవత్సరం నుండి 2016 డిసెంబరు వరకూ రూ.2,916.54 కోట్ల మేరకు నిధులు అందాయి.

ఆ) జాతీయ ప్రాజెక్టుపై ఖర్చు చేసిన మొత్తం వ్యయం రూ.3253.07 కోట్లు.(2016, డిసెంబర్ వరకు)

ఈ మధ్య జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పోలవరం జాతీయ ప్రాజెక్టుకు ఇరిగేషన్ కాంపోనెంట్‌కు నూరు శాతం నిధులు పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నందుకు మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి, అదే విధంగా మన రాష్ట్రంలో కేంద్ర మంత్రులుగా ఉన్నటువంటి శ్రీ వెంకయ్యనాయుడుగారు, శ్రీ అశోక్‌గజపతిరాజుగారు, శ్రీ సుజనాచౌదరిగారు, శ్రీమతి నిర్మలాసీతారామన్‌గారు కేంద్ర ఆర్థికమంత్రి, శ్రీ అరుణ్‌జైట్లీ గారు పార్లమెంటు సభ్యులు, రాజ్యసభ సభ్యులందరూ కూడా ఈ ప్రాజెక్టుకు నాబార్డు నుండి నిధులు రావడంలో సహాయం చేశారు.

ఉ. 10.50

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: ఈ ప్రాజెక్టుని ఎట్టి పరిస్థితుల్లో కూడా 5 సంవత్సరాల్లో పూర్తి చేయాలని, 2018 కల్లా నీళ్లివ్వాలని, 2019 కల్లా పూర్తి చేయాలనే పట్టుదలతో కేంద్ర జలవనరుల శాఖామంత్రిణి ఉమాభారతి గారు ప్రత్యేకమైన శ్రద్ధతో నాబార్డు నిధులు గానీ, 100 శాతం నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రజల తరఫున, మీ తరఫున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసున్నాను. ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వచ్చిన ప్రతిసారి 56 సార్లు ఉమా భారతి గారిని, మోడీ గారిని కలిసి పోలవరం ప్రాజెక్టు సబ్జెక్టు లేకుండా కలవలేదు. ఢిల్లీకి ఎప్పుడు వెళ్లినాసరే పోలవరం ప్రాజెక్టుకు త్వరితగతిన నిధుల మంజూరు గురించి అడిగి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మీ ద్వారా ధన్యవాదాలు చెబుతున్నాను అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: ఈ సభ వారందర్నీ అభినందిస్తూ తీర్మానం చేసిందండీ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అవును అధ్యక్షా.

SRI.PILLI SUBHASH CHANDRA BOSE: Chairman Sir, I am also very thankful to the Hon’ble Prime Minister and also our Hon’ble Ministers of the State. అయితే, ఈ పోలవరం ప్రాజెక్టుని 5 సంవత్సరాల్లోపు పూర్తి చేస్తామని చెబుతున్నారు. అసలు ప్రణాళిక ఏమిటి? స్ట్రక్చర్స్ అన్నీ కూడా 5 సంవత్సరాల్లో పూర్తవుతాయా? లేక అదనంగా ఏమన్నా టైం తీసుకుంటారా? అప్పటికి ఎంత వ్యయమౌతుందని అంచనా వేస్తున్నారు? వాటర్ అలొకేషన్ విషయానికివస్తే, గోదావరి నుండి కృష్ణా నదికి 8 టిఎంసిల నీళ్లు పంపించడానికి పట్టిసీమ దగ్గర ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని నిర్మించడం జరిగింది. దాని ద్వారా ఇప్పటికే నీళ్లు వెళుతున్నాయి. ఆ 8 టిఎంసీల నీరు ఎప్పుడైతే కృష్ణా బేసిన్‌లో కలిసిందో, ఆటోమ్యాటిక్‌గా ఎగువ రాష్ట్రాల వాళ్లు నికర జలాల్లో 35 టిఎంసిల నీళ్లు విత్‌డ్రా చేస్తారు. అదిప్పటికే

ప్రారంభమయ్యిందా? లేదంటే ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తరువాతే ఆ కండీషన్ అప్లై అవుతుందా? దయచేసి వివరించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు – గుంటూరు): అధ్యక్షా, మనకున్న ఏకైక జాతీయ ప్రాజెక్టు ఈ పోలవరం ప్రాజెక్టు. ఇటీవల జరిగిన పరిణామాల్లో మొత్తం ఖర్చును కేంద్రం ఇస్తున్నందుకు సంతోషం, వారికి ధన్యవాదాలు. 2014లో రాష్ట్ర విభజన సమయంలోనే కేంద్ర ప్రభుత్వం దీన్ని జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేసింది. అప్పటి నుండి నిధుల విడుదల చూస్తే, 2014–2015లో రూ.240 కోట్లు, 2015–2016లో రూ.595 కోట్లు, 2016–2017లో రూ.100 కేంద్రం ఇచ్చింది. ఈ మూడు కలిపి రూ.935 కోట్లు వచ్చింది. మొన్న నాబార్డు నుండి రూ.1981 కోట్లు వచ్చింది. ఈ మొత్తం కలిపినా రూ.2916 కోట్లు. దీనికంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక ఐదారు వందల కోట్లు అదనంగా ఖర్చుపెట్టింది. అంటే ఈ గణాంకాలు నేను ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నానంటే – ఈ తీరుగా అలొకేషన్స్ వస్తుంటే, 2018, 2019నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పి, బడ్జెట్ కేటాయింపులు మాత్రం ఈ రకంగా తక్కువగా వస్తే ఎలా పూర్తి చేయగలుగుతారు? మీకు కేటాయింపులు ఈ విధంగా వచ్చి, బడ్జెట్ అంచనాలు విపరీతంగా పెరిగిపోతుంటే ఏం చేస్తారు? ఈ రోజుల్లో బడ్జెట్ అంచనాలు ఏవిధంగా పెరిగిపోతున్నాయి సార్!

మొట్టమొదట 2005–2006లో రూ.10,000 కోట్లతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం, 2010–2011 నాటికల్లా రూ.16,000 కోట్లు అయ్యింది. ఇటీవల అంచనాల మేరకు రూ.40,000 కోట్లు దాటింది. ఇంకో రెండేళ్లు గనుక దాటిందంటే రూ.50,000 కోట్లు దాటేట్లుగా ఉంది. ఇంత ఫాస్ట్‌గా కాస్ట్ ఎస్కలేషన్ పెరిగిపోతుంటే, అంచనాలు పెరిగిపోతుంటే ఒక ప్రణాళికేమన్నా మీ దగ్గర ఉందా? ఇన్ని సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఇంతింత ఇవ్వబోతోంది, మేం పూర్తి చేస్తామనే ఒక నిర్దిష్టమైన ప్రణాళిక, ఫలానా సమయానికి పూర్తి అవుతుందనే కమిట్‌మెంట్ ఏమన్నా ఉందా? నాబార్డు రుణంగా గానీ, వాళ్ల గ్రాంట్‌గా గానీ ఏవిధంగా నిధులు ఇవ్వబోతున్నారనేది కూడా దయచేసి మంత్రి గారు వివరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మేకా శేషుబాబు(స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి): అధ్యక్షా, ఈ జాతీయ ప్రాజెక్టుకు సంబంధించి 2019 నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ, ఇప్పటికే 3 సంవత్సరాలు కావొస్తోంది. ఇప్పటివరకు 25 శాతం పనులు కూడా అవ్వలేదు. అంతేగాకుండా, ల్యాండ్ అక్విజిషన్‌లో భాగంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి అమౌంట్స్ కూడా ఇవ్వని కారణంగా అక్కడి రైతులందరూ కూడా అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ అమౌంట్స్ అన్నీ కూడా ఎప్పటిలోగా ఇస్తారు? దీనికి సంబంధించి 75 శాతం పనులు రెండు సంవత్సరాల్లో పూర్తి అవుతాయా అన్న అనుమానం అందరిలోనూ ఉంది. ఏదో తూతూ మంత్రంగా పూర్తి చేసి మేం పూర్తి చేశామన్న విధంగా కాకుండా కేంద్ర సహకారం తీసుకుని యుద్ధ ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, అన్ని జిల్లాల్లోనూ సాగునీటికి, త్రాగునీటికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని నేను కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి, it is a different question. ఇటీవల చాలామంది నీటిపారుదల రంగ నిపుణులు, రిటైర్డు ఇంజనీర్లు ఒకరకమైన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. నేను ప్రాజెక్టు తొందరగా పూర్తి కావడానికి వ్యతిరేకం కాను. నీళ్లు తొందరగా వస్తే నాకు ఇబ్బందేం లేదు. సమస్యేమిటంటే 800 మీటర్ల మేర స్పిల్ వేని బాంబింగ్ ద్వారా, డైనమైట్స్ ద్వారా గానీ తీసేయాల్సిన అవసరముంది. అలాగే, చాలా లోతుకి కాంక్రీట్ వేయాల్సిన అవసరముంది. ఈ

కాంక్రీట్ వేయడం, స్పిల్‌వే కన్‌స్ట్రక్షన్, డయాఫ్రం వాల్, కాపర్ డ్యాం మొదలైనవన్నీ ఒకేసారి త్వరత్వరగా పూర్తి చేయాలని, 2018, 2019 ఎన్నికల వాగ్దానాలు, ఎన్నికల మ్యానిఫెస్టో వంటి ఒత్తిడులతో కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్లు రావాల్సిన వ్యవహారాలుండగా, త్వరత్వరగా చేసేటువంటి ఈ కార్యక్రమంలో డ్యాం భద్రత మీద కాంప్రమైజ్ అవ్వడం జరుగుతోందని నిపుణులైన ఇంజనీర్లు చాలామంది చాలా ఆర్టికల్స్ రాశారు. గౌరవ మంత్రివర్యులకు ఆ విషయాలు తెలిసే ఉంటాయి. దీని మీద నా విజ్ఞప్తి ఏమంటే – ఈ తొందరపాటులో మంగళసూత్రం మరిచిపోయినట్లుగా ప్రాజెక్టు పనులు చేయకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, స్వాతంత్ర్యం రాకముందే 1942 ప్రాంతంలో సర్ ఆర్థర్ కాటన్ గారు కానివ్వండి, మద్రాస్ ప్రెసిడెన్సీకి సంబంధించిన చీఫ్ ఇంజనీర్ దివాన్ బహదూర్ వెంకట కృష్ణ అయ్యర్ గారు గానీ అప్పటి ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిపాదించారు. మళ్లీ 1942లోనే వెంకట కృష్ణ అయ్యర్ గారు, ఈ ప్రాంతానికి సంబంధించి 150 అడుగుల్లో డీటెయిల్డ్ ప్రాజెక్టు స్టడీ చేశారు. ఎంతోమంది మహానుభావులు ఈ ప్రాజెక్టును ఎక్కడ నిర్మించాలనే దాని మీద 13 చోట్ల పరిశీలన చేశారు. స్వాతంత్ర్యం రాకముందు రూ.120 కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తి చేద్దామనుకున్నారు. 1946లోనే డీటెయిల్డుగా ఇన్వెస్టిగేషన్ చేయడానికి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ కూడా తేది.22.04.1946లో జీఓ నెం.1140ని విడుదల చేసింది. తరువాత, Dr.J.L.Savage, Retired Chief Designs Engineer, USBR, Denver, USA, Dr.Karl Terzaghi, Professor of soil mechanics and engineering geology, Harvard University, USA. ఈయన్ని Father of soil mechanics అని కూడా అంటారు. ఈ మహానుభావులందరూ కూడా డ్యాం సైట్‌లో పనిచేశారు. మీరు నేను కాదు అధ్యక్షా. ఇవాళ ఒక జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు, రిటైర్డ్ సి.డబ్ల్యు.సి.ఛైర్మన్ పాండ్యా, 20 మంది ప్రఖ్యాత సాంకేతిక నిపుణుల్ని తీసుకువచ్చి డ్యాం సైట్‌లో 2 రోజులు పడుకున్నారు.

ఉ. 11.00

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: ముఖ్యమంత్రి గారు 20 సార్లు, నేను 14 సార్లు వెళ్లాము. గౌరవ సభ్యులు ఎన్నిసార్లు వెళ్లారో తెలియదు. దయచేసి ఒక మహాకార్యక్రమం, పుణ్యకార్యక్రమం జరుగుతున్నది. ఇంతమంది మహానుభావులు ఇచ్చిన నివేదికలు ఉన్నాయి. దేశంలో అత్యున్నతమైన ఇంజనీర్లు 20 మంది డ్యామ్ సైట్‌లో రెండు రోజులు కూర్చుని టైం బౌండ్ లోపల ఏ విధంగా చేయాలని డిజైన్స్ ఫైనలైజ్ చేశారు. ఈ మధ్యనే సెంట్రల్ వాటర్ కమీషన్ ఛైర్మన్ రిటైర్ అయ్యారు. రిటైర్ అయ్యే ముందు ఆయన ఒక రోజు డ్యామ్ సైట్‌లో ఉండి నా జన్మ ధన్యమైంది, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్‌కు సంతకం పెడుతున్నాను అని చెప్పి అక్కడ నుండి వెళ్లారు. ప్రతి నెలా 20 మంది చీఫ్ ఇంజనీర్లు, రూర్కి యూనివర్శిటి మరియు ఐఐటి ఢిల్లీ నుండి ఇంజనీర్లు, సెంట్రల్ వాటర్ కమీషన్ మరియు పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు వీళ్లందరూ కూడా timely action తీసుకుంటున్నారు అధ్యక్షా. వాళ్ల సూచనలకనుగుణంగా రాష్ట్రంలోని జలవనరుల శాఖాధికారులు, సంబంధిత అధికారులు ఆ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కాబట్టి, వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకోవాలని నేను కోరుతున్నాను.

Mr. S.O. Harper, Retired Chief Engineer, USBR and USA, Sir Murdoch MacDonald and Partners, Consulting Engineers, London – ఈ నలుగురు నిపుణులే కాకుండా చీఫ్ ఇంజనీర్ ఎన్. గోవిందరాజు అయ్యంగార్ 1947వ సంవత్సరం అగస్టు 5,6 తేదీలలో డ్యాం నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేసి బెస్ట్ స్థలమని నిర్ధారించారు. అంతేగానీ ఈ స్థలాన్ని దేవినేని ఉమా గానీ మరెవరో నిర్ధారించింది కాదు అధ్యక్షా. Father of the soil mechanics గా ప్రపంచం గుర్తించిన ప్రఖ్యాత ఇంజనీర్లు, ఎంతోమంది మహానుభావులు కలిసి గోదావరి నది ప్రవహించే 13 ప్రదేశాలను తిరిగి వారు

నిర్ణయం చేసిన స్థలంలో ఈ రోజున సెంట్రల్ వాటర్ కమీషన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు స్పిల్‌వే పనులు చేపట్టారు. దీనికి ఇంత ఎక్స్‌ర్‌సైజ్ జరిగింది.

1970వ సంవత్సరంలో పోలవరం ఇన్వెస్టిగేషన్ నిమిత్తం ఒక సర్కిల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 1978వ సంవత్సరంలో ప్రాజెక్టు నివేదికను సమర్పించారు. 1980-81వ సంవత్సరంలో శ్రీ టి.అంజయ్య గారు శంకుస్థాపన చేసి వచ్చారు. అప్పుడు ఆయన నేను శంకుస్థాపన చేసి వచ్చాను, హైదరాబాదుకు నీళ్లిస్తారు అని చెబితే ఆ రోజున అందరూ నవ్వారు. ఈ రోజున మేము పట్టిసీమ నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తాము, ఈ మేరకు ఆ నీళ్లని రాయలసీమకు ఇస్తామని చెబితే మమ్మల్ని చూసి ఏ విధంగా ఎగతాళిగా నవ్వారో ఆ విధంగానే ఆనాడు శ్రీ టి. అంజయ్య గారిని చూసి కూడా నవ్వారు. తరువాత కథ మొదలైంది. ఇంతమంది మహానుభావులు, ఇంత చరిత్ర ఉన్న డ్యాం లో 2004వ సంవత్సరంలో రూ.633 కోట్లకు స్పిల్‌వే పనులకొరకు టెండర్లు పిలిచారు. ECR Damకు రూ.883 కోట్లకు టెండర్లు పిలిచారు. మొత్తం వీటన్నింటినీ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు టెండర్లను క్యాన్సిల్ చేశారు. 2009, సెప్టెంబరు 2 వ తేదీన డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారి పార్థివ దేహం అక్కడ ఉండగానే, పవర్ ప్రాజెక్టును కలిపి టెండరును అప్‌లోడ్ చేశారు. సమయం వచ్చినప్పుడు వివరంగా చెబుతాను. ప్రీక్లోజర్ కాంట్రాక్టర్లను పిలిపించి క్యాబినెట్ అనుమతి లేకుండా రూ.100లు స్టాంప్ పేపరు మీద టెండర్లను ప్రీక్లోజ్ చేసి రాజశేఖర రెడ్డి గారు చనిపోయిన రోజునే మళ్లీ పవర్ ప్రాజెక్టును కలిపి టెండరును అప్‌లోడ్ చేశారు. ఇదీ గత చరిత్ర. రోశయ్యగారు వచ్చిన తరువాత రెండు సంవత్సరాల కాలం ముందుకు వెళ్లలేదు. మళ్లీ శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ గారు వచ్చిన మూడు సంవత్సరాలలో 2013వ సంవత్సరంలో Transstroyకి 5 సంవత్సరాలు అంటే 2018 వరకూ పని అప్పగించారు. మేము 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చాము. ఇవన్నీ చూసిన తరువాత పోలవరం ప్రాజెక్టు అథారిటీ దృష్టికి తీసుకువెళ్లి వాళ్ల సూచనలకు అనుగుణంగా ఇవాళ ప్రాజెక్టు పనులను పరిగెత్తిస్తున్నాము.

స్పిల్‌వే, కాంక్రీట్ డ్యాం పనులు, గేట్ల నిర్మాణం పనులు, కాపర్ డ్యాం పనులకు సంబంధించినవి కూడా సెంట్రల్ వాటర్ కమీషన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ సూచనలకు అనుగుణంగా ముందుకు వెళుతున్నామని గౌరవ సభ్యులు, రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే అనేకమార్లు డ్యాం దగ్గరకు రావడమే కాకుండా, ప్రతి సోమవారం పోలవరం పనుల విషయాలను అధికారులతో మాట్లాడి పర్యవేక్షిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని ఈ రోజు జరగవలసిన క్యాబినెట్‌ను కూడా 22వ తేదీకి పోస్ట్‌పోన్ చేశారు. ఈ రోజు శాసన సభ, శాసనపరిషత్తు సమావేశాల అనంతరం ముఖ్యమంత్రిగారు పోలవరం ప్రాజెక్టుపై సమీక్ష చేపడతారు. ఎందుకంటే ఢిల్లీ నుండి పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులు వస్తున్నారు. వారు డ్యాం సైట్‌లో virtual inspection చేసినప్పుడు మన అధికారులైన చీఫ్ ఇంజనీర్ డ్యాం సైట్‌లో ఉండి చూపిస్తారు. ఈనాడు మనం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముఖ్యమంత్రిగారు పోలవరం ప్రాజెక్టు అథారిటీ సూచనలకనుగుణంగా, డిజైన్స్‌కు అనుగుణంగా అధికారులు పనిచేస్తున్నారు. డ్యాం నాణ్యతా ప్రమాణాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు జరుగుతున్నాయి. అన్ని విషయాలలోనూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. నేను కూడా శని, ఆది వారాల్లో ఒకరోజు తప్పనిసరిగా డ్యాం దగ్గరకు వెళ్లి, డ్యాం సైట్‌లోనే రెవ్యూ చేసుకుని మరల సోమవారం ముఖ్యమంత్రిగారి కార్యాలయంలో జరిగే రెవ్యూకి మేమందరం హాజరవుతున్నాము.

అధ్యక్షా, ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరినీ నేను ఆహ్వానిస్తున్నాను. సమావేశాల అనంతరం తమరు, గౌరవ సభ్యులు అందరూ ఒకసారి అక్కడకు రావాలని కోరుతున్నాను. పట్టిసీమ ప్రాజెక్టు విషయంలో కూడా అందరూ ఇది అసాధ్యం, జరగదు అని అన్నారు. 8 టిఎంసిలతో రూ.2,500 కోట్ల

విలువ చేసే పంటను మొదటి సంవత్సరం పండించాము. ఈ సంవత్సరం మెట్టప్రాంతాలైన పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలకు 55 టిఎంసిలు నీటిని ఇవ్వడం జరిగింది. అలాగే, 48 టిఎంసిలు ప్రకాశం బ్యారేజి దగ్గరకు తీసుకువచ్చాము. ప్రకాశం జిల్లా కారంచేడు మండలంలో 50 నుండి 60 బస్తాలు ధాన్యం పండింది. అలాగే, నాలుగు జిల్లాల్లో కూడా 10లక్షల 74వేల ఎకరాల్లో పంట పండించాము. పోలవరం ప్రాజెక్టు దగ్గరకు గౌరవ సభ్యులను ఆహ్వానిస్తున్నాము. అంతేకాకుండా గౌరవ సభ్యులు తెలిపిన విధంగా 80 టిఎంసిల విషయం కర్ణాటక, మహారాష్ట్రల దగ్గర, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు దగ్గర ఎస్ఎల్పిలు పెండింగ్‌లో ఉన్నాయి. 1980 గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్‌లో నిర్ణయాలు జరిగిపోతాయి. ఆ 80 టిఎంసిల గురించి ఈనాడు మనం తీసుకున్న నిర్ణయాలు కావు. వాటికి సంబంధించి ట్రిబ్యునల్స్‌లో మా వాదనలను వినిపిస్తున్నాము. సుప్రీంకోర్టులో ఎస్ఎల్పి ఉన్నది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్ వచ్చింది. రాష్ట్ర ప్రజలకు మా ఆవేదన చెప్పుకోవాలి. ఆల్మట్టి డ్యాం 5 మీటర్లు ఎత్తు పెంచుకోవడానికి కర్ణాటక రాష్ట్రానికి జడ్జిమెంట్ రూపంలో అవకాశం వచ్చి కూర్చుంది. ఆరోజున శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటీషన్ వేయకపోతే ఒక శాసనసభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనిని మా నాయకుడు శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు నన్ను సుప్రీంకోర్టుకు పంపించి నా చేత స్పెషల్ లీవ్ పిటీషన్‌ను వేయించారు. ఆ తరువాత ప్రభుత్వం స్పందించింది. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల జడ్జిమెంట్ వచ్చింది. కేస్ డిస్పోజ్ చేయమని సుప్రీంకోర్టులో నారీమన్ లాంటి పెద్దలు వచ్చి వాదనలు వినిపిస్తున్నారు.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 80 టిఎంసిలు ఎలా పంచుతారు అని అడిగారు. ఆ విషయాలన్నీ ట్రిబ్యునల్స్‌లో ఉన్నాయి, సుప్రీంకోర్టులో ఉన్నాయి, దానికనుగుణంగా మేము ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలియచేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రప్రభుత్వం సెంట్రల్ వాటర్ కమీషన్, ఇతర అధికారులు సాంకేతిక అంశాలలో నిమగ్నమై ఉన్నారు. CSMRS, New Delhi, Government of India వారు పర్యవేక్షిస్తున్నారు. CWPRS, Pune, Government of India వారు కూడా ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్నారు. IIT, Delhi, Professors పోలవరం అథారిటీ, సెంట్రల్ వాటర్ కమీషన్ సూచనలకనుగుణంగా పనిచేస్తున్నారు. IIT, Roorkee Professors, Geological Survey of India, GoI వాళ్లు కూడా ఇన్‌వాల్వ్ అయ్యారు. డిజైన్ కన్సల్టెన్సీ పార్టుకు సంబంధించి ఇండో-కెనెడియన్ ఇన్‌స్టిట్యూట్ వారు ఇన్‌వాల్వ్ అయ్యారు. ప్రతినెలా వీరందరూ వస్తున్నారు. డ్యాం సైట్ దగ్గరకు వచ్చి కూర్చుంటున్నారు. కాబట్టి, గౌరవ సభ్యులు వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 2004వ సంవత్సరంలో రూ.2,533 కోట్లు ఖర్చయింది. 2009వ సంవత్సరంలో రూ.2,911 కోట్లు ఖర్చయింది. 2014 నుండి ఈ రోజు వరకూ రూ. 3,553 కోట్లు ఖర్చయిందని గర్వంగా చెబుతున్నాను.

ఉ. 11.10

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: ఆ ఏడు ముంపు మండలాలను మన రాష్ట్ర భూభాగంలో కలపడం కోసం ఆర్డినెన్స్ ఇవ్వాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోట్ పంపిస్తే, ఆనాటి కేంద్రప్రభుత్వం తేది.02.03.2014 నాడు తీసుకున్న నిర్ణయాన్ని మీకు తెలియజేస్తున్నాను. “While scrutinizing the section pertaining to the Polavaram Multi-Purpose National Project, it was felt that an amendment to the Section 3 of the Andhra Pradesh Reorganisation Act, 2014 was necessary if the Project was to be implemented expeditiously and to facilitate smooth and full rehabilitation, resettlement as well as ensure administrative contiguity. Consequently, a Note dated 1st March, 2014 was prepared for the approval of the Cabinet for bringing the amendment by issuing an Ordinance. The Cabinet in its meeting held on the 2nd March, 2014 declined the request for issuing the Ordinance and directed that an appropriate Bill will be introduced on the subject in the next Session of

the Parliament.” తేది.02.03.2014 నాడు డా. మన్మోహన్‌సింగ్ గారి ఆధ్వర్యంలో క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు ఏడు ముంపు మండలాలను మన రాష్ట్ర భూభాగంలో కలపడానికి ఆర్డినెన్స్ ఇచ్చిన తర్వాత అది రాష్ట్రపతి కార్యాలయానికి మరియు పార్లమెంటుకు వెళుతుందని గౌరవసభ్యులకు తెలుసు. ఆ తర్వాత బిల్లు వస్తుందని, తేది.02.06.2014 నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందని, నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడుతుందని, ముంపు మండలాలు ఒక రాష్ట్ర భూభాగం నుంచి మరొక రాష్ట్ర భూభాగానికి రావాలంటే ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదించాలని కూడా తెలుసు. ఇన్ని తెలిసి కూడా పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా మేము చట్టంలో పెట్టామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత దుర్మార్గమైన చర్య చేపట్టిన తర్వాత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రమాణస్వీకారం చేయకుండా శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఢిల్లీ వెళ్లి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారిని కలిసి వాస్తవాలు చెప్పి జూన్, 2014 తర్వాత ముంపు మండలాలు ఈ రాష్ట్ర భూభాగంలో కలవవని, దానికోసం ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదం కావాలి కాబట్టి పార్లమెంటు సమావేశాలను నిర్వహించి ఆర్డినెన్స్‌ను ఇచ్చి పార్లమెంటులో బిల్లు చేయాలని చెబితే, ఆయన కూడా పెద్దమనసుతో శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారిని, శ్రీ వెంకయ్యనాయుడు గారిని రాష్ట్రపతి గారి వద్దకు పంపించి, ఆర్డినెన్స్‌పై సంతకం పెట్టించి, క్యాబినెట్‌లో ఆ ఆర్డినెన్స్‌ను ఆమోదింపజేసి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టారు. శ్రీ నరేంద్ర మోడి గారు ప్రధాని అయిన తరువాత తీసుకున్న మొదటి రెండు నిర్ణయాలలో ఒకటి ఈ ఏడు ముంపు మండలాలను మన రాష్ట్రంలో కలపడం. అందుకు తెలుగు ప్రజలందరూ గర్వపడాలి మరియు గుర్తుపెట్టుకోవాలి. దానివల్లనే నేడు పోలవరం కల సాకారమైంది. “ముఖ్యమంత్రిగా నేను ప్రమాణస్వీకారం చేయాలంటే, పోలవరం ప్రాజెక్టు కల సాకారం చేయాలంటే ఈ ఏడు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపడం కోసం ఆర్డినెన్స్ రావాలి, బిల్లు రావాలని” శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కోరిన మీదట, శ్రీ వెంకయ్యనాయుడు గారు, శ్రీ అశోక్ గజపతిరాజు గారు, శ్రీ సుజనా చౌదరి గారు, కేంద్రమంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారు మరియు ఇతరులు ఎంతో శ్రద్ధ పెట్టి చేయడం వల్లనే నేడు పోలవరం ప్రాజెక్టు కల సాకారమవ్వబోతోంది. ఈ అంశంపై చాలా సబ్జెక్టు ఉంది. మిగిలిన అంశాలు వచ్చినపుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఏవిధమైన కార్యక్రమాలు చేయడం జరిగిందో తమరిద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, పోలవరం చరిత్ర దగ్గర నుంచి ఇటీవల జరుగుతున్న వాటన్నింటి గురించి మంత్రిగారు చెప్పారు. కానీ, మేము వేసిన ప్రశ్న ఏమిటంటే, 2014వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి విడుదలైన నిధులు చాలా పరిమితంగానే ఉన్నాయి. ప్రస్తుత ప్రాజెక్టు అంచనా సుమారు రూ. 40,000 కోట్లు దాటింది. పోలవరం ప్రాజెక్టు కోసం ఎప్పుడెప్పుడు ఎన్నెన్ని నిధులు విడుదల అవుతున్నాయి? 2018-19వ సంవత్సరానికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని చెప్పారు కాబట్టి దీనికి ఏదైనా నిర్దుష్టమైన ప్రణాళిక ఉన్నదా అనేది మంత్రిగారు తెలియజేయాలని నేను అడిగాను.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, దేశంలో 16 జాతీయ ప్రాజెక్టులు ఉన్నాయి. 2014వ సంవత్సరం నుంచి అస్సాంలోని కుల్సీ డ్యామ్ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పోలవరం ప్రాజెక్టు గురించి నేను ఇంతకుముందే చెప్పాను. అరుణాచల్‌ప్రదేశ్‌లోని Noa-Dihing Dam Project కోసం 2013వ సంవత్సరం నుంచి ఇంతవరకూ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ ప్రాజెక్టుకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్న రేణుకా డ్యామ్ ప్రాజెక్టుకు 2015వ సంవత్సరం నుంచి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. హిమాచల్‌ప్రదేశ్‌లోని జిస్పా హెచ్.ఇ. ప్రాజెక్టుకు ఇంతవరకూ ఒక్క పైసా కుడా రాలేదు. హిమాచల్‌ప్రదేశ్‌లోని Kishau Multipurpose Project కోసం

ఇంతవరకూ ఒక్క పైసా కూడా రాలేదు. జమ్ము మరియు కాశ్మీరులోని Ujh Multipurpose Project కోసం 2013వ సంవత్సరం నుంచి ఇంతవరకూ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. మహారాష్ట్రలోని Gosikhurd Irrigation Project కోసం 2007-08వ సంవత్సరం నుంచి సుమారు రూ. 2900 కోట్లు విడుదల చేయడం జరిగింది. మధ్యప్రదేశ్‌లోని Ken Betwa Link Project కోసం ఇంతవరకూ ఒక్క పైసా కూడా రాలేదు. పంజాబ్‌లోని షాపూర్‌కండి డ్యామ్ ప్రాజెక్టు కోసం 2009వ సంవత్సరం నుంచి ఇంతవరకూ సుమారు రూ.26 కోట్లు విడుదల చేయడం జరిగింది. పంజాబ్‌లోని రవి వ్యాస్ లింక్ ప్రాజెక్టు కోసం కూడా ఇంతవరకూ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఉత్తరప్రదేశ్‌లోని Saryu Nahar Pariyojna ప్రాజెక్టుకు సుమారు రూ.1,159 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఉత్తరాఖండ్‌లోని Lakhwar Multipurpose Project కోసం కూడా ఒక్క పైసా విడుదల చేయలేదు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని తీస్తా బ్యారేజి ప్రాజెక్టు కోసం సుమారు రూ.178 కోట్లు విడుదల చేయడం జరిగింది. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చట్టంలో పెట్టామని వారు గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చు అయినా సరే దీనిని మూడు సంవత్సరాలు లేదా ఐదు సంవత్సరాలలో పూర్తిచేయాలని ఏమాత్రం పెట్టలేదు. ఆ ఏడు ముంపు మండలాలను మన రాష్ట్రంలో కలపలేదు. దేశంలో ఉన్న 16 జాతీయ ప్రాజెక్టులు పై విధంగా ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీ నరేంద్ర మోడీగారి దృష్టికి ఇవన్నీ తీసుకువస్తే, శ్రీ అరుణ్‌జైట్లీ గారు, ఉమాభారతి గారు శ్రద్ధ వహించి నాబార్డు నిధులను తీసుకువచ్చి ఆర్థికశాఖ ద్వారా direct funding చేయడం జరుగుతోంది. ఎందుకంటే, మీకందరికీ తెలుసు, కేంద్ర బడ్జెట్ నుంచి నిధులు రావాలంటే 16 రాష్ట్రాల నుంచి పంచాయితీలు ఉన్నాయి. అందువల్ల, నలుగురు మంత్రులు కలిసి ఢిల్లీలో శ్రీ చంద్రబాబునాయుడు గారితో సమావేశాన్ని ఏర్పాటుచేసి నాబార్డు నుంచి డైరక్టుగా రూ.1,981 కోట్ల చెక్‌ను ఇవ్వడం జరిగింది. ఆ నిధులు వచ్చేలోగానే శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు దూరదృష్టితో రాష్ట్రప్రభుత్వ నిధుల నుంచి అడ్వాన్సుగా పోలవరం ప్రాజెక్టు పనులకోసం ఖర్చుచేసి నాబార్డు ద్వారా నిధులను తీసుకువస్తే, అభినందించడానికి వారికి నోరు రావడం లేదు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న జాతీయ ప్రాజెక్టులకు నిధులు రాని పరిస్థితులుంటే, నేడు శ్రీ నరేంద్ర మోడీ గారు, కేంద్ర మంత్రులు శ్రద్ధపెట్టి నాబార్డు నిధులను తీసుకువచ్చి డైరక్టుగా లింక్‌చేయడం జరిగింది. చేసిన పనులకు కూడా మరొక రూ.500 కోట్లు, మార్చినాటికి మరొక రూ.1000 కోట్లు కావాలని రాష్ట్రం నుంచి మనం కేంద్రాన్ని అడుగుతున్నాము. వచ్చే బడ్జెట్‌లో అడ్వాన్సుగా పోలవరం ప్రాజెక్టు పనులకు ఖర్చుచేయడం కోసం రూ.7,000 కోట్లు కేటాయించుకున్నాము. మేము ఈవిధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని ముందుకు వెళుతూ ఉంటే వారు నాణ్యత మరియు నిధుల గురించి మాట్లాడుతున్నారు. "Government of India will provide funds 100% of balance irrigation component as on 01.04.2014 through NABARD." చాలా స్పష్టంగా కేంద్ర క్యాబినెట్‌లో ఆవిధంగా చెప్పడం జరిగింది. తప్పకుండా ఈ పనులన్నీ నాబార్డు మరియు కేంద్రప్రభుత్వ సహాయంతో రాష్ట్రప్రభుత్వం శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో 2018వ సంవత్సరానికల్లా గ్రావిటీతో నీరు తీసుకువస్తుందని, 2019వ సంవత్సరానికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం జరుగుతుందని తెలియజేస్తూ, తమరిద్వారా గౌరవ సభ్యులందరికీ పోలవరం ప్రాజెక్టును చూసే అదృష్టాన్ని మరియు అవకాశాన్ని కల్పించమని నేను కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: (మైకు లేకుండా) అధ్యక్షా, 2018 లేదా 2019వ సంవత్సరానికి టెక్నో ఎకనమిక్ షెడ్యూలు గురించి చెప్పాలి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి మారాలి. అక్కడ ఎల్ అండ్ టి సంస్థ, జర్మనీకి చెందిన Bauer Company రెండు సీజన్లలో 24 గంటలూ కాలంతో పాటు పరిగెడుతూ పనిచేస్తున్నారు. గోదావరి నదిలో 200 నుంచి 300 అడుగుల లోతుకు వెళ్లి

అక్కడున్న రాయిలోనుంచి ప్లాస్టిక్ కాంక్రీట్ వేసుకుని పనులను చేస్తున్నారు. అక్కడ జరుగుతున్న ప్రాజెక్టు పనులను చూసే అదృష్టం, అవకాశం కలగకుండా ఇక్కడకు వచ్చి టెక్నికాలటీ గురించి మాట్లాడుతున్నారు. నదీ గర్భంలో నేడు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరుగుతోంది. జర్మనీకి చెందిన Bauer Comany మరియు ఎల్ అండ్ టి సంస్థలు దాని నిర్మాణాన్ని చేపట్టారు. 52 బ్లాకుల కాంక్రీట్ నిర్మాణం పోలవరం ప్రాజెక్టు అథారిటీ మరియు సెంట్రల్ వాటర్ కమీషన్ ప్రతినెల పర్యవేక్షించడం జరుగుతోంది. ఎర్త్ ఎస్కవేషన్ కూడా మొత్తం స్పిల్ వే పనులు, ఫీల్డ్ ఛానెల్ గానీ, స్పిల్ వే అప్రోచ్ పనులు గానీ కాలానికి అనుగుణంగా పూర్తిచేయడం జరుగుతోంది. జూన్ నెలకల్లా గోదావరికి వరద వస్తుంది. జూన్ నెల నుంచి డిసెంబరు నెల వరకూ మేము అక్కడ పనులను చేయలేము. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఏ పని ఎప్పుడు చేయాలి, ఏ పని ఎలా చేయాలనేది పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సెంట్రల్ వాటర్ కమీషన్‌కు అనుగుణంగా మేము ముందుకు వెళుతుంటే వీళ్లు ఇక్కడ కూర్చొని ఆ అనుమతి ఉన్నదా, ఈ అనుమతి ఉన్నదా అని మమ్మల్ని అడుగుతున్నారు. దయచేసి జరుగుతున్న పోలవరం ప్రాజెక్టు పనులను చూసి ఆనందపడి, తెలుగువాడిగా గర్వపడమని తమరిద్వారా నేను వారిని కోరుతున్నాను.

ఉ. 11.20

MR. CHAIRMAN: Now, I will take-up Item No: II. All the papers are deemed to have been laid on the Table of the House.

**2.PAPERS TO BE LAID ON THE TABLE**:

1. Copies of the Annual Reports of the Andhra Pradesh Power Generation Corporation Limited, for the Years, 2014-15 and 2015-16, as required under Section 394 of the Companies Act, 2013.
2. A copy of the Annual Report of the Andhra Pradesh Power Development Company Limited, for the Year, 2015-16, as required under Section 394 of the Companies Act, 2013.
3. Copies of the 16th,1st and 2nd Annual Reports of the Andhra Pradesh Electricity Regulatory Commission, for the Years, 2014-15 (01.04.2014 to 02.11.2014) (pertains to erstwhile APERC), 2014-15 (03.11.2014 to 31.03.2015) and 2015-16, as required under Sections 104 and 105 of the Electricity Act, 2003.
4. A copy of the Notification issued in G.O.Ms.No.42, Agriculture & Cooperation (AGRI.III) Department, dated 24th May, 2016, as required under Section 39 (6) of the Acharya N.G. Ranga Agricultural University Act, 1963.
5. A copy of the Annual Report and Audited Statement of Receipts and Expenditure of the Andhra Pradesh Labour Welfare Board, for the Year, 2015-2016, as required under Section 31 read with Rule 24 of the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987 and Rules 1988.
6. A copy of the 1st Annual Report of the Amaravati Metro Rail Corporatiom Limited, for the Year, 2015-2016 (29.10.2015 to 31.03.2016), as required under Section 395 of the Companies Act, 2013 (Central Act No.18 of 2013).

Now, I will take-up Item No.III in the Agenda.

**3.GOVERNMENT MOTIONS:**

SRI P. NARAYANA, HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION (DEPUTIZING SRI YANAMALA RAMAKRISHNUDU, LEADER OF THE HOUSE):

Chairman Sir, on behalf of Sri Yanamala Ramakrishnudu, Leader of the House, I beg to move:

“ That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2017-2018, in the manner required under Rule 263 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.”

“ That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2017-2018, in the manner required under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.”

“ That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2017-2018, in the manner required under Rule 264 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.”

MR. CHAIRMAN: Now, the question is that:

“ That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2017-2018, in the manner required under Rule 263 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.”

“ That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2017-2018, in the manner required under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.”

“ That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2017-2018, in the manner required under Rule 264 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.”

(PAUSE)

The Government Motions were adopted.

Now, there is an announcement

**4.ANNOUNCEMENT**

In accordance with the regulations made by me for the conduct of the Elections according to the principle of Proportional Representation by means of Single Transferable Vote, I fix the following programme of dates for the elections to the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2017-18.

| | | | |
|---|---|---|---|
| 1 | Last date for filing of Nominations | : | Upto 3.00 P.M. on 24.03.2017 (Friday) |
| 2 | Date of scrutiny of Nominations | : | At 11.00 A.M. on 25.03.2017 (Saturday) |
| 3 | Last date for withdrawal of Candidatures | : | Upto 3.00 P.M. on 28.03.2017 (Tuesday) |
| 4 | Date on which a Poll shall, if necessary, be held | : | Between 09.00 A.M. and<br>2.00 P.M. on 31.03.2017 (Friday) |

మిస్టర్ ఛైర్మన్: గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రిగారి సమాధానాన్ని శాసనసభలో పూర్తిచేశారా?

శ్రీ కె.అచ్చెన్నాయుడు: శాసనసభలో ముఖ్యమంత్రిగారి సమాధానం ఉంది. ఈ లోపు బడ్జెట్‌మీద కొంతమంది సభ్యులు మాట్లాడితే ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు వారు మాట్లాడతారు.

MR. CHAIRMAN: We will go for Tea-Break. After Tea-Break, we will continue with the discussion on the Budget. Now, Tea-Break for 15 Minutes.

(Then, the House was adjourned at 11.23 a.m. for Tea-Break for 15 minutes)

* * *

మ. 12.10

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12-11 P.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Now, I will take-up Item No.V of the Agenda i.e. General Discussion on Annual Financial Statement (Budget) for 2017-18. Sri Pilli Subhash Chandra Bose, you initiate discussion.

SRI PILLI SUBHASH CHANDRA BOSE (Assembly Constitution): Respected Chairman Sir, గౌరవ ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన 2017-18వ సంవత్సరపు బడ్జెట్ మీద మాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒకసారి మన రాష్ట్ర బడ్జెట్‌ను పరిశీలన చేస్తే 2013-14వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.1,40,714 కోట్ల బడ్జెట్, 2014-15వ సంవత్సరంలో రాష్ట్రం విడిపోయిన తరువాత మొదటి సంవత్సరం రూ.1,11,823 కోట్లు. అదేవిధంగా 2015-16వ సంవత్సరం రూ.1,13,000 కోట్లు, 2016-17వ సంవత్సరం రూ.1,38,000 కోట్లు, ప్రస్తుతం అంటే 2017-18వ సంవత్సరం రూ.1,56,999 కోట్లు. తెలంగాణ రాష్ట్రం అయితే రూ.1,44,000 కోట్లు. అంటే రెండు రాష్ట్రాలు కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టిన బడ్జెట్‌కు రెట్టింపుపైనే ఉంది. అంటే రెండు రాష్ట్రాలు కూడా అంత పురోగతిని సాధించాయి. ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రెవెన్యూ డెఫిసిట్ రూ.416 కోట్లు, ఫిస్కల్ డెఫిసిట్ రూ.23,000 కోట్లు దానిమీద వడ్డీలు పోను ప్రైమరీ డెఫిసిట్ బడ్జెట్ రూ.8,272 కోట్లు. మనరాష్ట్రం కొత్త రాష్ట్రం. రాజధాని లేని రాష్ట్రం. కట్టుబట్టలతో ఇక్కడకు వచ్చిన రాష్ట్రం మనది. అయినా కూడా ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషమే కానీ, లోటు బడ్జెట్ గురించి మనం పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అది పరిమితమైన లోటు. సాధారణంగా కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు కూడా లోటు బడ్జెట్‌ను ప్రవేశపెడతాయి. అలాగే ఒక్కోసారి పెద్దపెద్ద వ్యాపార సంస్థలను చూసుకున్నా అవి కూడా లోటు బడ్జెట్‌నే అనుసరిస్తాయి. కారణం ఏమంటే లోటు బడ్జెట్ ఉంటేనే సేల్స్ మీద దృష్టి పెడతారు. వారికి రావాల్సిన బకాయిల మీద దృష్టి పెడతారు. ప్రొడక్షన్ పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అదేవిధంగా ప్రభుత్వాలకు, ప్రభుత్వాల మనుగడకు కూడా లోటు బడ్జెట్ అమలు చేయడం అనేది ఒక ఆయుధం లాంటిది. ఏ ప్రభుత్వం అయినా అమలు చేస్తుంది. దాని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆలోటు పరిమితికి మించి ఉన్నప్పుడే మనం ఆందోళన చెందాల్సి ఉంటుంది. ఆలోటును భర్తీ చేసుకోవడానికి ఏ విధానాలు అనుసరిస్తున్నారు, తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి, ఇవన్నీ కూడా చాలా స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఆలోటుని ఏవిధంగా భర్తీ చేస్తారో చెప్పలేదు సరికదా, అప్పులు తెచ్చి ఆ లోటును భర్తీ చేసుకోవడం లేక మనకు కేటాయించిన ఫిగర్స్ కాకుండా వీలైనంత వరకూ ఎంత తగ్గించాలో ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే, ఆ ప్రయత్నంలో షెడ్యూల్డ్

కులాల బడ్జెట్ గాని, వెనుకబడిన కులాల బడ్జెట్ గాని, ఫీజు రీయింబర్సుమెంట్ గాని ఆరోగ్య పథకాలు వంటివి సాధారణంగా బలైపోతుంటాయి. లోటును భర్తీ చేసుకునే విధానాన్ని గురించి కొద్ది సమయంలో మీదృష్టికి తీసుకువస్తాను.

ఇక ఒకసారి మనం డెఫిసిట్ చూస్తే 2014-15వ సంవత్సరంలో రూ.-12,064 కోట్లు, 2015-16వ సంవత్సరంలో రూ.-17584 కోట్లు, 2016-17వ సంవత్సరంలో రూ.-20,497 కోట్లు, 2017-18వ సంవత్సరం రూ. -23,000 కోట్లు. ప్రతీ సంవత్సరం డెఫిసిట్ పెరుగుతూ వస్తోంది. డెఫిసిట్ ఉన్నప్పుడు సాధారణంగా జి.డి.పిని చూస్తే భారతదేశంలో అత్యంత వేగంగా జి.డి.పి పెరుగుతున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. సాధారణంగా ఈ నాలుగు రోజులు సెలవులు వచ్చినప్పుడు మా ఎకనామిక్స్ లెక్చరర్‌ని అడిగాను, జి.డి.పి పెరుగుతున్నప్పుడు లోటు తగ్గాలా, పెరగాలా, బడ్జెట్ చూస్తున్నప్పుడైతే రెవెన్యూ లోటు పెరిగిపోతోంది. అది వాస్తవమా ఆ విధంగా రెవెన్యూలోటు పెరగవచ్చా అని అడిగితే, ఎప్పుడైతే జి.డి.పి పెరుగుతుందో సహజంగానే రెవెన్యూ లోటు కూడా తగ్గుతుందని చెప్పారు. కానీ, విచిత్రంగా జి.డి.పి శరవేగంగా పెరిగిపోతోంది. అదే వేగంతో రెవెన్యూలోటు కూడా పెరిగిపోతోంది. మరి దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మన ఆర్థిక వేత్తలు చెబుతున్నది సత్యమా, అసత్యమా? మీకు ఏవిధంగా చెబుతున్నారు, ఏ విధంగా పెరుగుతోంది? అనేది ఒక్కసారి ఆలోచించాలి. భారతదేశం యొక్క జి.డి.పి చూస్తే 7.1 శాతం ఉంది. డీమానిటైజేషన్ తరువాత 6.6 శాతంకు తగ్గిందని కేంద్రప్రభుత్వం చెబుతోంది. రాష్ట్ర జి.డి.పి చూస్తే బడ్జెట్ స్పీచ్‌లో 10.99 శాతం అని చెప్పారు. ఒకసారి ఇంటర్‌నేషనల్ మానిటరీ ఫండ్ వారు ఇచ్చిన నివేదిక చూస్తే భారతదేశ వృద్ధిరేటు 2017వ సంవత్సరంలో 7.608, 2013వ సంవత్సరంలో 6.39 శాతం, 2014వ సంవత్సరంలో 7.24 శాతం, 2015వ సంవత్సరంలో 7.56 శాతం, 2016వ సంవత్సరంలో 7.67 శాతం, 2017వ సంవత్సరంలో 7.68 శాతం. 2013వ సంవత్సరం నుండి 2017వ సంవత్సరం వరకు చూస్తే కేవలం 1శాతం మాత్రమే పెరుగుతోంది.

మ. 12.20

అధ్యక్షా, యావరేజ్ అంత నెమ్మదిగా పెరుగుతున్నప్పుడు, మన జిడిపి చూస్తే మాత్రం ఇప్పుడు 10.99%గా ఉంది. మన సరిహద్దు రాష్ట్రాలైన ఒరిస్సాలో 6.16%, కర్ణాటకలో 6.2%, మహారాష్ట్రలో అంటే ముంబాయిలో 8% ఉంది. Bombay is the economic capital of our country. అక్కడ అత్యధిక పారిశ్రామిక ఉత్పత్తులు ఉంటాయి, అక్కడ జిడిపి రేటు ఎక్కువగా ఉండాలి. కానీ, అక్కడ 8% మాత్రమే ఉంటే, మన రాష్ట్రంలో అత్యంత వేగంగా, శరవేగంగా 10.99%కి పెరిగింది. అదే వాస్తవమైతే, 2050వ సంవత్సరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలోకి మన రాష్ట్రం వెళ్లబోతోంది అని చెబుతున్నారు, కానీ మనం అప్పటి వరకూ కూడా ఆగవలసిన పనిలేదు. ఎందుకంటే భారతదేశంలోనే అత్యంత వేగంగా మన రాష్ట్ర జిడిపి పెరుతున్నప్పుడు, వేగంగా వృద్ధి రేటు పెరుగుతుంది అనుకున్నప్పుడు 2050వ సంవత్సరం వరకు కూడా మనం ఆగవలసిన పనిలేదు. ఇప్పుడే వృద్ధిరేటు శరవేగంగా పెరిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని మనం సగర్వంగా చెప్పుకోవచ్చు.

అసలు జిడిపిని పరిశీలిస్తే, GDP is calculated basing on agriculture production growth, industrial production growth, service sector growth. ఈ మూడింటి విలువల్ని తీసుకుని మనం ఆర్థికవృద్ధిరేటుని లెక్కిస్తాము. శరవేగంగా సాగుతున్న మనరాష్ట్రంలో ఈ ఫిగర్ 10.99%గా ఉంది. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ వాళ్లు లెక్కించి ఇచ్చిన ఫిగర్‌లలో, అగ్రికల్చర్ గ్రోత్‌ని తీసుకుంటే, world average GDP in agriculture is 3.1%. అందులో మన రాష్ట్ర జిడిపిని తీసుకుంటే 10.99%. మనది వ్యవసాయాధారిత రాష్ట్రం, పారిశ్రామిక ఉత్పత్తులు ఎక్కువగా రావు. దానిని మనం అంగీకరించాలి. మన

రాష్ట్ర జిడిపి 10.99%, భారతదేశం మొత్తం జిడిపి 6.6%. అంటే మనం ఇంటర్నేషనల్ రికార్డులను కూడా అధిగమించాము. ఇది నిజంగా వాస్తవమైతే మనం అభినందించాలి. అది నిజమా, కాదా? అని ఆర్థిక వేత్తలు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆడిటర్స్‌ని కూడా కలిశాను, ఎవరిని అడిగినా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంత శరవేగంగా మనం జిడిపి పెరిగిందని చెబుతున్నప్పుడు ఎందుకు మనం లోటు బడ్జెటులో ఉన్నాము. అంత అవసరం మనకు లేదు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులకోసం మనం ఎదురు చూడాల్సిన అవసరం లేదు. రుణాల కొరకు బ్యాంకుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం కూడా లేదు. మరి దీని మీద ప్రభుత్వం విశ్లేషణ చేసి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మనకున్న వ్యవసాయ విస్తీర్ణం ఎంత? ఇప్పుడే చెప్పాను మనది వ్యవసాయాధారిత రాష్ట్రం. వ్యవసాయం అత్యంత ప్రధానమైన వనరు. 2013-14వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు, అధికారంలోకి వచ్చిన తరువాత 13జిల్లాల్లో అన్ని పంటలు కలిపి మనకు సాగయిన భూమి 43.86 లక్షలహెక్టార్లు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు సంవత్సరం మన పదమూడు జిల్లాలలకి కలిపి సాగుభూమి 43.86 లక్షలహెక్టార్లు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి సంవత్సరం అంటే 2014-15వ సంవత్సరంలో 40.96 లక్షలహెక్టార్లు. అంటే 2.9 లక్షలహెక్టార్లు తగ్గింది. అంటే 93% సాగుభూమి ఉంది. 2015-16వ సంవత్సరంలో అయితే 36.34 లక్షలహెక్టార్లు, అంటే 83% సాగుభూమి, అంటే 7.55 లక్షలహెక్టార్లు తగ్గింది. అదే 2016-17వ సంత్సరంలో అయితే 38.62 లక్షలహెక్టార్లు, అంటే 88% సాగుభూమి, అంటే 5.24 లక్షలహెక్టార్లు తగ్గింది. అంటే ప్రతి సంవత్సరం తగ్గుతుంది. అదే రబీ క్రాప్‌లో అయితే 13 జిల్లాల్లో అన్ని పంటల సాగు విస్తీర్ణం 2013-14వ సంవత్సరంలో 27.26 లక్షలహెక్టార్లు, 2014-15 సంవత్సరంలో 23.19 లక్షలహెక్టార్లు, అంటే 83% సాగు చేశారు, అంటే 0.7లక్షల హెక్టార్ల సాగువిస్తీర్ణం తగ్గింది. 2015-16వ సంవత్సరంలో 22.76, అంటే 83%, that is equal to -4.5 lakhs hectors. 2016-17వ సంవత్సరంలో అయితే, 19.47లక్షల హెక్టార్లు అంటే 71% సాగు అయ్యింది, అంటే 5.9% తగ్గింది. ఈవిధంగా ప్రతి సంవత్సరం తగ్గుతూ వచ్చింది కానీ, ఎక్కడా పెరగలేదు.

అధ్యక్షా, కరవు మండలాలు చూస్తే, మనకు మొత్తం 664 కరవు మండలాలు. వాటిలో ఏవిధంగా చూసి మనం కరవు మండలాలు ప్రకటించామంటే, 2014-15వ సంవత్సరంలో 238 అంటే 35.8% కరవు మండలాలుగా ప్రకటించినవి. 2015-16 అయితే 359 అంటే 54%, 2016-17 అయితే 301 అంటే 45.33%. ఇంకా విచిత్రం, దారుణమేంటంటే, అనంతపురం, కర్నూలు, ప్రకాశం వీటిలో మొత్తం అన్నీ మండలాలు కరవు మండలాలే. అది చాలా దురదృష్టకరం. అంత దుర్భిక్షమైన పరిస్థితుల్లో మనం ఉన్నాము. వర్షపాతం విషయానికి వస్తే, వర్షపాతం 2015-16లో 27% తక్కువగా ఉంది. అది గవర్నరుగారి ప్రసంగంలో కూడా చెప్పారు. ఒకపక్క వ్యవసాయ సాగు విస్తీర్ణం తగ్గింది. మరో ప్రక్క ఈ మూడు సంవత్సరాల్లో అత్యధికంగా కరవు మండలాలు ఉన్నాయి. మరోపక్క గణనీయంగా పంట తగ్గింది. ఇటువంటి పరిస్థితుల్లో వృద్ధిరేటు ఎందుకు పెరిగింది అని అడిగితే ప్రభుత్వం ఆక్వాలో చాలా గణనీయమైన అభివృద్ధి సాధించాము, చాలా ఎక్కువగా ఎగుమతులు చేస్తున్నామ, అందుకే మనకు అగ్రికల్చర్ వృద్ధి రేటు బాగా పెరిగిందని చెబుతున్నారు. మన దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా అక్కడ చేపల మార్కెట్‌లోకి వెళితే చెబుతుంటారు. వేరే రాష్ట్రాలకు కూడా వెళ్లాము. అక్కడ ఆంధ్రచేపలు బాగా ఫేమస్ . దాదాపు కృష్ణాజిల్లా నుంచి, పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఇంచుమించు అన్ని రాష్ట్రాలకు అధికశాతం ఎగుమతవుతాయి. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే దానిలో మన రాష్ట్ర వాటా అది కూడా కేవలం కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల

నుంచి వెళ్లేది 60% వాట, వాటి తరువాత నెల్లూరు వస్తుంది. అంత అత్యధికంగా మన రాష్ట్రం ఉత్పత్తి చేస్తుంది. మరి దాని పరిస్థితి ఏవిధంగా ఉందంటే, 16,17 వ తేది ఏప్రియల్ పదహారవ తేదీ నుంచి ఆగస్టు 31 వరకు నీరు లేక చెరువులు ఎండిపోయాయి. 2015-16వ సంవత్సరంలో 31% వృద్ధి రేటు ఉంటే, 2016-17 వ సంవత్సరంలో 45% వృద్ధి రేటు ఉందని మనకు ప్రభుత్వం చెబుతుంది. ఇక ఈ సభ కానీ, తమరు కానీ ఆలోచించవలసిందేంటంటే, MPEDA ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ, మన ఎగుమతుల వాటా వారు చెప్పిన ప్రకారం 30%. మన గౌరవ ఆర్థికమంత్రి గారు చెప్పిన ప్రకారం 45% మనం ఎగుమతులు చేస్తున్నామని చెబుతున్నారు.

మ. 12.30

అధ్యక్షా, ఎందుచేత ఆ ఫిగర్‌కి ఈ ఫిగర్‌కి తేడా ఉంది? అసలు ఎక్కడైనా దానిమీద కనీసం అధికారులతో పరిశీలన చేయించారా? కనీసం ఒకటి, రెండు శాతం వరకు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. దాని మీద పెద్దగా పరిశీలన చేయవలసిన అవసరం కూడా లేదు. కానీ, 30-31 శాతం అని నివేదికలు చెపుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వమేమో 45 శాతం మేరకు ఎగుమతులు చేస్తున్నామని చెపుతున్నారు. అసలు ఎందుకంత వ్యత్యాసం కనపడుతోంది? వాటిమీద ఒక పరిశీలన చేయకుండా ఈ వృద్ధి రేటును ఎందుకలా పెంచుకుంటూ పోతున్నారు? ఒక ప్రక్క economic GDPని పెంచుకుంటున్నాము. అందులో ఒక ప్రక్క వ్యవసాయానికి సంబంధించిన జిడిపి ఎక్కువగా ఉందని చెపుతున్నారు. కానీ, మన రాష్ట్రంలో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయి. ఎందుకంటే, మన రాష్ట్రంలో వర్షపాతంలేదు, సాగు విస్తీర్ణం తగ్గడం వలన రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు లేక చెరువులు ఎండిపోతున్నాయి. ఎగుమతులను పరిశీలిస్తే 30 శాతం అని నివేదికలు చెపుతుంటే, మీరేమో 45 శాతం వృద్ధి సాధించామని చెపుతున్నారు. అసలు ఈ ప్రభుత్వం ఇంత తేడాలో ఈ వృద్ధి రేటు పెంచుతున్నారో, మనందరికీ తెలుసు. మొన్ననే సభలో పెద్దలు శ్రీ సి. రామచంద్రయ్య గారు మాట్లాడుతూ కొన్ని అంశాలను చెప్పారు. ఆరోజున వారిని సరిగ్గా మాట్లాడనివ్వలేదు. ఆయన ఆర్థిక వేత్త కాబట్టి ప్రభుత్వానికి మరిన్ని సూచనలు, సలహాలు ఇచ్చేవారేమో. సభకు మరిన్ని వివరాలు చెప్పి ఉండేవారు. అసలు ఈ వ్యత్యాసం ఎందుకు కనపడుతోందంటే, జిడిపి మీద ఆధారపడి బ్యాంకులు ఋణాలు ఇస్తూ ఉంటాయి కాబట్టి, ఈ ప్రభుత్వం అంకెలు పెంచుకుంటూ పోతోంది అనేది చాలా స్పష్టంగా చెప్పకతప్పదు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులలో ఎందుచేత ఈ జిడిపి రేట్లు పెరుగుతున్నాయి? అసలు ఇది సాధ్యమా? ఇందులో చాలామంది ఆర్థిక వేత్తలకు అనుమానాలు ఉన్నాయి. అలాగే, చాలామంది గౌరవ సభ్యులకు కూడా అనుమానాలు ఉన్నాయి. అలాగే, పత్రికలు కూడా ఈ అంకెలు కరెక్టు కాదని ఘోషిస్తున్నాయి. ఈ అంకెలు నిజంగా సరైనవే అయితే గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తాము. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ, ఈ అంకెలు కరెక్టు కానప్పుడు, ఎందుకు ఈ అంకెలను చెప్పుకోవలసి వస్తోందో, దానికి ఈ ప్రభుత్వం సమాధానం చెప్పవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకు ముందు చెప్పినట్లుగా అప్పులకు సంబంధించిన విషయాలను కూడా తమ ద్వారా సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. As per the CAG Report on State Finances 2014-15, the total debt of united Andhra Pradesh was Rs.1,66,522.32 crores - ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న అప్పు దాదాపు రూ.1,66,522.32 కోట్లు. దానికి మన రాష్ట్రం విడిపోయిన తరువాత, ఆ అప్పు మన రాష్ట్ర వాటాగా మన మీద ఎంత పడిందంటే అధ్యక్షా - రూ.97,123.93 కోట్లు. ఆ అప్పుని మన వాటాగా ఇచ్చారు. దానిని మనం తీర్చుకోవలసిన పరిస్థితి వచ్చింది. కానీ, రానున్న బడ్జెట్‌ను చూస్తుంటే, 31-03-2018 నాటికి ఈ అప్పు

ఎంతవరకు పెరుగుతుందంటే అధ్యక్షా – రూ.2,16,026.58కోట్లకు పెరుగుతుంది. అంటే, ఎంత అప్పు పెరిగిపోతోంది ఒకసారి ఆలోచన చేయండి.

అధ్యక్షా, మన మీద ఎప్పుడైతే అప్పు పెరిగిందో, వాటిని మనం ఏ రకంగా తగ్గించుకోవాలో ఆలోచన చేయాలి. లేకపోతే, ఈ ఇచ్చిన అంకెలన్నీ కూడా వృధా అయిపోతాయి. ఇవన్నీ కరెక్టు అని నమ్మే పరిస్థితి ఉండదు. అలాగే, వీటివలన ఎవరికీ న్యాయం జరిగే పరిస్థితి ఉండదు. ముఖ్యంగా బలహీన వర్గాలకు గానీ, ఎడ్యుకేషన్ ఫీల్డు మొదలైనవన్నీ నాశనం అయిపోతున్నాయి. ఏ విధంగా ఈ అప్పులను తగ్గించాలనే దానికి స్పష్టమైన సమాధానాలను ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇటువంటి పరిస్థితులలో మనం సహజంగానే జీతాలను ఇవ్వలేని పరిస్థితి వస్తూ ఉంటుంది. తద్వారా మనం ఓ.డి.కి (ఓవర్ డ్రాఫ్ట్‌కి) వెళుతూ ఉంటాము. నాకు ఒకసారి ఒక విషయం గుర్తుకు వస్తోంది.

"గౌరవనీయులు, పూజ్యులు శ్రీ కె. రోశయ్య గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వచ్చారు. సాయంకాలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. ఆ ప్రెస్ మీట్‌లో రోశయ్య గారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం నేను ఆర్థిక మంత్రిగా ఉన్నంతకాలం మా ప్రభుత్వం ఎప్పుడూ కనీసం ఒక్కసారి కూడా ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోలేదని అన్నారు. అది ఒక గర్వంగా నేను చెప్పుకుంటూ ఉంటాననే మాట కూడా చెప్పారు.

అప్పుడు ఒక ప్రెస్ రిపోర్టర్ ఆయనని అడిగారు – వారికి అవకాశం ఉంది కాబట్టి, తెచ్చుకోలేదు. మీకు అవకాశం ఉంది కాబట్టి, మీరు వాడుకుంటున్నారు. అందులో తప్పేం చేశారని అడిగారు. అప్పుడు రోశయ్యగారు వెంటనే ఇచ్చిన సమాధానం ఏమిటంటే – మన గ్రామాలలో కానీ, పట్టణాలలో కానీ స్మశాన వాటికలు ఉంటాయి. అక్కడకి ఎక్కువగా ఎప్పుడు వెళతామంటే ఎవరైనా చనిపోయినప్పుడు వెళతాము కానీ, పార్కులలో విహారానికి కూర్చోవడానికి అన్నట్లుగా ఆ స్మశానలలోకి వెళ్ళం కదా! అంటే, అలా ఓ.డి. తీసుకునే ప్రభుత్వాలు అంటే, గతంలో 21 సార్లు ఓ.డి.ని తీసుకున్నారు. అంటే, ఆ ప్రభుత్వాలు 21సార్లు చచ్చిపోయాయన్న మాట. అది చెప్పడానికే నేను ఈ మాట చెప్పాను. నువ్వు నాకు మంచి ప్రశ్న వేశావు" అని ఆయన సమాధానం చెప్పారు.

అధ్యక్షా, మనం ఈ అంశాలను జోక్‌గా తీసుకున్నా, దానిలో చాలా అంతరార్థం ఉంది. ఆ ఓ.డి.ని తీసుకునేటప్పుడు కూడా మనకు ఎప్పుడైనా, ఎవరికైనా ఆపదలు వచ్చినప్పుడు కానీ, లేదా అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడు కానీ, మనకు కాని పరిస్థితులలో అప్పుకోసం వెళతాము. అందులో తప్పు లేదు. ఎప్పుడైనా అవసరమైనప్పుడు, అత్యవసరమైనప్పుడు మనం అప్పుకోసం వెళ్ళవచ్చు, అప్పును కూడా తీసుకోవచ్చు.

అధ్యక్షా, నేను కూడా మధ్యతరగతి కుటుంబంలో నుంచే వచ్చాను. ఎప్పుడైనా బంధువులు అకస్మాత్తుగా వస్తే, మా ఇంట్లో పాలు లేకపోతే, ప్రక్క వాళ్ళింట్లోంచి పాలు తెచ్చుకునే వాళ్ళం. అలాగే, మనం గొప్పలకు పోయి, వాళ్ళకు రూ.10,000లు అప్పు చేసి పట్టుచీరలు, పట్టుబట్టలు పెడితే ఎంతటి తప్పో అందరికీ తెలుసు. ఈనాడు మన రాష్ట్రంలో అప్పులు పెరుగుతూ ఉంటే, అటువంటి చర్యలు చేపడుతున్నారు కాబట్టే, మనకు అప్పులు పెరుగుతున్నాయనేది వాస్తవం. వీటికి సంబంధించి కూడా ప్రభుత్వం తగిన పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా 31-03-2018 నాటికి బడ్జెట్ వ్యయం రూ.2,16,026 కోట్లు. ఇది బడ్జెట్‌లో కాగ్ చెప్పిన అంకెలే. ఈ విధంగా పెరిగిపోయిన బడ్జెట్‌ను మనం ఏ విధంగా సర్దుబాటు చేసుకోగలం? అలాగే, మనం కేటాయించిన కేటాయింపులను ఏ విధంగా ఫుల్‌ఫిల్ చేయగలమో ప్రభుత్వం ఆలోచించుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అలాగే, ప్రభుత్వం ప్రజలలో నమ్మకాన్ని కలిగించాలి. ప్రజలలో కాన్ఫిడెన్స్‌ని నెలకొల్పాలి. ఇది చాలా ముఖ్యం అధ్యక్షా. ఈనాడు బడ్జెట్‌లో అటువంటి కాన్ఫిడెన్స్ ఫిగర్స్ ఇవ్వలేదని, అందులో కేవలం 50 శాతం మాత్రమే నిధులను కేటాయించడం, మొదలైనవి ఎన్నో అంశాలు ఉన్నాయి. అధ్యక్షా, వాటన్నింటిని కూడా త్వరలో తమ ముందుకు తీసుకువస్తాను.

అధ్యక్షా, ఇటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెడితే మాత్రం ప్రజలలో విశ్వాసం పోతుంది. ప్రజలకు కూడా మన మీద ఉన్న కాన్ఫిడెన్స్ పోతుంది. అది ఏ పార్టీ అయినా, ఏ ప్రభుత్వమైనా కూడా ఏ కార్యక్రమాలను చేపట్టినా అది ప్రజలలో కాన్ఫిడెన్స్‌ను క్రియేట్ చేసే స్థాయిలో ఉండాలి తప్ప, రాను రాను కాన్ఫిడెన్స్ పోగొట్టుకునే స్థాయిలో మాత్రం మనం ఉండడానికి వీలులేదని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎందుకంటే, మనం కాన్ఫిడెన్స్‌ను ప్రజలలో కలిగించవలసిన అవసరం కూడా ఎంతైనా ఉంది. దయచేసి వీటిని గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు కూడా ఆలోచన చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించి పరిశీలిస్తే, పోలవరానికి సంబంధించి మనం చాలా ఆనందంగా చెప్పుకుంటున్నాము. మనకు పోలవరం ప్రాజెక్టు త్వరలో రాబోతోంది. పూర్తిస్థాయిలో కేంద్రప్రభుత్వం నిధులను విడుదల చేసింది కాబట్టి, ఒక సంవత్సరం ఇంచుమించుగా, 2019వ సంవత్సరానికి అయినా, లేక మరొక 5 సంవత్సరాలు పోయినా ఈ పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. దాదాపుగా 160 సంవత్సరముల నుంచి ఉన్నటువంటి గోదావరి డెల్టా ప్రాంతం స్థిరీకరణ చెందుతుందనీ, గ్యారంటీగా ఉంటుందనే సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాము. నేను కూడా చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే, నేను కూడా గోదావరీ నదీ పరీవాహక ప్రాంతానికి చెందిన వాణ్ణే. అలాగే, గోదావరి డెల్టా ప్రాంతానికి చెందిన వాణ్ణే. ఈ గోదావరి డెల్టా పోలవరం ప్రాజెక్టు వల్ల ఒక ధైర్యం అనేది ఏర్పడుతుంది. కానీ, ఒకసారి ఈ ప్రభుత్వాలు కేవలం పోలవరం ప్రాజెక్టును కట్టేస్తున్నామనే ఆనందాన్ని వ్యక్తం చేసేటప్పుడు, గౌరవనీయులైన తెలంగాణా ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు ఇచ్చిన ప్రకటన గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఒకసారి ఆయన ఇరిగేషన్ పాలసీలకు సంబంధించి ఒక ఇరిగేషన్ పాలసీని రాష్ట్ర శాసనసభలో అనౌన్స్ చేశారు.

అధ్యక్షా, మన ప్రభుత్వం కూడా ఆలోచించవలసింది ఏమిటంటే – తెలంగాణ ప్రభుత్వం వారు ఇరిగేషన్ పాలసీకి సంబంధించి ఏమేమి అంశాలను చేయబోతున్నారో, అందుకు మనం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమిటని, వాటి గురించి పరిశీలన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేగాకుండా, పోలవరానికి సంబంధించి చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. చాలా పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ, ఎందుచేత తెలంగాణా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన పాలసీలో మనకున్నటువంటి ప్రతిబంధకాలు ఏమిటి అనేది కూడా ఒకసారి పరిశీలన చేసినట్లు ఇంతవరకూ ఏ సందర్భంలో కూడా కనిపించలేదు. ఎందుకంటే, ఇది చాలా ముఖ్యమైనది.

అధ్యక్షా, ఈ పోలవరం ప్రాజెక్టు కట్టడం వల్ల, మనకు ఎంత లాభం వస్తుందని ఆలోచిస్తున్నామో, ఎన్ని ప్రయోజనాలు చేకూరతాయని ఆశిస్తున్నామో, ప్రకటనలు చేస్తున్నామో, అందుకు తెలంగాణ ప్రభుత్వం ఏ విధమైన అడ్డంకులను కల్పిస్తున్నదో, ఒకసారి పరిశీలన చేసి, ఆ అడ్డంకులను

అధిగమించడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటో వాటిని ప్రజలకు తెలియచెప్పవలసిన ధర్మం ఈ ప్రభుత్వం పైన ఉన్నదని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం గోదావరి ఉపనదులైనటువంటి ప్రాణహిత – ఇంద్రావతి నదుల నుంచి వచ్చిన నీటినంతటినీ కూడా 365 రోజులు + 90 మీటర్ల నుండి 600 మీటర్ల వరకు ఎత్తిపోతల పథకం ద్వారా తోడి సింగూరు, నిజాంసాగర్, ఎస్ఆర్ఎస్పి రిజర్వాయర్ల ద్వారా నీటిని సుమారు 300 కి.మీ. పొడవు సొరంగంతో కలిపి దాదాపు 1,000 కిలో మీటర్ల దూరం కాలువల ద్వారా 365 రోజులపాటు నీటిని తోడుటకు ఒక పథకం ప్రకారం మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని, పనులను మొదలు పెట్టారు. ఆ పనులు కూడా బచావత్ అవార్డు ప్రకారంగా శరవేగంగా జరుగుతున్నాయి.

మ.12.40

అధ్యక్షా, 75 టి.ఎం.సిల నీటితో ఎనిమిది సార్లు పోలవరం ప్రాజెక్టును నింపవలసిన అవసరముంది. 365 రోజులు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తోడినట్లయితే పొరపాటున కూడా 75 టి.ఎం.సిల నీటితో ఎనిమిది సార్లు పోలవరం ప్రాజెక్ట్ నిండే ప్రసక్తే లేదు. పోలవరం ప్రాజెక్ట్ కింద ఉన్న ఆయకట్టు కాకుండా, పోలవరం ప్రాజెక్ట్కి సంబంధించిన 80 టి.ఎం.సిల నీటిని కృష్ణా నదికి పంపించడం వల్ల గాని, లేదా పోలవరం నీటి వల్ల గోదావరి డెల్టాకు రెండో పంటకు గ్యారంటీ ఇవ్వడంలో గానీ అవకాశముండదనే విషయంలో నిష్ణాతులైనటువంటి ఇంజనీర్లు హెచ్చరిక చేస్తున్నారు. ఎప్పుడైనా ఆ హెచ్చరిక గురించి మీరు ఏమైనా ఆలోచన చేయడం జరిగిందా అని నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా అడుగుతున్నాను. పోలవరం ప్రాజెక్ట్ను కట్టడం అనేది ఎంతో సంతోషకరం. మనమంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాము. కానీ, తెలంగాణ వారి ఇరిగేషన్ పాలసీ వల్ల మనకు వచ్చిన ఈ ప్రతిబంధకానికి ఏ విధంగా అడ్డుకట్ట వేయగలమని, ఏవిధంగా ఆదుకోగలమని పరిశీలన చేసినట్లు కూడా ఎక్కడా చెప్పడం లేదు. పరిశీలన చేసి దానిని వెంటనే అడ్డుకోకపోతే మాత్రం దాని వల్ల ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయని మనం ఆశిస్తున్నామో అన్ని ప్రయోజనాలు కలగవు. పోలవరం రిజర్వాయర్ 75 టి.ఎం.సి ల నీటితో 8 సార్లు నిండే ప్రసక్తే లేదు. అందుచేత వెంటనే దానిమీద విచారణ కమిటీని నియమించి, దానివల్ల మనకు ఎంత నష్టం జరగబోతుందనేది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, విచిత్రమేమిటంటే మార్చి 2016 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేస్తూ, ఏమి చెప్పారంటే గత 47 సంవత్సరాలలో అంటే 1962 నుంచి 2013 వరకు నేను చెప్పబోయే ఫిగర్స్ అన్నీ కూడా obtained from CWC (Central Water Commission) Gauge Stations అది సెంట్రల్ వాటర్ కమీషన్ నుంచి వచ్చిన రికార్డు. వారు చెప్పిందేమంటే పోలవరం ప్రాజెక్ట్ వద్ద 2,631 టి.ఎం.సిలు, పేరూరు వద్ద 2,430 టి.ఎం.సిలు, కాళేశ్వరం వద్ద 1,651 టి.ఎం.సిలు, తుమ్మిడిహట్టి వద్ద 1140 టి.ఎం.సిలు నీరు లభ్యమవుతుందని చెప్పి అదే ప్రామాణికంగా తీసుకొని ఆయన కట్టబోయే ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. దానికి అప్రూవల్ను కూడా తీసుకున్నారు. ఒక ప్రాజెక్టు అప్రూవల్ తీసుకునే ముందు పై రాష్ట్రాలు మరియు కింది రాష్ట్రాల యొక్క అనుమతిని కూడా తీసుకోవాలి. గోదావరి రివర్ బోర్డు యొక్క అనుమతిని కూడా తీసుకోవాలి. ఇక్కడ ఎవరి అనుమతిని తీసుకోలేదు. కేవలం మహారాష్ట్ర యొక్క అనుమతిని తీసుకుని అక్కడ ప్రాజెక్టును నిర్మించితే మనకు నీళ్లు రావు. భవిష్యత్తులో సాగునీటికే కాకుండా త్రాగునీటికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. ఈ అంశంపై దృష్టిని కేంద్రీకరించారా అని ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అలకేటెడ్ వాటర్ను ప్రామాణికంగా తీసుకుని 75 శాతం మన టార్గెట్ను ఫిక్స్ చేసుకుని దానిపై మనం ప్రాజెక్టులు డిజైన్ చేయాలి. ఇక్కడ అలకేటెడ్ వాటర్పై కాకుండా అందుబాటులో ఉన్న నీటిని ప్రామాణికంగా

తీసుకుంటున్నారు కాబట్టి ఇది భవిష్యత్తులో చాలా ప్రమాదకరం, మనం ఆశించిన ప్రయోజనాలు పోలవరం ప్రాజెక్టు వల్ల పొందలేమని, దీనిని ఒకసారి పరిశీలించడం కోసం అనుభవం కలిగిన ఇంజనీర్లతో ఒక కమీషన్‌ను నియమించి ఈ విషయాలన్నీ కూడా వాస్తవమా, కాదా అనేది ఒకసారి పరిశీలించడం కోసం నా వద్ద ఉన్న ఈ నివేదికను నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి లెటర్‌తో పాటు పంపిస్తాను. ఇంజనీర్ల యొక్క నివేదికపై పూర్తి విచారణ జరిపించాలని నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, అంత ఎక్కువ నీరు రాదని మొట్టమొదటసారి National Water Development Agency తేది. 24.07.2016 న ఒక పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇచ్చంపల్లి వద్ద లభించేది 271.6 టి.ఎమ్.సి.ల నీరు మాత్రమే. కానీ, తెలంగాణ ముఖ్యమంత్రి గారు 2,430 టి.ఎమ్.సి.ల నీరు అక్కడ ఉంటుందని దానిని ప్రామాణికంగా తీసుకుని కొత్తకొత్త ప్రాజెక్టులను అక్కడ చేపట్టడానికి ప్రయత్నించడం జరుగుతోంది. మరొక విచిత్రమైన విషయంలో, ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ట్రిబ్యూషన్‌లో రివర్స్ డైరక్షన్‌లో నీరు తోడడం ఎక్కడా ఉండదు. వచ్చిన నీటి ప్రవాహంతో నీటిని తోడుకుంటారు. తెలంగాణ ప్రభుత్వ ఆలోచన ఏమిటంటే, గోదావరి నదిపై ఉన్న ఎస్.ఆర్.ఎస్.పి., ఎల్లంపల్లి ప్రాజెక్టులే కాకుండా దుమ్ముగూడెం, తుపాకుల గూడెం, మేడిగడ్డ, అన్నారం మరియు సందిళ్ల వద్ద **షేక్‌హ్యాండ్** ప్రాజెక్టు కట్టుకోవడమే కాకుండా అదనంగా మరో రెండు బ్యారేజిలు తుపాకుల గూడెం మరియు దుమ్ముగూడెం మధ్య నిర్మించి వరద లేని సమయంలో కూడా రివర్స్ డైరక్షన్‌లో సహజ నీటి ప్రవాహానికి వ్యతిరేకంగా, అంతర్రాష్ట్ర నదీజలాలు వాడుకునే సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నీటిని తోడాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇదే జరిగితే, గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా, పోలవరం ఆయకట్టు పూర్తిగా ఎడారిగా మారిపోయే ప్రమాదముంది, పోలవరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల ఉపయోగం లేదనే మాటను అనుభవజ్ఞులైన ఇంజనీర్లు చెబుతున్నారు. దీనిపై విచారణ జరిపించాలి. దాదాపు రూ.40,000 కోట్లు వెచ్చించి పోలవరం ప్రాజెక్టును నిర్మించేటపుడు ఆశించిన ప్రయోజనాలు మనకు సమకూరకపోతే రైతులు ఇబ్బందిపడే ప్రమాదముంది కాబట్టి దానిపై పూర్తిస్థాయి విచారణ కమిటీని నియమించి సెంట్రల్ వాటర్ కమీషన్‌కు గానీ, కోర్టుకు వెళ్లడం గానీ చేయకుండా వారు యథేచ్ఛగా ప్రాజెక్టులు కట్టుకుంటూ పోతే రాష్ట్రం నష్టపోయే ప్రమాదముంది. పోలవరం స్టోరేజి కెపాసిటీ 75 టి.ఎమ్.సి.లు మాత్రమే. ఆ నీరు పోలవరం ప్రాజెక్టు ఆయకట్టుకు, గోదావరి, కృష్ణా డెల్టా ఆయకట్టుకు పూర్తిగా సరిపోదు కాబట్టి పోలవరం ఎడమ మరియు కుడి ప్రధాన కాలువలు మొదట్లో మరియు కింద కూడా కనీసం 400 టి.ఎమ్.సి.లతో రిజర్వాయర్లను నిర్మించవలసిన అవసరముంది. ఆ విధంగా నిర్మించకపోతే పోలవరం ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న 7.20 లక్షల ఎకరాలు, లిఫ్ట్‌ద్వారా సాగులోకి వచ్చే 16 లక్షల ఎకరాలు గానీ, గోదావరి డెల్టా ఆయకట్టు ఖరీఫ్, రబీ పంటలు కలిపి 20.50 లక్షల ఎకరాలు గానీ, కృష్ణా డెల్టా ఆయకట్టు 13.50 లక్షల ఎకరాలు గానీ మొత్తం 57.20 లక్షల ఎకరాలు పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదముంది కాబట్టి దయచేసి దీనిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి. ఆ విధంగా చేయకపోతే పోలవరం ప్రాజెక్టు వల్ల ఆశించిన ప్రయోజనాలు అందని ప్రమాదముంది. దీనిపై తక్షణమే విచారణ కమిటీని నియమించి అది వాస్తవమా, కాదా అనేది నివేదిక పొందాలి. అంతేగాక, మన రాష్ట్రం యొక్క అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇతర రాష్ట్రాల ప్రాజెక్టులను కూడా తక్షణమే నిలుపుదల చేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రి మరియు ఇతరులు ఏమి చెబుతున్నారంటే, నదుల అనుసంధానం భారతదేశంలోనే మొట్టమొదట నదుల అనుసంధానం అని చెబుతున్నారు. Krishna and Godavari linkage was already done during the British Regime. Godavari western main canal starting from Sir Arthur Cotton Barrage - Dhavaleswaram was connected to Krishna Eastern main canal starting from Prakasam Barrage near Eluru. అది బ్రిటీష్

ప్రభుత్వ కాలంలోనే జరిగింది. The rivers linkage had already working in Andhra Pradesh i.e. Krishna & Penna linkage which was started by late Sri Jalagam Vengalarao garu in 1978. Now, it is linkage of Krishna, Chitravathi, Kundu and penna rivers.

మ. 12.50

Already Krishna water reached Somasila and Kandaleru from Pathipadu regulator, Bonthacherla Regulator, Mylavaram Reservoir and Somasila. అంతకుముందు నుండే ఆ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. ఆ ప్రాజెక్టును స్వర్గీయ శ్రీ జలగం వెంగళరావుగారు ప్రారంభించారు. స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు ఆ ప్రాజెక్టు పనులను కొనసాగించారు. స్వర్గీయ శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి సమయంలో ఎక్కువ పనులు జరిగాయి. ఈ రోజు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారిని మర్చిపోవచ్చు, శ్రీ జలగం వెంగళరావుగారిని మర్చిపోవచ్చు. కానీ, శ్రీ యన్.టి.రామారావు గారిని మర్చిపోవడమేమిటి? ఆయన కూడా దానిని కొనసాగించారు. అదంతా మర్చిపోయి మేమే చేశామని చెప్పడం ఎంత వరకూ న్యాయం అని నేను తమరిద్వారా వారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, National Water Development Agency కు మేము ఒక లేఖను వ్రాశాము. రివర్స్ లింకేజ్ ప్రోబ్లమ్ అనేది ఎప్పుడు ప్రారంభమైంది, అది కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే జరిగిందా, దేశంలో ఇంకేమైనా జరిగినవా అని లెటర్ వ్రాస్తే, Director General of National Water Development Agency శ్రీ మసూద్ హుస్సేన్ ఇచ్చిన సమాధానం ఏమిటంటే, Inter basin water transfer commonly known as Interlinking of rivers is not a new concept. IBWT is a normal water resource project, except that water while being utilized for irrigation etc., is transferred from one reservoir basin to another. Inter linking river projects have been constructed in India for more than 100 years. ఈ రివర్స్ లింకేజ్ ప్రోగ్రామ్ కొత్తగా మీరు పెట్టింది కాదు. 100 సంవత్సరాల క్రితం నుండి ప్రారంభమైందని కేంద్రప్రభుత్వం నుండి సమాధానం వచ్చింది. Periyar vaigai link system, Kurnool – cuddapah canal, Telugu Ganga Project, Anupgarh , sharda link canal, Madhupur Beas, satlej link canal, Indira Gandhi Project and Tehri Dam Project. ఇవన్నీ కూడా 100 సంవత్సరాల క్రితం నుండే గోదావరి లింకేజ్ క్రింద ప్రారంభమైనాయి. ఇవేమి కొత్త కాదు. ఏవిధంగా దీని గురించి చెబుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. Responsible persons who are in respected positions should not give such false statements. వారు గౌరవప్రదమైన పదవులలో వున్నారు. వారు చాలా బాధ్యతాయుతమైన వారు. వంద సంవత్సరాల క్రితం నుండే భారతదేశంలో లింకేజ్ ప్రోగామ్ జరుగుతున్నప్పుడు మేము మొట్టమొదటిగా చేస్తున్నామని తప్పుదారి పట్టిస్తుంటే ఏవిధంగా ప్రజలకు మీ మీద విశ్వాసం కలుగుతుంది? ఇటువంటి స్టేట్‌మెంట్లు కరెక్టుకాదు. వీటిలో మహనీయులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుగారు ప్రారంభించినటువంటి తెలుగుగంగ ప్రాజెక్టు కూడా వుంది. ఆయనను కూడా మరచిపోయేలా మీరు మాట్లాడుతున్నారంటే ఇంత కన్నా దారుణం ఇంకొకటి వుండదు. ఒకసారి పరిశీలన చేసుకోమని ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: కంక్లూడ్ చెయ్యండి సార్.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ప్రభుత్వానికి ఉపయోగపడే డేటాను ఆయన చెబుతున్నారు. కొంచెం టైమ్ ఇవ్వండి. జి.ఎస్.డి.పి మూడు కాంపోనెంట్లలో మొదటిది విద్య, వ్యవసాయం గురించి

చెబుతున్నారు. ఇది కాకుండా పరిశ్రమలు, సర్వీసెస్ గురించి చెప్పాలి. ఆయనకు  కొంచెం టైమ్ ఇవ్వండి సార్.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి: అధ్యక్షా, పోలవరం కట్టేది కేంద్ర ప్రభుత్వం. వారే అన్నీ చూసుకుంటారు. మన ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారు.  కర్నాటకకు నీళ్లు ఇస్తే అది తప్పా?  కర్నాటకకు నీళ్లు ఇస్తున్నారని దానిని కూడా విమర్శిస్తున్నారు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : నదుల అనుసంధానం అనేది కొత్తగా మీరు ప్రారంభించినది కాదు. భారతదేశంలో వంద సంవత్సరాల క్రితం నుంచే వుందని Director General of Central Water Distribution Agency చెప్పింది కాబట్టి అప్పటి నుండే వుంది. ఈ రోజు కొత్తగా వచ్చింది కాదని నేను చెబుతున్నాను. కొత్తగా వచ్చిందని మీరు చెబుతున్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రిగారు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు  గారి గురించి మర్చిపోయి  మాట్లాడుతున్నారు. అది ధర్మం కాదని నేను చెబుతున్నాను కానీ,  నేనేమి తప్పు మాట్లాడలేదు.

మిస్టర్ ఛైర్మన్: కంక్లూడ్   చెయ్యండి సార్? చాలా సేపటి నుండి మీరు మాట్లాడుతున్నారు. ఇంకా చాలా మంది మాట్లాడాలి.

శ్రీ ద్వారపు రెడ్డి జగదీశ్వర్ రెడ్డి:  అధ్యక్షా, కాన్సెప్ట్ ఒకటి వుండేది దానిని ముఖ్యమంత్రి గారు ఇంప్లిమెంట్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు గంగ, యమున నదులను కూడా కలపాలని చెప్పారు.  కానీ, అది సాధ్యం కాలేదు.  ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో నదుల అనుసంధానం అనేది ఆంధ్రప్రదేశ్‌లోనే   సాధ్యమైంది.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ సబ్‌ప్లాన్ మీద కూడా కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తాను. గౌరవ మంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు. కొన్ని విషయాలు చెప్పవలసిన అవసరం వుంది. ఈ అంశం బలహీన వర్గాలకు సంబంధించిన అంశం.  సోషల్ వెల్ఫేర్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను చూసుకున్నట్లయితే 2014-15వ సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాల సబ్‌ప్లాన్ క్రింద ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్ట మొదటి సంవత్సరం  రూ.4,280 కోట్లు కేటాయించారు. కానీ, ఖర్చు పెట్టింది రూ.3,748(రూ.-532 కోట్లు). అంటే తక్కువ ఖర్చుచేశారు.  సమాచార హక్కు చట్టం క్రింద అడిగితే, ఈ లెక్కలన్నీ ప్రభుత్వ సహాయ కార్యదర్శి, ఆర్థిక శాఖ వారు పంపించారు. 2015-16వ సంవత్సరంలో రూ.5,471కోట్లు కేటాయిస్తే రూ.5,183(రూ.-287 కోట్లు). 2014వ సంవత్సరంలో అయితే ట్రైబల్ సబ్‌ప్లాన్ క్రింద  రూ.1,384 కోట్లు  అయితే, కాస్త ఎక్కువగా రూ.1,470 కోట్లు ఖర్చు పెట్టారు. 2015-16వ సంవత్సరంలో కేటాయింపులు రూ.1687 కోట్లయితే రూ.1751(రూ.+64 కోట్లు) ట్రైబల్ సబ్‌ప్లాన్ క్రింద ఎక్కువగానే ఖర్చుచేశారు. 2014-15 గానీ, 2015-16 సంవత్సరంలో గానీ, షెడ్యూల్డ్ కులాల సబ్‌ప్లాన్ క్రింద ఖర్చుచేయని మొత్తం రూ.819 కోట్లు. 2016-17 సంవత్సరంలో డిసెంబరు నాటికి కేటాయింపు  రూ.8,724 కోట్లు (రూ.-4,691 కోట్లు). 2016-17 ట్రైబల్ సబ్‌ప్లాన్ క్రింద అయితే రూ.3,100 కోట్లకు రూ.1,499 కోట్లు (రూ.-1,600 కోట్లు). అంటే, నవంబరు 9వ తేదీ వరకూ వ్యయం కాని మొత్తం 2014-15, 2015-16 సంవత్సరానికి  ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కోసం రూ.7,111 కోట్లు. ఈ మూడు నెలలు కలిపి  మరో రూ.500 కోట్లు కూడా అవుతుంది.  బడ్జెట్‌లో ఎక్కువగా కేటాయించి చివరకు మళ్లీ కోత విధిస్తున్నారు. మరి ఈ విధంగా ఉంటే, ఈ బడ్జెట్‌పై, ప్రభుత్వంపై

ప్రజలకు ఏవిధంగా నమ్మకం కలుగుతుందో ఒకసారి ఆలోచన చేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 01.00

ఏవిధంగా వాళ్ల నమ్మకాన్ని డెవలప్ చేసుకోగలరో ఒకసారి చెప్పండి. ముఖ్యంగా దళితులకు సంబంధించిన కేటాయింపులు ఈ విధంగా చేస్తున్నప్పుడు ఎందుకు విశ్వాసం కలుగుతుందో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. అధ్యక్షా, ఒకసారి..

SRI.RAVELA KISHORE BABU: Sir, one point of clarification.

మిస్టర్ ఛైర్మన్: క్లోజ్ చేయండి. ఇంకా మాట్లాడవలసిన సభ్యులు 20 మంది ఉన్నారు.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, ఈ ఫిగర్స్ అన్నీ నేను చెప్పినవి కాదు. ప్రభుత్వం వద్ద రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు క్రింద నవంబరు, 9 వ తేదీ, 2016 వరకు ఉన్న ఫిగర్స్ చెబుతున్నాను. ఈ సంవత్సరం బడ్జెట్‌వి చెబుతాను. పాతవి కూడా మీరిచ్చిన ఫిగర్సే. ఇవి ప్రభుత్వం ఇచ్చిన ఫిగర్సే. నేనేమీ సొంతంగా చెప్పడం లేదు. లేక, ఎక్కడో పేపర్లోనో చూసి చెప్పడం లేదు. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు క్రింద ఇచ్చినటువంటి సమాచారం ఇది. కావాలంటే మంత్రి గారికి పంపిస్తాను, చూసుకోమనండి. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు క్రింద అందిన సమాచారంపైనే నేను మాట్లాడుతున్నాను.

శ్రీ రావెల కిశోర్‌బాబు: ఛైర్మన్ సార్..

MR.CHAIRMAN: Subhash Chandra Bose garu, one minute.

శ్రీ రావెల కిశోర్‌బాబు: అధ్యక్షా, సభ్యులు రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు క్రింద సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదు. మా వెబ్ పోర్టల్‌లో ఏ డిపార్టుమెంటుకి ఎంత కేటాయింపులు చేశాం, ఎంత ఖర్చయ్యిందనే వివరాలు లబ్దిదారులతో సహా, వాళ్ల అడ్రస్‌లు, ఫోన్ నెంబర్లతో సహా సామాన్య పౌరులు కూడా తెలుసుకునేలా ఉంటాయి. ఆర్టీఐ క్రింద అడగాల్సిన అవసరం లేదు. బహుశా బోస్ గారికి అంత శ్రమ అవసరం లేదు. వెబ్ పోర్టల్‌లోనే సమాచారమంతా దొరుకుతుంది. గతంలోనైతే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అంతా దారిమళ్లించారని ఎన్నోసార్లు చెప్పాము. దోపిడి చేశారు, కుంభకోణాలవన్నీ చేశారు. మా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలోఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ని పార్టీ మ్యానిఫెస్టోలో ఉంచిన విధంగా చిత్తశుద్ధిగా అమలుచేస్తున్న ప్రభుత్వం. బహుశా భారతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున చిత్తశుద్ధితో అమలుచేస్తున్న ప్రభుత్వం మరొకటి లేదని గంటాపథంగా చెప్పగలను. సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు సమాచార హక్కు చట్టం క్రింద నవంబర్ నాటికి ఉన్న ఫిగర్స్ తీసుకున్నారు. కానీ, తాజా గణాంకాల ప్రకారం 2016-2017 సంవత్సరానికి ఇప్పటివరకు ఎస్సీ సబ్‌ప్లాన్, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద 75 శాతం నిధులు ఖర్చయ్యాయి. ఏ డిపార్టుమెంట్లైతే ఖర్చుపెట్టలేదో, ఆ డిపార్టుమెంట్లు ఖర్చుపెట్టే డిపార్టుమెంట్లకు రీఅప్రాప్రియేట్ చేసి రీలొకేట్ చేశాము. దాదాపు రూ.800 కోట్లు రీఅలొకేట్ చేశాము. పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు సుమారు రూ.300 కోట్లు రీఅప్రాప్రియేట్ చేశాము. ఇది మొట్టమొదటిసారిగా జరిగింది. భారతదేశంలో ఎక్కడా కూడా ఒక డిపార్టుమెంటుకు అలొకేషన్ అయిన తరువాత, రీఅప్రాప్రియేట్ చేసి రీఅలొకేషన్ చేయడమనేది మొట్టమొదటిసారి చేశాం. ఈ నెల చాలా ముఖ్యమైంది. ఉదాహరణకు ఈ నెలలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటకు రూ.300 కోట్లు అలొకేట్ చేశాము. ఈ బిల్స్ అన్నీ ఇప్పుడు వచ్చేస్తున్నాయి. ఈ నెల్లో రూ.300 కోట్ల బిల్స్ క్లియర్ చేస్తాము. అదేవిదంగా పి.ఆర్.డిపార్టుమెంటుకు సంబంధించి రూ.300 కోట్ల బిల్స్ వచ్చాయి. వాటిని కూడా క్లియర్ చేస్తున్నాము అధ్యక్షా. ఈ విధంగా అనేక డిపార్టుమెంట్లలో బిల్స్

వచ్చాయి. ఒకటేమంటే రీఅప్రాప్రియేషన్ ద్వారా మొత్తం ఎక్స్‌పెండిచర్ అచీవ్ చేస్తున్నాము. తరువాత బిల్స్‌ని క్లియర్ చేయడం ద్వారా అచీవ్ చేస్తాము. అదేవిధంగా ఫైనాన్స్ డిపార్టుమెంటుతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఎక్కడన్నా ఇబ్బందులుంటే సరిచేస్తాము. ఉదాహరణకు రెండు డిపార్టుమెంట్లతో ఇబ్బందులు వచ్చాయి. వీవా హెడ్ ఆఫ్ అక్కౌంట్ మార్చాల్సి వచ్చింది. ఆ అక్కౌంట్ మార్చడం ద్వారా కూడా కొంత అమౌంట్‌ని ఖర్చుపెడుతున్నాము. ఈ సంవత్సరాంతానికల్లా 95 శాతం ఎస్సీ, ఎస్టీ నిధులు ఖర్చుపెడతాము. కాంగ్రెస్ పార్టీలాగా దారిమళ్లించం, నిరుపయోగం చేయం. దోపిడీ చేయం, అవినీతి చేయం, కుంభకోణాలు చేయకుండా ప్రతి రూపాయి కూడా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ఖర్చుపెట్టేలాగా పారదర్శకంగా చిత్తశుద్ధితో అవినీతి రహితంగా ఖర్చుపెడుతూ దళితుల సంక్షేమానికి, గిరిజనుల సంక్షేమానికి పనిచేస్తున్నటువంటి ప్రభుత్వం మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా..

MR.CHAIRMAN: Subhash Chandra Bose garu, I am calling the next Member. ఎంతసేపు అవకాశమిస్తారు? ఇంకా 20 మంది సభ్యులున్నారు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, కంక్లూషన్ వినండి.

మిస్టర్ ఛైర్మన్: వెంకటేశ్వర్లు గారూ, please, understand my position here. కంక్లూడ్ చేయండి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, దళితులకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల మీద మాట్లాడుతున్నాను. కాబట్టి, తమరు సమయమివ్వాలి అధ్యక్షా. గౌరవ మంత్రిగారు చెప్పారు. అయితే, ఈ ఫిగర్స్ అన్నీ నేను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు క్రింద తీసుకున్నాను. పేపర్లలోనో, మరోచోట నుండో తీసుకున్నవి కాదు. 2014-2015, 2015-2016లో ఎస్సీఎస్పీ క్రింద రూ.819 కోట్లు కేటాయించి విడుదల చేసినప్పటికీ ఖర్చు చేయని మాట వాస్తవమా, కాదా? ఎందుచేత ఖర్చు చేయలేదు, దాన్ని కొంచెం సవరించుకోండని చెబుతున్నాను. నేనేమీ వాళ్లని అపవాదుల్ని చేయడం లేదు. అధ్యక్షా, ఈ సబ్‌ప్లాన్ నిధుల విషయంలో ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం చేసిందని చెప్పడం లేదు. ఒకసారి మనం చూస్తే, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారు ఒకమాట చెప్పారు. In one occasion, Dr. B.R. Ambedkar, expressed his view that Indian Nation could not be strong, unless the people of Scheduled Castes and Backward Tribes are engaged to develop themselves to be on par with that of the rest of the Society.

MR. CHAIRMAN: He also said that the conditions of the SC/ST should be improved.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: సమాజంలో మిగతా వారందరూ ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నారో ఆ విధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నం చేయకపోతే భారతదేశం బలీయమైన దేశంగా మనజాలదని చెప్పినప్పుడు వినాలి అధ్యక్షా, దాన్ని అమలు కూడా చేయాలి. ఈ భారతదేశంలో మహాత్ముడు అంబేద్కర్ గారు ముందే ఊహించి చెప్పిన ప్రతి ఒక్కటీ జరిగింది. ఇది కూడా కొంచెం దృష్టిలో పెట్టుకోండని నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ఒక్క రాష్ట్రమే అని కాదు. గత 20 సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద నిధుల వినియోగాన్ని ఒకసారి పరిశీలన చేస్తే, ఈ సమాచారం కూడా నేను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు క్రింద తీసుకున్నాను. 2007-2008 సంవత్సరంలో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీలకు అత్యధికంగా 12.56 పర్సంట్, ఎస్టీలకు 8.04 పర్సంట్ ఖర్చు చేశారు. అది గత 20 సంవత్సరాల్లోనే అత్యధికం. అత్యంత తక్కువగా గౌరవనీయులైన చంద్రబాబు

నాయుడు గారు అధికారంలో ఉండగా, ఎస్సీలకు 5.1 పర్సంట్, ఎస్టీలకు .61 పర్సంట్ మాత్రమే ఖర్చు చేశారు. గత 20 సంవత్సరాల్లో ఇది కూడా ఒక రికార్డు అధ్యక్షా. అదేవిధంగా సబ్‌ప్లాన్ నిధుల్ని డైవర్ట్ చేయడం అలవాటుగా చేసుకున్నారు. ఇంకొక్క విషయం ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టమేమంటే an implementing Law was passed by the State Legislature (both in Assembly and Council) in the month of May, 2013, that the Law is meant to prevent the Government in diverting the funds meant for SC/STs to other Plans. అనే ఒక చట్టం తీసుకొచ్చారాయన. ఆ వేళ ఆయన ఒక మంచి మాట చెప్పారు. ఈవిధంగా చట్టం చేయడం ఒక హిస్టారికల్ ప్రాక్టీస్ అని చెప్పారు. కానీ, ఇక్కడ no creation of history, no change in procedure. ఎక్కడా హిస్టరీ క్రియేట్ చేయలేదు. ప్రొసీజర్ మారనూ లేదు. As it is, stand still position. ఎస్సీ, ఎస్టీ నిధులు ఖర్చు చేయడంలో కేటాయింపులు ఒకరకంగా ఉంటాయి, రిలీజెస్ ఒక రకంగా ఉంటాయి. ఖర్చులు చూస్తున్నప్పుడు అనుకున్నవి ఖర్చుపెట్టకపోవడం దురదృష్టం. ఇక బీసీ సంక్షేమం గురించి చూస్తే, ఇదొక్కటే చెప్పి వదిలేస్తాను. ఎందుకంటే, వెనుకబడిన కులాల వారు నన్ను క్షమించరు. మా ప్రతినిధులు అక్కడ సభలో ఉండి ఏం మాట్లాడలేదని అనుకుంటారు. 2014-2015లో బీసీ శాఖకు రూ.2665 కోట్లు ఇస్తే, రూ.2500 కోట్లు రిలీజ్ చేశారు. ఆ రిలీజ్ చేసిన మొత్తాన్ని ఖర్చుపెట్టారా అంటే కేవలం రూ.2242 మాత్రమే ఖర్చుపెట్టారంటే, -258 కోట్లు. అదేవిధంగా, 2015-2016లో రూ.3,195 కోట్లు కేటాయిస్తే, రూ.3,135 కోట్లు రిలీజ్ చేస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ.2,575 కోట్లు. రూ.560 కోట్లు అసలు ఖర్చు చేయలేదు.

మ. 1.10

అధ్యక్షా, బడ్జెట్‌పై ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. గౌరవనీయులు, పెద్దలు శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ గారు చెప్పినటువంటి ఆర్థికపరమైన అంశాలతో ఏకీభవిస్తూ, వాటిని రిపీట్ చేయకుండా కొన్ని కొన్ని అంశాలకు నేను పరిమితమై మాట్లాడాలని అభిప్రాయపడుతున్నాను.

అధ్యక్షా, 2017-18వ సంవత్సరానికి గాను రూ.1,56,999 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇది గత ఏడాదికంటే 18.3 శాతం అదనంగా ఉన్నది. అంటే గత ఏడాది రివైజ్డ్ ఎస్టిమేట్స్ కంటే ఈ ఏడాది పెట్టినటువంటి బడ్జెట్ ఎస్టిమేట్స్ 18.3 శాతం అదనంగా ఉన్నది. అయితే, గత ఏడాది 2016-17 వ సంవత్సరం పెట్టినటువంటిదానిపై డిక్రీజ్ అయింది. అంటే దాదాపు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.2,925 కోట్లు తగ్గిపోయింది.

మన రాష్ట్రానికి అప్పులను మినహాయించి, రిసీప్ట్స్ ను గనక లెక్కలోకి తీసుకున్నట్లయితే రూ.1,26,968 కోట్లు బడ్జెట్‌లో చూపించడం జరిగింది. దీనిని మనం 2016-17 వ సంవత్సరపు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌తో పోల్చి చూసినట్లయితే ఇది దాదాపు 17.9 శాతం అదనంగా ఉన్నది. అయితే, గత సంవత్సరం రివైజ్డ్ బడ్జెట్‌లో రూ.2,859 కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్స్ కంటే తగ్గించడం జరిగింది. ఈ ఆర్థికపరమైన లెక్కలు ఇలా ఉండగా, రెవెన్యూ డెఫిసిట్‌లో రూ.416 కోట్లు చూపించాము. ఫిస్కల్ డెఫిసిట్‌లో రూ.2354 కోట్లు మనం చూపించడం జరిగింది. ఇక ప్రైమరీ డెఫిసిట్‌కు వస్తే రూ.8,272 కోట్లు చూపించడం జరిగింది.

ఈ మొత్తం చూసినట్లయితే, ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, వాటర్ రిసోర్సెస్‌కు 57 శాతం, రూరల్ డెవలప్‌మెంట్ 27 శాతం, హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌కు 22 శాతం బడ్జెట్ ఎస్టిమేట్స్‌లోనే పెంచారు. కానీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్‌కు వచ్చేసరికి ప్రత్యేకమైన కారణాలు ఏమో తెలియదు గానీ, 22 శాతం బడ్జెట్ ఎస్టిమేట్స్‌లోనే తగ్గించారు. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో తగ్గించడం వేరే అంశం. ఒకవైపున మున్సిపల్ శాఖకు సంబంధించి పట్టణీకరణం జరుగుతోందని మనం లెక్కలు

చెప్పుకుంటూ, బడ్జెట్ అలకేషన్‌లో మాత్రం 22 శాతం తగ్గించడమనేది ఈ సందర్భంలో ప్రత్యేకంగా చెప్పుకోదగిన అంశంగా నేను భావిస్తున్నాను.

రైతుల రుణమాఫీకి సంబంధించి బడ్జెట్‌లో రూ.3,600 కోట్లు కేటాయించడం జరిగింది. గత ఏడాది రూ.3,512 కోట్లు కేటాయించారు, ఈ సంవత్సరం రూ.3,600 కోట్లు కేటాయించారు. దీనికేమైనా రివైజ్డ్ బడ్జెట్ పెడతారేమో తెలియదు. ఇక్కడ ఒక అంశాన్ని ప్రస్తావించాలి. ఇటీవల ఉత్తరప్రదేశ్ ఎన్నికలు జరిగాయి. సాక్షాత్తు ప్రధానమంత్రిగారు ఆ ఎన్నికల ప్రచారంలో ఉత్తరప్రదేశ్‌లో రుణమాఫీని మొత్తం ఒకేసారిగా తీసివేస్తామని చెప్పి ఇల్లూ, వాకిలీ తిరిగి అక్కడే ఉండి 40 రోజులు ప్రచారం చేశారు. మంచిది, సంతోషం. అక్కడ కేంద్రంలో బిజెపి ప్రభుత్వంలో టిడిపి వారున్నారు, ఇక్కడ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో బిజెపి నాయకులు ఉన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో టిడిపి కూడా భాగస్వామని చెబుతున్న నేపథ్యంలో ఒకేసారి రుణమాఫీ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. నేను మొత్తం రూ.87,000 కోట్ల గురించి ప్రస్తావించడం లేదు. ప్రభుత్వం యాక్సెప్ట్ చేసినటువంటి రూ.25,000 కోట్లలో గత రెండు, మూడు సంవత్సరాలలో రూ.12,000 కోట్లు ఇచ్చారు. మిగిలిన సొమ్ము కూడా at a stretch ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మన రాష్ట్రాని కంటే 5 రెట్లు పెద్దదిగా ఉంటుంది. అక్కడే ఒకేసారి రుణమాఫీ చేస్తామని అంటున్నారు. 13 జిల్లాల మన రాష్ట్రం పెద్ద లెక్కేమీ కాదు. కేంద్రప్రభుత్వ అధికారంలో మనం భాగం పంచుకున్నాము. అందుకని మనం కేంద్రాన్ని అడగాల్సిన అవసరం ఉన్నది. రైతుల రుణమాఫీ విషయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి దానిని వడకట్టి మొత్తం రూ.25,000 కోట్లు చేసింది. కాబట్టి, ఈ సందర్భాన్ని వినియోగించుకుని మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని కోరుతున్నాను. This is the right opportunity for the Government of Andhra Pradesh to press upon the Central Government stating that “Why can’t you extend the same benefit to Andhra Pradesh on par with the state of Uttar Pradesh.” This is the point I want to make it out. మంత్రిగారు వడ్డీ ఇస్తున్నామని చెబుతున్నారు. What does it mean? You have no guts to go there and ask them “why are you discriminating?” మీరు చెప్పేదాన్నిబట్టి నాకు ఆ విధంగా అర్థమవుతున్నది.

శ్రీ రావెల కిశోర్‌బాబు : పోలవరం ప్రాజెక్టు తీసుకురాలేదా? ఎన్నో ప్రాజెక్టులు చేపడుతున్నాము కదా?

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, అది కూడా మాట్లాడతాను. If the Hon’ble Chair permits me, I will come to that also. I am dealing with the money. I am requesting the Government of Andhra Pradesh to wipe out the debts of farmers’ at a time. రైతులకు రిలీఫ్ ఇవ్వండి. ఆంధ్రప్రదేశ్‌లో 300లకు పైగా మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు.

మిస్టర్ చైర్మన్ : ఆర్థిక శాఖామంత్రిగారు రిప్లై ఇస్తారు.

SRI P.J.CHANDRASEKHAR RAO: I am not replying, I am speaking on my own subject. I am speaking on behalf of the people. It is for them to reply.

MR. CHAIRMAN: Finance Minister will give the reply.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: ఎవరిచ్చినా అభ్యంతరం లేదు సార్. నేను ప్రజలవైపు నుండి చెప్పవలసిన మాటలు చెప్పదల్చుకున్నాను. పవర్ సెక్టార్‌కు సంబంధించి రూ.3,300 కోట్లు కేటాయించారు. ఎన్నో పవర్ డిస్కమ్స్ అప్పుల్లో ఉన్నాయి. అప్పుల నుండి పవర్ డిస్కమ్స్‌ను రిలీవ్

చేయడానికి చర్యలు తీసుకోవడం లేదు. పవర్ జనరేట్ చేసేవాళ్ల దగ్గర నుండి డిస్కమ్స్‌ను తీసుకునే పరిస్థితి లేదు. రేట్లు పూర్తిగా పడిపోతున్నాయి. కరెంటును కాపాడుకోలేని పరిస్థితి ఉన్నది. మనకు సర్‌ప్లస్ వచ్చింది, సర్‌ప్లస్ వచ్చిందని చెప్పుకోవడమే గానీ, మనకి కన్స్యూమ్ చేసే కెపాసిటీ కూడా లేనటువంటి పరిస్థితి ఉన్నది. డిస్కమ్స్ బాకీలలో మునిగిపోయి తేరుకోలేని పరిస్థితుల్లో ఉన్నవి. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ దగ్గరకు వెళతామన్నారు. అక్కడకు వెళ్లి వాళ్ల వాదనలను వినిపిస్తే ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ ఏమో జనం మీద బాదుడు వేయమని చెబుతున్నది. అల్టిమేట్‌గా పవర్ జనరేషన్ విధానం, ట్రాన్స్‌కో అవలంబిస్తున్న విధానం లోపభూయిష్టంగా ఉన్నందువల్ల, కాంప్రహెన్సివ్‌గా లేనటువంటి కారణంగా పవర్ టారిఫ్ గానీ, పవర్ జనరేషన్ గానీ సమానంగా లేదు, అసమతుల్యంగా ఉన్నది. ఆ భారం ప్రజల మీద పడుతున్నది. ఈ విధంగా ప్రజలమీద పడుతున్న భారం రాష్ట్రానికి నష్టం కలిగిస్తుందని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఎనర్జీకి సంబంధించి సోలార్ ఎనర్జీ మరొక ముఖ్యమైన అంశం. దానికి సంబంధించిన ప్లాంట్లను అనంతపురంలో, కర్నూలులో పెడతాము, ప్రపంచంలో పెద్దది పెడతామని చెబుతున్నారు. ఆ అంశాన్ని గవర్నరు గారు తమ ప్రసంగంలో చెప్పారు, బడ్జెట్‌లో కూడా చెప్పారు. నేను చెప్పేదేమంటే, ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేయాలన్నా, ఎనర్జీ జనరేషన్ చేయాలన్నా, సోలార్ ఎనర్జీని వినియోగించుకోవాలన్నా టెక్నాలజీలో చాలా మార్పులు వస్తున్నాయి.

మ. 01.20

గతంలో వేడినీళ్లు ప్యానెల్స్ ద్వారా చేయడానికి రీప్లేస్‌మెంట్ వచ్చి కొత్త టెక్నాలజీలు వచ్చాయి. దీని ప్రకారం మన శాసనమండలి వంటి పెద్ద పెద్ద భవనాలు ఏవైతే ఉన్నాయో వీటన్నింటిపై సోలార్ ప్యానెల్స్‌ను ఫిక్స్ చేసినట్లయితే లక్షలాది మందికి ఉపాధి కల్పించడానికి అవకాశముంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 8 వేల నుంచి 10 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసే అవకాశముంది. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఈ దిశగా ఆలోచన చేయాల్సింది పోయి పంటభూముల్లో, విశాలంగా ఉన్నటువంటి భూముల్లోనో, ఒకచోటనో, చిత్తూరులోనో, కర్నూలులోనో, పెద్దపెద్ద వందల వేల ఎకరాల్లో సోలార్ పార్కులు పెట్టడం వల్ల ఎంప్లాయిమెంట్ కూడా రాదు. ఎక్కువమందికి ఉపాధి అవకాశాలు రావాలంటే, new approach ద్వారా ప్రభుత్వం ముందుకు వెళ్లవలసిన అవసరముంది. బడ్జెట్ కేటాయింపులో గానీ, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడంలో గానీ, మార్గదర్శక సూత్రాల విషయంలో గానీ ఇది లోపించిందనే విషయాన్ని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించి కేటాయింపుల్లో 57 శాతం పెంచారు. It is a welcoming feature. హంద్రీనీవా ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తికావస్తున్నాయి. గతంలో ముఖ్యమంత్రి గారు డిసెంబరు నెలలోగా నీరిస్తామని చెబితే, ఒక శాసనపరిషత్ సభ్యుడు మాట్లాడుతూ, ఏ డిసెంబరు సార్ అని అడిగితే, 2015 సంవత్సరం డిసెంబరు అని ఆయన సమాధానమిచ్చారు. 2015 డిసెంబరు పోయింది, 2016 డిసెంబరు పోయింది, 2017 సంవత్సరం జరిగిపోతున్నా చిత్తూరు జిల్లాకు నీరు రాలేదు. Let the Floor not be taken as that is. మనందరం అర్థం చేసుకోగలం. వారేదైనా మంత్రం వేసి నీళ్లు తేగలరా? Everything needs sometime, everything needs money, everything needs so many technologies. సభను, ప్రజలను వేరే రకమైన ఆలోచనలకు వారు ఎందుకు పురికొల్పుతారు? పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులు ఎన్ని సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి? ఆ ప్రాజెక్టుకు ఎన్ని నిధులను కేటాయించారు? కనీసం ఒక్క కాలువనైనా పూర్తిచేసి అక్కడ నీరిచ్చే అవకాశముందా? ఈ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తికావలసి ఉంది. ఈ విధంగా బడ్జెట్ కేటాయింపులు జరిపితే ఈ ప్రాజెక్టు పనులు పూర్తికావడానికి మరొక జనరేషన్ వరకూ సమయం పట్టే అవకాశముంది. ఎందుకు ఆలస్యమైందని

అడిగితే, బెల్టు చెడిపోయిందని, యంత్రం చెడిపోయిందని చెబుతారు, అవి జర్మనీ నుంచి రావాలని, సమయం పడుతుందని చెబుతారు.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు పనుల గురించి ప్రయత్నం చేసి ఏడు ముంపు మండలాలను కలుపుకున్నారని, ప్రపంచంలో ఎక్కడా లేని అద్భుతం చేశామని అవకాశం దొరికినప్పుడల్లా దాని గురించి వారు చెబుతూనే ఉన్నారు. నేను ఇప్పుడు ఏమి అడుగుతున్నానంటే, 2018 సంవత్సరానికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి వారు నీటిని ఇస్తామని చెప్పారు. ఆ ప్రాజెక్టు యొక్క ప్రోగ్రెస్‌కు సంబంధించిన షెడ్యూలు ఏమిటి? ఆ షెడ్యూలును అమలుచేయడానికి వారి వద్ద అవసరమైన నిధులు ఎంత? ఆ నిధులను ఎవరు సమకూరుస్తున్నారు? పోలవరం అథారిటీ, నాబార్డు ద్వారా నిధులు రావలసి ఉంది. వారు ఎంత నిధులను సమకూరుస్తున్నారు? 2011 సంవత్సరం ప్రకారం ప్రాజెక్టు వ్యయం రూ.16,000 కోట్లు అని చెప్పారు. ప్రస్తుతం అది రూ.40,000 కోట్లకు పైగా పెరిగింది. 2018 లేదా 2019వ సంవత్సరం వరకూ పెట్టుకుంటే ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.50,000 కోట్లకు చేరుకుంటుంది. 2017, 2018, 2019 సంవత్సరాలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు గానీ, లేదా ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లు గానీ, లేదా ఏ షెడ్యూలు ప్రకారం వారికి కేంద్రప్రభుత్వంతో అవగాహన వచ్చింది అన్నది చెప్పాలి. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధుల గురించి, పోలవరం అథారిటీ ఇచ్చే వాటిపై ప్రజలకు క్లారిటీ ఇవ్వమనండి. ప్రజలందరినీ భాగస్వాములను చేసి వారికి సరైన సమాచారం ఇచ్చినట్లయితే ఒకవేళ ప్రాజెక్టు ఆలస్యమైనా ప్రజలు అర్థం చేసుకుంటారు. ఆన్‌గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో వాటన్నింటినీ పూర్తిచేయమని చెప్పండి. ఇప్పటికే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాల కాలం గడచింది. ఏ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం ఇంతవరకూ పూర్తిచేసింది?

అధ్యక్షా, గృహనిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వంలో అవినీతి, అన్యాయం జరిగిందని విమర్శిస్తున్నారు. ఆ ప్రభుత్వం అధికారంలో ఉండగానే మేము కూడా దానిగురించి ఫిర్యాదు చేశాము. ఒక్కొక్కరికి నాలుగు, ఐదు లేదా పది ఇళ్లు ఉన్నాయని ఉదాహరణలు కూడా చెప్పాము. ఆధారాలతో సహా నిరూపించి కొన్ని ఇళ్లను క్యాన్సిల్ కూడా చేయించాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గృహనిర్మాణంపై ఒక కమిటీని నియమించి రిపోర్టు ఇమ్మని చెప్పారు. దాదాపు 5 లక్షల ఇళ్ల విషయంలో గతంలో అన్యాయం జరిగిందని, జియో ట్యాగింగ్ చేశామని వారు చెప్పడం జరిగింది. ఎవరైతే అన్యాయం చేశారో వారిపై చర్యలు తీసుకోమనండి. కొన్ని ఇళ్లు పునాదుల దగ్గర లేదా రూఫ్‌ల దగ్గర ఆగిపోయాయని వారే చెబుతున్నారు. ఈ మూడు సంవత్సరాలలో ఆ 5 లక్షల ఇళ్లలో ఎన్ని ఇళ్లు పూర్తిచేశారు? To the best of my knowledge, there is no single house which has been completed. గడచిన మూడు సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా కట్టకుండా రాబోయే రెండు సంవత్సరాలలో 10 లక్షల ఇళ్లు కడతామని వారు చెబుతున్నారు. వాటిని పూర్తిచేయడం కోసం బడ్జెట్ కేటాయింపు ఎక్కడ చేశారు?

శ్రీ అంగర రామ మోహన్( స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి): (మైకు లేకుండా) అధ్యక్షా, గృహనిర్మాణం కోసం రూ.1,400 కోట్లు కేటాయించారు కదా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, 2.50 లక్షలు ఇళ్లను నిర్మించాలంటే, రూ.1,400 కోట్లు సరిపోతాయా? 3 సంవత్సరాల పాటు గృహనిర్మాణం విషయంలో ఏమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల కుటుంబాలకు సరైన ఇళ్లు లేవు. కేంద్రప్రభుత్వం నుంచి కొన్ని నిధులు, ప్రపంచ బ్యాంకు వంటి అనేక బ్యాంకుల నుంచి కొన్ని నిధులు లేదా అనేక ఇతర మార్గాల ద్వారా నిధులను సమీకరించి సత్వరమే పేదల కోసం గృహనిర్మాణం పూర్తిచేయవచ్చు. రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లు లేని కుటుంబాలు ఉండగా, 10 లక్షల కుటుంబాలకు ఇళ్లు కట్టిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం,

వాటికోసం రూ.1,400 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తే ఎక్కడా లింక్ కుదరడం లేదు. అన్యాయం మరియు అవినీతికి గురై, పాక్షికంగా గతంలో నిర్మించిన గృహాలు దాదాపు 5 లక్షల ఇళ్లు ఉన్నాయి. వాటిని పూర్తిచేయడానికే ప్రభుత్వం కేటాయించిన ఈ రూ.1,400 కోట్లు సరిపోవు. Hence, I request the Government to have a relook on this issue.

అధ్యక్షా, జి.డి.పి. అనేది ఒక సాంకేతికమైన అంశం. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల నుంచి బాగా వెనుకబడిన దేశాలను తీసుకుంటే, 3 నుంచి 3.5 శాతంగా జి.డి.పి. రేటు ఉన్నది. ప్రపంచబ్యాంకు, ఐ.ఎమ్.ఎఫ్. వంటి సంస్థల నివేదిక ప్రకారం మన భారతదేశంలో జి.డి.పి. రేటు 3.3 శాతంగా ఉందని చెబుతున్నారు.

మ. 01.30

ఇది ఎకనామిక్స్‌లో బేసిక్స్‌లో తెలిసినటువంటి అంశమే. మన దేశంలో మన ప్రభుత్వం ఏ ప్రైస్‌ను స్టాండర్డ్‌గా తీసుకుంటుందో దానిమీద ఆధారపడి ఉంటుంది. ఏ ప్రైస్ స్టాండర్డ్‌మీద జిడిపిని లెక్క కట్టాలనేది ఆధారపడి ఉంటుంది. ఇంటర్నేషనల్ జి.డి.పి కేలిక్యులేషన్ పద్ధతులేంటి? వాటిని మనం అడాప్ట్ చేసుకుంటున్నామా? భారతదేశంలో అడాప్ట్ చేసుకుంటున్నామా? అనే విషయాలు ప్రశ్నార్థకమైన అంశాలు.

శ్రీ అంగర రామమోహన్: అధ్యక్షా, సమయం అయిపోతోంది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, మాకందరికీ సహాయం చేసేటటువంటి రామమోహన్‌గారు మాటిమాటికి అడ్డుపడుతుంటే కొద్దిగా ఇబ్బందిగా ఉంది. మీ అనుమతితో ఇంకొక పది నిమిషాలు మాట్లాడతాను.

మిస్టర్ ఛైర్మన్: ఇంకొక రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడండి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, బి.సి, ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన కేటాయింపులు, సామాజిక న్యాయము అనే అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే మనం ఎంత జి.డి.పిలు, అభివృద్ధి పెట్టుకున్నా, బడ్జెట్‌లో ఎంత కేటాయింపులు ఇచ్చినా, దీని ఫలితాలు బి.సిలకు, ఎస్.సిలకు, ఎస్.టిలకు చేరవేయడంలో ప్రభుత్వ విధానం సక్రమంగా లేకుండా లోప భూయిష్టంగా ఉన్నట్లయితే ఎంత సంపద సృష్టించినా కూడా అది ప్రజల మధ్య అగాధాలు సృష్టించి పెద్ద సామాజిక అశాంతికి కారణమయ్యే అవకాశాలున్నాయి.

ఎస్.సి, ఎస్.టి చట్టానికి ఉన్నటువంటి పోలికకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. 2013లో ఈ చట్టం వచ్చినప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఎస్.సి, ఎస్.టిలకు కేటాయించిన నిధులు ఏ పరిస్థితుల్లోనైనా ఖర్చుకాకుండా మిగిలిపోతే, వాటిని తదుపరి సంవత్సరానికి క్యారీఫార్వార్డ్ చేయాలనే అంశంమీద సభలో చాలాసేపు చర్చించాము. దీనిపై ప్రభుత్వం హామీ ఇచ్చింది. తదనుగుణంగా గత ఏడాది ఖర్చుపెట్టకుండా మిగిలిన డబ్బును ఈ సంవత్సరం క్యారీఫార్వర్డ్ చేసుకున్నామని తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉమ్మడిరాష్ట్రంలోని ఈ పద్ధతిని అమలుచేయని పరిస్థితుల్లో ఏదైనా కారణాలవల్ల ఖర్చుపెట్టకుండా మిగిలిపోయిన డబ్బును క్యారీఫార్వర్డ్ చేయకపోయినట్లయితే ఇబ్బంది వస్తుంది.

ఎస్.సి, ఎస్.టిలకు కేటాయించినటువంటి డబ్బులో తొమ్మిది సెక్టార్స్‌లో రూపాయికూడా ఖర్చుపెట్టలేదు. డిపార్టుమెంట్‌వారీగా, రంగాలవారీగా కేటాయింపులకు సంబంధించి నోడల్ ఏజెన్సీద్వారా మూడు నెలలకు ఒకసారి వెరిఫైచేసి ఎప్పటికప్పుడు వాటి వివరాలు ఇవ్వాలని ఎస్.సి, ఎస్.టి చట్టంలో స్పష్టంగా ఉంది. అయితే ప్రభుత్వం దానిని ఏ మాత్రం పాటించకపోవడం, అందులో ప్రజల జోక్యం లేకపోవడంవల్ల ఎక్కడ డబ్బులు వస్తున్నాయో, ఎక్కడ ఖర్చుపెడుతున్నారో ఏమాత్రం తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. నేను అధికారపార్టీవారికి మనవి చేస్తున్నదేమిటంటే మీరు మీ తెలుగుదేశంపార్టీకి సంబంధించినవారితో కమిటీలన్నింటినీ నింపేయకండి. ప్రజలకు నిజమైన ప్రాతినిధ్యం వహించే మేధావులు, రిటైర్డ్ ఐ.ఏ.యస్, ఐ.పి.యస్ అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. వాళ్ళ నాయకత్వంలో వీటిని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను. ఇంకా ఈ విషయంలో చెప్పాల్సింది చాలా ఉన్నప్పటికీ సమయం తక్కువగా ఉంది కాబట్టి చివరిగా కొన్ని మాటలు చెప్పదలచుకున్నాను.

మన జనాభాలో 52 శాతం బి.సి వర్గాలున్నాయి. మీ ఎన్నికల ప్రణాళికలో వారికి 25 శాతం బడ్జెట్ కేటాయింపులు చేస్తామని చెప్పారు. కానీ, దీనికి కేంద్రప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ప్లాన్, నాన్‌ప్లాన్ బడ్జెట్ పెట్టాల్సినటువంటి శాస్త్రంకానీ, కేంద్రం నుంచి డైరెక్షన్‌కానీ ఏమీలేదు. ఈ సంవత్సరానికి ప్లాన్, నాన్‌ప్లాన్ బడ్జెట్‌ను సమర్పించిన రాష్ట్రాల బడ్జెట్‌లు చాలా ఉన్నాయి. మన రాష్ట్రానికి సంబంధించి బి.సి సబ్‌ప్లాన్‌కు 25 శాతం కేటాయించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైనందున వారికున్న అనేక అనుమానాలకు మరింత ఆజ్యం పోస్తున్న పరిస్థితి ఉంది.

మొత్తం భారతదేశంలోని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల్లో సుమారు 8,368మంది బోర్డు మెంబర్లుంటే, అందులో అగ్రవర్ణాలకు సంబంధించి ఏ, ఏ కులాలవారు ఎంతమంది సభ్యులున్నారో నా దగ్గర లెక్క ఉంది. ఆ వివరాల్లోకి పోతే కులమనే అంటువ్యాధికి నేను బలైపోయానని మీరు అభిప్రాయపడతారు. కానీ నేను మనవి చేయదలచుకున్నదేమంటే వెనుకబడిన తరగతులవారు 3.8 శాతం, ఎస్.సి, ఎస్.టిలు 3.6 శాతం, మొత్తం 7.4 శాతం ఉంటే మిగిలిన 92 శాతంమంది అగ్రవర్ణాలవారు ఉన్నారు. అగ్రవర్ణాలమీద కోపంతో నేను చెప్పడంలేదు. ఉన్నతస్థాయిలో జడ్జిలు, ఎం.ఎల్.ఏలు, ఎం.పిలు, కార్పొరేట్ మేనేజ్‌మెంట్ స్థాయి, డైరెక్టర్ల స్థాయిలో ఎంతమంది ఉన్నారనేదానిని మనం పరిశీలనచేస్తే ఇక్కడ సామాజిక న్యాయం జరుగుతోందా అనే విషయానికి వచ్చినప్పుడు సామాజిక న్యాయం జరగకపోవడమేకాదు. కొద్దో, గొప్పో ఉన్నటువంటి సామాజిక న్యాయం కూడా రోజురోజుకి తరిగిపోయి పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నదనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మహారాష్ట్ర పబ్లిక్ సర్వీసు యాక్ట్ అనే ఒక చట్టముంది. దీనిని 2004వ సంవత్సరంలో చేశారు. దాంట్లో వాళ్ళేం చెప్తున్నారంటే భూమి, గాలి, నీరు ప్రజలది. ప్రపంచీకరణ నేపథ్యంలో బ్యాంకుల్లో ప్రజలు దాచుకున్న డబ్బును ప్రభుత్వాలు పరిశ్రమలు, ప్రాజెక్టులను స్థాపించడంకోసం ప్రైవేటువాళ్ళకి ఇస్తున్న పరిస్థితి ఉంది. పదిశాతం కూడా ప్రాజెక్టు కాస్ట్‌లో ఖర్చుపెట్టనటువంటివారు వచ్చి నేను యజమానిని, మేనేజింగ్ డైరెక్టర్‌ను, సి.ఇ.ఓను అని చెప్తున్నారు. వాళ్ళు ప్రజలకు సంబంధించిన 90శాతం డబ్బు, సంపద, నీరు, భూమి అంతటినీ తీసుకుని ఇది నాదని క్లెయిం చేసే దగ్గర బి.సిలకు సంబంధించిన వాటాను కల్పించాలి. ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది. పబ్లిక్ సెక్టార్ రోజు రోజుకు తగ్గిపోయి ప్రైవేటు సెక్టార్ విస్తరిస్తున్న క్రమంలో ఈ యొక్క పరిశ్రమలు, ప్రాజెక్టులు, మిగతా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు లేకపోయినట్లయితే సామాజిక అంతరాలను అభివృద్ధిచేసేటటువంటి ఒక ప్రాణాళిక వస్తుంది.

అధ్యక్షా, ప్రపంచీకరణ ఏదైతే ఉన్నదో అది ఫెయిలయ్యింది. అమెరికా నుంచి ఇంగ్లాండ్‌వరకూ బి.సిలకు, ఎస్.సిలకు వ్యతిరేకంగా ఉన్న ఈ చెత్తను తొలగించాలి. రిజర్వేషన్లు కల్పించాలి. సామాజిక న్యాయం కల్పించాలి. అధ్యక్షా, అగ్రిగోల్డ్ బాధితులు విజయవాడ నగరంలో అనేక రోజుల నుంచి నిరాహారదీక్షలు చేస్తున్నారు. వారికి మద్దతు తెలిపి వారి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసకువచ్చే కనీసమైన హక్కును ఇవ్వకుండా అర్ధరాత్రి వెళ్ళి వారి టెంటు పీకేసి వారి విధులను పాడుచేసినారు. వారి సమస్యను అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది.

మ. 01.40

రూ.1,100 కోట్లు కేటాయించినట్లయితే బాధితులుగా ఉన్నవారిలో దాదాపు 80శాతం మందికి అంటే రూ.20,000/- అంతకంటే తక్కువగా డిపాజిట్ చేసుకున్న వారికి రిలీఫ్ దొరుకుతుంది. 8 రాష్ట్రాలలో 32 లక్షల మంది బాధితులుంటే మన రాష్ట్రంలోనే దాదాపు 20 లక్షల మంది బాధితులు ఉన్నారు. వీరికి సంబంధించి మనం జాగ్రత్త తీసుకున్నట్లయితే రూ.20,000/- లోపు డిపాజిట్ చేసుకున్న వారు దాదాపు 80 శాతం మంది ఉన్నారు. బాధితులకు రిలీఫ్ ఇచ్చే ప్రయత్నం చేయాలి. అగ్రిగోల్డు వారికి హాయ్‌ల్యాండ్ వంటి ఆస్తులే కాక, గుంటూరు, కృష్ణా, చిత్తూరు, కర్ణాటక, బెంగుళూరు ప్రాంతాలలో కూడా బ్రహ్మాండమైన ఆస్తులు ఉన్నాయి. డిపాజిట్స్‌కు ఉన్న డబ్బుల కంటే ఆస్తుల విలువ ఎక్కువగానే ఉన్నది. సుమారు రూ.8,000 కోట్లు ఆస్తులు ఉన్నాయి. ఒక వెయ్యి కోట్ల రూపాయలు ప్రభుత్వం అక్వైర్ చేసి, ఈ బడ్జెట్‌లో బాధితులకు రిలీఫ్ ఇవ్వాలని కోరుతున్నాను. వారికున్న మిగతా ఆస్తులను కూడా ప్రభుత్వం ప్రొక్యూర్ చేయండి, హాయిగా హాయ్‌ల్యాండ్‌ను టేకోవర్ చేయండి, దానిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవచ్చు. ఆ ప్రకారంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరించవచ్చు. ఈ రకంగా ఆర్థిక పరమైన అంశాలలో ప్రభుత్వం దూరదృష్టితో వ్యవహరించాలి. నేను అనుకోవడం ఏమంటే ప్రతీదానికీ 2019వ సంవత్సరం ఒక పరీక్షా సమయంగా, ఈ 2019వ సంవత్సరం గడిస్తే చాలు అన్నట్లుగా మీరు షార్ట్ థింకింగ్‌లో ఉండి, మీరు ఎప్పుడు చూసినా ఆ నీళ్లు 2018కి, ఈ నీళ్లు 2019వ సంవత్సరంకు ఇస్తాము అన్నట్లుగా చేస్తున్నారు కానీ, సామాజికంగా పెరుగుతున్న అంతరాలు, ఈ అంతరాల వెనుక ఉన్న అసంతృప్తి, ఈ అసంతృప్తి వలన కలిగే సామాజిక విపరిణామాలకు సంబంధించినటువంటి ఆర్థిక, సామాజిక కోణం ఈ బడ్జెట్‌లో పూర్తిగా కొరవడింది.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టడం ద్వారా సామాజిక న్యాయాన్ని, ఆర్థిక న్యాయాన్ని కల్పించేందుకు ఈ బడ్జెట్ ప్రయత్నం చేయడంలో విఫలమైందని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్): అధ్యక్షా, ప్రప్రథమంగా మీకు ధన్యవాదాలు. ఈ 2017-18వ సంవత్సరపు బడ్జెట్‌ను స్వాగతిస్తూ, ఈ ఫిగర్ చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. గత నలభై సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో మీరు ఉన్నారు, నేనూ ఉన్నాను. ఆరోజున...

మిస్టర్ ఛైర్మన్: ఇప్పుడు అక్కడి నుండి వస్తారా?

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు: రావాలి కదా మరి, అక్కడి నుండి కూడా అందరికీ తెలియాలి కదా! అప్పుడు రూ.6 లేదా 7 వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ పెట్టారు. ముఖ్యమంత్రిగారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా ఆనాటి మంత్రిగా ఉన్నారు. ఈ రోజు రెండు రాష్ట్రాలకు కలిపి రూ.3 లక్షల కోట్లు బడ్జెట్ అంటే అప్పటితో పోల్చి చూస్తే దాదాపు 40 రెట్లు పెరిగింది. జీవన

ప్రమాణాలు కూడా అంతే పెరిగాయా? పెరగవలసిన అవసరం కూడా ఉంది. కాబట్టి దీనిని మనం ఆలోచించాలి. ఇంత తక్కువ కాలంలో బడ్జెట్ 40 రెట్లు పెరిగిందంటే ఆశ్చర్యం వేస్తోంది. దేశం ఎంత అభివృద్ధి చెందుతోంది అనేది మనం చూసుకోవాలి.

అదేవిధంగా ఈము పక్షులు విషయంలో గత అసెంబ్లీ సమావేశాల కాలంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. కనీ వినీ ఎరుగని రీతిలో 362 మంది రైతులు రూ.40 కోట్లు బ్యాంకుల నుండి, మరో రూ.40 కోట్లు నాబార్డు నుండి వస్తాయని చెబితే వారందరూ వారి ఆస్తులను తాకట్టు పెట్టి ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను అధ్యక్షా. ప్రత్తిపాటి పుల్లారావు గారు హౌస్‌లో ఆన్‌రికార్డ్ ఏం చేయమంటారు అని అడిగారు. రైతులకు రుణమాఫీ చేసినట్లే చేయమని మంత్రిగారిని నేను అడిగాను. రైతుల రుణమాఫీ అయితే ఇంకా జరగలేదు కానీ, ఈము పక్షుల రైతులైనటువంటి 362మందికి ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా బ్యాంకులను ఒప్పించి ప్రిన్సిపల్, మొత్తం వడ్డీ అన్నీ కలుపుకుని కేవలం 25 శాతం ప్రిన్సిపల్ ఇవ్వడానికి ఒప్పించారు కాబట్టి ప్రప్రధమంగా మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారికి, అలాగే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అలాగే మన రాష్ట్రంలో 70 శాతం ఆక్వాకల్చర్ జరుగుతోంది. ఇందులో 45 శాతం ఎగుమతులు కూడా మన దగ్గరే జరుగుతోందన్నారు. అయితే మన మిత్రులు మాట్లాడినప్పుడు అంత శాతం జరగడం లేదని అన్నారు. ఆ ఫిగర్స్ జోలికి నేను పోదలచుకోలేదు. చాలా హైగ్రోత్ ఉంది. దూరాలోచన లేక చేశారో ఏమో తెలియదు కాని కొల్లేరు ఏరియాని వైల్డ్ లైఫ్ శాంక్చురీ క్రింద డిక్లేర్ చేశారు. దానివల్ల ఏమీ రాలేదు. 2 లక్షల ఎకరాలు మూలనపడి పోయాయి. ఆనాడు శ్రీ జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజానీకానికి 2 ఎకరాలు, 3 ఎకరాలు చొప్పున ఇచ్చి సొసైటీలు పెట్టుకుని వాళ్ల బ్రతుకులు ముందుకు తీసుకువెళ్లాలనే అభిప్రాయంతో చేశారు. వాళ్లందరికీ కూడా ఈ రోజున ఎటూ పనిలేకుండా పోయింది. గతంలో ఆ భూములన్నింటినీ 5th contours గా ఫిక్సప్ చేశారు. ఆ contours అన్నీ కూడా ఇప్పుడు గ్రామాలలోకి కలిసిపోయాయి. ప్రస్తుతం అక్కడ పరిస్థితి ఏమంటే అగ్గిపుల్ల పట్టుకెళ్లకూడదు, ఇంజను ఆడించకూడదు. నిడమర్రు ఫిర్కాలో మొత్తం అంతా కూడా కొల్లేరు ఏరియాలో ఉంది. ఆ గ్రామాలలో ఎక్కడా కూడా రోడ్లు వేయడానికి లేదు. ఎందుకంటే వైల్డ్ లైఫ్ శాంక్చురీ ఉందని బ్యాంకులు లోన్లు కూడా ఇవ్వడం లేదు. పట్టాపొలాలు పదిహేను వేల ఎకరాల్లో చిరువులను ఆ విధంగా కొట్టేశారు. కొట్టేసిన వాళ్లకు ఎటువంటి పరిహారం లేదు. చెరువుల్ని కొట్టేసిన తరువాత ఏదో మొత్తం లెక్కించుకుని చేసుకుంటే అటు రెవెన్యూ డిపార్టుమెంట్ వారు, ఫారెస్ట్ డిపార్టుమెంట్ వాళ్లు రోజూ బాధపడుతూనే ఉంటారు. కాబట్టి దీనిని ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి అనిల్ ఆర్. ప్రకాశ్ జవదేకర్ దవే, కేంద్ర న్యాయశాఖ మంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. శాసనసభ కూడా రెండుసార్లు తీర్మానం చేసి పంపించింది. మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. ముఖ్యమంత్రిగారితో నేను మాట్లాడతాను, నేను టేకప్ చేశాను అని వారు అన్నారు. రెండున్నర సంవత్సరాలైపోయింది. వాళ్లంతా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అదిగనక చేసినట్లయితే 90 శాతం ప్రొడక్షన్ చేయడానికి అవకాశం ఉటుంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని చేయమని అడుగుతున్నాను.

అదేవిధంగా అధ్యక్షా, 1924వ సంవత్సరంలో ఆర్గానిక్ వ్యవసాయం మీద చర్చ జరిగింది. అప్పుడు పోలెండ్, దక్షిణ జర్మనీవాళ్లు ముందుకు వచ్చి దీనిమీద స్టడీ చేశారు. చేసినప్పుడు నాలుగు సంవత్సరాల తరువాత ఒక పుస్తకం రిలీజ్ అయ్యింది. ఆర్గానిక్ అగ్రకల్చర్ మనం కూడా చేయాలి, ప్రోత్సహించాలని కోరుతున్నాను. ఆర్గానిక్ వ్యవసాయం చేయకపోతే ఈ రోజు ఎన్ని హాస్పిటల్స్ వచ్చినా కూడా క్యూలోనే ఉంటారు అధ్యక్షా. మనం తినే ఆహారం పండించడానికి అనేక రకాలైన రసాయనాలు వాడడం వలన

ఆహారం కలుషితం అవుతోంది. రైతులకు ఎటువంటి వెసులుబాటు లేదు. కరెంటు రూపంలో, ఎరువుల రూపంలో సుమారుగా ఒక రైతుకు సంవత్సరానికి రూ.5,000/- ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నది. తద్వారా నాలుగు సంవత్సరాలు వరకూ కూడా వాడిన ఎరువుల ప్రభావం భూమిపై ఉంటున్నది. కాబట్టి ఆర్గానిక్ వ్యవసాయంను చేసేవారికి కూడా సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. అందుకోసమే వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా టి. విజయ్ కుమార్ గారిని, అడ్వైజర్‌గా వెంకట సుబ్బయ్య గారిని నియమించడం జరిగింది. కానీ, ఆయనకు డిపార్టుమెంట్ పెద్దగా సహకరించడం లేదని నాదృష్టికి వచ్చింది. వెస్ట్‌గోదావరి జిల్లాలో నారాయణపురం దగ్గర రామకృష్ణరాజు అనే రైతు ఒక సొసైటీగా పెట్టుకుని 70 ఎకరాలు సాగుచేస్తున్నాడు. అక్కడి నుండి తెప్పించుకుని తింటున్నాను కాబట్టి స్వానుభవంతో చెబుతున్నాను. ప్రతీవారు ఆర్గానిక్ ఉత్పత్తులు వాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎందుకంటే దానివలన చాలా ఉపయోగాలు ఉన్నాయి. ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుంది. మెడికల్ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తున్నది, ఇన్ని భరించేకంటే ఆర్గానిక్ వ్యవసాయం ప్రోత్సహించడం మంచిది. ఆసియాలో చూస్తే ఆర్గానిక్‌లో కేవలం 9.7 శాతం మనదేశం నుండి ప్రొడక్షన్ వస్తుంది. నార్త్ అమెరికాలో 7.2 శాతం మన కాంట్రీబ్యూషన్ ఉంది కాబట్టి దీనిని ఎంతైనా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. తప్పకుండా చేయాలి, చేస్తేనే మనకు మనుగడ ఉంటుందని చెబుతున్నాను.

మ. 01.50

అధ్యక్షా, సోలార్ పవర్ కనెక్షన్‌లకి సంబంధించి, వ్యవసాయం చేసేవారికి ఒక విధంగా, చేపల చెరువులకు ఒకవిధంగా, ఆక్వాకల్చర్‌కి ఒకవిధంగా కనెక్షన్లు ఇస్తున్నారు. ఏది చేసినా కూడా రైతు రైతే. సోలార్ కనెక్షన్లు అందరికీ ఇవ్వాల్సిందే. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళితే శ్రీ అజయ్ జైన్ గారికి చెప్పారు. నేను సోలార్ డిపార్టుమెంటుతో కన్సల్ట్ అయ్యాను, అది పెండింగ్‌లో ఉందని తెలిసింది. అది కూడా క్లియర్ చేయాలి. ఎందుచేతంటే, దానివల్ల ఎంత ప్రమాదమంటే, కొన్నిచోట్ల కరెంటు స్థంబాలకు కనెక్షన్ ఇచ్చే పరిస్థితి లేదు. ఎందుకంటే అవి కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. అలా దూరం ఉండడం వల్ల వాళ్లు ఎప్పటికీ కరెంటు స్థంబాలు వేయలేరు. వాళ్లు అక్కడ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పెట్టారు, అందువల్ల ఇంజన్లు ఆడించకూడదు. ఇన్ని రకాల ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి, రైతు అనే వాడు వ్యవసాయం చేసినా, ఆ భూమిని చేపల చెరువులుగా వాడినా రైతుని రైతుగా ట్రీట్ చేసి, అందరికీ కూడా సోలార్ కనెక్షన్లు ఇప్పించాలి.

అలాగే రాబోయే రోజులలో మన కృష్ణాడెల్టాకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జల సోలాంబరి కింద రాజస్థాన్‌లో మన తెలుగు వాళ్లు ఎడారిలో జలకళ చూపిస్తున్నారు. వాళ్లకు ఒక్క సంవత్సరంలో అద్భుతమైన ఫలితాలు చూయించారు కాబట్టి, వాళ్లు ఏం చేస్తున్నారు, ఎలా సాధించారు అనే దాని గురించి చూసినట్లయితే మనం రాబోయే రోజులలో ఈ జలవివాదాల నుంచి బయట పడవచ్చు. ఎందుకంటే, కృష్ణాడెల్టాలో కూడా నీళ్లు తగ్గిపోయాయి, 1/3వ వంతు కూడా నీరు లేదని చెప్పారు. కాబట్టి, రాబోయే రోజులలో కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది కాబట్టి మనం ప్రోత్సహించవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఇప్పుడు మనకు పర్‌క్యాపిటా ఇన్‌కం ఇంత పెరిగిపోయిన తరువాత కూడా చంద్రన్నకానుకలు అన్నారు. అవసరమైతే, తప్పకుండా ఇవ్వండి. వాళ్లిచ్చే ప్యాకెట్లను పరిశీలిస్తే, దాని వల్ల ప్రభుత్వం బదనామ్ అయ్యే అవకాశం ఉంది. ఎందుచేతనంటే వాళ్లు దాదాపు 8 కోట్ల ప్యాకెట్‌లు చేస్తున్నారు. కందిపప్పు అని ఇస్తారు, అందులో మినపప్పు ఉంటుంది. అలాకాకుండా, అవసరం ఉందనుకుంటే డబ్బు వాళ్ల బ్యాంక్ అక్కౌంట్‌లలో వేసినట్లయితే, వాళ్లు ఇష్టం వచ్చినంత కొనుక్కొని, వాళ్లు

అనుభవిస్తారు. వాళ్లకిచ్చింది అనవసరంగా ట్రాన్స్‌పోర్ట్‌కి, పేపర్ ఖర్చుకి, కమీషన్లకి పోతుంది. చివరకు వాళ్లకి వచ్చేది ప్రభుత్వ పరంగా మూడొందల రూపాయలు అయినప్పటికీ, వాళ్లకి ఈ ఖర్చులు పోనూ, రూ.100 నుంచి రూ.150లు వస్తుంది. దానిని కన్సిడర్ చేయమని అడుగుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: వాళ్లకు పబ్లిసిటీ పోతుంది సార్. సంచుల మీద, ప్యాకెట్‌ల మీద ప్రభుత్వ ముద్రలు, బొమ్మలు ఇవన్నీ ఉంటాయి.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు: ఆ.. అవును. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పశ్చిమ గోదావరిలో మీటింగులో ఒక విషయం చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాలోని, భీమవరం పక్కనే ఉన్న తుందుర్రు గ్రామంలో కేంద్రప్రభుత్వ సబ్సిడీలతో నడిచే ఆక్వాపార్క్ ఒకటి రాబోతుంది. అక్కడ రోజుకి సుమారు రెండు నుండి మూడొందల మంది వరకు పోలీసులు కాపలాగా ఉంటారు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఏ స్థాయిలోనైనా కాలుష్యం వస్తే, అవి మూసేస్తామని చెప్పారు. ఎందుకంటే ప్రాజెక్టులు రావాలి, వస్తేనే మనకు పర్‌క్యాపిటా ఇన్‌కం పెరుగుతుంది, ఉపాధి కలుగుతుంది, మనం అనేక రకాలు ఎక్స్‌పోర్ట్ చేయడం జరుగుతుంది, అనేక లాభాలు మనకు దానిలో ఉన్నాయి. దానిని రోజూ పనిచేయనివ్వకుండా అనవసరంగా లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పోలీసుల్ని కాపలా పెడుతున్నారు. వాళ్ల దగ్గర అండర్‌టేకింగ్స్, అఫిడవిట్ తీసుకోండి. ఏ స్థాయిలో కూడా కాలుష్యం ఉండకూడదనేది ఖచ్చితంగా అందరూ ఒప్పుకుని తీరాల్సిందే. కాబట్టి, అలా ముందుకు వెళ్లకుండా, రోజూ పోలీసుల్ని పెట్టి, లాఠీఛార్జి చేయించి, ఊర్లో వాళ్లొచ్చి, కమ్యూనిస్టులు వచ్చి, వాళ్లు వీళ్లు రావడం జరుగుతోంది. వాళ్లు కాలుష్యం ఉండకూడదు అని అంటున్నారు. పొల్యూషన్ ఉండకుండా అఫిడవిట్ తీసుకోండి. ఒకవేళ ఏ స్థాయిలో ఉన్నా మూసేయించవచ్చు. అంతేగానీ, రోజు ధర్నాలతో అక్కడ మంచి వాతావరణమే లేకుండా పోయింది. ఎవరడిగినా కూడా పొల్యూషన్, పొల్యూషన్ అంటున్నారు. పొల్యూషన్ లేకుండా చేస్తామని ఆ ఆక్వా పార్క్ వారంటున్నారు. దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. వాళ్ల నుంచి అఫిడవిట్ తీసుకుని, ఏ స్థాయిలోనైనా మూసివేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకోవాలి.

తరువాత, మన విజయవాడ అమరావతి విషయానికి వస్తే, కేంద్రప్రభుత్వం నుంచి నిధులు వరదలై పారుతున్నాయి. నిజంగా చెప్పాలంటే, ఊరికే కేంద్రప్రభుత్వాన్ని రాజీ పడిపోయారు, రాజీపడిపోయారు అంటున్నారు. రాజీ పడకపోతే ఏం చేస్తారు సార్ కేంద్రప్రభుత్వాన్ని? అనేక సందర్భాలలో మీరు చూశారు, నేను కూడా చూశాను. అవసరమైతే తగాదా పెట్టుకుని డిస్మిస్ చేసిన ప్రభుత్వాలు కూడా ఉన్నాయి. ఆయన ముందుచూపుతో వచ్చేదేదో రాబట్టుకుంటున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా నూటికి నూరు పాళ్లు కూడా, ప్రతి కార్యకర్త కూడా బిజెపిలో కానీ, కాంగ్రెస్‌కానీ ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధిని కోరుకునేవాడే తప్ప, రాష్ట్రం అభివృద్ధి కాకూడదని ఎవరికీ లేదు. దానిలో సందేహపడనవసరం లేదు. కేంద్రప్రభుత్వం నూటికి నూరు పాళ్లు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంది.

అధ్యక్షా, ప్రత్యేక హోదాని ఒక భూతద్ధంలో చూపించారు. 2015వ సంవత్సరంలో అమిత్‌షా గారితో మాట్లాడినప్పుడు, ఆయనేం చెప్పారంటే, మన అలయన్స్ పార్ట్‌నర్, మనం తప్పకుండా చేయాలి. ఇంతకన్నా పెద్దఎత్తున చేయాలనే తప్ప, వాళ్ల ఆలోచనల్లో చేయకూడదనేది ఎక్కడా కూడా లేదు. వాళ్లిచ్చిన నిధులు ఇవాళ అద్భుతంగా ఉన్నాయి. శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా తీసుకుని, నిధులు ఇవ్వలేదని చెప్పాడు. వాస్తవం సార్, చట్టాలు వేరు, అమలు వేరు. చట్టాలన్నీ ఎక్కడ అమలవుతున్నాయి సార్? ఒక ఎమ్మెల్యే రూ.20 కోట్లు ఖర్చు పెట్టి పదవిలోకి వస్తున్నాడు. అది ఏ చట్టంలో ఉంది సార్? వాళ్లనేమైనా పట్టుకుంటున్నారా? అనేక ప్రాజెక్టులు చూస్తున్నారు కదా? ఈ చట్టాలనేవి చుట్టాలకే దగ్గర తప్ప, చట్టాలు నూటికి నూరు పాళ్లు అమలు కావడం

లేదు. 60 వేల కిలోమీటర్ల మేర రహదారులకు, రూ.1,12,000/-కోట్లు కేంద్రంలో ఉన్నటువంటి మోదీ గారి ప్రభుత్వం మంజూరు చేసింది.

అధ్యక్షా, ఈరోజు మీరు వార్తాపత్రికల్లో చూసుంటారు. పద్నాలుగు నేషనల్ రోడ్స్ కోసం రూ.4,500కోట్లు వాళ్లు నిధులు ఇస్తామంటున్నారు. రైల్వే వాళ్లు కూడా రూ.20,000 కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు చేస్తున్నారు. హైస్పీడ్ రైళ్లు కానీ, డబుల్ లైన్లు కానీ, అనేక రకాలుగా వాళ్లు చేస్తున్నారు. డిఫెన్స్ మినిస్ట్రీ డ్రింకింగ్ ప్రాజెక్ట్లు క్రింద కూడా రూ.5,000 కోట్లతో వాళ్లు పనులు చేస్తున్నారు. అలాగే ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మినిస్ట్రీ వాళ్లు 2,700 కోట్లు రిలీజ్ చేస్తున్నారు. అందులో రూ.1,900 కోట్లు రిలీజ్ చేశారు. హెచ్.ఆర్.డి. మినిస్ట్రీ కూడా ఐఐటి, ఐఐఎం కోసం నిధులు ఖర్చుపెడుతున్నారు. ఇదికాకుండా కేంద్రప్రభుత్వం నుంచి రొటీన్ గ్రాంటు క్రింద ప్రతిసంవత్సరం వచ్చే రూ.50,000 కోట్లు రాష్ట్రం ఆల్‌రెడీ తీసుకుంది. ఇప్పుడు మనకు రూ.16,000 కోట్ల బడ్జెటు డెఫిసిట్‌లో ఉంది కాబట్టి, కేంద్రప్రభుత్వం ఇప్పటికే రూ.2,300 కోట్లు, రూ.6,600 కోట్లు రెవెన్యూ డెఫిసిట్ క్రింద ఇవ్వడం జరిగింది.

అలాకాకుండా ఇప్పుడు మోది గారి ప్రభుత్వం వచ్చిన తరువాత 32 శాతాన్ని, 42 శాతం చేయడం వల్ల విపరీతంగా డబ్బు రాష్ట్రానికి వస్తుంది. మనకు ప్రత్యేకంగా ఈ ఐదు సంవత్సరాలు అంటే 2015 నుంచి 2020 వరకు రూ.41,364 కోట్లు, అదికాకుండా అడిషనల్ గ్రాంటు క్రింద సంవత్సరానికి రూ.29,000 కోట్లు రావడానికి అవకాశం ఉంది. కాబట్టి, ఇవన్నీ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. అలాకాకుండా, ఈ 1.72 లక్షల కోట్లు కూడా, అందులో రూ.35,000 కోట్లు ఆల్‌రెడీ విడుదల కావడం జరిగింది. ఇంకా రిలీజ్ కావాల్సినవేంటంటే, the State could not furnish the Requisition and Utilisation Certificate for the disbursement of amount or failed to come up with Detailed Project Report (DPR). It was also found that the funds were also being diverted to various other purposes. డీవియేట్ కావడం వల్ల ఇవ్వలేకపోయారు. అలాగే, రాజధానికి కూడా రూ.850 కోట్లు ఇచ్చారు. రూ.500**కో**ట్లు సెక్రటేరియట్‌కి, రాజ్‌భవన్‌కి కూడా ఇచ్చారు. కాంక్రీట్ ప్రపోజల్ రానందువల్ల ఇవి ఆగాయి తప్ప మరేమి లేదు. కాంక్రీట్ ప్రపోజల్ వస్తే, వాళ్లు ఇవ్వడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

అధ్యక్షా, పోలవరం విషయానికి వస్తే, పోలవరం ప్రాజెక్టు ప్రారంభంలో మేము, మీరు అందరం ఉన్నాము. 1981వ సంవత్సరంలో శ్రీ టి.అంజయ్య గారు ముఖ్యమంత్రిగా, నేను మంత్రిగా ఉన్నప్పుడు దానిని శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ, ప్రభుత్వ రికార్డులో 1980 అంటున్నారు. ఆరోజునే సర్వేకి పదివేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగింది. దానిని గుర్తుపెట్టుకొని, ఆరోజు ఉదారంతో ముందుకు వచ్చి ఆ ప్రాజెక్టులన్నీ చేసినందుకు, వాళ్ల గుర్తింపుగా ఏదైనా చేయాల్సిన అవసరం ఉంది. ఎన్.టి.ఆర్ గారు, తరువాత రాజశేఖర్ రెడ్డి గారు వీళ్లంతా కూడా చేసుకుంటూ వచ్చారు. కానీ, ఆద్యుడు శ్రీ టి.అంజయ్య గారు కాబట్టి ఎప్పటికీ కూడా ఆయన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

ఇప్పుడు మనకు రూ.16 వేల కోట్లతో 2014వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా తీసుకున్నారు. తరువాత, రాజశేఖర్ రెడ్డిగారు పదవిలోకి వచ్చిన తరువాత సుమారు రూ.5,700/-కోట్లు ఇచ్చారు, కాబట్టి ఈ రోజు కేంద్రప్రభుత్వం ఇవ్వవలసింది రూ.5వేలకోట్లే. రేట్లు పెరిగి పోయింది, కాస్ట్ ఎస్కలేషన్ అయిపోయింది. రూ.32,000 కోట్లు అన్నారు, రూ.42,000 కోట్లు అన్నారు. దానిగురించి అడిగితే, కేంద్రప్రభుత్వం వాళ్లు ఇస్తామన్నారు. తప్పకుండా వాళ్లు కన్సిడర్ చేసుకుంటే నూటికి నూరు పాళ్లు మనమంతా కూడా సంతోషించేవాళ్లమే. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టు పూర్తి కావాలి. ఎందుచేతంటే, ఆయకట్టుకు కూడా శ్రీకారం జరుగుతుంది. మాదగ్గరకి ఎప్పుడు ఏరైతు వచ్చినా కూడా సెకండ్ క్రాప్ ఇవ్వమని అడుగుతూ ఉండేవారు. కాబట్టి, ఆ బాధ తీరిపోతుంది. అలాగే 541 గ్రామాలకు

కూడా నీళ్లు లభ్యమయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కూడా పెద్దఎత్తున చేసి 2018కి చేయాలని అనుకుంటున్నారు, 2019కి కంప్లీట్ అవుతుందని అనుకుంటున్నారు. అది చేయగలిగితే , ఆరోజే చెప్పాను ముఖ్యమంత్రిగారికి నీ హయాంలో ఇది పూర్తయితే నీ పేరు శాశ్వతంగా ఉంటుంది, కంప్లీట్ చేయండి, ఏ రకంగా పూర్తిచేస్తావు అంటే, ఆయన అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాడు.

అలాగే ఇన్‌స్టిట్యూషన్స్‌కి వచ్చేప్పటికి, కనివిని ఎరుగని రీతిలో ఈ రాష్ట్రంలో అనేక ఇన్‌స్టిట్యూషన్లు రావడం జరిగింది. ఇప్పుడు ఐఐటి, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్సిటీ కానీ, ఐఐఎం కానీ, దుగరాజపట్నం పోర్టు కానీ, ఇవన్నీ రావడం జరిగింది. వీటిలో కొన్ని ఇప్పటికే ప్రారంభమయ్యాయి. కొన్నింటికి ల్యాండ్ హ్యాండోవర్ చేసుకుంటున్నారు, కొన్ని చోట్ల ఇప్పటికే చేసుకున్నారు. అవి ఆ స్థాయిలో ఉన్నాయి. గతంలో మీకు తెలుసు, ఆనాడు సిద్ధార్థ శంకరే పశ్చిమ బెంగాల్‌కి ఇన్‌ఛార్జిగా ఉన్నాడు.

మ. 02.00

అలాగే, ఈనాడు మనకు కేంద్రప్రభుత్వంలో శ్రీ వెంకయ్యనాయుడు గారు ఉండడం వలన ఆయన రెవ్యూ చేసుకుని, మన రాష్ట్రానికి రావలసినవన్నీ కూడా చేస్తున్నారు. కానీ, ఆయనని కొంతమంది నిందిస్తున్నారు. ఆయనను నిందించవలసిన అవసరం లేదు. తప్పకుండా ఈ రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం నూటికి నూరుపాళ్ళు సహాయం చేస్తుంది.

అధ్యక్షా, అదేవిధంగా జ్యుడీషియరీ అంశాన్ని కూడా గౌరవ ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. మన కౌన్సిల్ విషయంలో కూడా విధులు, నిధులు తక్కువగా ఉన్నాయి. వాటి విశిష్టతని కూడా మనం కాపాడుకోవాలి. ప్రోటోకాల్ ప్రకారం ముందుగా ఉన్నాము. కానీ, మనం దాదాపు 40 సంవత్సరాలుగా చూస్తున్నాము. నానాటికీ విలువలు తగ్గిపోతూ వస్తున్నాయి కాబట్టి, వీటియొక్క విలువలను కాపాడండి.

అధ్యక్షా, అంతేకాదు, చాలామంది గౌరవ సభ్యులు కూడా ఈ సమావేశాలనంతరం రిటైర్ అవుతున్నారు. వారందరికీ ఫేర్‌వెల్ ఇవ్వకుండానే క్రొత్త సభ్యులు ఈనాడు సభకు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, వారందరినీ కూడా దృష్టిలో పెట్టుకుని, ఒకరోజంతా కూడా రాజకీయాలు–నైతిక విలువలపైన అందరికీ మాట్లాడే అవకాశం కల్పించమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందరం కూడా దానిపైన మాట్లాడుకుందాము. విలువలు తగ్గిపోతున్నాయి కావున మన ప్రతిష్టను కూడా కాపాడుకుందాము. అలాగే, మనకు జ్యుడీషియరీ వ్యవస్థ కూడా అంతంత మాత్రంగానే ఉంది కాబట్టి, దానిని కూడా మనం దృష్టిలో పెట్టుకుని, మన ప్రభుత్వం సీనియర్ మెంబర్స్ యొక్క సలహాలను తీసుకుని, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి అందరం కూడా కట్టుబడి ఉందాం. జైహింద్.

మిస్టర్ ఛైర్మన్: రిటైర్ అయ్యే సభ్యులకు ఫేర్‌వెల్ పార్టీ పెట్టమని అంటున్నారు. రిటైర్ అయ్యేటప్పుడు మాములుగా గ్రూప్ ఫోటో ఉంటుంది, అది రొటీన్ వర్కే కదా!

Now, the House is adjourned Lunch-Break for one Hour.

(Then, the House adjourned at 02-01 p.m. to meet again at 03-00 p.m.).

మ. 03.30

**AFTER LUNCH BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 3.31 P.M**
**(HON'BLE CHAIRMAN IS IN THE CHAIR)**

***

MR. CHAIRMAN: We will continue discussion on Budget.

## 5) 2017-18 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) సాధారణ చర్చ

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, నూతన రాజధానిలో నిర్మించినటువంటి శాసనమండలిలో మొట్టమెదటిసారిగా మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినటువంటి ఛైర్మన్ గారికి మరియు నాతోటి సభ్యులందరికీ నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఈనాడు బడ్జెట్‌ని "నభూతో నభవిష్యతి" అన్నచందంగా తయారు చేసి ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,57,000 కోట్లతో బడ్జెట్‌ని రూపొందించి పేద, మధ్య తరగతి, అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలనే మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసినటువంటి శాసనసభ, శాసనపరిషత్‌ని నిర్మించి, ఛైర్మన్ స్థానంలో ఉన్న మీకు గౌరవప్రదమైన స్థానం కల్పించినటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మరొకసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈనాడు ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అత్యధికంగా బడ్జెట్ కేటాయించి 55 లక్షల మంది రైతులకు రూ. 11,000 కోట్ల రుణమాఫీ చేసి, ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయలేదు. ఏ రాష్ట్రం కూడా ఇంత మంచి మేలు జరపలేదని ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసినటువంటి ఈ బడ్జెట్‌లో, గాంధీ మహాత్ముడు చెప్పినట్లు చెప్పారు "నేల తల్లిని దున్నడం మరచిపోతే మనల్ని మనం మరచిపోయినట్టే". రైతు ఉంటేనే రాష్ట్రం క్షేమంగా ఉంటుందని, వర్షాలు పడని సమయంలో రెయిన్‌గన్స్‌ని ఏర్పాటు చేసి మన అందరికీ వ్యవసాయం చేయడానికి ఆధారభూతంగా రెయిన్‌గన్స్ అనే కొత్త పద్ధతిని వ్యవసాయ రంగానికి అందివ్వడం జరిగింది. వ్యవసాయ రంగానికి రూ.9,000 కోట్లు బడ్జెట్‌ని కేటాయించడం వల్ల రైతులందరూ చాలా సంతోషంగా, ఆనందంగా మాట్లాడుకుంటున్నారని తెలుపుతూ ముఖ్యమంత్రి గారికి మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అధ్యక్షా, ఆరోగ్యం విషయానికి వస్తే మన రాష్ట్రంలోనే కాదు ఇతర ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతూ ఉంటారు. అలాంటి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే పూర్తి స్థాయిలో రక్తపరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్ మరియు తల్లీ-బిడ్డల ఎక్స్‌ప్రెస్ వంటివి ప్రభుత్వం ఏర్పాటు చేసి, సామాన్య, మధ్య తరగతి పేద కుటుంబాల వారందరూ వెళ్లేలా ఆసుపత్రులను తీర్చిదిద్దారు. మంత్రులు, ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సీ, ఎంపీలకు కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయించుకొనే విధంగా ఆసుపత్రులను తయారుచేసి, మంచి వాతావరణాన్ని సృష్టించినటువంటి ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆ శాఖ పరంగా వైద్యులను నియమించి రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రాంతాలలోని ఆసుపత్రులలో వైద్యులు లేరని తెలిసిన వెంటనే ఆసుపత్రులలో వైద్యులను నియమించి అక్కడ ఉన్నటువంటి మొత్తం ఎక్విప్‌మెంట్‌లో రక్తపరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్‌లు ఉచితంగా చేసిన విషయం తెలిసినదే. ముఖ్యంగా రూ.7,000 కోట్లు కేటాయించిన విషయం మనకు తెలుసు. రాష్ట్రంలోనే కాకుండా ఎక్కడైన ప్రైవేట్ బస్సు ఎక్కాలని ఆలోచిస్తారు కానీ, గవర్నమెంట్ బస్సు మాత్రం ఎవరూ ఎక్కరు. ప్రభుత్వ పాఠశాలలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు ఎవరు వెళ్లటానికి ఇష్టపడరు. కానీ ప్రభుత్వ ఉద్యోగాలంటే అందరూ ముందుంటారు. అలాంటి విధానాల నుండి బయటపడాలని, ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని,

ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకోవాలని ఈ కార్యక్రమాలను అమలు చేయడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రాంతాలన్నింటిలో వై.టి.సి బిల్డింగ్‌లు ఏర్పాటు చేసి దానిలో 14,680 మంది గిరిజన యువతీయువకులకు శిక్షణ ఏర్పాటు చేయించి దాదాపు 8,800 మందికి ప్రైవేట్ ఉద్యోగాలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేసినటువంటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు రహదారులు లేక పలు ఇబ్బందులు పడుతున్నటువంటి తరుణంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, లింక్ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బడ్జెట్‌లో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గిరిజనులకి ఎక్కువ బడ్జెట్‌ను ఏర్పాటు చేశారు. గత సంత్సరంలో రూ. 3,000 కోట్లు మాత్రమే కేటాయించారని అనుకొంటే, ఈ సంవత్సరం రూ.3,500 కోట్లు బడ్జెట్‌ను కేటాయించి, గిరిజన ప్రాంతంలో ఉన్న వారి అభివృద్ధి కోసం దోహదపడుతున్నారని చెప్పకనే చెప్పడం జరిగింది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి విన్నవించుకొన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న మారుమూల, గిరిజన ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి ఉంది కాబట్టి, మేము గత సంవత్సరం తమ ద్వారా విజ్ఞప్తి చేశాము. ప్రతి దగ్గర రూ.2 నుంచి 3 కోట్ల వరకు ఆర్.డబ్ల్యు.ఎస్ స్కీమ్‌లలో వాటా కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం అధిక నిధులు ఉంటాయి కాబట్టి ఖచ్చితంగా గిరిజనులకి సంబంధించి త్రాగునీరు, సాగునీరు, అభివృద్ధికి ప్రత్యేకమైన దృష్టిని పెడుతున్నారని బడ్జెట్‌ని చూసిన వెంటనే చెప్పవచ్చు.

అధ్యక్షా, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎస్సీలకు ఎక్కువగా నిధులను కేటాయించడం జరిగింది. అలాగే బీసీ లకు లాస్ట్ టైమ్ కంటే ఎక్కువగా రూ.8,800 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. గృహనిర్మాణంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా కేటాయింపులు చేశారు. ఈ రెండు సంవత్సరాలలో పది లక్షల ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ మధ్యనే మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎవరైతే 2,3 సంవత్సరాలలో ఇళ్లను నిర్మించారో వాటికి బిల్స్ రాలేదు కాబట్టి వాటిని కూడా చేర్చి బిల్స్ చెల్లిస్తామని అనడంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంతో ఉన్నారు. త్రాగునీటికి రూ.1500 కోట్లు కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఉండటానికి ఇళ్లు, త్రాగునీరు, పాఠశాలలను అభివృద్ధిపరుస్తారని బడ్జెట్‌లో చూపించడం జరిగింది.

అధ్యక్షా, ఎడ్యుకేషన్ విషయానికి వస్తే ఐదు ఐటిడిఏ పరిధిలో ముప్పై వసతి గృహాలు ఉన్నాయి. వాటిని గురుకులాలుగా మార్చారు. ఎనిమిది జిల్లాల్లో ఉన్న 80 మామూలు హాస్టళ్లను గురుకుల పాఠశాలలుగా మార్చి అక్కడి పిల్లలకి పౌష్టికాహారంతోపాటు, అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడానికి మరింత అవకాశం ఉందని నేను భావిస్తున్నాను.

మ. 03.40

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి: ముఖ్యంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ముఖ్యమంత్రిగారు చాలా చక్కగా చేసి గిరిజనుల తాలూకు మనోభావాల్ని గౌరవించినందుకు ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అలాగే జూలై 4వ తేదీన అల్లూరి సీతారామరాజు గారి జయంతి, పాడేరులో శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి జాతరలను రాష్ట్ర ఉత్సవాలుగా ప్రకటించినందుకు మేమంతా ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుకుంటున్నాము. నాకంటే ముందు మాట్లాడిన పెద్దలందరూ అప్పులు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా అని ఒక మాట మాట్లాడారు. ఖచ్చితంగా ఇంటి పెద్దగా ఉన్నవారు ఆ ఇంట్లో ఏమీ లేనప్పుడు అప్పు చేసైనా ఆ ఇంట్లో వారిని పోషించాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి, ఏ ఒక్క వెలితి వున్నా

మన రాష్ట్రంలో మనమే, ఫలానాది చేయలేదని మాట్లాడుతున్నాము. గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు చేసినటువంటి ఈ సాహసోపేతమైన చర్యని ఖచ్చితంగా మనమందరం అభినందించాల్సిన అవసరం వుంది.

అలాగే రాష్ట్రంలో మండలానికి ఒకటి లేదా రెండు గ్రామాలను ఒ.డి.ఎఫ్ గ్రామాలుగా తయారు చేశారు. అదే విధంగా అన్ని మండలాలను ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ మండలాలుగా చేయాలనే సంకల్పంతో వంద శాతం మరుగుదొడ్లు నిర్మించేందుకు రూపకల్పన చేసి ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చడానికి తమ వంతు కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రిగారికి ఖచ్చితంగా ధన్యవాదములు తెలియజేయవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. గతంలో కంటే ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించి ఇంకా పూర్తి కావలసినటువంటి ప్రాజెక్టులను, పనులను పూర్తి చేసి కొత్తగా ఏర్పడినటువంటి మన రాష్ట్రానికి కష్టాలు లేకుండా అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి గారికి నా ప్రత్యేకమైన ధన్యవాదములు. అలాగే, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాద్‌రావు (స్థానిక సంస్థలు – శ్రీకాకుళం): అధ్యక్షా, మొట్టమొదటి సారిగా ఈ బడ్జెట్‌పై మాట్లాడడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 2017-18వ సంవత్సరపు బడ్జెట్‌ను పరిశీలిస్తే అరచేతిలో వైకుంఠం చూపినట్లుంది. మరి ఈ బడ్జెట్ కేటాయింపులలో ఆదాయానికి వ్యయానికి పొంతన లేదు. కొత్త భవనాలలో, కొత్త కొత్త బడ్జెట్ విందామని వచ్చిన సభ్యులకు కొత్త సీసాలో పాత సారా పోసినట్లు ఉంది.

అధ్యక్షా, వ్యవసాయానికి చాలినంత కేటాయింపులు లేక వ్యవసాయరంగం మీద ఎక్కువగా ఆధారపడిన రైతాంగం ఆత్మహత్యలు చేసుకున్న వారికి పరిహారం చెల్లింపులు కానీ, కౌలు రైతుల ప్రయోజనాల ప్రసక్తిగాని ఎక్కడా కనపడలేదు. రైతులకు సంబంధించి ఏదైతే రుణ మాఫీ వుందో ఆ కోణం నుండి రైతాంగం విముక్తి చెందక దఫ, దఫాలుగా ఈ బడ్జెట్‌లో కల్పించిన నిధులు చాలక ఇంకా అప్పుల బాధతో రైతులు అల్లాడుతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో కనపడుతుంది. ముఖ్యంగా ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు తక్కువ కావడం వలన ప్రాజెక్టులు పూర్తయ్యి నీళ్లు అందించే పరిస్థితి ఎక్కడా ఈనాడు ఈ బడ్జెట్‌లో కనపడలేదు. మా ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి శ్రీకాకుళం జిల్లాలో వంశధార ఫేజ్-1, ఫేజ్-2 కేటాయింపులు తక్కువగా వుండడం వలన ఆ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడంలో జాప్యం జరుగుతున్నది. ఆ జాప్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాకుండా రైతాంగానికి గాని, ఆ నిర్వాసితులకు గాని చాలా ఇబ్బంది కలిగే పరిస్థితి ఉన్నది. ఈనాడు ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేని పరిస్థితి వుంది. ఒక ప్రక్క వంశధార, నాగావళి నదులను అనుసంధానిస్తామని చెబుతున్నారు. ఎక్కడా కూడా ఈ నదుల అనుసంధానానికి నిధులు కనపడలేదు. నదుల అనుసంధానం అని పదే పదే చెప్పినా ఈ నాగావళి, వంశధార నదులకు ఎక్కడా కూడా బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి ఓనిగడ్డ ఆధునికీకరణకు నిధులు వున్నప్పటికీ ఇంత వరకూ పనులు పూర్తి కాలేదు. తోటపల్లి ప్రాజెక్టు రైట్‌కెనాల్‌కు గతంలో శ్రీ కె. రోశయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రూ.139 కోట్లు మంజూరు చేసి కూడా తర్వాత దానిని ఆపించడం జరిగింది. దాని వల్ల ఈరోజు శ్రీకాకుళం తోటపల్లి రిజర్వాయర్ అని చెప్పడమే గాని, తోటపల్లి రిజర్వాయర్ రైట్‌కెనాల్ బాగోకపోవడం వలన ఆధునికీకరణ జరగకపోవడం వల్ల ఆ రూ.139 కోట్లు కూడా ఖర్చు కాకపోవడం వల్ల దానికి హైపవర్ కమిటీని పెట్టి ఆ నిధులను ఆపడం జరిగింది. రైట్‌కెనాల్ బాగా లేనందున ఈనాడు నీళ్లు రాక శ్రీకాకుళం జిల్లా రైతాంగం ఇబ్బందిపడుతున్నారు.

అదేవిధంగా ఉత్తరాంధ్ర జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులు, పరిశ్రమలకు కేటాయించిన కేటాయింపులు కూడా చాలా తక్కువగా వున్నాయి. దీనిని బట్టి ఈ జిల్లాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వుందో మనకు అర్థమవుతోంది. అదే విషయానికొస్తే 2007వ సంవత్సరంలో వంశధార, నాగావళి వరదకు గురయ్యే ప్రాంతాలు ఏవైతే వున్నాయో ఆ వరద తట్టుకోవడానికి ఆనాడు 2007వ సంవత్సరంలో కరకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.310 కోట్లు విడుదల చేసింది. ఆ పని కొంత వరకూ చేసి మధ్య, మధ్యలో గ్యాప్‌గా నిలిచిపోయింది. దాని వలన ప్రతీ సంవత్సరం వరదల వలన నాగావళి, వంశధారలో ప్రక్కనున్న పంట చాలా దెబ్బతిని రైతాంగం ఇబ్బంది పడుతున్నారని ఇదే సభలో చాలాసార్లు చెప్పాము. ఆ రూ.310 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ఎంత ఖర్చు పెట్టారనేది కమిటీలో అడిగితే రూ.48 కోట్లు మాత్రమే ఖర్చు జరిగిందని సమాధానం వచ్చింది. మిగతాది ఎందుకు ఖర్చుపెట్టలేదు? కరకట్టలు జిల్లాకు చాలా అవసరం. ప్రతీ సంవత్సరం నాగావళి, వంశధార పరీవాహక ప్రాంతాలన్నీ కూడా వరదల ముంపుకు గురై చాలా నష్టపోయే పరిస్థితి వుంది కాబట్టి, తక్షణమే దానిపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

ఈనాడు బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి కోసం రూ.500 కోట్లు కేటాయించడం జరిగిందని లెక్కలు చెబుతున్నాయి. ఈ కేటాయింపులు చేసి, చేతులు దులుపుకునే పరిస్థితి వుంది. రూ.500 కోట్లు అంటే ఇది కూడా ఏదో జన్మభూమి కమిటీ సభ్యులు అందించే ప్రయత్నంలో భాగంగా వుండే కానీ, నిరుద్యోగభృతిని వారికి అందించే పరిస్థితి ఏ రకంగానూ లేదని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేకాకుండా వెనుకబడిన కులాలకు ఈ ప్రభుత్వం ఎన్నికలలో చాలా హామీలు ఇచ్చింది. మరి కులాలకు ఏవో ఇస్తామని చెప్పారు. మరి ఈనాడు అన్ని కులాలకు కార్పోరేషన్స్ ఇచ్చారు. ఏవైతే అణగారిన కులాలు వున్నాయో వాటన్నింటికీ కార్పోరేషన్స్ ఏర్పాటు చేస్తే బాగుండేదని మీ ద్వారా తెలియజేస్తున్నాము.

రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మారుస్తామని గతంలో చెప్పడం జరిగింది. దీనివల్ల హరిజన, గిరిజన కుటుంబాల్లో పేద విద్యార్థులు నష్టపోతారు. ఈ విధంగా వారి కడుపులు కొట్టడం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు డ్రాపౌట్స్‌గా మారుతున్నారు. స్కూల్స్‌లో చదువుకోవడానికి సరైన వసతులు లేకపోవడమనేది చాలా గిరిజన ప్రాంతాల్లో చూస్తున్నాము. ఎస్సీలలో డ్రాపౌట్స్ జరుగుతున్నాయని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మ. 03.50

యస్.టి.ఆర్ వైద్య సేవకు కేవలం రూ.1,000 కోట్లు ఇచ్చారు. గత సంవత్సరం బకాయిలు చూసుకుంటే రూ.400 కోట్లు ఉన్నాయి. ఈ పథకం నడవడానికే నిధులు చాలక ఇబ్బందులు పడే పరిస్థితి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉంది. ఈ నిధులు తక్కువగా కేటాయించడం వల్ల ఆరోగ్య శ్రీ, యస్.టి.ఆర్. వైద్యసేవలు నడిచే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. 108 వైద్య సేవలకు అవసరమైన నిధులు లేకపోవడం వల్ల ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో ఏ అత్యవసర పరిస్థితులు వచ్చినా గతంలో ఒక ఫోన్‌కాల్ కొడితే ఏ మారుమూల ప్రాంతానికైనా అంబులెన్స్ వచ్చేది. ఈ రోజు నిధులు లేక ఆ వెహికల్స్ కూడా ట్రబుల్స్ వల్ల ఆగిపోయే పరిస్థితి వచ్చింది. దీనికి కూడా బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. ఇక ఆరోగ్యశాఖ కేటాయింపులలో రూ.7,020 కోట్లు ప్రణాళికా, ప్రణాళికేతర వ్యయం క్రింద కేటాయింపులు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు వారి ఖర్చులకే పరిమితం అవుతోంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యశ్రీ పథకానికి రూ.200 కోట్లు కేటాయింపు ఏమాత్రం సరిపోదు.

అదేవిధంగా విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు పరిశీలిస్తే, అధికశాతం వేతనాలకే ఖర్చవుతోంది. మిగిలిన కేటాయింపులలో అభివృద్ధి శూన్యమని చెప్పాలి. ఈ సంవత్సరం కొత్తగా డీఎస్సీ

ప్రకటిస్తారనే ఆశతో చాలామంది నిరుద్యోగులు ఉన్నారు. దానికి ఏవిధమైన చర్యలు తీసుకోని విధంగా ఈ బడ్జెట్‌లో కనపడుతోంది. విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీసే పరిస్థితి మనకు కనిపిస్తున్నది. ముఖ్యంగా ఈ గిరిజన ప్రాంతాలలో సబ్‌ప్లాన్ క్రింద రూ.3,528 కోట్లు కేటాయింపులు జరిగినట్లు చూపించారు. కానీ, ఇది కేవలం అంకెల గారడీగా మాత్రమే కనపడుతోంది కానీ, గిరిజనులకు పెద్దగా ఖర్చుపెట్టే పరిస్థితి ఎక్కడా కూడా కనపడటంలేదు. గిరిజన విద్యను బలోపేతం చేస్తామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం, గిరిజన పాఠశాలల్లో పనిచేసిన సిఆర్‌టిల వేతనాల పెంపు విషయంలో గాని, ఉద్యోగాల భర్తీ విషయంలో గానీ చిన్నచూపు చూపిస్తున్నట్లుగా మనకు కనపడుతోంది. ఈరోజు పరిస్థితి చూస్తే గ్రామీణ గృహ నిర్మాణానికి నిధులు కేటాయింపులలో చాలావరకు బకాయిలు ఉన్నాయి. కేవలం రూ.1450 కోట్లు బడ్జెట్ కేటాయించినా 65 శాతం నిధులు జీతభత్యాలకే సరిపోతాయి. కొత్తగా గృహనిర్మాణం అనేది ఏ గ్రామ ప్రాంతంలో గాని, పట్టణ ప్రాంతంలో గాని జరగలేదు. పాత బకాయిలే చాలావరకు కట్టి చాలామంది నిస్పృహతో ఇళ్లు కట్టుకోని పరిస్థితి ఈ గైడ్‌లైన్స్‌లో కనపడుతోంది. బడ్జెట్ అలాట్‌మెంట్‌లో కూడా చాలా తక్కువ చేశారని తమ ద్వారా తెలియజేయడం జరుగుతోంది.

పంచాయితీరాజ్‌లో ముఖ్యంగా రోడ్ల విషయానికి వస్తే, చాలామటుకు లింక్ రోడ్లు లేక, ఒక గ్రామానికి మరో గ్రామానికీ కనెక్టివిటీ లేక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఆ రోడ్లకు రిపేర్లు చేయక గిరిజన ప్రాంతాలలో కానీ, ప్లెయిన్ ఏరియాలో గానీ చాలావరకు రోడ్లు పాడైపోయే పరిస్థితి ఉంది. వాటికి బి.టి. రోడ్లు వేసేందుకు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా బడ్జెట్ కేటాయింపులు ఉన్నా, సరైన నిధులు లేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది.

అధ్యక్షా, త్రాగునీటి విషయానికి వస్తే త్రాగునీరు చాలా ఆవశ్యకం. ఎందుకంటే కొన్ని ప్రాంతాలలో ఆరు మాసాల నుండి వర్షపాతం లేదు. నిన్న ఇక్కడైతే పడింది గానీ, కొన్ని జిల్లాలలో వర్షపాతం లేకపోవడం వల్ల రానున్న వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. దానిని బాధ్యతగా తీసుకుని గత ప్రభుత్వం వారు మా శ్రీకాకుళం జిల్లాలో 120 బోర్‌వెల్స్ వేశారు. ఫేజ్ 1 క్రింద బోర్లు వేసి ఆ బోర్లను అలా వదిలివేశారు. దానిమీద ఓవర్‌హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులు ఇచ్చి, వాటిని కూడా ప్రజలకు ఉపయోగపడేలా పూర్తిచేయాలని తమద్వారా కోరుతున్నాను.

ఇటువంటి అంకెల గారడీ బడ్జెట్‌లో కేటాయింపులు చూసినా, నిధులు చూసినా ఒకదానికి మరో దానికి పొంతన లేకుండా ఉంది. ముఖ్యంగా స్థానిక సంస్థల పరిస్థితి చూస్తే గ్రామ పంచాయితీలు కానీ, మండల పరిషత్తులు కానీ, జిల్లాపరిషత్తులు కానీ, ఎంపిటిసిలుగాని, జెడ్‌పిటిసిలు గాని, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌లు గాని నిధులు లేక చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఒక సమావేశంలో మేము కూర్చుంటే జెడ్‌పిటిసిలు పార్టీలకు అతీతంగా ఛైర్మన్ మీద ఒత్తిడి తీసుకువచ్చిన పరిస్థితిని మేము చూశాము. స్థానిక సంస్థలు పంచాయితీ నిధులు స్వయంగా ఖర్చుపెట్టుకోనివ్వకుండా ఎప్పుడూ ఫ్రీజింగ్ అని చెప్పి, ట్రెజరీలో బిల్లులు చెల్లించక పంచాయితీలు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. వాటికి వెంటనే నిధులు ఇచ్చి వారి నిధులు వారే ఖర్చుపెట్టుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సభ ద్వారా మిమ్మల్ని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, 2017-18సంవత్సరపు బడ్జెట్‌లో అన్ని శాఖలను సమన్వయపరుస్తూ, గత ఏడాది బడ్జెట్‌ను పోల్చి చూసుకుంటూ ఖర్చుపెట్టే శాఖలలో శాతాలను పెంచుకుంటూ చాలా చక్కని బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. అయితే, సుమారు 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన అనుభవం ఉన్న మన ఆర్థికశాఖా మంత్రి వర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారి అనుభవం ఈ క్లిష్ట సమయంలో ఎంతైనా దోహదపడిందని చెప్పి

మీద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా 2029వ సంవత్సరంలోగా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడం కోసం ప్రధానంగా ఈ బడ్జెట్‌లో ఒక ఆలోచనతో, దూరదృష్టితో దీనిని ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రత్యేక హోదా ఇచ్చే పద్ధతిని 14వ ఆర్థిక సంఘం వల్ల కాకపోయినా, దానికి సమానంగా ప్రత్యేక ప్యాకేజీ ద్వారా మనకు నిధులు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందనే విషయాన్ని చాలా స్పష్టంగా, ప్రభుత్వ చిత్తశుద్ధిని కూడా తెలియజేయడం అభినందనీయమని మీద్వారా మనవి చేస్తున్నాను.

అంతేగాక రాష్ట్రం ఏర్పడిన తరువాత జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ మన ప్రభుత్వం 5 పురస్కారాలు పొందడం మన రాష్ట్ర ప్రభుత్వ ప్రగతికి సూచికగా అద్దంపడుతోందని మీద్వారా తెలియజేస్తున్నాను. ఇందులో ప్రధానంగా మీకోసం పోర్టల్ చాలా బాగా ఉపయోగపడుతోంది. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు ఏ సర్టిఫికేట్లు కావాలన్నా వెంటనే 15 రోజుల కాలపరిమితిలో అందే విధంగా చాలా చక్కగా ఉంది. ఇంకా దానికి మెరుగులు దిద్ది, లోపాలు ఏమైనా ఉంటే సరిదిద్ది ఇంకా బాగా ప్రజావసరాలు తీరేవిధంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయని మీ ద్వారా మనవి చేస్తున్నాను. 2020వ సంవత్సరం నాటికి దేశంలో మొదటి మూడు అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా, 2029వ సంవత్సరానికల్లా దేశంలో అత్యున్నత రాష్ట్రం కావాలని, 2050వ సంవత్సరం నాటికి ప్రపంచదేశాలలో ఒకటి కావాలనే ఒకేఒక్క లక్ష్యం పెట్టుకోవడమే కాకుండా, దానిని సాధించడం కోసం అన్ని రంగాలను అభివృద్ధి పరచుకుంటూ చక్కని ప్రణాళికతో, సమన్వయంతో, అటు కేంద్రప్రభుత్వంతో, అందరితో సత్సంబంధాలు మెరుగుపర్చుకుంటూ ముందుకు వెళ్లడం చూస్తే, ప్రభుత్వం ఈ లక్ష్యాలను సాధిస్తుందనే నమ్మకంతోబాటు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి నాయకత్వం మీద, దీక్ష మీద నమ్మకం కలుగుతోందని మీద్వారా తెలియజేస్తున్నాను.

బడుగు, బలహీన వర్గాలవారు వృద్ధాప్యదశకు వచ్చినప్పుడు వారికి సంబంధించి వారి కొడుకులు, పిల్లలు వేరు వేరు దేశాలకు ఉద్యోగ రీత్యా వెళ్లిపోవడం వల్ల పిల్లలుండి కూడా తల్లిదండ్రులు వృద్ధాప్యంలో అనాధలుగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కూడా సభలో దీనిపైన చర్చ జరిగింది. దానిని దృ ష్టిలో పెట్టుకుని ఇటువంటి ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా అటువంటి వారిని ఆదుకోవాలని మొట్టమొదటిసారిగా విశాఖపట్నం, అనంతపురం, గుంటూరు జిల్లాలలో వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి, సుమారు 100 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి, వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం ముందుకు రావడమన్నది మంచి సూచన అని నేను మనవి చేస్తున్నాను.

సా. 4.00

మిస్టర్ ఛైర్మన్ : ఓల్డ్ ఏజ్ హోమ్స్.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అవును అధ్యక్షా. మన ప్రభుత్వ శాఖల్లో చాలా ఖాళీలు ఉన్నాయి. ఆ ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక నిరుద్యోగులు సరిగ్గా ప్రిపేర్ కాలేకపోతున్నారు. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిరుద్యోగ భృతి కొరకు రూ.500కోట్లు కేటాయించింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినదానిని సాధించడం కోసం ఏ విధంగా ముందుకు వెళుతున్నామో ఆవిధంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రణాళికను తయారు చేయాలని కోరుతున్నాను. మార్చి, ఏప్రిల్‌లో ఏ విధంగా పరీక్షలు జరుగుతాయో, ఆ విధంగానే జూన్, జులైలలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కండక్ట్ చేసేలా యుపియస్సీ తరహాలో ఒక క్యాలెండర్‌ను తయారు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ సంవత్సరం కాకపోతే, వచ్చే సంవత్సరమైనా సాధించగలమని నిరుద్యోగులు పట్టుదలతో వారికున్న లోపాలను సరిచేసుకుని ప్రభుత్వోద్యోగాలలో చేరేందుకు ముందుకు వస్తారు. ఆ విధంగా పోటీ పరీక్షలలో పాల్గొని, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడుతుంది. ఆ విధంగా కాకుండా మూడు

సంవత్సరాలకొకసారి కొన్ని ఉద్యోగాలు ప్రకటించి, తరువాత ఎప్పుడో మరికొన్ని ప్రకటించడం వల్ల ఆ సిస్టమ్ దెబ్బతిన్నది. దానిని మనం సరిచేసుకున్నట్లయితే, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నేను తెలియచేస్తున్నాను. ఏపీపీఎస్సీ ద్వారా కొన్ని నోటిఫికేషన్లను ఇస్తున్నారు. అయితే క్యాలెండర్ ఇయర్ ప్రకారం జూన్ నెల వస్తున్నదంటే ఈ ఉద్యోగాల నోటిఫికేషన్లు వస్తాయనే నమ్మకాన్ని కలిగిస్తే మంచి ఫలితాలు వస్తాయని నేను మనవిచేస్తున్నాను.

నైపుణ్యాల అభివృద్ధికి గాను రూ.398 కోట్లు కేటాయించారు. ప్రధానంగా పాలిటెక్నిక్, ఐటిఐ సంస్థల ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేయవచ్చు. ఆ కళాశాలలు కొన్ని షిఫ్ట్ సిస్టమ్ ద్వారా నడుస్తున్నాయి. కాబట్టి ఆ షిఫ్ట్ సిస్టమ్ని తీసివేసి రెగ్యులర్ సిస్టమ్ను తీసుకువచ్చి అందులో ఉన్న ఖాళీలను భర్తీ చేసి పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను బలోపేతం చేసినట్లయితే, నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడగలవు. తద్వారా విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఆనాడు ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా "అన్నా క్యాంటీన్ల"కు రూ.200 కోట్లు ప్రకటించి పేద, బడుగు, బలహీన వర్గాలకు ఒక పూట భోజనం తక్కువ ధరకే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ బడ్జెట్లో పెట్టడమనేది ముదావహం.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల నిమిత్తం అనేక కోట్లు ఖర్చు పెడుతున్నారు. అయితే ఆయా శాఖల మధ్య సమన్వయం లేనందువల్ల కొన్నిచోట్ల నిరుపయోగంగా మారుతున్నాయి. ఉదాహరణకు కొన్ని పాఠశాలల్లో టాయిలెట్స్ కడుతున్నారు. కానీ, వాటర్ ఫెసిలిటీ లేనందువల్ల టాయిలెట్స్ కట్టినా ఉపయోగం లేదు. అదే అంగన్వాడీలకు ఒకే ప్యాకేజీలో పనులు అప్పగించినట్లయితే ఆ కార్యక్రమాలు పూర్తి వినియోగంలోకి వస్తాయని మీ ద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఆ విధంగా బడ్జెట్లో నిధులు నిరుపయోగం కాకుండా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అనేక పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్ లేనందువల్ల మొక్కలు పెంచుకోవడానికి గానీ, పరిశుభ్రతను పాటించడంలో గానీ ఎటువంటి అవకాశం లేక చాలా ఇబ్బందిగా ఉంటున్నది. ఒకేసారి అన్ని పాఠశాలలకు కాంపౌండ్వాల్స్ కట్టడం కష్టమే, కాదనడం లేదు. అయితే, అటువంటి వాటిని "నరేగా" స్కీములో కలుపుకున్నట్లయితే, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మించుకునే అవకాశం ఏర్పడుతుందని నేను మనవిచేస్తున్నాను. ఇప్పటికే నరేగా స్కీము ద్వారా అన్ని పాఠశాలలకు సంబంధించిన ప్లే గ్రౌండ్స్ను ప్రభుత్వం చిత్తశుద్ధితో చదును చేయిస్తున్నది. ఈనాడు ప్లేగ్రౌండ్ లేని ప్రభుత్వ పాఠశాలలు లేవనే చెప్పవచ్చు. ప్రైవేటు పాఠశాలల్లో అయితే ప్లేగ్రౌండ్స్ అసలు లేనే లేవు అధ్యక్షా. క్రీడలకు సంబంధించి ఏవైతే నిధులు కేటాయిస్తున్నామో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలకు కూడా ప్రత్యేకంగా క్రీడల కొరకు కొంత మొత్తాన్ని కేటాయించినట్లయితే అక్కడ కూడా పిల్లలకు నైపుణ్యాలు పెంపొందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

నరేగా స్కీము ద్వారా ప్రభుత్వం ప్రతి గ్రామానికి చంద్రన్న బాట ద్వారా సిమెంట్ రోడ్లు వచ్చేలా చేసి గ్రామాలకు కూడా రోడ్లు వేయడం ద్వారా అన్ని గ్రామాలు అందంగా, చక్కగా కనబడుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆ పథకాన్ని మనం చక్కగా ఉపయోగించుకుంటున్నామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాస్తున్నారు. అది పూర్తవగానే ఇంటర్మీడియట్లో జాయిన్ అవుతారు. కానీ, విద్యార్థులు చేరేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అనుకున్న స్థాయిలో లేవు. మనం మండలాల వారీగా తీసుకున్నట్లయితే, చాలా మండలాల్లో జూనియర్ కళాశాలలు లేక విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు వెళ్లే పరిస్థితి వస్తున్నది. కాబట్టి, విద్యార్థులు ఎంతమందైతే పాఠశాలల నుండి బయటకు వస్తున్నారో అందుకు తగ్గ విధంగా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ప్రతి

మండలంలోనూ ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే పేద విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు వెళ్లలేక చదువు మధ్యలోనే ఆపివేస్తున్నారు. ముఖ్యంగా బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లలేక చదువు మధ్యలోనే ఆపివేస్తున్నారు. కాబట్టి, ఆ విధంగా డ్రాపవుట్స్ లేకుండా వారికి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

అధ్యక్షా, ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన తరువాత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కూడా తగినంతగా లేకపోవడమనేది లోటుగానే ఉన్నది. ఉదాహరణకు విజయనగరం జిల్లాలో 9 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆ ప్రాంతం బాగా వెనకబడినది అని చెప్పవచ్చు. అక్కడ నాలుగు డిగ్రీ కళాశాలలు ఉండగా, అందులో రెండు చోట్ల మాత్రమే సైన్స్ గ్రూప్స్ ఉన్నాయి. మిగతా రెండు కళాశాలల్లో ఆర్ట్స్ చెబుతారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మనం ప్లాన్ చేసుకున్నట్లయితే తప్పనిసరిగా పేద విద్యార్థులందరూ ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ చదువుకునేందుకు అవకాశం ఉంటుందని నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు చాలామంది ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వారి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. వారికి నా ధన్యవాదాలు. అందులో భాగంగానే కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు వ్యతిరేకంగా ఉండడం వల్ల కొన్ని చేయలేకపోతున్నామని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ చెప్పడం జరిగింది. ఏవిధంగా అయితే ప్రత్యేక హోదా రాకపోయినా అందుకు సమానంగా ప్రత్యేక ప్యాకేజీలను తీసుకున్నామో, అదే విధంగా కాంట్రాక్ట్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. ఒకవేళ ఆ విధంగా చేయలేకపోతే అందుకు సమానంగా వారికి భద్రత కల్పిస్తూ, వారికి కూడా రెగ్యులర్ బెనిఫిట్స్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్నటువంటి అంశాన్ని అమలు చేయాలని కోరుతున్నాను.

అనేక సంవత్సరాలుగా మాకు సర్వీసు రూల్సు లేకపోవడం వల్ల మండల విద్యా శాఖాధికారి పోస్టులు భర్తీ కాలేదు. కానీ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఏప్రిల్ 28 నాడు పిఆర్‌టియుకు వచ్చినప్పుడు ఎమ్ఈఓ పోస్టులను భర్తీ చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వారు జి.ఓ. ఇచ్చి అన్ని జిల్లాల్లోను ఎమ్ఈఓ పోస్టులను భర్తీ చేయడం కోసం హెచ్.ఎమ్‌ని ఎమ్ఈఓలుగా ట్రాన్స్‌ఫర్ చేసే విధానానికి జి.ఓ.లు ఇచ్చారు. దానికి మా ఉపాధ్యాయుల తరఫున ధన్యవాదాలు ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను. సర్వీసు రూల్సు కొరకు శాసనసభలోనూ, శాసన పరిషత్తులోనూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. ఆ విషయంలో కూడా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విధంగా ఏకీకృత సర్వీసు రూల్సును సాధించుకున్నట్లయితే, డిప్యూటీ డిఈఓలు, డైట్ లెక్చరర్లు, జె.ఎల్. పోస్టులు భర్తీ అవడం ద్వారా విద్యా వ్యవస్థ పటిష్టమౌతుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

సెకండరీ ఎడ్యుకేషన్ కోసం ఈ బడ్జెట్‌లో ప్రధానంగా ఎక్కువగానే కేటాయించారు అధ్యక్షా. బాలబాలికల విద్య కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి రూ.17,197 కోట్లు కేటాయించింది. ఈ విధంగా రాబోయే తరం విద్యార్థులకు, బాలబాలికలకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో మాటలకు తగ్గట్లుగానే బడ్జెట్‌ను కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అదేవిధంగా, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాము. అయితే, దానిని పాఠశాలల వరకే పరిమితం చేశాము. ఇంటర్మీడియట్ వరకూ కూడా దానిని పొడిగించినట్లయితే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేదపిల్లలు ఉదయం తిని వచ్చి మధ్యాహ్నం ఏమీ తినకుండా సాయంత్రం వరకూ కళాశాలల్లోనే ఉంటున్న సంఘటనలు ఉన్నాయి. కావాలంటే సర్వే చేయించండి

అధ్యక్షా. చదువుకోవాలనే వారి తపనను పేదరికం, ఆకలి అధిగమిస్తున్న కారణంగా వారు ఇబ్బంది పడుతున్నారు. ఎస్.కోట ప్రాంతంలోని జూనియర్ కళాశాలలో నేను స్వయంగా ఈ పరిస్థితిని చూశాను. భోజనం తెచ్చుకునే అవకాశం లేక బాలికలు భోజనం మానేసి చదువుకోవాలనే తపనతో సాయంత్రం వరకూ ఉంటున్నారు. కాబట్టి, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకూ ఎక్స్‌టెండ్ చేస్తే ఆ విద్యార్థులకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

కేంద్రప్రభుత్వ సహకారంతో గతంలో అన్ని మండలాల్లో మోడల్ హైస్కూల్స్‌ని ప్రారంభించారు. ఈ రోజున మోడల్ హైస్కూల్‌లో సీటు రావాలంటే చాలా డిమాండ్ ఉన్నది. అంత చక్కగా వాటిని నిర్వహిస్తున్నారు. అయితే, ఇంకా చాలా మండలాల్లో మోడల్ స్కూల్స్ ఏర్పాటు కాలేదు. దయచేసి అన్ని మండలాల్లో మోడల్ హైస్కూల్స్‌ని విస్తరించాలని కోరుతున్నాను. 126 మోడల్ హై స్కూల్స్‌కు సంబంధించి నైపుణ్యాల శిక్షణ కొరకు గ్రాంట్ కేటాయించారు. అదే మోడల్ హైస్కూల్స్‌లో బాలికల కోసం హాస్టల్ భవనాలు కట్టించి సుమారు 2 సంవత్సరాలు అయ్యింది. ఒక్కొక్కదానికి రూ.3 కోట్లు ఖర్చయింది. కానీ, అక్కడ వార్డెన్, స్టాఫ్ లేనందువల్ల ఓపెన్ కాలేదు. దయచేసి ఈ విద్యా సంవత్సరం నుండి వాటిని ఓపెన్ చేయించినట్లయితే, గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన బాలికలకు ఎంతో సహాయపడుతుందని మీకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

యూనివర్శిటీ స్థాయిలో కూడా మంచి విద్యను అందించేందుకు సుమారు 1,325 పోస్టులను భర్తీ చేస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. అదే విషయాన్ని ధైర్యంగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పడం జరిగింది.

సా. 04.10

యూనివర్సిటీలలో లెక్చరర్ల రిక్రూట్‌మెంట్ అనేది చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండడం వల్ల పి.హెచ్.డి. చేసిన వారిలో చాలామంది టీచింగ్ అసోసియేట్లుగా సేవలందిస్తున్నారు. యూనివర్సిటీలలో 1,385పోస్టులను భర్తీచేస్తామని ప్రభుత్వం ప్రకటించినందుకు ధన్యవాదాలు. యూనివర్సిటీలలో రెగ్యులర్ లెక్చరర్ల పోస్టులు చాలాకాలం నుంచి ఖాళీగా ఉండడం వల్ల టీచింగ్ అసోసియేట్లుగా ఎంపికైన వారు విద్యను బోధిస్తున్నారు. వారు చాలాకాలం నుంచి యూనివర్సిటీలను నమ్ముకుని ఖాళీపోస్టులలో పనిచేస్తున్నారు. వారంతా పి.హెచ్.డి. మరియు ఇతర అర్హతలు కలిగివున్నారు. వారిని ఈ రిక్రూట్‌మెంట్‌లో ఏవిధంగా చేర్చగలమనే అంశంపై శ్రద్ధపెట్టి వారికి కూడా న్యాయం చేసే విధంగా వారిని కూడా దృష్టిలో పెట్టుకుని రిక్రూట్‌మెంట్ నిర్వహించాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, నేడు బాలబాలికలకు, ఉపాధ్యాయులకు సంబంధించి ఎన్నో కీలకమైన కరికులమ్స్, మోరల్స్ గానీ, మారుతున్న సమాజానికి, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా చేయవలసిన అవసరముంది. వారికి సంబంధించి టీచర్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ అనేది ఏర్పాటుచేయడం అవసరం. దానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ నివేదిక కూడా వచ్చింది. కానీ, ఆ యూనివర్సిటీ ఇంకా ఏర్పాటు కాలేదు. దయచేసి టీచర్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీని వేగంగా ఏర్పాటుచేసి, ఆ యూనివర్సిటీ ద్వారా అధ్యయనం చేసి, ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే వాటికి రెమిడీస్ తీసుకువచ్చినట్లయితే ఉపాధ్యాయులకు, ఆత్మహత్యలు చేసుకునే విద్యార్థులందరికీ కూడా ఉపయోగకరంగా ఉంటుంది. విజయనగరంలో కొత్తగా ఏర్పాటుచేసిన యూనివర్సిటీ క్యాంపస్ 100 ఎకరాల్లో ఉంది. ఖాళీగా ఉన్న ఆ క్యాంపస్‌లో కొంత భాగాన్ని ఉపయోగించుకుని విజయనగరంలోనే టీచర్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీని ఏర్పాటుచేయాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు చదువు తప్ప మరేమీ తెలియని పరిస్థితి ఉంది. వారి బాల్యం కాపాడడం కోసం ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేయాలని, బాలబాలికలకు మానసిక ఒత్తిడిని తట్టుకునే శక్తి వచ్చే విధంగా చేయాలని, వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం కృషిచేయాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఆనాడు మంచి ఆశయంతో ప్రవేశపెట్టిన సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనుకబడిన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పనిచేసే గురుకుల పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తూ, మంచి ఫలితాలను తీసుకువస్తున్నాయి. వాటిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 58 నుంచి 60 సంవత్సరాల వయోపరిమితి పెంపు ఇంకా జరగలేదు. ఆ పెంపును వారికి కూడా వర్తింపజేయాలి. ఎయిడెడ్ మరియు గురుకుల పాఠశాలల్లో పనిచేస్తోన్న ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇప్పటివరకూ అమలులో లేవు. వారికి కుడా హెల్త్ కార్డులను అమలుచేయాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, మునిసిపల్ శాఖా మంత్రి గారు చాలా అద్భుతంగా మునిసిపల్ పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. దానిలో భాగంగానే ఇంగ్లీషు మీడియం విద్యను అందించాలనే సంకల్పంతో ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. ఒకేసారి మునిసిపలు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ఇంగ్లీషు మీడియంలోకి తీసుకువచ్చినట్లయితే డ్రాపవుట్స్ పెరిగే ప్రమాదం ఉన్నది కాబట్టి తెలుగుమీడియం ఉన్నతపాఠశాల, ఇంగ్లీషు మీడియం ఉన్నతపాఠశాలలను సమాంతరంగా నడిపినట్లయితే మునిసిపలు పాఠశాలలు పటిష్టమవుతాయి. తెలుగు మీడియం మరియు ఇంగ్లీషు మీడియం రెండు మాధ్యమాలలో తరగతులు జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నామని అనేక పర్యాయాలు చెప్పారు. దానిని రుజువుచేస్తూ, బడ్జెట్ ప్రసంగంలో మొట్టమొదటి పేజిలో మూడవ అంశంగా మన ప్రియతమ ఆర్థికశాఖ మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రి గారు పొందుపర్చడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి పిలుపును అందుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులంతా నూతన రాజధాని వెలగపూడికి వచ్చి సేవలను అందిస్తున్నందుకు ప్రభుత్వం ధన్యవాదాలు చెప్పడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. కేవలం మాటల్లోనే కాక చేతల్లో కూడా ప్రభుత్వం ఏ విధంగా ఉద్యోగులను ఆదుకుంటుందో కూడా తెలియజేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా కూడా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 43 శాతం ఫిట్‌మెంట్‌ను ఇచ్చి ఆనాడు ఉద్యోగులను ఆదుకున్నారు.

అధ్యక్షా, ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ కూడా ఇటీవల ఒక కష్టం వచ్చింది. గతంలో ఈ అంశం గురించి శాసనపరిషత్తులో కూడా చర్చించడం జరిగింది. 2004వ సంవత్సరం తర్వాత ఎవరైతే ఉద్యోగంలో జాయిన్ అయ్యారో వారందరికీ కూడా పాత పెన్షన్ స్కీము వర్తించదు. దానివల్ల చాలామంది ఉద్యోగులు నష్టపోతున్నారు. కేంద్రప్రభుత్వం సి.పి.ఎస్. విధానంపై నిర్ణయం తీసుకోవాలి కాబట్టి రాష్ట్రప్రభుత్వం కేంద్రంతోమాట్లాడి వారికి న్యాయంచేయాలని కోరడం జరిగింది. ఈలోగా ఎవరైతే పదవీవిరమణ చేయుచుకున్నారో, సి.పి.ఎస్. విధానంలో పనిచేసిన ఉద్యోగులు ఎవరైతే చనిపోతున్నారో వారిని ఆదుకోవాలని మేము ప్రభుత్వాన్ని గతంలో పదేపదే కోరడం జరిగింది. ఏప్రిల్ 28వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పి.ఆర్.టి.యు. స్టేట్ కౌన్సిల్ సమావేశానికి వచ్చినపుడు వారికి ఈ అంశం గురించి విజ్ఞాపనపత్రాన్ని కూడా ఇవ్వడం జరిగింది. కొత్త పెన్షన్ విధానం ద్వారా పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీని ఇవ్వడం కోసం ప్రభుత్వం పరిశీలిస్తుందనే అంశాన్ని బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. సి.పి.ఎస్. విధానంలో పనిచేసిన ఉద్యోగి చనిపోతే, పాత పెన్షన్

విధానంలో పనిచేసి మరణించిన ఉద్యోగితో సమానంగా బెనిఫిట్స్, పెన్షన్, గ్రాట్యుటీని కూడా ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తోన్న ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ఊరటనిచ్చే అంశం. మాటలు మాత్రమే కాక చేతల ద్వారా సి.పి.ఎస్. విధానంలో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఊరటనిస్తూ, ఇటు చనిపోయిన ఉద్యోగులను ఆదుకుంటామని, అటు పదవీవిరమణ చేసిన వారికి గ్రాట్యుటీ ఇస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నందుకు ఉద్యోగ, ఉపాధ్యాయులందరి తరపున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, ఆర్థికశాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారికి, ఇతర మంత్రివర్గ సభ్యులందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ బడ్జెట్ ప్రసంగంపై మాట్లాడే అవకాశమిచ్చిన తమరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి ముందుగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఈ రాష్ట్రం ఎన్నో కష్టాల్లో ఉన్నదని ఈ రాష్ట్రప్రజలు, జాతీయ నాయకులు, జాతీయ మీడియా సభ్యులు కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ రాష్ట్రాన్ని ఎవరు కాపాడగలరని ఈ రాష్ట్రప్రజలు విజ్ఞతతో ఆలోచించి శ్రీ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వస్తేనే ఈ రాష్ట్రప్రజల కష్టాలు గట్టెక్కుతాయని, ఆయన ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లగలరని, అటువంటి నీతి, నిజాయితీ కలిగిన నాయకుడి చేతుల్లో ఉంటేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలందరూ భావించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిని చేయడం జరిగింది. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా గత మూడు సంవత్సరాలలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు మంత్రివర్గ సభ్యులంతా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయించడం జరుగుతోంది. దానిలో భాగంగానే నేడు రూ.1.56 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారంటే అది మామూలు విషయం కాదు. రూ.16,000 కోట్లు లోటు బడ్జెట్‌లో ఉండి ఎటువంటి సంస్థలు, పరిశ్రమలు, ఆదాయ మార్గాలు లేక ఈ రాష్ట్రం ఎలా నడుస్తుంది, గడుస్తుందనే పరిస్థితుల్లో పుట్టిన బిడ్డ దగ్గర నుంచి చనిపోయే వ్యక్తి వరకూ కూడా రూ.5 లక్షలను ఇచ్చే చంద్రన్న బీమా పథకం వంటి అమోఘమైన పథకాలను ప్రవేశపెట్టి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ, ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో అమోఘంగా ఉంది.

సా. 04.20

నిజానికి అసలు ఈ రాష్ట్రంలో తొలి అడుగే మన రాజధాని ఎక్కడ పెట్టుకోవాలనే సంశయం వచ్చి కేంద్రం శిరామకృష్ణన్ కమిటీని వేస్తే వాళ్ళు ఈ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించినప్పుడు జిల్లాల మధ్య తగువులు వచ్చిన పరిస్థితులలో చంద్రబాబునాయుడుగారు విజ్ఞతతో కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యలో ఈ రాజధానిని నిర్ణయించడం, దానికి భూములను సమీకరించినటువంటి అంశం కూడా మామూలు విషయంకాదు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో టాటావారి నానో కంపెనీ ఏర్పాటు చేయడానికి కేవలం 200 ఎకరాల భూమిని సేకరించడంకోసం అక్కడ 30 సంవత్సరాలు పరిపాలించినటువంటి కమ్యూనిస్టు ప్రభుత్వం కూలిపోయింది.

మిస్టర్ ఛైర్మన్: ముఖ్యమంత్రిగారు వచ్చారు. వారు గవర్నర్ ప్రసంగానికి సమాధానం ఇవ్వాల్సి ఉంది కాబట్టి రాజేంద్రప్రసాద్‌గారూ తరువాత మాట్లాడండి.

## 6).గౌరవనీయులైన గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి సమాధానం

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై గౌరవ సభ్యులు గాలి ముద్దుకృష్ణమ నాయుడు, రెడ్డి సుబ్రహ్మణ్యం, సి.రామచంద్రయ్య, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పి.జె.చంద్రశేఖరరావు, సోము వీర్రాజు, ఎం.వి.వి.ఎస్.మూర్తి, గాదె శ్రీనివాసులునాయుడు, గౌనివారి శ్రీనివాసులు, మహ్మద్ అహ్మద్ షరీఫ్‌గార్లు దాదాపు 12 మంది వరకూ మాట్లాడారు.

గవర్నర్‌గారి ప్రసంగమనేది ప్రభుత్వం యొక్క ఒక విజన్. షార్ట్ టర్మ్‌లో, మీడియం టర్మ్‌లో, లాంగ్‌టర్మ్‌లో ఏం చేయబోతున్నామనే వివరాలతో విజన్ డాక్యుమెంట్‌లో ప్రభుత్వంయొక్క విధానాన్ని వారి ప్రసంగంద్వారా తెలియజేస్తాం. నా లెక్క ప్రకారం ఈరోజు ఏదైతే ఒక విజన్ అవుట్‌లైన్ చేశానో అది ఒక చరిత్ర.

మనందరమూ కూడా ఈరోజు తాత్కాలిక శాసనసభ, శాసన పరిషత్తు, సచివాలయంలో కార్యకలాపాలు నిర్వహించుకుని, రేపు శాశ్వత భవనాలు నిర్మించుకున్నప్పుడు వీటన్నింటినీ వేరే కార్యకలాపాలకు ఉపయోగించడం జరుగుతుంది. ఇవేవీకూడా వృధాకావు. కొంతమంది కావాలని ప్రచారం చేసేవారు రకరకాలుగా మాట్లాడుతుంటారు. ఏదేమైనా ఈరోజు ఈ తాత్కాలిక శాసన పరిషత్తులో మనం భవిష్యత్తు గురించి ఒక విజన్ తయారుచేసుకున్నాం. ఈ వేదికకు ఒక చరిత్రకూడా ఉంది. ప్రభుత్వ విధానాన్ని తెలియజేసేది గవర్నర్‌గారి అడ్రస్. కేబినెట్‌లో చర్చించి రెకమండ్ చేసి పంపిస్తే గవర్నర్‌గారు దానిని రాజ్యాంగపరంగా సభలో ప్రవేశపెట్టినప్పుడు, అందులోని అంశాలపై మనం చర్చించి గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు కూడా తెలియజేస్తాము.

ఈరోజు ప్రభుత్వం ఒక క్లియర్‌కట్ విజన్‌తో ఉంది. "నా ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు చివరి పంక్తిలోని చివరి వ్యక్తివరకు చేరుకొనేలా చూడటం, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆరోగ్యవంతమైన, సమ్మిళిత, శాంతియుత, ప్రగతిశీలక, సుసంపన్నమయిన, ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తుంది". అని అన్నాము. ఏదో చేశాము. లేకపోతే ఈరోజు చేస్తున్నామని కాదు అధ్యక్షా. This is our goal, this is our objective, this is our responsibility కింద తీసుకున్నాము. కమ్యూనిస్టులు కూడా మాట్లాడుతూ, ఎవరూ చేయలేని పని మేము చేస్తున్నామని చెప్పారు. అది గుర్తుపెట్టుకోవాలి. అందుకే ఒక మాట అన్నాను. చివరి పంక్తిలోని చివరివ్యక్తి వరకూ చేరుకునేలాగా ఉండాలి. అది సంక్షేమం కానీ, అభివృద్ధి కానీ, లేకపోతే ప్రభుత్వం యొక్క రెగ్యులేటరీ సర్వీసెస్ కావచ్చు. అన్నీకూడా ఆ విధంగానే చేయాలనేది ఈ ప్రభుత్వంయొక్క విధానం.

ఈ ప్రాంతానికి 2000 సంవత్సరాల చరిత్ర ఉంది. శాతవాహనులు, విష్ణుకుండినులు వంటి పాలకులు ఇక్కడ శాసనాలు చేశారు. అదేమాదిరిగా ఇప్పుడు మనందరమూ ఇక్కడ కూర్చుని శాసనాలు చేస్తున్నాం. ఇది పూర్వ చరిత్ర. దీనిని మళ్ళీ తిరగరాయడానికి, ఇక్కడ కూర్చుని శాసనాలు చేసే పరిస్థితికి వచ్చాము. అలాంటి మంచి సందర్భం. భారతదేశం మొత్తాన్ని కన్సాలిడేట్ చేయడంకోసం ఈ ప్రాంతంనుంచే గౌతమీపుత్ర శాతకర్ణి విదేశాలపై దండయాత్రకూడా చేశారు. అమ్మకు అగ్రపూజ జరిగింది కూడా ఇక్కడే. అందుకే తల్లికి వందనమనే కార్యక్రమాన్ని ప్రకటించి ఇటీవల కేబినెట్ ఆమోదంకూడా చేయడం జరిగింది. అలాగే బుద్ధుడు తిరిగిన ప్రాంతమిది. బుద్ధం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి వంటి బోధనలు కూడా ఇక్కడినుంచే ప్రారంభమయ్యాయి.

ఆచార్య నాగార్జున మై టీచర్, మై లీడర్, నేను వారిని ఫాలో అవుతున్నానని ఇటీవల దలైలామాగారు చెప్పారు. ఆచార్యనాగార్జున ఆంధ్రప్రదేశ్‌కు మొదటి వైద్యులు, బుద్ధిజాన్ని ప్రపంచానికి చాటిచెప్పి ప్రమోట్ చేసిన వ్యక్తి. వారిపేరుతో ఇక్కడే నాగార్జున యూనివర్సిటీ పెట్టారు. నాగార్జునకొండలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టారు. బుద్ధిజాన్ని ప్రపంచం మొత్తం చాటి చెప్పారు. ఇక్కడినుంచే బుద్ధిజం చైనా, దక్షిణ కొరియా, జపాన్, థాయిలాండ్ వంటి అన్ని దేశాలకు కూడా వెళ్ళింది. అలాంటి చరిత్ర ఉన్న స్థలమిది. చాలామందికి నేను పదే పదే చెప్తున్నానని అనిపిస్తుంది. అయితే చివరి వ్యక్తికి కూడా అర్థమై ఆ స్ఫూర్తిని తీసుకోవాల్సిన అవసరముందనే ఉద్దేశంతోనే పదే పదే చెప్తున్నాను.

చరిత్ర ఒకసారి తిరగెయ్యకపోతే మనం ఎక్కడున్నామో కూడా తెలియదు. మంచి నాగరికత ఉన్న ఈ ప్రాంతంలో అనేక సమస్యలతో సతమతమయ్యాం. ఒక శాశ్వతమైన చిరునామా లేకుండా బాధపడ్డాం. మొట్టమొదటిసారిగా తెలుగువాళ్ళం చెన్నైకి వెళ్ళాం. అక్కడ ప్రెసిడెన్సీ అన్నారు. మనమందరమూ కలిసి చెన్నైని అభివృద్ధి చేశాము. అక్కడినుంచి పొట్టి శ్రీరాములు త్యాగంతో కర్నూలుకు వచ్చాము. కర్నూలులో రేకుషెడ్లలో ఉన్నాము. అక్కడినుంచి తెలుగువారందరూ కలిసి ఒకటిగా ఉండాలని, తెలుగుజాతి ఒకటిగా ఉండాలని పోరాటాలు చేయడంవల్ల ఆంధ్రరాష్ట్రం, హైదరాబాద్ రాష్ట్రం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుచేసుకున్నాం. 60 సంవత్సరాలు అక్కడ అభివృద్ధి చేశాము. దానివల్ల నాకైతే ఒక తృప్తి, ఒక ఆనందం ఉంది. మీరు బాగా అభివృద్ధి చేశారు ఇవన్నీ వదిలిపెట్టిపోతున్నారు మీరు బాధపడలేదా అని చాలామంది నన్ను అడిగారు. నేను ఒకటే చెప్పాను. ఆరోజు తెలుగుజాతి కోసం, తెలుగువారి కోసం చేశాను. అభివృద్ధి చేయడంకోసం ప్రపంచం మొత్తం తిరిగాను.

సా. 04.30

నాకు భేషజం లేదు. ఫైల్స్ నేనే మోశాను. మామూలుగా ముఖ్యమంత్రి అయితేనే, అయ్యా నేను ముఖ్యమంత్రిని, నేను మీ ఆఫీసుకు ఎందుకు రావాలని అంటారు. నేను ప్రైవేటు ఆఫీసులకు వెళ్లాను. ఒకవేళ ట్రాఫిక్ జాంలు ఉంటే అప్పుడు రామకృష్ణ గారు కూడా ఉన్నారు. అక్కడి నుండి నడిచి వెళ్లాను. నడిచి వెళితే ఫైల్స్ కూడా మేమే మోసుకుని వెళ్లేవాళం. అందర్నీ కలిసేవాళ్లం. ప్రతి ఒక్క వ్యక్తిని కన్విన్స్ చేశాను. ఇండియా యొక్క స్ట్రేంగ్త్ ఏమిటి, తెలుగువారి యొక్క ప్రతిభ ఏమిటి, హైదరాబాదుకు ఎందుకు రావాలనే విషయాలు చెప్పాను. హైదరాబాదు ఆస్థాయికి వచ్చింది అంటే ఎంతో ఆనందంగా గర్వంగా ఉంది. ఆరోజు నేను చూపించిన చొరవ, నా కష్టార్జితమే హైదరాబాదును ఒక నాలెజ్జ్ సిటీగా తయారు చేయగలిగింది. ఇందులో అతిశయోక్తి లేదు. అది చూసినప్పుడు ఒక ఆనందం. హైదరాబాదు ఎయిర్‌పోర్టు కోసం 25 ఎయిర్ పోర్టుల్లో తిరిగాను.

అదేవిధంగా హైదరాబాదుకి ఒక ఐయస్‌బి రావాలి అంటే అక్కడికి వచ్చిన వారికి నేనే సర్వ్ చేశాను. ఫార్చ్యూన్ 500 కంపెనీ వాళ్లు వచ్చారు. వారి లిస్ట్‌లో హైదరాబాదు లేదన్నారు. నేను ఫోన్ చేసి రమ్మన్నాను. మా లిస్టులో పెట్టుకోలేదు, మీరు రమ్మంటే మేం హైదరాబాదు వచ్చి ఏం చేస్తామంటే, వచ్చిన తరువాత నిర్ణయించుకోండి నాకేమీ బాధ లేదు అంటే వచ్చారు. దిగగానే వారికి గార్లాండ్ ఇచ్చి, లోపలికి తీసుకుని వెళ్లి బ్రేక్‌ఫాస్ట్ సర్వ్ చేసి నా విజన్ అంతా చెప్పిన తరువాత మీరు ఏం ఇస్తారు అంటే నేను ఒక మాట చెప్పాను. అది ఇప్పుడు ఐయస్‌బిలో కేస్ స్టడీ. మూడు రాష్ట్రాలకు వెళ్లండి, వాళ్లు ఏమి ఇస్తారో చూడండి, ప్లస్ 1 మార్కు చేసి నాకు పంపించండి. మీది వ్యాపార సంస్థ కాదు, లాభాలు సంపాదించే సంస్థ కాదు. మీరు ఛారిటీ కోసం ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ఐయస్‌బి పెడుతున్నారు కాబట్టి అలాంటి వ్యవస్థ హైదరాబాదుకు రావాలి కాబట్టి మీకు ఏం కావాలన్నా ఇచ్చే బాధ్యత నాది కాబట్టి రమ్మని చెప్పాను. వేరే రాష్ట్రాలకు వెళితే వారి అనుభవాలు వేరేగా ఉన్నాయి. అక్కడి నుండి మీరే చేయాలి సార్, బ్రహ్మాండంగా ఉంది, మేము మీ రాష్ట్రానికే వస్తున్నాము అంటే అక్కడ మొదటిసారిగా ఐయస్‌బికి స్థలం ఇచ్చాము.

గచ్చిబౌలి గురించి మీకు తెలుసు అధ్యక్షా, గతంలో ఎవ్వరూ ఆ ప్రక్కకు కూడా వెళ్లేవాళ్లు కాదు. అలాంటి గచ్చిబౌలి ఈనాడు మీరు చూస్తే స్పోర్ట్స్ కౌన్సిల్ గాని, అన్ని ఐ.టి కంపెనీలు గాని, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌గాని, ఔటర్ రింగ్‌రోడ్డు వచ్చిన తరువాత ఒక మంచి ఏరియాగా తయారయ్యింది. బిల్‌గేట్స్‌తో నాకు ఏం పని ఉంది అధ్యక్షా? నాకు ఏం పనిలేదు. మైక్రోసాఫ్ట్ కంపెనీ ఎలాగైనా హైదరాబాదుకు రావాలి. నేను అడిగితే నాకు పొలిటీషియన్స్‌తో పనిలేదన్నారు. కాదు నాకు నీతో పని ఉంది వస్తాను అన్నాను. అతి కష్టం మీద నాకు అర్థగంట సమయం ఇచ్చారు. డిన్నర్‌కు వెళుతూ నన్ను రమ్మంటే ఆ రోజులలో ఎవరూ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చూపించేవాళ్లు కాదు. ల్యాప్‌టాప్ తీసుకుని వెళ్లి నేను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే, అది చూసి, he spent with me 45 minutes. Afterwards he became my friend. నేను ఒక్కటే అడిగాను. హైదరాబాదుకు రండి మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టమని అడిగాను. అందులో కూడా నా స్వార్థం లేదు. మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ హైదరాబాదుకు వస్తే ప్రపంచంలో ఉండే మిగతా ఐ.టి కంపెనీలు అన్నీ కూడా హైదరాబాదుకు వస్తాయి. ఎందుకంటే, that is a flagship company. మైక్రోసాఫ్ట్ ఉంది అంటే అందరూ పరిగెత్తుకుని వస్తారు. అలాగే జయప్రదం అయ్యాము. దాని తరువాత, You name any company - every company has come to Hyderabad. That is how I developed Hyderabad.

మొన్న నేను ఔటర్ రింగ్‌రోడ్‌లో వెళ్లాను. ఎంత ఆనందం కలిగిందంటే చెప్పలేను. మన కూచిభొట్ల శ్రీనివాస్ అమెరికాలో మరణించినప్పుడు వారి కుటుంబ సభ్యుల్ని హైదరాబాదులో పరామర్శించడానికి వెళ్లినప్పుడు అంత బాధలో ఉండి కూడా, వారు (వారి తండ్రిగారిది మచిలీపట్నం, అతని భార్యది కరీంనగర్) ఈ రోడ్డుమీద ప్రయాణం చేస్తుంటే మీరే గుర్తుకు వస్తారు సార్ అన్నప్పుడు నేను ఎంతో సంతోషపడ్డాను. నాకోసం నేను అభివృద్ధి చేసుకోలేదు. ప్రజల కోసం నేను అభివృద్ధి చేశాను. తెలుగుజాతి కోసం చేశాను. అందుకే ఆ తృప్తి నాకు శాశ్వతంగా ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్: ఆత్మీయత, అనుబంధం అంటారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఆత్మీయత, ఒక అనుబంధం, మనిషిగా పుట్టినందుకు మనకు అవకాశం ఇచ్చినందుకు ప్రజల రుణం తీర్చుకోవడం అవసరం అధ్యక్షా. ఒక్కసారి ఆలోచిస్తే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ సమయం ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం నాకు కల్పించారు. ఎక్కువ సమయం ప్రతిపక్షంలో కూడా ఉండే అవకాశం కూడా నాకే ఇచ్చారు. దేశ రాజకీయాలలో సౌత్ ఇండియా నుండి నార్త్ ఇండియాకు రాజకీయాలు చేయలేదు. అలాంటి రాజకీయాలు చేసింది శ్రీ నందమూరి తారక రామారావు గారు చేశారు. ఆ నేషనల్ ఫ్రంట్ కూడా పెట్టినప్పుడు అన్ని రాజకీయ పార్టీలను, లెఫ్ట్‌పార్టీ, రైట్‌పార్టీ, సెంట్రల్ పార్టీ అందర్నీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక ప్లాట్‌ఫాం మీదకు తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు గారు. ఆయన వేసిన ఫౌండేషన్ వల్లనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఈ స్థాయికి వచ్చింది. స్ట్రాంగ్ ఫౌండేషన్ వేశారు, కాంగ్రెస్ పార్టీ దెబ్బతిన్నది. దానికి వేరు వేరు కారణాలు ఉన్నాయి. అదేవిధంగా I had an opportunity. యునైటెడ్ ఫ్రంట్ క్రియేట్ చేశాము. ఇద్దరు ప్రధాన మంత్రుల ఎంపికలో భాగస్వామ్యం వహించాను. ముగ్గురు రాష్ట్రపతుల ఎంపికలో భాగస్వామిని. ఎన్డీఏలో, యుఎన్‌పిఎలో ఉన్నాము. ప్రస్తుతం ఎన్డీఏతో ఉన్నాము. తెలుగుదేశం పార్టీ మేజర్ అపోజిషన్‌గా పనిచేసింది. ఒక రీజనల్ పార్టీ జాతీయ స్థాయిలో మెయిన్ అపోజిషన్‌గా పనిచేయడం ఒక అవకాశం. అలాంటి చరిత్ర సృష్టించిన పార్టీ. అలాంటి నాకు ప్రజలు ఇంత అభిమానం చూపించిన తరువాత, ఏ వ్యక్తికీ ఇవ్వనంత గౌరవం నాకు ఇచ్చిన తరువాత నాకు ఇంకేం కావాలి? What anything can tempt me? డబ్బులా, ఆస్తులా లేక మరొకటా? మీరు చూసి ఉంటారు అధ్యక్షా, నేను ఎక్కడికి వెళ్లినా ఈ దుస్తులే వేసుకుంటాను. కొంతమంది బయట పార్టీలకు వెళ్లినప్పుడు

సూట్‌లు వేసుకుంటారు. నేను పార్టీలకు వెళ్లినా, ఇతర దేశాలకు వెళ్లినా ఇవే దుస్తులు వేసుకుంటాను. ఎప్పుడైనా తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు వెళితే మీటింగ్ ఉంటే డిసిప్లైన్ కోసం ఎల్లో షర్టు వేసుకుంటాను. ఇప్పుడు కూడా ఇన్ని సంవత్సరాలు నేను పార్టీ ప్రెసిడెంట్‌గా ఉండి కూడా ఎల్లో షర్టు వేసుకుని పార్టీ మీటింగుకు వెళతాను. ముందు క్రమశిక్షణ నేను ఫాలో అయిన తరువాత మిగతా వారికి చెప్పాలి. నన్ను చూసి ఆటోమ్యాటిక్‌గా మిగతా వారు అనుకరించాలనే ఉద్దేశంతో, I am doing all these things.

అధ్యక్షా, ఈ రోజు నేను తీసుకున్న విధానం వల్ల కూడా నాలో ఒక పట్టుదల, ఒక కసి, ఒక తపన ఉంది. దానికి కారణం ఒక్కో సారి బాధ, ఆవేదన ఉంటుంది. ఆరోజు కాంగ్రెస్ పార్టీ చేసిన పరిస్థితి ఏమిటి అధ్యక్షా? రామచంద్రయ్య గారు కూడా మాట్లాడారు, ఇప్పుడు లేరు. సమాధానం వినాల్సి వస్తుందని వెళ్లిపోయినట్లు ఉన్నారు. ఆరోజు చేసిందేమిటి అధ్యక్షా? రాష్ట్ర విభజన చేశారు. కనీసం హేతుబద్ధంగా విభజన చేసినట్లయితే ఈ సమస్య వచ్చేది కాదు. చాలా దారుణంగా చేశారు. సోనియాగాంధీ గారి పుట్టిన రోజు నాడు రెండు రాష్ట్రాలు ఇస్తామని ప్రకటించారు. విభజన తేదీ ఇచ్చింది ఇటలీకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు. అక్కడ రిపబ్లిక్ డే. ఇక్కడ బైఫర్కేషన్ డే. మనకు ఆనందం కాదు, బాధల్లో ఉన్నాము. బాధల్లో ఉంటే పుండు మీద కారం చల్లినట్లు ఎగతాళి చేయడం ఎంత బాధ అధ్యక్షా? పార్లమెంట్‌లో జరిగిన విధానం చెబితే తెలంగాణ వాళ్లు నన్ను గురించి విమర్శిస్తారు. నాకు వ్యతిరేకత లేదు. రెండవది ఇప్పటికీ కూడా హైదరాబాదు అంటే నా మానస పుత్రిక. నేను కష్టపడి అభివృద్ధి చేశాను. హైదరాబాదు గాని, ఆ ప్రాంతం కాని అభివృద్ధి కావాలని నేను ఎప్పుడూ కోరుకుంటాను. తెలుగుజాతి ఎక్కడున్నా ఆనందంగా ఉండాలి, భారతీయులు ఎక్కడున్నా గర్వంగా ఉండాలని కోరుకుంటాను. అలాంటి సమయంలో nothing can tempt me. అదేవిధంగా కొంతమందికి నా మీద బాధ ఉంటుంది. నేను పనులలో చాలా కఠినంగా ఉంటాను. ఏంటీ సార్ మీరు ఇంత కఠినంగా ఉంటున్నారు, శనివారం లేదు, ఆదివారం లేదు అని ఆఫీసర్లు కూడా ఒక్కోసారి బాధపడుతూ ఉంటారు. కాదు, తప్పదనే ఉద్దేశంతో చేస్తున్నాము. అందుకే ఆ పట్టుదల వల్లే ఈ రాష్ట్రంలో ఒక విజన్‌ని తయారు చేశాము. ఈ రోజు మీరు చూస్తే అసెంబ్లీ, కౌన్సిల్ భవనల నిర్మాణాన్ని 192 రోజులలో పూర్తి చేయగలిగాము. ఇదొక చరిత్ర. అదేవిధంగా మన తాత్కాలిక సచివాలయం ఒక సంవత్సరంలో పూర్తి చేసుకున్నాము. ఈ రోజు కేంద్రంలో ఇంకా సహాయం చేయలేదనో, మనం నష్టపోయామనో ఎక్కడికక్కడ మనం డీలా పడిపోయి ఉంటే బయటకు రాలేము. బయటపడే సమస్యే ఉండదు. అందుకనే ఈ రోజు ఆలోచించి ఒక విజన్ తయారు చేసుకున్నాము.

సా 0.4.40

హైదరాబాదులో నేను తయారు చేసుకున్న విజన్‌కి సంబంధించి brain storming sessions పెట్టాను. ఏం చేస్తే హైదరాబాదు బాగుపడుతుంది, ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందని brain storming sessions పెట్టిన తరువాత నాకు వచ్చిన ఆలోచన ఏంటంటే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి భవిష్యత్తు ఉంది. ఇది ఎమర్జింగ్ టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో మొదటిసారి హైటెక్ సిటీని ఎల్ అండ్ టి వాళ్ల సహకారంతో 14 నెలల్లో నిర్మించాము. అది కూడా BOOT (Build-Own-Operate - Transfer) క్రింద తీసుకున్నాము. మొదట్లో వాళ్లిచ్చిన డిజైన్లు నాకు నచ్చలేదు, చివరకు ఫైనలైజ్ చేశాము. అక్కడ నుండి 32 కళాశాలలు ఉంటే, వాటిని ఇప్పుడు 250 ఇంజనీరింగ్ కళాశాలలకు, డిగ్రీ కళాశాలలకు పెంచాము, నాలెడ్జ్‌ని పెంచాము. ప్రపంచంలోని కంపెనీలను తీసుకువచ్చి హైదరాబాదుని అభివృద్ధి చేశాము.

ఇక్కడకు వచ్చినప్పుడు ఈ వనరులు చూశాను. ఇక్కడకు వచ్చి ఈ పరిస్థితులు చూసినప్పుడు ఇక్కడ ఏమీ అభివృద్ధి కాదూ, ఎలా అభివృద్ధి అవుతుందని చాలామంది అనుకున్నారు. నేను బాగా ఆలోచిస్తే, ఇక్కడ ఎక్కువగా తీరప్రాంతం ఉంది. అప్పుడు ప్రపంచంలోని తీరప్రాంతాల గురించి అధ్యయనం చేశాను.

ఏ రాష్ట్రాలలో, ఏ ప్రాంతంలో చూసినా మైదాన ప్రాంతాల కంటే తీరప్రాంతాలకే ఐదు నుంచి ఆరు శాతం ఎక్కువ గ్రోత్ రేటు వస్తుంది, అభివృద్ధి జరుగుతుంది. షెంజన్, అమెరికా, మలేషియా, సింగపూర్, దుబాయ్ మరే ఇతర దేశమైనా సరే వాటిని చూసిన తరువాత, దీనిని ఆధారంగా చేసుకుని పశ్చిమ తీరప్రాంతంలో గుజరాత్ బాగా అభివృద్ధి చెందింది. తూర్పు తీరప్రాంతంగా మనం అభివృద్ధి చెందాలి. మనకు 974 కి.మీ తీరప్రాంతం ఉంది. కాబట్టి, దీనిని ఆసరాగా చేసుకుని మనం అభివృద్ధి చెందాలని నేను ప్రణాళిక తయారు చేసుకున్నాను. నేను ఇది మనసులో పెట్టుకుని ముందుకు వెళుతుంటే, అప్పుడే ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వాళ్లు ముందుకువచ్చి చెన్నై-విశాఖపట్నం ఇండస్ట్రియల్ కారిడార్ ప్రతిపాదనను తయారు చేయడం జరిగింది. ఆ కారిడార్‌లో వాళ్లు తీసుకున్న మెయిన్ థీమ్ ఈ సీకోస్ట్ తీసుకున్నారు. అదేమాదిరిగా జపాన్‌కి వెళితే అక్కడి ప్రధానమంత్రి (బిగ్‌బి) బే ఆఫ్ బెంగాల్ డెవలప్‌మెంట్ అని ఒక కాన్సెప్ట్ తీసుకువచ్చారు. ఆ బెంగాల్ డెవలప్‌మెంట్ గేట్‌వే ఏదన్నా ఉందంటే అది మన దగ్గర నుండే వెళ్లాలి. పశ్చిమ బెంగాల్ వెళ్లినా, ఒరిస్సా వెళ్లినా, క్రింద రాష్ట్రాలకి పోయినా అవన్నీ ఒకపక్కకి అవుతాయి. సెంట్రల్ ప్లేస్ మాత్రం ఆంధ్రప్రదేశ్‌దే. అందుకే నేను దీనికి సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టాను. నవ్యాంధ్రప్రదేశ్ కాదు. Sun is rising from Andhra Pradesh అనే విధంగా ఈ పేరు పెట్టాము. ఎలాగైతే వైబ్రంట్ గుజరాత్, గాడ్స్ ఓన్ కంట్రీ కేరళ ఉందో, అదేవిధంగా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ అని అన్నాము. మొన్న మన రైల్వే మంత్రిగారు మాట్లాడుతూ, సన్‌రైజ్ కాదు, ఇంకొంచెం ఎఫెక్టివ్‌గా ఉండే విధంగా సన్‌షైన్ అనిపెడితే బావుండేది అని అన్నారు. అంటే ఈ అభివృద్ధిని చూసిన తరువాత రోజురోజుకి ఇంకెన్ని మార్పులు వస్తాయో అనే దానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

అధ్యక్షా, 2022 సంవత్సరానికల్లా ఈ రాష్ట్రం మూడు అగ్ర రాష్ట్రాలలో ఒకటిగా ఉండాలి. ఈ రోజు మనం చాలా వెనుకబడి ఉన్నాము. ఎందుకనేది మనం ఒకసారి ఆలోచిస్తే, విభజన వల్ల, అభివృద్ధి చెందిన హైదరాబాదు తెలంగాణాకు వెళ్లడం, తమిళనాడుగాని, తెలంగాణా గాని, కర్ణాటక గాని, మహారాష్ట్ర గాని, గుజరాత్ గాని, హర్యానా గాని మనకంటే ముందుండడం వల్ల మనం వెనుకబడే పరిస్థితికి వచ్చాము. కాబట్టి, ఇది మన తప్పుకాదు, రాష్ట్ర విభజన వల్ల ఇబ్బంది వచ్చింది. అయితే, కేంద్రప్రభుత్వం ఇచ్చే అన్ని వసతులను కూడా మనం తీసుకోవాలి. వాళ్లు కూడా మనకు సహకరించాలి. ఆ సహకారాన్ని తీసుకుంటూనే మన కష్టం మీద మనం ముందుకు రావాలనే ఉద్దేశంతో మన ప్రణాళిక తయారు చేసుకున్నాము. జూన్ 2 వ తారీఖున నవ నిర్మాణ దీక్ష, జూన్ 8 వ తారీఖు అంటే నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజున మహాసంకల్పం తీసుకుంటూ దీక్ష తీసుకున్నాము. నేను ప్రజలకు ఈ విషయాలు మరచిపోకుండా పదే పదే గుర్తు చేస్తూ, ప్రతి ఒక్క రూ కూడా ఒక కసి, కక్షతో అభివృద్ధి వైపు పయనించాలనే ఉద్దేశంతో నేను ఈ కార్యక్రమాన్ని పెట్టుకున్నాను.

అదేమాదిరిగా, 2029 నాటికల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెం.1 రాష్ట్రంగా ఉండాలి. కేవలం నెం.1 రాష్ట్రంగానే కాకుండా, నేను అక్కడ హ్యాపీనెస్ ఇండెక్స్ పెట్టాను, ఇండికేటర్ పెట్టాను. Happiness is the indicator. అక్కడ పేదరిక నిర్మూలన జరగాలి. ఇవన్నీ ఉండాలి. అదే సమయంలో ఆనందం ఉండాలి. కొంతమందికి డబ్బులెంతున్నా ఆనందం ఉండాలి. మనిషన్నవాడు ఆనందంగా జీవించాలి. Life is a great enjoyment. అదే సమయంలో పనిచేస్తూ, బాధపడుతుంటే, కనుచూపు మేరలో ఏది జరిగినా కూడా అసంతృప్తితో జీవిస్తుంటే అది జీవితమే కాదు. ఒకసారి కొంతమంది నన్ను అడిగారు. మీరు ఎందుకింత కష్టపడుతున్నారు, మీకు అలసట రాదా అని కళాశాలలకు వెళ్లినప్పుడు విద్యార్థులు కూడా అడిగారు. సార్ ఎప్పుడూ పని చేస్తారు, ఉదయం చూస్తే ఎలా ఉంటారో, సాయంత్రం కూడా అలాగే

ఉంటారని అన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో 2 గంటల 45 నిముషాలు మాట్లాడాను. మళ్లీ ఇక్కడకు వచ్చాను, మళ్లీ మాట్లాడుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సార్, మీరు అనుబంధాన్ని శాశ్వతం చేయాలనుకుంటున్నారు. ప్రజలతో ఉన్న ఆత్మీయత, అనుబంధం ఏదైతో ఉందో ఈ సంక్షేమ కార్యక్రమాల ద్వారా, అభివృద్ధి ద్వారా ఆ ఆత్మీయతను శాశ్వతం చేసుకోవాలనుకుంటున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నన్ను ఆ తపనే ముందుకు తీసుకువెళుతోంది. ఇరవై నాలుగు గంటలైనా పనిచేయగలుగుతున్నాను.

మిస్టర్ఛైర్మన్: సార్, జన్మతః అనుబంధం ఉంటుంది, కట్టుతో అనుబంధం ఉంటుంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: మీ ఆరోగ్యం దెబ్బతింటుంది సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అందుకే, చంద్రశేఖర రావు గారు ఇష్టం ఉండి పనిచేస్తే ఆనందం వస్తుంది. మీరు మాట్లాడితే మీకు అలసట వస్తుంది. నేను మాట్లాడితే నాకు ఉత్సాహం బాగా పెరుగుతుంది. ఇంకా ఆనందంగా ఉంటుంది, ఆరోగ్యం బాగుపడుతుంది. వ్యాయామం చేస్తే ఎంత బలం వస్తుందో, నేను మాట్లాడితే నాకు అంత బలం వస్తుంది. కనుక, ఏం బాధలేదు. నేను మనస్సాక్షిగా పని చేస్తున్నాను. వీలైనంతవరకు నేను చెప్పిన తరువాత మీరు ఏమైనా చెబితే నేర్చుకుని, కరెక్ట్ చేసుకుని, ప్రజలకు మేలు చేయాలనుకుంటున్నాను కాబట్టి, నిరంతరం నా ఎనర్జీ లెవల్ పెరుగుతుందే తప్ప, నాకేమీ కష్టం లేదు. భగవంతుని సాక్షిగా చెబుతున్నాను, నేను తినే ఆహారం గురించి మీకు తెలుసు, నేనెప్పుడూ వాచీ పెట్టుకోలేదు. నా జీవితంలో బంగారం వాడలేదు, ఉంగరం కూడా లేదు. ఎప్పుడో మా మామగారు పెట్టిన ఉంగరం కూడా నేను పెట్టుకున్న సందర్భమే లేదు. వాళ్లు పెట్టిన వాచీ కూడా నేను పెట్టుకున్న సందర్భం లేదు.

మిస్టర్ఛైర్మన్: అందుకే సార్, జన్మతః అనుబంధం ఉంటుంది, కట్టుతో అనుంబంధం ఉంటుంది. జన్మతో, కట్టుతో కాకుండా, ఆత్మీయతతో ఉండే అనుబంధం ఏదైతే ఉందో అది శాశ్వతం. పరిమితులు కూడా లేవు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అందుకే అధ్యక్షా, అలాంటి పట్టుదల ఉన్నప్పుడు ఏదైనా సాధిస్తామని చెబుతూ ముందుకుపోతున్నాము తప్ప, మరొకటి కాదు. నేను కూడా మనిషిని కాబట్టి, నాకూ కుటుంబ బాధ్యత ఉంటుంది. అందుకని, హెరిటేజ్ కంపెనీ పెట్టి సుమారు సంవత్సరం, రెండుసంవత్సరాల వరకూ మధ్యాహ్నం రెండుగంటలు హైదరాబాదులో పంజాగుట్ట కాలనీలో ఉన్న ఆఫీసుకు వెళ్లే వాడిని. మంత్రి అయ్యాను, తరువాత ముఖ్యమంత్రి అయ్యాను. అందుకని కంపెనీ చూసుకోవడానికి నా భార్యని పంపాను. పిల్లల కోసం నువ్వన్నా కష్టపడు, నేను ఎలాగూ సర్వీసులో ఉన్నాను అని చెబితే అప్పటి నుంచి 25 సంవత్సరాలుగా ఆ కంపెనీని నా భార్యే అభివృద్ధి చేసింది. భగవంతుని దయవల్ల పద్ధతి ప్రకారం కంపెనీ ముందుకు వెళుతుంది. దానివల్ల కొంతమందికి ఉపాధి కలిగింది, వాళ్లకి కూడా వర్క్ ఉండే పరిస్థితి వచ్చింది. ఇప్పటికీ కూడా నేను చాలా సార్లు చెప్పాను. నేను అపోజిషన్‌లో ఉన్నా, రూలింగ్ లో ఉన్నా ఎక్కడా కూడా ప్రభుత్వ సహకారంతో లిబరల్‌గా వచ్చే, పాలసీగా వచ్చే ఇన్సెంటివ్స్ తప్ప, ఒక్క పైసా కూడా ఇమ్మని అడుగలేదు. ఎక్కడా కూడా నిధులు మిస్‌యూజ్ చేసింది లేదు. దానిమీద ఎంతమంది ఎంక్వైరీ చేసినా

ఎవరూ ఏమీ అనలేకపోయారంటే అర్థం చేసుకోవాలి. నేను ఒకటే చెప్పాను అధ్యక్షా. కష్టపడి చేసుకుంటే ఇబ్బందులు ఉండవు, తప్పులు చేసుకుంటే ఇబ్బందులు వస్తాయి. కష్టపడి పనిచేస్తే, మీకు మినిమమ్ గ్యారెంటీ ఉంటుంది. మీరు కష్టపడి పనిచేసుకోమన్నాను, పనిచేసుకున్నారు. నాకు ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా చేశారు. నేను కూడా ఆ కంపెనీని మళ్లీ ఎప్పుడూ పట్టించుకోలేదు.

మళ్లీ నేను ఓడిపోయినప్పుడు కూడా మా పిల్లలు తిరిగి రాలేదు. అప్పుడు ఇంకొక కంపెనీ పెట్టి వాళ్లకు హెల్ప్ చేద్దామని చేశాను. అదే హెరిటేజ్ ఫ్రెష్. దాని ద్వారా గతంలో వచ్చిన లాభాలన్నీ కొంత అప్సెట్ అయ్యాయి. తరువాత ఇటీవలే ఆ కంపెనీని అమ్మేశాను. దానికి కూడా కొంతమంది విమర్శించారు. వాళ్లు డబ్బులు ఇవ్వలేదు. వాళ్లు చాలా తెలివిగా ఆ గ్రూపులో ఉన్నవాళ్ల దగ్గరనుండి తీసుకుని, కన్సాలిడేషన్ ప్రాసెస్‌లో తీసుకుని, వాళ్లు చేసిన పనేంటంటే, రాబోయే ఐదు సంవత్సరాలలో రూ.500 కోట్లు వరకు ఒకవేళ మార్కెట్ పెరిగితే ఇస్తాను, దానికంటే ఎక్కువ పెరిగితే కేవలం 25 శాతం ఇస్తామని పెట్టుకున్నారు. ఎక్కువ పెరిగితే రాదు, మామూలుగా పెరిగితే అంతవరకు సీలింగ్ ఉంటుంది, దానికంటే పెరగకపోతే ఇక్కడే ఉంటుంది. మొత్తం పోతే మొత్తం పోతుంది. వీళ్లెందుకు అమ్మారని ఆలోచిస్తే వీళ్లు అమ్మడానికి కారణం దానికి నష్టాలు వస్తున్నాయి. పదేళ్లనుంచి ఇప్పుడిప్పుడే రికవర్ అయ్యింది, ఆ బిజినెస్ వదలిపెట్టి కోర్ బిజినెస్‌లో వ్యాపారం చేసుకుంటే బాగుపడతామని పిల్లలు నిర్ణయించుకున్నారు. నేను ఒక్కటే చెప్పాను. మీరు నిర్ణయించుకుంటే మీ ఇష్టం, ఆరోజు నేను కుటుంబం కోసం ప్రారంభించాను. I am only a promoter, mentor beyond that నా రోల్ ఏమీ లేదు, మీకు తోచింది మీరు చేసుకోండని చెప్పాను. వాళ్లు చేసుకున్నారు.

సా. 04.50

అధ్యక్షా, ఆనాడు కూడా ఆస్తులను చూపించాము. ఒకసారి శ్రీ యనమల రామకృష్ణుడు గారు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఆరోజున నేనే ఎథిక్స్ కమిటీ పెట్టమని చెప్పాను. అప్పుడు వారే ఎథిక్స్ కమిటీ పెట్టారు. ఎథిక్స్ కమిటీ పెడితే 1999వ సంవత్సరం నుంచి ఇప్పటివరకూ రెగ్యులర్‌గా ఆస్తులను ప్రకటించిన ఏకైక వ్యక్తిని నేనే ఇచ్చాను. ఇంతవరకూ ఎవరూ కూడా కంటిన్యూగా ఇవ్వలేదు.

(గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

ఆ తరువాతనే ఎలక్షన్ కమీషన్‌లో ఇంట్రడ్యూస్ చేశారు. ఆ తరువాత వచ్చిన వాళ్ళు తప్ప, మొట్టమొదటిసారిగా ఆస్తులను వెల్లడి చేసింది తెలుగు దేశం ప్రభుత్వమే.

అధ్యక్షా, అందులో కేవలం భార్యాభర్తల ఆస్తులు మాత్రమే కాకుండా, టోటల్‌గా కంబైన్డ్ ఫ్యామిలీ ఉంటే, అన్ని ఆస్తులను అనౌన్స్ చేయాలని నేనే చేశాను. దాదాపుగా 7 సంవత్సరాల నుంచి మొత్తం ఆస్తులను అనౌన్స్ చేశాము. అటువంటిది షేర్లు కూడా రేట్లు పెరిగాయి. అంటే దాదాపుగా వంద రెట్లు చొప్పున రేట్లు పెరిగాయి. అది ఇంకా పెరగవచ్చు, లేకపోతే సరిగ్గా చేయకపోతే, ఇంకా అవి తగ్గిపోవచ్చు. లేక మేము కంటిన్యూ చేయలేకపోవచ్చు. మొత్తం చూడలేకపోవచ్చు. శ్రీ యనమల రామకృష్ణుడు గారు కూడా నాకు ప్రతిసారీ అపోజిషన్‌లో ఉన్నప్పుడు కూడా తప్పనిసరిగా పార్టీ ప్రెసిడెంటుగా సీల్డ్ కవర్ పెట్టి, మార్చి 31 కల్లా, నాకు ఆ సీల్డు కవర్ ఇచ్చేసేవారు. చాలామంది ఇచ్చేవారు కానీ, వారు అయితే రెగ్యులర్‌గా ఇచ్చేవారు.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన ఇప్పుడు నాకు ఇస్తున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇప్పుడు మీకు ఇస్తున్నారు. అలాంటిది నాకు కూడా పార్టీ ప్రజలు కూడా ఇస్తారు. ఇలాంటి నూతనమైన సాంప్రదాయానికి శ్రీకారం చుట్టాము. అందుకే మీకు

చెప్పింది ఏమిటంటే – ఈ రాష్ట్ర ప్రయోజనాలు, పేదవాళ్ళ ప్రయోజనాలకు సంబంధించి నాకు కూడా అనుభవాలు ఉన్నాయి. ఒకప్పుడు నేను ఎకనామిక్ స్టూడెంట్‌గా ఉండి కూడా కొన్ని సంఘటనల గురించి ఆలోచించినప్పుడు సహజంగా కొంత డౌన్ అవుతుందనుకున్నాను. నేను సంపదను వందమంది వ్యాపారవేత్తల కోసం సృష్టించలేదు. ఈ జాతి కోసం, రాష్ట్రం కోసం, భావితరాల కోసం నేను ఈ సంపదను సృష్టించాను. అటువంటి ఈ భావితరాల కోసం నేను సంపదను సృష్టించినప్పుడు ఎప్పుడో రావడం కంటే, ఇప్పటి నుంచి ఆ సంపదను పేదవాడికి అందజేయవలసిన బాధ్యత కూడా నాపైన ఉంది. అందుకే, ఒకసారి మీరు వీటన్నింటిని కనుక పరిశీలించినట్లయితే, అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు ఇబ్బంది లేనటువంటి పరిపాలన – ఈ మూడు అంశాలకు నేను శ్రీకారం చుట్టాను.

అందుకే ఈరోజున మీరు గమనించినట్లయితే, 2022వ సంవత్సరం నాటికి ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 75 సంవత్సరాలు అవుతుంది. 2029వ సంవత్సరం నాటికి 14వ ఆర్థిక సంఘం వస్తుంది. మాకు మూడవ ఎలెక్షన్లు వస్తాయి. అంటే, నవ్యాంధ్రప్రదేశ్ వచ్చి అప్పటికి 15 సంవత్సరాలు అవుతుంది. అప్పటికి నెం.1 స్థానంలో మన రాష్ట్రం ఉంటుంది. 2050 సంవత్సరానికి best destination in the world. నేను దీనికోసం ఒక టార్గెట్‌ని పెట్టుకుని ముందుకుపోతున్నాను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, ఇంతకు మునుపు కూడా హైదరాబాదులో 8 శ్వేతపత్రాలను విడుదల చేశాను. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన ఇబ్బందులు మరియు 1995వ సంవత్సరంలో కూడా ఆర్థిక ఇబ్బందులప్పుడు కూడా దాదాపుగా 7, 8 శ్వేత పత్రాలను విడుదల చేసినప్పుడు కొన్ని కఠినమైన నిర్ణయాలను తీసుకుని, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాను.

అధ్యక్షా, ఈసారి రాష్ట్ర పునర్విభజన, దాని ప్రభావం, రాష్ట్రంలోని వ్యవసాయం, ఆర్థిక రంగం, పరిశ్రమలు, విద్యుత్ రంగం, మానవవనరులు, పరిపాలన, సేద్యపు నీటి రంగం మొదలైన వాటికి సంబంధించి దాదాపుగా 8 శ్వేతపత్రాలను విడుదల చేశాము. వాటిని విడుదల చేసిన తరువాత, మీరు గమనిస్తే, నేను ఒక సైంటిఫిక్ అప్రోచ్ తీసుకున్నాను. ఇక్కడ ఉండే గౌరవ సభ్యులు కూడా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజానీకం కూడా ఈ విషయాలను అర్థం చేసుకోవాలి. ఎప్పుడూ కూడా పరిపాలనను ఒక పద్ధతి ప్రకారం ఒక విజన్‌తో, ఒక ఫోకస్‌తో చేస్తే ఏదైనా సాధ్యమే. ఒకప్పుడు Asian Tigers అని సింగపూర్, మలేషియా, సౌత్ కొరియా మొదలైన దేశాలు ఉన్నాయి. అప్పట్లోనే, ఆ దేశాలు 10 శాతం వృద్ధి చెందాయి. ఇటీవల చైనా దేశం కూడా వృద్ధి చెందింది. చైనా కూడా మన దేశం కంటే ముందుగానే అంటే 1978వ సంవత్సరంలోనే ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చారు.

అధ్యక్షా, ఒకసారి అన్ని అంశాలను గమనించినట్లయితే, చైనా ఆర్థిక సంస్కరణలను తీసుకురావడం, రష్యా దేశం రాజకీయ సంస్కరణలను తీసుకురావడం జరిగింది. రష్యా దేశంలో మన దేశంలో కంటే చాలా వనరులు ఉన్నాయి. ఇప్పుడు విడిపోయిన తరువాత కూడా రష్యా మన కంటే పెద్ద దేశం. ఆ దేశంలో ఉన్నటువంటి వనరులు ఎక్కడా లేవు. కానీ, అభివృద్ధిని మాత్రం అనుకున్నంతగా చేసుకోలేకపోయారు. అన్ని దేశాల కంటే, ముఖ్యంగా అమెరికాతో పోటీ పడే స్థాయికి చైనా దేశం ఎదిగిందంటే దానికి కారణం ఆ దేశం చేసిన ఆర్థిక సంస్కరణలు.

అదేవిధంగా మన దేశంలో కూడా చాలా అడ్వాంటేజెస్ ఉన్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలో మూడు శక్తివంతమైన అకానమీలు ఉంటాయి. అందులో ఒకటి మొదటగా అమెరికా. Because of History. Now, it is doubtful. అక్కడ పరిస్థితి అలా ఉంది. అమెరికాలో మొత్తం వలసదారులే. ఇండియా నుంచి, ఇతర దేశాల నుంచి కూడా బెస్ట్ బ్రెయిన్స్ అమెరికాకు వలస వెళ్ళారు. చైనా, ఇజ్రాయిల్, మొదలైన అన్ని దేశాల నుంచి బెస్ట్ బ్రెయిన్స్ వలస వెళ్ళాయి. మామూలుగానే బెస్ట్ బ్రెయిన్స్ అయినప్పుడు బెస్ట్

థింగ్స్‌ను ప్రొడ్యూస్ చేస్తారు. కానీ, ఇప్పుడు ఈ దేశాలలో ఏమవుతుంది? అన్ని దేశాలలో కూడా మార్పు చేయవలసిన అవసరం ఉంది. కానీ, నా నమ్మకం ఇండియా. నాకేమీ డౌట్ లేదు. అన్నింటిని సవ్యంగా మనం చేయగలిగితే, మనం మంచి పరిపాలనను ఇవ్వగలిగితే, డబుల్ డిజిట్ గ్రోత్ వచ్చే ఏకైక దేశం ప్రపంచంలో భారతదేశం తప్ప మరొక దేశం లేదు. ఇది నా ప్రగాఢమైన విశ్వాసం.

అధ్యక్షా, వాటికి గల కారణాలను కనుక మీరు ఒకసారి పరిశీలన చేసినట్లయితే, డెమొక్రటిక్ డివిడెండ్స్, యంగ్‌స్టర్స్ ఎక్కువగా ఉండే దేశం. టెక్నాలజీ అడాప్షన్, ఇంగ్లీష్ స్పీకింగ్ పీపుల్, బిగ్గెస్ట్ మార్కెట్ వీటన్నింటిని కూడా ఉపయోగించుకుంటే, ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు చెప్పినట్లు, కమ్యూనిస్టులు చెప్పినట్లు, మీరు ఎంతసేపైనా సంపదను ఏ విధంగా పంచుతాము, పంచలేము. అసలు ముందు సంపదను సృష్టించాలి. ఆదాయం పెంచాలి, తద్వారా దానిని పంచాలి. ఆర్థిక సంస్కరణలు కూడా దానికే చాలా ముఖ్యం. ఈ రెండేళ్ళు ఒక ఉదాహరణ. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత, GVA (Gross Value Added) తీసుకున్నాను. ప్రపంచం మొత్తం మెజర్ చేస్తారు. ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా కొలమానంగా తీసుకుంటారంటే ఈ GVA ద్వారానే తీసుకుంటారు. అందులో కూడా Agriculture Allied Industry, Service Sector, GSDP State Level లో చేస్తారు. GVA ద్వారా వాల్యుయేషన్ చేస్తాము. GDP – National Levelలో చేస్తారు. అదేమాదిరిగా ముందుగానే వీటిని చేస్తే, advance estimation అంటారు. దానిమీద first revision estimates కొంత సమయం అయిన తరువాత వస్తాయి. దానిపైన second revision estimates వస్తాయి. దేశానికి కానీ, రాష్ట్రానికి కానీ, ఎవరికైనా మాములే. అటువంటివి మీరు చూస్తే, 2014–15లో 8.51 శాతం మనం అభివృద్ధి చెందాము. All India Level లో 7.93 శాతం. అప్పటికి మనం స్టెబిలైజ్ కాలేదు. ఆ తరువాతి సంవత్సరానికి మనం దాదాపు 10.95 శాతం అభివృద్ధి సాధించాము. 2016–17లో మనం 11.61 శాతం అభివృద్ధి సాధించాము. ఆల్ ఇండియా లెవెల్‌లో – 7.11 శాతం అభివృద్ధి సాధించాము. వీటినిబట్టి చూస్తే ఈ సంవత్సరం దాదాపుగా 4.5 శాతం ఆల్ ఇండియా లెవెల్‌లో ఎక్కువగా అభివృద్ధి సాధించిన రాష్ట్రం ఏదైనా ఉందంటే – అది మనరాష్ట్రం అని చెప్పడానికి నేను గర్వపడుతున్నానని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అది కూడా మరొకసారి గమనించినట్లయితే, దాదాపుగా 28 శాతం వర్షపాతం తక్కువగా నమోదయిన తరువాత మనం ఏ విధంగా అభివృద్ధిని సాధించామంటే, చాలామందికి ఇక్కడ నమ్మకం కలగలేదు. సభలో శ్రీ సి. రామచంద్రయ్య గారు ఉంటే చెబుదామని అనుకున్నాను. ఆయన ఆడిటర్ కూడా. ఆడిటర్‌కే డౌట్ వస్తే నాకు అర్థం కాలేదు. అంటే, పొలిటికల్ ఆడిటింగ్ అంటే నేను చెప్పలేనులే కానీ, వాస్తవంగా ఆడిటింగ్ చేస్తే, నేను సమాధానం చెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. కాబట్టి, ఇప్పుడు ఇక్కడ ఒక సంకల్పం తీసుకున్నాను. నేను ఇవన్నీ కూడా ఒక అంచనా వేస్తున్నాను. మొట్టమొదటిసారిగా భారత దేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంవత్సరాల వారీగా, క్వార్టర్లీ చేస్తున్నదేమిటంటే – ఇది కేవలం మనం చేయడమే కాదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో Central Statistical Office ఉంటుంది. వాళ్ళు ఈ గణాంకాలను చేస్తారు. ఒకవేళ పెంచుకోవాలంటే మనది పెంచి, వాళ్ళది తగ్గించుకోరు. ఇది ఎవరి చేతుల్లో ఉంది. ఇండిపెండెంట్‌గా so many samples తీసుకుంటారు. వాటన్నింటినీ తీసుకుని, ఒక standard methodలో దీనిని ఎస్టాబ్లిష్ చేస్తారు. అదేమాదిరిగా ఈరోజున మీరు చూస్తే, వ్యవసాయంలో దాదాపు 14.03 శాతం అభివృద్ధి సాధించాము. అందులో వ్యవసాయ రంగం అయితే, మనకు వర్షాలు లేవు కాబట్టి, 2.03 శాతం, హార్టికల్చర్ 16.79 శాతం, లైవ్ స్టాక్ –12.18 శాతం, ఫిషింగ్‌లో – 30.09 శాతం పెరిగాము. అలాగే, పరిశ్రమల రంగంలో 10.05 శాతం, సర్వీస్ సెక్టార్‌కి సంబంధించి ఆల్ ఇండియా లెవెల్‌లో వ్యవసాయానికి సంబంధించి చూస్తే – 4.37 శాతం అభివృద్ధి పెరిగింది. అక్కడ వర్షాలు బాగా పడినా, 4.37 శాతం పెరిగింది. మనం 14.37 శాతం అభివృద్ధి సాధించాము. పరిశ్రమలకు సంబంధించి ఆల్ ఇండియా

లెవెల్‌లో 5.77 శాతం పెరిగాము. మనం 10.07 శాతం వరకు పెరిగాము. సర్వీస్ సెక్టారులో మనం 10.16 శాతం పెరిగాము. ఆల్ ఇండియా లెవెల్‌లో మనం 7.87 శాతం పెరిగాము. అంటే, ప్రతి ఒక్క సెక్టారులో కూడా ఆల్ ఇండియా లెవెల్ కంటే మెరుగైన ఫలితాలను ఇచ్చాము.

సా.05.00

పర్‌క్యాపిటా ఇన్‌కం ఆల్ ఇండియా లెవల్‌లో రూ.1,03,818 ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.1,22,376 తెలంగాణ రాష్ట్రంలో రూ.1,58,000 ఉంది. కొంచెం అటు, ఇటుగా తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాలున్నాయి. ఇప్పటికీ, బేస్‌లో మనం రాష్ట్రం చాలా తక్కువ స్థాయిలో ఉంది. సౌత్ ఇండియాలో ఉండే అన్ని రాష్ట్రాల కంటే వెనుకబడి ఉన్నామని నేను చెబితే కాదు, మీరు 10, 11వ స్థాయికి పెరిగిపోయామని తప్పుడు సమాచారం ఇస్తున్నామని ప్రతిపక్ష పార్టీ వారు మాట్లాడుతున్నారు. వారికేమీ అర్థం కావడం లేదు. గ్రోత్, జివిఎ, పర్‌క్యాపిటా, బేస్, కాన్‌స్టాంట్ ప్రైసెస్, కరెంట్ ప్రైసెస్ అంటే ఏమిటో తెలియకుండా మాట్లాడుతుంటే ఏం చేయాలో తెలియదు. వీరు నేర్చుకోరు, కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆలోచనా లేదు. మొదటిసారిగా నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత జి.ఎస్.డి.పి. మరియు జి.వి.ఎ. గురించి మాట్లాడితే వీటి గురించి చాలా మందికి తెలియదు. అక్కడ నుంచి నేను ప్రారంభించాను. ఇప్పుడు క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాను. జిల్లాలను, మండలాలను, గ్రామాలను కూడా అభివృద్ధి పరుస్తున్నాం. వెనుకబడిన జిల్లాలను గుర్తించాము. ఎందుకు కావాలని అన్వేషిస్తున్నాం. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో మూడు అడుగుల లోతులో నీరు ఉన్నాయి. రాయలసీమలో 100 మీటర్ల కంటే కింద ఉన్నాయి. కానీ, అక్కడ అభివృద్ధి కాలేదు. వంశధార ఉంది, నాగావళి ఉంది, నీళ్లు ఉన్నాయి, సముద్రతీరం ఉంది. చారిత్రక కారణాలతో వనరులున్నా అభివృద్ధి కాలేదు. వనరులు లేని ప్రాంతాలు కొన్ని అభివృద్ధి అయ్యాయి. వీటన్నింటిని బేరీజు వేసుకొని, వెనుకబడిన ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధిపరచాలన్నది అలోచించి వాటి మీద ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అనుకుంటున్నాను. తప్పకుండా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడం కోసం ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నాను. అదేమాదిరిగా, జివిఎ అయిన తరువాత నేడు sustainable development goals తీసుకున్నాం. ఇది హ్యూమన్ యాంగిల్‌లో యూనైటెడ్ నేషన్స్ 2030, మొన్నటివరకు వారు చేసింది మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్ తీసుకున్నారు. అది మొన్నటికి అయిపోయింది. రాబోయే రోజుల్లో 2030 సంవత్సరానికి ప్రపంచం మొత్తం ఏం చేయాలో sustainable development goals తీసుకున్నారు i.e. 1) End poverty in all forms. 2) End hunger. 3) Ensure health in lives and promote well being for all, at all the ages, 3) Ensure inclusive and quality education, 4) Achieve gender equality, 5) Empower all women and girls, 6) Ensure access to water and sanitation for all. 7) Ensure access to affordable, reliable, sustainable and modern energy for all 8) promote inclusive and sustainable economic growth empowerment and decent works for all. 9) Build reignite infrastructure promote sustainable industrialization foster innovation. 10) Reduce inequality within and among the countries. 11) Make cities inclusive safe reignite and sustainable 12) Ensure sustainable consumption production patterns. 13) Take urgent action to come back climate change and its impacts. 14) Conserve and sustainably use the oceans, seas and marine resources. As per the 14th point conserve and sustainably use the oceans, seas and marine resources. సముద్రాలు, మహాసముద్రాలలో చాలా మెరైన్ రిసోర్సెస్ ఉన్నాయి. వాటిని కూడా ఉపయోగించుకోవాలి. 15) Sustainable manage forests, combat desertification halt and rivers land degradation halt bio-diversity 16) Promote just peaceful and inclusive societies. That is the reason why I have told that peaceful, inclusive societies and promote just. నేడు కొంతమంది గురించి ఆలోచిస్తే బాధ కలుగుతోంది. నాకు ఫ్రీడం అని రోడ్లమీద వాహనాలను నిలబెడతారు. రోడ్ల మీద వాహనాలను నిలబెట్టడం ఏమిటి? మేము ఏదో ఒక ఉద్యమం చేస్తామని ట్రైన్‌ని తగులబెడతారు. తునిలో అదే జరిగింది. ఇది ఎంత అన్యాయం? ఒక వ్యక్తి ట్రైన్‌ను తగులబెట్టిన తరువాత అది తగలబెట్టడం చూసిన

తరువాత ఎవరైనా ట్రైన్ ఎక్కాలంటే చాలా భయపడిపోతారు. ప్రాణాలు చేతిలో పెట్టుకొని పరుగెత్తాలి. అలాంటిది ఒక రౌడీ వచ్చి టౌన్‌లో స్వైరవిహారం చేస్తే వృద్ధులకు, ఆడపిల్లలకి సెక్యూరిటీ ఎక్కడి నుంచి వస్తుంది? అందుకనే వారు చెప్పిన దానిలో peaceful and inclusive societies తయారు చేయమని చెప్పారు.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద రూల్స్ పెట్టేసి ధర్నాలకి, ఊరేగింపులకి అవకాశం లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీకు ఊరేగింపులే అలవాటైపోయింది కానీ అభివృద్ధి కాదు. ఇన్ని సంవత్సరాలు మీరు అవి చేసి ఏమి సాధించారు? మీరు ఎంత మందికి ఉపయోగపడి ఎంత మంది జీవితాలలో వెలుగులు నింపారు?

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు: సార్, మా ద్వారా ఉపయోగం పొందిన వారందరూ కూడా మీకు ఓట్లు వేస్తున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అందుకే వారి కోసమే నేను పనిచేస్తున్నాను. మిమల్ని నేను వ్యతిరేకించడం లేదు. ప్రపంచం మొత్తం ఒకటైందని నేడు గుర్తుపెట్టుకోవాలి. ప్రజలు మనకంటే తెలివైన వాళ్లు. ప్రజలకు కావలసినది వారి యొక్క సమస్యలు పరిష్కారం కావాలి, సంపద సృష్టించబడాలి, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ కావాలి, బెటర్ పీస్ కావాలి. ఎవరైతే అవి ఇస్తారో వారికే సపోర్ట్ చేస్తారు తప్ప ఊరికే రోడ్ల మీద నిలబడి సమస్యలు సృష్టిస్తామంటే ప్రోత్సాహించే వారు లేరు. మీరు అది గుర్తుపెట్టుకోవాలి. The people are becoming like that. నేను కూడా అభివృద్ధి పరచకపోతే నాకు కూడా ఓట్లు వేయరు. పది సంవత్సరాలు హైదరాబాదును అభివృద్ధి చేశాను. నాకు ఓటు వేయలేదు. నా మీద నమ్మకం కలిగినప్పుడు నాకు ఓటు వేశారు. ఆ నమ్మకంతోనే ముందుకు పోతున్నాము తప్ప, మాటలతో ఓట్లు పడవు, స్లోగన్స్‌తో ఓట్లు పడవు. ప్రజలకు బెనిఫిట్ వస్తేనే ఓట్లు వేస్తారు. చంద్రశేఖర్ రావు గారు దానిని గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, వారు హైదరాబాదును అభివృద్ధి చేశారు. అది అందరికీ తెలుసు. కానీ, వారికి హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్ ఎన్నికలలో రెండే సీట్లు వచ్చాయి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు : అధ్యక్షా, అందుకే నేను కాదనలేదు. మిమ్మల్ని కించపరిచే విధంగా మాట్లాడలేదు. హెదరాబాద్‌లో కూడా రెండవ ప్లేస్ వచ్చింది. రెండు సీట్లు మాత్రమే వచ్చాయి. అంతకుముందు 15 సీట్లు మేము గెలిచాము.

అధ్యక్షా, ప్రభుత్వ విధానాలలో కూడా మనం చేసే పనుల వల్ల ప్రజలకు మేలు జరగాలి. అప్పుడే మనతో ఉంటారు. మన పనికూడా అదే. వారికి ఎటువంటి ప్రయోజనం ఇస్తామనేది ముఖ్యం. సభ్యులందరూ ఒకసారి ఆలోచించాలి. ప్రపంచం మొత్తంలో ప్రజాస్వామ్యం ఉంది, కమ్యూనిజమ్ కూడా ఉంది, రూలర్స్, పరిమిత ప్రజాస్వామ్యం కూడా ఉంది. ఎక్కడైతే డెలివరీ లేకుండా ఉంటుందో అక్కడ అన్‌రెస్ట్ వస్తోంది. People are very happy in Dubai. People are very happy in Abu-Dhabi. People are very happy in Singapore. People are very happy in China and the people are very happy in some other Country.

సా.5.10

ప్రజాస్వామ్యంలో కొన్ని దేశాల ప్రజలు సంతోషంగా ఓటు వేస్తున్నారు. కొన్ని దేశాలలో అసంతృప్తితో ఓటు వేయడం లేదు. Ultimately, what it indicates is, long back Mr. Deng Xiaoping said

"whether a cat is a white or black, it doesn't s matter as long as it catches the mouse." అని ఒక స్లోగన్ చెప్పారు. పిల్లి ఏ పిల్లి అయినా పర్వాలేదు గానీ, అది ఎలుకను పట్టుకోవాలే తప్ప, ఎలుకను పట్టుకోలేని ఏ పిల్లి అయినా ఒకటే, అసలు అవసరం లేదు అని దాని సారాంశం. That is the slogan he has given. That is how China has gone for reforms. నిన్న వివేకానందుని సూక్తులు పెట్టాము. రేపు రామకృష్ణ గారు చెబుతారు. ఆయన ఏమి చెప్పారు. I like that quotation. అది ఇప్పుడు లేదు గానీ, బడ్జెట్‌లో వుంటే మీరివ్వాలి. ఆయన చివరగా చెప్పింది, it is very relevant. మనం ఇలా వున్నామంటే, అందుకు మనం ఎట్లా రూపొందాలనుకుంటున్నామో, అందుకు కూడా మనమే బాధ్యులం. మనల్ని తీర్చి దిద్దుకునే శక్తి మన చేతుల్లోనే వుంది. ఇప్పుడు మనం ఇలా వుండడానికి గతంలో మనం చేపట్టిన పనులే కారణం. కాబట్టి, మనం భవిష్యత్తులో ఎలా వుండబోతామో మన ప్రస్తుత ప్రణాళికలే నిర్ణయిస్తాయి. అందువల్ల మనం ఎలాంటి కృషి చేపట్టాలనేది మనం తెలుసుకుని తీరాలి. అంటే ఏమిటి అధ్యక్షా? పూర్వం చేసిన పనుల యొక్క కర్మలకు విలువలిస్తున్నాము. ఏం కావాలో చేసుకునే శక్తి వుంది. ఇప్పుడు చేసే కర్మ ఫలితాలు భవిష్యత్తులో వస్తాయి. We must know how to act, that is what exactly I am doing right now. That is the reason why, this quotation is more relevant. ఈ రోజు చంద్రశేఖర్ రావు చెప్పినట్లు రోడ్డు మీదకు ఆయన వచ్చారని, రోడ్డు అంతా ఆపేసి వారికి సపోర్టు చేస్తే తరువాత నాకు కూడా ప్రజలు ఓట్లు వేయరు. మీరు అది గుర్తు పెట్టుకోవాలి. నిన్న ఒకాయన తునిలో ట్రైన్స్ కాల్చేసారు కాబట్టి, ఆయనకు నేను భయపడిపోయాననుకోండి ప్రజలు నాకెందుకు ఓటు వేస్తారు?

నిన్న ఒకాయన విశాఖపట్నంకు వచ్చి రిపబ్లిక్ డే రోజున నేను సముద్ర తీరాన మీటింగ్ పెడతానంటే, రిపబ్లిక్ డే స్ఫూర్తి ఏమిటండి! పెద్ద వారు ఎందుకు త్యాగాలు చేశారండి? ఎందుకు జైళ్లకు వెళ్లారు? మీమాదిరిగానే ఎంతో మంది పెద్ద వారు సర్వస్వాన్ని పోగొట్టుకుని, పెళ్లిళ్లు చేసుకోకుండా, ఆస్తులు పోగొట్టుకుని త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చిపెడితే రిపబ్లిక్ డే స్పిరిట్ కూడా లేకుండా మేము రోడ్డు మీద పడతాము, ఈ రోజు జరగనివ్వం, ఎక్కడో చెన్నైలో జల్లికట్టు జరిగింది కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లో కూడా వెంటనే జరగాలి, అంతవరకూ స్తంభింపచేసేద్దాము అంటారు. ఆ విషయంలో పోలీసులు పట్టుకుంటే ఎవరితో మాట్లాడుతున్నావు నీవు, ముఖ్యమంత్రితో మాట్లాడుతున్నావు, be careful అని 50 దేశాల నుండి ఇన్వెస్టర్స్ మీటింగ్‌కు వస్తుంటే అక్కడ గొడవ చేయాలని, పోలీసులు అడిగితే వారిని పట్టుకుని ఎవరితో మాట్లాడుతున్నావు నీవు, ముఖ్యమంత్రితో మాట్లాడుతున్నావు జాగ్రత్తగా ఉండని, మీకు రాబోయే రోజుల్లో పింఛను కూడా రానివ్వను అనేవి ఏం మాటలు అధ్యక్షా! మొన్న ఇక్కడకు వచ్చాడు. జిల్లా కలెక్టర్ మార్నింగే పోయి బస్సు ప్రమాదం జరిగిన దగ్గరుంటే, ఎవరిమీదనో కోపాన్ని కలెక్టర్ మీద చూపిస్తే ఎట్లా అధ్యక్షా? జైలుకు తీసుకుపోతాను, నిన్ను సెంట్రల్ జైలుకు తీసుకుపోతానని అంటే ఎలా?

అధ్యక్షా, నేను కూడా రాజకీయాల్లో చాలా చూశాను. ఒక్కొక్కసారి మనం ఏమి మాట్లాడినా ప్రజలు చూస్తుంటారు. తొమ్మిది సంవత్సరాలు నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పరిశ్రమలను వ్యతిరేకించలేదనే విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోండి. జరిగిన అవినీతి గురించి కొన్ని విషయాలు చెప్పానే తప్ప పరిశ్రమలను వ్యతిరేకించలేదు. ఇప్పుడు కావాలని పరిశ్రమలను వ్యతిరేకించే పరిస్థితి వస్తున్నది. అందుకే డీవియేషన్ లేకుండా ఈ sustainable goals అన్నీ తయారు చేసుకున్నాము. 17వ గోల్, revitalize the global partnership for sustainable development. గ్లోబల్ పార్టిషన్ ఎందుకు అధ్యక్షా? sustainable development కావాలంటే ప్రపంచంలో బెస్ట్ ప్రాక్టీసెస్ వున్నాయి. బెస్ట్ టెక్నాలజీస్ వస్తున్నాయి. మనం వాటన్నింటినీ అడాప్టు చేసుకోవాలి. మనకు sustainable development కావాలంటే వీటన్నిటినీ వర్కవుట్ చేయాల్సిన అవసరం వుంది. నా మీద ప్రజలు గౌరవం పెట్టారు కాబట్టి, నేను ఫ్యామిలీ as a unit గా తీసుకుంటున్నాను. ఇప్పటికే ఆధార్ వుంది. యు.ఐ.డి.ఏ.ఐ. ద్వారా ప్రతి ఒక్క వ్యక్తికీ ఒక నెంబరు వుంది. Identity, authentication వుంది. ఫ్యామిలీ authentication లేదు కాబట్టి, నేను

ఫ్యామిలీ authentication తీసుకొస్తున్నాను. ఇప్పుడు ఫ్యామిలీ యూనిట్‌గా తీసుకుని స్మార్ట్‌పల్స్ సర్వే పూర్తి చేశాము. దీని వలన చాలా వెసులుబాటు వస్తుంది. రాష్ట్ర స్థాయిలో ప్లానింగ్ చేస్తాము. స్ట్రాటజీ వర్కౌట్ చేస్తాము. ఫ్యామిలీ స్థాయిలో అమలు చేయాలనుకుంటున్నాను. ఇది కనుక చేయగలిగితే nothing like this but, I am consciously working on that. కుటుంబ వికాసానికి 15 పాయింట్లు పెట్టాను. జీవన భద్రత పింఛన్లు, ఆహార భద్రత క్రింద బియ్యం, కిరోసిన్, అలాగే సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా, ఎన్.టి.ఆర్. క్యాంటిన్లు, బీమా భద్రత క్రింద అందరికీ బీమా సౌకర్యం కల్పిస్తున్నాము.

అధ్యక్షా, వృద్ధులకు రూ.1,000 పింఛను ఇస్తున్నాము. వికలాంగులకు పింఛను రూ.1,500 ఇస్తున్నాము. విభజన జరిగి, రూ.16,000 కోట్లు డెఫిసిట్ ఉన్నప్పుడు కూడా ధైర్యంగా రూ.1,000, రూ.1,500 ఇస్తానని చెప్పి, దక్షిణ భారతదేశంలోనే కాదు, భారతదేశం మొత్తంలో రూ.46,50,000/- మందికి ఎక్కువ డబ్బులు పింఛన్లకు ఇచ్చిన ఏకైక రాష్ట్రం మన రాష్ట్రం.

(సభ్యుల హర్షధ్వానాలు)

నేను పెద్దకొడుకుగా ఇంటికి పెద్ద దిక్కుగా వుంటానని ఒక మాట చెప్పాను. అదే చేస్తున్నాను. బయోమెట్రిక్స్ పెట్టాము. 4 కేజీలిచ్చే బియ్యం 5 కేజీలు చేశాము. కుటుంబానికి 20 కేజీల లిమిటేషన్‌ను తీసేసాము. దగ్గర దగ్గరగా 20 నుండి 25 లక్షల వరకు అదనంగా రేషన్‌కార్డులు కూడా ఇచ్చాం. 1 కోటి 42 లక్షల రేషన్‌కార్డులు ప్రస్తుతం వున్నాయి. 3.94 కోట్ల మంది ఈ రోజు రేషన్ తీసుకుంటున్నారు. ఇంకొక ప్రక్క చంద్రన్న బీమా క్రింద చనిపోయిన వారికి 5 లక్షలు, శాశ్వతంగా వికలాంగులైన వారికి 5 లక్షలు, పాక్షికంగా అశక్తులైన వారికి రూ.3,75,000 సహజ మరణానికి రూ.30,000 ఇంటర్‌మీడియట్ చదువుకోవడానికి రూ.1,200 ఇస్తున్నాము.

ఇంకొక ప్రక్క విద్యుత్ భద్రత ఇస్తున్నాము. రాష్ట్రం మొత్తంలో అన్ని ఇళ్లకు కరెంటు ఇవ్వగలిగాము. 22.5 మిలియన్ యూనిట్ల కరెంటు కొరత వుంది. అలాంటిది ఈ రోజు కరెంటు ఇవ్వగలమని ధైర్యంగా చెప్పగలుగుతున్నాము. ఆరోజు కేంద్ర మంత్రి పీయుష్ గోయల్‌గారు పూర్తిగా సహకరించారు. ఒక్క నెలలోనే కరెంటు కష్టాలను అధిగమించాము. ఈ రోజు సర్ప్లస్ పవర్ ఉండే స్థాయికి వచ్చాము. భారతదేశంలో ఎన్ని అవార్డులు వస్తే, అన్ని అవార్డులు మన రాష్ట్రానికే వస్తున్నాయి. సింగిల్ డిజిట్ లాసెస్‌లో వుండే ఏకైక రాష్ట్రం ఆంధ్రరాష్ట్రం. ఏ రాష్ట్రంలోనూ కూడా మనకంటే తక్కువ లేదు. మనం సింగిల్ డిజిట్‌కు అంటే 9.78 శాతానికి వచ్చాం.

ఇంకొక ప్రక్క గ్యాస్ భద్రత. ఆరోజు కేంద్రంలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రామ్‌నాయక్ అనే మంత్రి వుండేవారు. ఆయన ఇప్పుడు యు.పి.గవర్నర్ అనుకుంటాను. ఆయన ఉండగా 35 లక్షల దీపం కనెక్షన్లు అప్పట్లోనే తీసుకొచ్చాను. ఈ రోజు మన కేంద్ర మంత్రిగారితో మాట్లాడాము. ఎట్టి పరిస్థితులలోనూ జూన్ 2వ తేదీ నాటికి గ్యాస్ ఇవ్వాలి. ఉన్న గ్యాస్ అంతా మాదేనయ్యా, గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని చెప్పాను. మీరు కేజీ బేసిన్ నుండి తీసుకెళుతున్న గ్యాస్ మాదేనయ్యా, మేము గట్టిగా మాట్లాడితే మీకు గ్యాస్ కూడా రాదు, కాబట్టి మా రాష్ట్రానికి ముందు ఇవ్వాలంటే he also accepted. జూన్ 2 నాటికి వందకు వంద శాతం వంట గ్యాస్ కనెక్షన్లను పూర్తి చేసిన రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవుతుంది. అందరికీ గ్యాస్ ఇస్తున్నాం.

( సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, అదే మాదిరిగా నీటి భద్రత. త్రాగడానికి నీళ్లు కావాలి, వ్యవసాయానికి, పరిశ్రమలకు నీళ్లు కావాలి. దానిని కూడా పరిశీలిస్తున్నాము. కేంద్రప్రభుత్వం ఇచ్చే ఇళ్లు తీసుకోవడం అక్కడ కూడా సెస్ డేటా అని ఒకటి పెట్టారు. దాని వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. నార్త్ ఇండియాలో వుండే రాష్ట్రాలకు ఎక్కువ

వస్తున్నాయి, మనకు రావడం లేదు. ఉదాహరణకు సెస్ డేటా వల్ల 5 లక్షల మందికి గృహాలు ఇవ్వడానికి అవకాశం వుంది. అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వారసత్వంతో అన్ని తప్పులు చేశారు. అసలు పరిపాలన లేకుండా పోయింది. ఈ రోజు ఉత్తరప్రదేశ్‌కు రూ.50 లక్షలు, బీహార్‌కు రూ.45 నుండి రూ.50 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.5 లక్షలు, కర్ణాటకకు కూడా తక్కువగా ఇచ్చారు. అంటే వారు అసెస్‌మెంట్ అనేదే తప్పుగా చేసి మొత్తం కంపు చేశారు. ఊరిలో ఒక రోడ్డు కూడా వేయలేదు. అది కూడా ఒక బాధ. రోడ్లన్నిటికి కనెక్టవిటీ లేకుండా ఇచ్చారు. ఇప్పుడు కేంద్రప్రభుత్వం ఇచ్చే డబ్బులలో రూ.4,000 కోట్లలో, రూ.3,500 కోట్లు ఉత్తరప్రదేశ్‌కు వెళ్తుంది. రూ.250 కోట్లు బీహార్‌కు వెళ్తుంది. మనకు రూ.250 కోట్లు వస్తుంది. అంటే వీళ్లకు అసలు పరిపాలన చేయడం తెలియక, పరిపాలన లేకుండా, ప్రభుత్వం లేకుండా ఇష్ట ప్రకారం చేయడం వలన వారు చేసిన తప్పుడు పనులన్నీ ఇప్పుడు మన నెత్తిన పడుతున్నాయి. డబ్బులు తెచ్చుకోవడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తోంది. అయినప్పటికీ గృహ భద్రత క్రింద 4 లక్షల ఇళ్లు రాష్ట్రానికి రానున్నాయి. మొన్ననే కేంద్ర మంత్రి  వెంకయ్యనాయుడు గారు 2 లక్షల ఇళ్లు అర్బన్ ఏరియాకు ఇచ్చారు.

సా. 05.20

మిస్టర్ ఛైర్మన్: మీరు 5 గ్రిడ్లు అనౌన్స్ చేశారు. దాంట్లో సోలార్ ఎనర్జీ, ఫైబర్ కనెక్టివిటీ ఇలాంటివన్నీ ఉన్నాయి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అవును అధ్యక్షా, ఆ విషయానికి కూడా వస్తాను. రెండున్నర సంవత్సరాల్లో 10 లక్షల ఇళ్లు కట్టాలని ఒక టార్గెట్ పెట్టుకున్నాము. మరోకపక్క టాయ్‌లెట్స్ నిర్మాణం. ఇది ఆడబిడ్డల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. 2018 కల్లా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నాము. అర్బన్ ఏరియాలో ఇప్పటికే పూర్తి చేశాము. ఆరోగ్య భద్రత విషయంలో ఎంత ఎఫెక్టివ్‌గా అమలు చేస్తున్నామనేది I will show you. విద్యకు భద్రత.  అందరికీ చదువు చెప్పించాలని, నాలెడ్జ్ పెరగాలని ప్రయత్నిస్తున్నాము. 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం, ప్రతిభ అవార్డులు ఇవ్వడం, డిజిటల్ క్లాస్‌రూములు ఏర్పాటు చేయడం, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీసుకురావడం, విదేశీ విద్యకు పది లక్షల రూపాయలివ్వడం, కోచింగ్ సెంటర్లకు డబ్బులివ్వడం వంటివి చేశాము.

అధ్యక్షా, పేదవాళ్లకి ఉపాధి రావాలంటే డెయిరీ పెద్ద ఉపాధి. దానికోసం పెద్దఎత్తున 50 పర్సంట్ సబ్సిడీతో పశుగ్రాసం ఇస్తున్నాము. జీవమిత్ర పేరుతో గొర్రెలకు పెద్దఎత్తున పశుగ్రాసం గానీ, ఆర్థిక సాయం గానీ చేస్తున్నాము. ఉపాధి భద్రత క్రింద మహాత్మాగాంధీ నరేగా పథకాన్ని బాగా ఉపయోగించుకుంటున్నాము. ఇంకోపక్క సబ్‌ప్లాన్ తీసుకువచ్చి ఉపాధి భద్రత ఇవ్వాలనుకుంటున్నాము. సమాచార భద్రత క్రింద ఫైబర్ గ్రిడ్ తీసుకువస్తున్నాము. ఈ రోజు ప్రపంచంలో గానీ, భారతదేశంలో కూడా ఎక్కడా లేని విధంగా కేవలం రూ.149 చెల్లిస్తే ఇంటర్నెట్, వీడియో, ఆడియో, 200 ఛానెళ్లు 15 ఎంబిపిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ ప్రొవైడ్ చేసే ఏకైక ప్రభుత్వం ఇది. దర్జాగా ఇంటి దగ్గర కూర్చుని ఏ సినిమా కావాలంటే ఆ సినిమా చూసుకోవచ్చు. ఇంటి దగ్గరే కూర్చుని స్కూలుకి పోకపోతే ఏ సబ్జెక్టు కావాలంటే ఆ సబ్జెక్టు చదువుకోవచ్చు. వంట ఏది కావాలంటే అది చూసి చేసుకోవచ్చు. వ్యవసాయంలో ఏది కావాలంటే అది చూసుకుని వ్యవసాయం చేసుకోవచ్చు. నాలెడ్జ్‌ని వాళ్ల ఇంటి ముందుకు తీసుకుపోయే కార్యక్రమం చేస్తున్నాము.

శ్రీమతి టి.రత్నాబాయి(నామినేటెడ్): సార్, ట్రైబల్ ఏరియాలో కూడా అమలు చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః తప్పకుండా చేస్తామమ్మా. అక్కడ కూడా ఈ రోజున గూగుల్ టెక్నాలజీ వచ్చింది. ఆ లేటెస్ట్ టెక్నాలజీ వచ్చిన దగ్గర నుండి లేజర్ టెక్నాలజీ (Rays) అనేది తీసుకువచ్చారు. దానిపైన 15 నుండి 20 కిలోమీటర్ల మేర బ్యాండ్‌విడ్త్ తీసుకుపోయే అవకాశముంది. లేటెస్ట్ టెక్నాలజీ ఇది. We are using that technology in tribal areas. We are working on that.

అదేమాదిరగా వ్యక్తిగత భద్రత గురించి చెప్పాను. సభ్యులు చంద్రశేఖర రావు గారు నాకు స్వేచ్ఛ కావాలని అంటున్నారు. వేరేవాళ్లకి భద్రత కావాలని అనుకోవడం లేదు. మీ స్వేచ్ఛ వేరేవాళ్ల భద్రతకి ఆటంకం కలిగించకూడదు. ఈ రోజు మా ఎమ్మెల్యేని చూశాను. నేను వస్తుంటే రెండు నిమిషాలు ఆపిపెట్టారు. రెండు నిమిషాలు ఆపితే మా ఎమ్మెల్యే గౌతు శ్యాంసుందర్ శివాజీ గారు అఫెండ్ అయిపోయారు. రోడ్డు మీదకు వచ్చేశారు. ఎట్లా ఉంటుందంటే ఒకరి స్వేచ్ఛ ఇంకొకరికి ఆటంకం. పోలీసులకు తెలియకుండా నా వెహికల్ వస్తుంది, వాళ్లకు తెలియదు. టీవీ చూస్తుంటే నేను అడిగాను. ఏంటయ్యా అంటే ఇలా జరిగిందని అన్నారు. I am sorry for that. అంటే మన స్వేచ్ఛ వేరే వాళ్లకి ఇబ్బంది కలిగించకూడదు. అది కూడా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. ఈరోజు లేజర్ టెక్నాలజీలో కేబుల్స్ లేకుండా 20, 30 కిలోమీటర్ల వరకు నేరుగా పోతుంది.

ఇక ఆదాయ భద్రత. ఇవన్నీ మీరు చూస్తే, చాలా కుంటుంబాలకు నేను పెన్షన్ ఇస్తున్నాను, బీమా ఇస్తున్నాను. పవర్ సబ్సిడీ క్రింద మొన్నటి వరకు 50 యూనిట్ల వరకు ఇచ్చాము. ఇప్పుడైతే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 75 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తోంది. పెద్ద ఎత్తున చేశాము. This is first of its kind. నేనిప్పుడిచ్చిన బెనిఫిట్స్ మీరు ఒకసారి చూస్తే, గ్యాస్ ఇచ్చాను, టాయ్‌లెట్లు ఇచ్చాను, పవర్ ఇచ్చాను, బియ్యం ఇచ్చాను, బీమా ఇచ్చాను, పెన్షన్ ఇచ్చాను. ఇంకోపక్క పిల్లలు చదువుకోవడానికి స్కాలర్‌షిప్పులు ఇస్తున్నాము. అదేమాదిరిగా ఫైబర్ కనెక్టివిటీ ఇస్తున్నాము.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: దయచేసి, 100 యూనిట్ల వరకు సబ్సిడీ ఇవ్వండి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు గతంలో 50 యూనిట్ల వరకు సబ్సిడీ ఇవ్వడం జరిగింది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఏమీ ఇవ్వలేదు. అవన్నీ ఎవరూ అమలు చేయలేదు. మీరింకా భ్రమలో ఉన్నారు.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావుః ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్నారు సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఎవ్వరూ ఇవ్వలేదు. ఎక్కడన్నా ఇస్తుంటే ఆ వివరాలు తీసుకురండి. నేను మాట్లాడతాను. ఎక్కడన్నా ఇస్తుంటే నాకు చూపించండి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: విద్యుత్తు సరిపడా ఉన్నప్పుడు మనం ఇవ్వడంలో ఆశ్చర్యం లేదు. 100 యూనిట్లకు పెంచండి సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: డబ్బులు రూపాయి పెరిగే మార్గం కూడా చెప్పండి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: ఎస్సీ, ఎస్టీల వరకే పెంచండి సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అదే మాట్లాడుతున్నాను. డబ్బులు రూపాయి ఉండే మార్గం కూడా చెప్పండి. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 75 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ అవసరముండదు. ఎందుకంటే, ఎల్ఇడి బల్బులు ఇస్తున్నాము. దానివల్ల కరెంటు వినియోగంలో 40 శాతం ఆదా అవుతుంది. కాబట్టి, అది కూడా ఇచ్చాము. ఇంకోపక్క ఎల్ఇడి బల్బుల్లో ఎంతదూరం పొయ్యామంటే ట్యూబ్‌లైట్, మామూలు బల్బులు, ఫ్యాన్ అన్నింటికి కూడా ఎల్ఇడి ఇస్తున్నాం. కాబట్టి, ఇంతవరకు విద్యుత్ వినియోగం

బాగా తగ్గే పరిస్థితి వచ్చింది. నేను అన్నీ కూడా ఇవ్వాలనుకుంటున్నాను గానీ మీరు కూడా గుర్తు పెట్టుకోవాలి. ఒక వెసులుబాటు వస్తుందంటే వాళ్లకే ముందు ఏర్పాటు చేసుకుంటూ పోతాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి(శాసనసభా నియోజక వర్గం): ఒక చిన్న విన్నపం సార్. 75 యూనిట్లు దాటితే ఆ 75 యూనిట్లు ఫ్రీగా ఇచ్చి అదనంగా కాల్చిన వరకు బిల్లు కట్టించుకుంటే బాగుంటుంది కదా.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః 500 యూనిట్ల వరకు కాల్చేవాడికి ఉచిత విద్యుత్ ఎందుకు? వాడికి 75 యూనిట్ల వరకు ఇవ్వకపోయినా ఫర్వాలేదు. ఎవరైతే వాస్తవంగా నిరుపేదగా ఉంటారో వాళ్లకిస్తే మంచిది. డబ్బులుండే వాళ్లు వాళ్లు పెట్టుకుంటారు. మంచి ఉద్యోగముంది, ఒక ఆఫీసరు. కరెంటు పెట్టుకోవడానికి ఆయన బాధేమిటి? అందువల్లే, గతంలో 50 యూనిట్లు ఉంటే 75 యూనిట్లు చేశాము. ఇప్పటికివన్నీ చేసి మళ్లీ నేను ఆలోచించింది ఏమంటే రూ.10,000 నెలకు ఒక కుటుంబానికి ఆదాయం రావాలి. ఉదాహరణకు మహాత్మాగాంధీ నరేగా పథకం క్రింద 100 రోజుల పాటు ఉపాధి కల్పించి రోజుకి రూ.94/- ఇస్తున్నాము. సమ్మర్‌లో 30 పర్సంట్ ఎక్కువిస్తున్నాము. కాబట్టి, ఇలాంటి పనులు మాత్రమే కాకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లు తీసుకుంటే వాటి క్రింద ఏమేం చేస్తున్నామో అవన్నీ కూడా వస్తాయి. ఏం చేస్తున్నామనేది ఎక్స్‌ప్లెయిన్ చేస్తాము. ఇది కాకుండా సమాజం కోసం చూస్తే, నేను విద్య, ఆరోగ్యం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగం, పవర్, రోడ్లు, మౌలిక సదుపాయాలు, ఇన్ఫర్మేషన్, పౌర సేవలు మొదలైన వాటి ద్వారా సామాజిక వికాసం కోసం దృష్టి పెడుతున్నాం.

అధ్యక్షా, ఇది మాత్రమే కాకుండా ఇంతవరకు ఏ డిపార్టుమెంటు ఏం పనిచేస్తుందన్నది తెలియని పరిస్థితి ఉంది. ఎక్కడికక్కడ silo approach ఉంది. అందుకనే 7 మిషన్స్ తీసుకువచ్చాము. Primary Sector Mission, Social Empowerment Mission, Knowledge and Skill Development Mission, Urban Development Mission, Industrial Sector Mission, Infrastructure Mission, Service Sector Mission. వీటికి సంబంధించిన డిపార్టుమెంట్లన్నీ కూర్చుని ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం చేసుకుని సమగ్రంగా ముందుకుపోవడానికి 5 గ్రిడ్లు పెట్టాము. Water grid, Electricity grid, Road grid, Gas grid and Fiber grid. ఇందులో మీరు చూస్తే ఎలక్ట్రిసిటీ 100 శాతం ఇచ్చాము. గ్యాస్ గ్రిడ్ క్రింద 100 % అందరికీ గ్యాస్ ఇచ్చేస్తున్నాము. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఒక సంవత్సరంలోపు అన్ని ఇళ్లకు ఫైబర్ నెట్ సేవలు అందించబోతున్నాం. ఇంకోపక్క అన్ని ఊళ్లలో సిమెంట్ రోడ్లు వేస్తున్నాము. ఊరిలో నుండి పైవరకు వచ్చేసరికి కనెక్టింగ్ రోడ్లు ఇస్తాము. అక్కడి నుండి రెండు లైన్లు, నాలుగు లైన్లు, ఆరు లైన్ల రోడ్లు వేస్తున్నాము.

అలాగే, ఇంకోపక్క రోడ్ టెస్టింగ్ కోసం ఆస్ట్రేలియన్ ఎక్విప్‌మెంట్ తీసుకువచ్చాము. ఒక ట్రక్‌లోపెట్టి ఆ మీటర్స్ రోడ్ మీద రన్‌చేస్తే రోడ్ కండీషన్ మొత్తం తెలుస్తుంది. రోడ్డు పైన నాణ్యత ఎలా ఉంది, సర్ఫేస్ ఎలా ఉంది, undulations ఎలా ఉన్నాయి అనేవి everything we can monitor. రోడ్ వేసిన తరువాత ఒకసారి మానిటర్ చేస్తే, కాంట్రాక్టర్ విషయం, సూపర్‌విజన్ విషయం కూడా తెలిసిపోతుంది. రోడ్డు మన్నిక ఎలా ఉంటుందండీ? మనం రోడ్డు వేసిన విధానాన్ని బట్టి ఉంటుంది. దానిపైన మళ్లా ఎందుకు రెన్యువల్ చేయాలంటే ఒకటి ట్రాఫిక్, రెండవది సాయిల్ కండీషన్, మూడవది రెయిన్‌ఫాల్. దీనిపైన రోడ్డు మన్నిక డిపెండ్ అయ్యి ఉంటుంది. దీనితో ఒక పద్ధతి వస్తుంది. ఇలాంటి టెక్నాలజీ కూడా ఉపయోగించాలని భావిస్తున్నాము. ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరపున కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు ముందుకు వచ్చి, రూ.75,000 కోట్లతో నేషనల్ హైవేస్ కట్టడానికి ముందుకు వచ్చారు. నేను మా అధికారులందరికీ చెప్పాను. మామూలుగా అయితే, వాళ్లు ముందుకు వచ్చినప్పుడు ఒకమాట కూడా

అన్నారు. ఉదాహరణకు ఇక్కడ నుండి అమరావతికి ఎక్స్‌ప్రెస్‌వే కావాలి. ఎక్స్‌ప్రెస్‌వే కావాలంటే మేము మొత్తం డబ్బులు పెట్టలేము. మీరు ల్యాండ్ అక్విజిషన్ చేయండి. అప్పుడే మేము పెడతామనే పరిస్థితికి వచ్చారు.

సా. 5.30

ఎక్స్‌ప్రెస్ వే కావాలంటే అంత మేము పెట్టలేము, మీరు ల్యాండ్ అక్విజిషన్ చేయండి అప్పుడు మేము కొంత ఇస్తామని కేంద్రం చెబితే నేను ఆలోచించాను. మొత్తం దాదాపు రూ.25,000 కోట్లు ఖర్చవుతుంది. అనంతపూర్ నుండి, కడప నుండి, కర్నూలు నుండి నేరుగా రావచ్చు. మనకు ఒక వెయ్యి కోట్లు అవుతుంది. అయినా ఫరవాలేదు. మనం పెట్టవలసిన పని లేదు, అయినా సరే, వెయ్యి కోట్లతో ల్యాండ్ అక్విజిషన్ చేయిస్తాను. తప్పకుండా ఆ ఎక్స్‌ప్రెస్ వే వేయమని కేంద్రానికి చెప్పాము. He is also ready.  We are working in that direction.

అదే విధంగా రాజధాని రోడ్డు 182 కి.మీ. రింగ్ రోడ్డు వర్కవుట్ చేస్తున్నాము. విశాఖపట్నం, రాయపూర్ రోడ్డు మరియు రైలు మరొక అంశం. విశాఖపట్నం నుండి వెళ్లే రైలు రాయపూర్ నుండి ఒక పక్కన ముంబాయి వెళుతుంది, మరొక ప్రక్క కలకత్తా వెళుతుంది. నాగపూర్ నుండి కలకత్తా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. Both rail corridor and also road corridor రెండూ కనెక్ట్ అవుతాయి. దీని వల్ల కూడా అనేక ప్రయోజనాలున్నాయి. అది కూడా కేంద్రం ఒప్పుకున్నది. శ్రీ రమణ్‌సింగ్ చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రిగారికి చెబితే he jumped at it.  మీరు ఎప్పుడు వస్తారో చెప్పండి, నేను కూడా వస్తాను, మాకు ఇటు విశాఖపట్టణానికి కనెక్ట్ అవుతుంది, అటు ముంబాయికి కనెక్ట్ అవుతుంది కాబట్టి మీరు ఎప్పుడు కేంద్ర మంత్రిగారి దగ్గరకు వెళతారో చెప్పండి నేను కూడా వస్తానని ఆయన కూడా ముందుకు వచ్చారు. ఈ విధంగా రోడ్లు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యతా క్రమంలో ముందుకు వెళుతున్నాము.

ఇది కాకుండా ఈ రోజు మీరు చూస్తే కాంపైన్ మోడ్స్ కొన్ని తీసుకున్నాము.  "పొలం పిలుస్తోంది, బడి పిలుస్తోంది, పేదరికం పై గెలుపు, నీరు చెట్టు, స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్"  వంటి వాటితో first time in India convergence of financial resources ను తీసుకువచ్చాము. "నరేగా"ను తీసుకువచ్చాము. 60 శాతం లేబర్ 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్ ఉంటుంది. ఆ నిధులను ఉపయోగించుకుని మనం రోడ్లు వేసుకోవచ్చు. డ్రైన్స్, పంచాయతీ భవనాలు వంటివి నిర్మించుకోవచ్చు. అందుకు మేము శ్రీకారం చుట్టాము. రెండవది, మనకున్న నిధులతో కూడా నరేగాతో కలిపి చేస్తే ఇంకొంచెం ముందుకు వెళ్లవచ్చు. కాంగ్రెస్ పార్టీ హయాంలో దగ్గర దగ్గర రూ.7,000 కోట్లు నరేగా నిధులు సరెండర్ చేశారు.  డబ్బులు వాడుకోలేదు. డబ్బులు ఎక్కడనుండి వచ్చాయంటే, ప్రతి ఒక్క ఊళ్లో సిమెంట్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వేయిస్తున్నాము. ప్రతి ఒక్క  ఊళ్లో పాఠశాల భవనాలు, పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనం, ఆట స్థలం, శ్మశాన వాటికలు వంటి వాటికి నిధులు ఇస్తున్నాము. ఈవిధంగా convergence తీసుకువచ్చాము. ఆ అప్రోచ్ తీసుకున్న ప్రభుత్వం మనది.

మరొక పక్క human resources convergence. పేదరికం నిర్మూలించాలి. ఏ విధంగా నిర్మూలించాలి?  డ్వాక్రా మహిళలు 90 లక్షల మంది ఉన్నారు. 90 లక్షలమంది శిక్షణ పొందారు. వారిలో పేదవారున్నారు. 90 లక్షలలో ఎవరైతే పేదవారున్నారో వారిని గుర్తించి వారికి కార్యక్రమాలు ఇస్తున్నాము. చిన్న చిన్న కిరాణా స్టోర్స్ పెట్టుకోవడం, లేదా ఆ ఊళ్లో సర్వీస్ చేయడం, ఏ పని చేయగలుగుతారో ఆ పనిని అప్పగించడమవుతుంది.   చివరకు మిగిలిన వారికి కూడా బాధ్యతలు అప్పగించాము. ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను స్మార్ట్ ఫోన్‌లతో  జియో ట్యాగింగ్ చేసి పంపమని చెప్పాము. దానికి కూడా కొంత

అమౌంట్ వాళ్లకు ఇవ్వడం జరుగుతోంది. ఇటువంటి యాక్టివిటీలను ప్రారంభించి ముందుకు వెళుతున్నాము. దీనిలో I worked outcome based budget, target based and minimum mission based approach – short term and long term, potential growth engines identify చేయడం, convergence చేయడం, మానిటరింగ్ సిస్టమ్స్ పర్ఫెక్ట్‌గా చేయడం, బెస్ట్ ప్రాక్టీస్ అడాప్ట్ చేయడం ఇటువంటివన్నీ బెంచ్ మార్క్‌లు పెట్టుకుని చేస్తున్నాము. We are doing this development. మంచి రెస్పాన్స్ వస్తున్నది. ఈ విధంగా ముందుకు వెళుతున్నాము. సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటున్నాము. ఇవన్నీ ఒక ఎత్తు. GVA, sustainable goals, కుటుంబ వికాసం, సమాజ వికాసం, key performance indicators of every department, convergence of funds and on the other side women convergence చివరగా technology అన్నింటినీ ఉపయోగించుకుని ప్రణాళికబద్ధంగా మనం అనుకున్న విజన్ సాధించడానికి ఇన్‌క్లూజివ్ గ్రోత్ కోసం ముందుకు వెళుతున్నాము.

అధ్యక్షా, నేను నిన్న కూడా చెప్పాను. ఇది చాలా ముఖ్యమైన అంశం. పోలవరం, అమరావతి రెండూ రాష్ట్ర భవిష్యత్తుకు చాలా కీలకమైన అంశాలు. At the same time, crisis atmosphere. రాజధానిని నిర్మించుకోవడం అందులోను ది బెస్ట్ రాజధానిని, అందునా గ్రీన్‌ఫీల్డ్ రాజధానిని నిర్మించుకోవడమనేదానిని నేను ఒక అవకాశంగా, అదృష్టంగా భావిస్తున్నాను. తప్పకుండా మన రాజధాని one of the best capitals in the country అవుతుందని నేను చెబుతున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

రైతులు 33,000 ఎకరాలు ఇచ్చారు. దాదాపు రూ.40,000 కోట్లు ఇచ్చినా అంత స్థలం వచ్చేది కాదు. అంత స్థలం ఇచ్చారు. అదే సమయంలో రైతులకు నష్టం లేకుండా చేశాను. మామూలు భూమికి రూ.35,000లు, జరీబు భూమికి రూ.50,000లు, రూ.3,000లు ప్రతి సంవత్సరం పెంచడం, వాళ్లకి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేసి ఇవ్వడం, పది సంవత్సరాల లోపు ఎప్పుడైనా అమ్ముకోవడం, పేదవారందరికీ రూ.2,500లు పెన్షన్ ఇవ్వడం, అదే విధంగా ఇక్కడ ఉండేవారికి విద్య, వైద్యసేవలను ఉచితంగా అందించడం జరుగుతున్నది. They are the original settlers of this area. వాళ్లను అన్ని విధాలుగా ఆదుకోవడానికి మంచి ప్యాకేజి ఇచ్చాము. మరొకపక్క బెస్ట్ సిటీ చేసేందుకు బెస్ట్ కన్సల్టెన్సీని పెట్టుకుని బెస్ట్ ప్రాక్టీసెస్ తీసుకుని అధ్యయనం చేస్తున్నాము. రోడ్ వర్క్స్ కూడా మొదలయ్యాయి. గతంతో పోల్చి చూస్తే ముందుకు వెళ్లామని అనిపిస్తున్నది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అమరావతికి వెయ్యి కోట్లే మంజూరు చేశారు సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : చంద్రశేఖర్ గారూ, మీరు డబ్బులతో పనిచేయాలని చూస్తున్నారు, నేను తెలివితో పనిచేయాలని ఆలోచిస్తున్నాను. ఉదాహరణకు నేను ల్యాండ్ అక్విజిషన్ చేయాలన్నాను. మీరు చేయవద్దని అన్నారు. కారణాలు ఏవైనా కావచ్చు. There are ideological differences. నేను ప్రజలకు ఒక పిలుపు ఇచ్చాను. నా దగ్గర డబ్బుల్లేవు, మీరు ముందుకు రండి. Win-win situation. మీరు నాకిస్తే, నేను ఈ ప్యాకేజి ఇస్తాను అని చెప్పాను. దీర్ఘకాలంలో వాళ్ల ఎకరం పొలం అమ్మితే ఎంత లాభం వస్తుందో అంతకంటే నాలుగైదు రెట్లు ఎక్కువ డబ్బులు వస్తాయి, నేను అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తానని ప్రజలకు చెప్పాను. మరి వారంతా చంద్రశేఖర్ గారిని నమ్మలేదు, నన్ను నమ్మారు. రూ. 40,000 కోట్ల విలువైన ఆస్తిని ప్రజలు ఇచ్చారు. నేను దానిని అభివృద్ధి చేసి వాళ్లకు ఇస్తున్నాను. Trunk infrastructure చేస్తున్నాను. నేను కొంత సొమ్ము బారో చేస్తున్నాను. కొంత భూమిని నా దగ్గర పెట్టుకుంటున్నాను. కొంత భూమిని ఫ్లాగ్‌షిప్ కంపెనీలకు ఇస్తున్నాను. అది కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నది. కొంత భూమి ఎక్కువ రేటుకి అమ్ముకోవచ్చు. ఎక్కువ డబ్బులు వస్తాయి. VIT, SRM సంస్థలు వచ్చాయి. పది వేల మందితో మొదలు పెట్టి, యాభై వేల మంది విద్యార్థుల వరకూ పెంచుకోవచ్చు. ఆ సంస్థలలో

చదువుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు వస్తారు. వాళ్లు ఇక్కడ ఉంటారు. హోటల్‌కు వెళతారు, వస్తువులు కొంటారు మనకు ఆ విధంగా ట్యాక్సులు వస్తాయి. VIT భవనాలు కడతారు సిమెంట్, స్టీల్, ఇటుకలు కొంటారు, లేబర్‌కి ఇస్తారు. ఆ ట్యాక్సులు కూడా మనకి వస్తాయి. వాటితో నేను అభివృద్ధి చేస్తాను. హైదరాబాదులో ఎక్కడనుండి అభివృద్ధి వచ్చింది? నేను చేసిన అభివృద్ధితో సర్వీస్ సెక్టార్ అభివృద్ధి అయింది. మొదట్లో రోడ్లు వేశాము, ఎయిర్‌పోర్టు కట్టాము, ఐటి కంపెనీలు వచ్చాయి, దానికి కావలసిన హోటల్స్, షాపింగ్ మాల్స్ వచ్చాయి, రిక్రియేషన్ వచ్చింది. ఆ విధంగా ఒకదాని తరువాత ఒకటి వచ్చిన తరువాత ఆదాయం పెరిగింది. తద్వారా ప్రభుత్వ ఆదాయం పెరిగింది. This is economy. అదే నేను చేస్తున్నాను. రూ.500 కోట్లు కాదు, వరల్డ్ బ్యాంకు వారు రూ.4,500 కోట్లు ఇచ్చేందుకు రికమెండ్ చేస్తున్నాను. హడ్కో రుణం కూడా వచ్చింది. 7 ట్రంక్ రోడ్లు సిద్ధం చేస్తున్నాము. ఆ రోడ్డు పనులు పూర్తవుతాయి. రేపటి నుండి పరిగెత్తిస్తా. అన్ని పనులు పూర్తవుతాయి. ఎంత తక్కువ వడ్డీతో డబ్బులు బారో చేయాలో అంత తక్కువకి తీసుకోవాలని ఆలోచిస్తున్నాను. బారో చేసిన డబ్బులు మళ్లీ ఎలా తిరిగి పే చేయాలో కూడా ఆలోచిస్తున్నాను చంద్రశేఖర్ గారూ. ఏం బాధ లేదు. డబ్బుల సమస్యే ఉండదు. నేను అనుకున్న పని సాధించేవరకు విశ్రమించను.

(సభ్యుల హర్షధ్వానాలు)

అసలు సమస్య పోలవరంలో వచ్చింది. అది కూడా చెబుతాను. ఈ రోజు రైతులకు 70 వేల ప్లాట్లు ఇచ్చాము. ఎక్కడా ఒక్క డిస్ప్యూట్ లేదు. అన్నీ లాటరీ వేసి ఇచ్చాము. మరో పక్క అంతా world class infrastructure మాదిరిగా తయారు చేస్తున్నాము. సింగపూర్ మాదిరిగా most livable cityని నిర్మించాలని ప్రయత్నిస్తున్నాము. దీనికి బెంచ్ మార్క్ ఏమిటంటే, సింగపూర్, జపాన్, చైనా, యుకె, యుఎస్, ఆస్ట్రేలియా, మలేషియా, కజికిస్తాన్ వంటివన్నీ కూడా డెవలప్‌మెంట్‌లో భాగంగా తీసుకున్నాము. ఇప్పటికే, ఎస్ఆర్ఎం, విట్, అమృత్ యూనివర్శిటీలు వచ్చాయి, ఎయిమ్స్ వచ్చింది, ఇండో-యుకె హాస్పిటల్స్ వచ్చాయి, మెడికల్ సిటీ వచ్చింది. 186 కి.మీ. ఔటర్ రింగ్ రోడ్డు వచ్చింది, 92 కి.మీ. ఇన్నర్ రింగ్ రోడ్డు వచ్చింది. రెండు ఐకానిక్ బ్రిడ్జెస్ తీసుకువస్తున్నాము. 9 ఎకనామిక్ సిటీలు వస్తాయి. 27 టౌన్‌షిప్స్ కూడా వస్తాయి.

సా.05.40

Walk to work అంటే, ఇంట్లో నుంచి నడిచి వెళ్లి పనిచేసుకోవడం, ఇంట్లో నుంచి బజారుకు వెళ్లి షాపింగ్ చేయడం మొదలైనవన్నీ సమకూరుస్తున్నాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: సార్, వీటన్నింటికీ ఏదైనా టైమ్ షెడ్యూలు ఉన్నదా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఒక ఇల్లును నిర్మించాలంటేనే ఎంతో కొంత సమయం పడుతుంది. రాజధాని నిర్మాణం కోసం అన్నింటినీ సిద్ధం చేసుకుంటున్నాము. శాసనసభ, శాసనపరిషత్తు భవనాలను 192 రోజుల్లో పూర్తిచేయగలిగాము. ఇదే వేగంతో రాజధాని నిర్మాణాన్ని కూడా చేపడతాము. అయితే డిజైన్లను ఒకసారి చూడాలి. ఒకసారి నిర్మించిన తర్వాత మళ్లీ మళ్లీ రాజధానిని నిర్మించలేము కాబట్టి one of the best cities గా రాజధాని నగరాన్ని నిర్మించవలసిన అవసరముంది కాబట్టి ఇంతకుముందే నార్మన్ ఫోస్టర్ అనే one of the best British Consultants ను ఫైనలైజ్ చేశాము. అడ్మినిస్ట్రేటివ్ సిటీని రూపొందించడం కోసం ఆయన వర్కవుట్ చేస్తున్నారు. కొన్ని విద్యాసంస్థల భవన నిర్మాణాలు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి. ఎస్.ఆర్.ఎమ్., విట్ వంటి పేరొందిన విద్యాసంస్థల నిర్మాణం ప్రారంభమైంది. వచ్చే సంవత్సరం మరికొన్ని విద్యాసంస్థలు ప్రారంభం కాబోతున్నాయి. వచ్చే

సంవత్సరం మీరంతా కూడా చూస్తారు. రాజధాని నగర నిర్మాణం ఫాస్ట్ ట్రాక్‌లో ముందుకు పోతుంది. దానిలో ఎటువంటి సందేహం లేదు.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 2010-11 సంవత్సరానికి అంచనా వ్యయం రూ.16,010 కోట్లు. ఇప్పటికి రూ.8,998 కోట్లు ఖర్చుచేశాము. కేంద్రప్రభుత్వం మొన్ననే రూ.1980 కోట్లు విడుదల చేయడం జరిగింది. 41 శాతం ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. 18 సార్లు ప్రాజెక్టు పనులపై సమీక్షలు నిర్వహించి 14 సార్లు పోలవరం ప్రాజెక్టును స్వయంగా నేను సందర్శించాను. 60 శాతం మట్టి మరియు రాయి పనులు పూర్తయ్యాయి. 30 కాంక్రీటు పనులు కూడా పూర్తయ్యాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం అన్ని పనులను ముమ్మరం చేస్తున్నాము. 2018 సంవత్సరానికి గ్రావిటీతో కుడి, ఎడమ కాలువలు, 2019 సంవత్సరం నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలనే సంకల్పాన్ని పెట్టుకున్నాము. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టును ప్రకటించడం, ఏడు ముంపు మండలాలను మన ఆంధ్ర ప్రాంతంలో కలపడంతో పోలవరం ప్రాజెక్టు కల సాకారమవ్వబోతోంది. ఆనాడు ఏడు ముంపు మండలాలు మన రాష్ట్రంలో కలపకపోయి వుంటే ఈనాడు పోలవరం ప్రాజెక్టు లేదు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఏడు ముంపు మండలాలను మనకు ఇస్తూ, తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది. దానికంటే ముందు రాష్ట్రపతి గారిని కూడా సంప్రదించి ఒక ఆర్డినెన్స్ ద్వారా ఏడు ముంపు మండలాలను మన రాష్ట్రానికి కేంద్రం ఇవ్వడం జరిగింది. దానివల్ల నేడు పోలవరం ప్రాజెక్టు కల సాకారమయ్యే పరిస్థితి వచ్చింది. నాబార్డు ఈ సంవత్సరం రూ.2,000 కోట్లు పెట్టి మరొక రూ.8,000 కోట్లు అప్పు తీసుకువస్తున్నారు. వచ్చే సంవత్సరం మరొక పదివేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువస్తున్నారు. ఈ ప్రాజెక్టు పనులను ఫాస్ట్ ట్రాక్‌లో పూర్తిచేయడం కోసం మనం ముందుకు పోతున్నాము. ఈ రెండు ప్రాజెక్టులు చాలా ముఖ్యం. ఇది ఒక చరిత్ర. పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తయితే ఈ రాష్ట్రంలో కరవు ఉండదు. నదుల అనుసంధానం పూర్తిగా చేసుకోగలిగితే అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దరిదాపులో ఏ రాష్ట్రం ఉండదు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అంతగా అభివృద్ధిచేసుకునే అవకాశముంటుంది.

అధ్యక్షా, రెండవది, అమరావతి నగరాన్ని ఒక ఆర్థిక నగరంగా నిర్మించుకుంటే బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. ఈ రెండు ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేయడం నేను ఒక ప్రతిష్టగా తీసుకున్నాను. ఈ రెండు ప్రాజెక్టులను నా పూర్వజన్మ సుకృతంగా, నా అదృష్టంగా, నా కర్తవ్యంగా భావించి నేను తప్పకుండా వీటిని పూర్తిచేస్తాను.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఇంతకుముందు నేను ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా చాలా పనులను విజయవంతంగా చేసినప్పటికీ ఈ రెండు ప్రాజెక్టులను పూర్తిచేసిన తర్వాత నాకు వచ్చే ఆనందం, తృప్తి మరొక ప్రాజెక్టులో లేదు. మిగిలిన అన్ని ప్రాజెక్టులను కూడా తప్పకుండా పూర్తిచేస్తాము. ఈ రెండు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తాము.

అధ్యక్షా, నిధులు లేకపోయినా రూ.24,000 కోట్లు రైతులకు మేము రుణమాఫీ చేశాము. నేను ఉదయం కూడా కొంతమందికి చదివి వినిపించాను. మొత్తం రైతులందరి వివరాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి. శాసనసభలో గానీ, శాసనపరిషత్తులో గానీ ఉన్న కొంతమంది డబ్బులు తీసుకుని కూడా తీసుకోలేదని ఇక్కడకు వచ్చి చెబుతారు. రాష్ట్రంలోనే ఎక్కువగా ఒక వెనుకబడిన జిల్లాలోని రాప్తాడులో రూ.188 కోట్లు ఇవ్వడం జరిగింది. పులివెందులకు రూ.140 కోట్లు ఇవ్వడం జరిగింది. జిల్లాల వారీగా చూస్తే, మొదటి

స్థానం అనంతపురం జిల్లాకు రూ.1,524 కోట్లు, రెండవ స్థానం గుంటూరు జిల్లాకు రూ.1,472 కోట్లు, మూడవ స్థానం ప్రకాశం జిల్లాకు రూ.982 కోట్లు, నాలుగవ స్థానం కర్నూలు జిల్లాకు రూ.955 కోట్లు రుణమాఫీ చేయడం జరిగింది. డ్వాక్రా సంఘాలకు ఒక్కొక్క సభ్యురాలికి రూ.10,000 మరియు వడ్డీ కలిపి మొత్తం రూ.10,000 కోట్లు పూర్తిగా రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఈ ప్రభుత్వం వ్యక్తిగతంగా పెన్షన్, బీమా, ఎస్సీ, ఎస్టీలకు కరెంటు సబ్సిడీ, ఫుడ్ సెక్యూరిటీ క్రింద అనేక కార్యక్రమాలు, గ్యాస్, స్కాలర్‌షిప్పులు, టాయిలెట్లకు నిధులివ్వడం, నిరుద్యోగుల కోసం రూ.500 కోట్లతో నిరుద్యోగ భృతిని కూడా చెల్లించడం కోసం కొన్ని గైడ్‌లైన్లను తయారుచేయడం జరుగుతోంది. ఫైబర్ కనెక్టివిటీని కూడా ఇస్తున్నాము. ఇవి మాత్రమే కాకుండా, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ, కాపు, బ్రాహ్మణులు మరియు ఆర్థికంగా వెనుకబడిన వారికోసం కార్పోరేషన్లు మరియు సబ్‌ప్లాన్‌ను కూడా ఈ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి ఎన్ని కష్టాలు వచ్చినా ప్రారంభం నుంచి వెన్నెముకగా నిలిచిన వర్గాలు ఎవరైనా ఉన్నారంటే, అవి వెనుకబడిన వర్గాలు. ఇది ఎప్పుడూ మాకు జ్ఞాపకముంటుంది. అందువల్లనే ఈసారి చేతివృత్తులకు, కులవృత్తులకు, వెనుకబడిన వర్గాలకు రూ.10,000 కోట్లు సబ్‌ప్లాన్‌లో పెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది. కాంగ్రెస్‌పార్టీ హయాంలో చాలా అన్యాయం జరిగింది. స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు, నిధులు సరిగా విడుదల చేయలేదు, ఫెడరేషన్ అని అన్నారు, కనీసం బెంచీలకు, కుర్చీలకు కూడా నిధులను ఇవ్వకుండా వారు ఇబ్బంది పెట్టిన అనేక సందర్భాలున్నాయి. నేను ఇంకా ఎక్కువగా దృష్టిపెట్టి వారికి సమయం ఇస్తున్నాను, వనరులు ఇస్తున్నాను. వారికి చేయూతనిచ్చి వారిని ఏవిధంగా పైకి తేవాలో అన్ని విషయాలను ఆలోచించడం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తానని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎస్సీల కోసం రూ.9,847 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాము. 50 యూనిట్ల విద్యుత్ మాత్రమే కాక, వారికోసం ఓవర్‌సీస్ స్కీములను కూడా ప్రవేశపెట్టి విదేశాల్లో విద్యను అభ్యసించడం కోసం వారికి రూ.10 లక్షల చొప్పున ఇస్తున్నాము. మరొకపక్క వారికోసం కోచింగ్ సెంటర్లను కూడా ఎక్కడ కావాలంటే అక్కడ ఏర్పాటుచేస్తున్నాము.

సా.05.50

ఎక్కడ కావాలంటే అక్కడ కోచింగ్ సెంటర్స్ ఇస్తున్నాము. నాణ్యమైన విద్యను ఇవ్వడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నాం. ఈరోజు అమరావతిలో అంబేద్కర్‌గారి 125 అడుగుల విగ్రహం పెట్టడానికి సుమారు రూ.98కోట్లు ఖర్చుపెడ్తున్నాం.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఎస్టీలకైతే రూ.3099 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఏడు కీలక రంగాలు గుర్తించాం. వాటిమీద రూ.1814 కోట్లు ఖర్చుపెడతాం. అల్లూరి సీతారామరాజు మెమోరియల్ ట్రైబల్ మ్యూజియం కూడా రూ.15 కోట్లతో విశాఖపట్నంలో పెడుతున్నాం. ఇంకొకపక్కన అరకు కాఫీకి రూ.526 కోట్లు ఖర్చుపెట్టి కాఫీపంటను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తాం. ముస్లిం మైనారిటీల కొరకు రూ.840కోట్లు ఖర్చుపెడుతున్నాం. మొదటిసారి ఇమామ్‌లకు రూ.5000, మౌజన్‌లకు రూ.3000 ఇవ్వడానికి ఏర్పాటు చేశాము. వాళ్ళకి ఆనరోరియమ్ ఇచ్చే ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. దుల్హన్ పథకానికి రూ.60కోట్లు పెట్టాము. ఆడపిల్లల పెళ్ళిళ్ళకోసం రూ.50,000 ఇస్తున్నాము. అదేవిధంగా కడప, విజయవాడలో రెండు హజ్

హౌస్‌లను ఏర్పాటు చేస్తున్నాము. వారికి నాలుగు శాతం రిజర్వేషన్లు అమలుచేస్తాం. అలాగే వారి విదేశీవిద్యకు రూ.10లక్షలు ఇస్తున్నాం. షాదీఖానాలో మసీదులకు డబ్బులిస్తున్నాము.

క్రిస్టియన్స్‌కు కూడా రూ.35కోట్లు ఖర్చుపెడుతున్నాం. రూ.20వేల నుంచి రూ.40వేల వరకు జెరుసలేం యాత్రకు కూడా డబ్బులిస్తున్నాం. అంతేగాకుండా, కాపులకు రూ.1000కోట్లు బడ్జెట్‌లో కేటాయించాము. అదేమాదిరిగా వారికొరకు ఒక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశాము. మంజునాథ కమిషన్ రిపోర్టు రాగానే వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరగకుండా కాపులకు కూడా రిజర్వేషన్లు కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. That is our commitment. అయితే వెనుకబడిన వర్గాలకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా, వాళ్ళను డిస్టర్బ్ చేయకుండా కమిషన్ నివేదిక రాగానే అదనంగా రిజర్వేషన్లు కల్పించే బాధ్యత కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటోంది. మరొకపక్క బ్రాహ్మణ కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి ఈ సంవత్సరం రూ.75కోట్లు ఖర్చుపెడుతున్నాం. రూ.685కోట్లతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు కూడా స్కాలర్‌షిప్స్, ఆర్థిక వసతి కల్పించాం.

అలాగే పెన్షన్లు విషయానికివస్తే, కాంగ్రెస్‌పార్టీ 2009-10 నుండి 2013-14 వరకు మొత్తం అయిదు సంవత్సరాలకు గాను రూ.6,328కోట్లు ఇస్తే, తెలుగుదేశం ప్రభుత్వం కేవలం 2016-17 సంవత్సరానికే రూ.14,622 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. వాళ్ళు అయిదు సంవత్సరాలలో ఖర్చుపెట్టినదానికంటే మేము మూడు సంవత్సరాల సమయంలోనే రెండున్నర రెట్లు ఎక్కువ ఖర్చుపెట్టామంటే తెలుగుదేశానికి పేదవాళ్ళమీద ఉండే కమిట్‌మెంట్‌కు అది తార్కాణంగా చెప్పాలి.

ఆనాడు 1,26,000 కార్డులుంటే ఈరోజు 1,42,00,000 కార్డులు ఇవ్వగలిగాము. అంగన్‌వాడీ వర్కర్లు గతంలో ఎన్నోసార్లు పోరాడారు. కానీ, ఏమీ జరగలేదు. మేము వచ్చాక అంగన్‌వాడీ వర్కర్లకు రూ.2,200 నుంచి రూ.7,000 వరకు, హెల్పర్లకి రూ.1,200 నుంచి రూ.4500 చేశాము. మినీ అంగన్‌వాడీ వర్కర్లకు కూడా రూ.1,200 నుంచి రూ.4,500 చేశాము. ఏం చేస్తే వీటన్నింటినీ సరిగ్గా చేయగలమో ఆలోచించి అదేవిధంగా చేయడం జరిగింది.

అదేవిధంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ గురించి ఇందాకే నేను వివరించాను. ఇది కాకుండా ఈరోజు హెల్త్‌లో అయిదు అవార్డులు వచ్చాయి. ఆ డిపార్టుమెంట్ చూసి నేను చాలా గర్వపడుతున్నాను. బెస్ట్ ఇన్నోవేషన్‌కు నాంది పలికాం. భారతదేశంలో ఎక్కడాలేనటువంటి రిఫార్మ్స్ ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చాము. తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష, ఎన్.టి.ఆర్ వైద్య సేవ, చంద్రన్న సంచార చికిత్స, నేషనల్ ఫ్రీ డయాలసిస్ ప్రోగ్రాం, హెల్త్ ఏ.టి.యమ్స్, ఎన్.టి.ఆర్ బేబీ కిట్స్, ఈ-ఔషధిని, ఆన్‌లైన్ బ్లడ్‌బ్యాంక్ అప్లికేషన్, ఎక్స్‌పేండడ్ డెంటల్ కేర్ సర్వీసెస్, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్ర పథకం, ఆర్.బి.ఎస్.కె, స్వస్థ్య విద్యావాహిని, మినీ ఐ.సి.యు. ఆన్ వీల్స్, సోనాలజీ యు.ఎస్.జి. స్కాన్, టి.బి.కేర్ ఆన్ ఎలక్ట్రానిక్, బయోమెట్రిక్ అటెండెన్స్ ఆన్ ఆల్ హాస్పిటల్స్, అన్న ఆరోగ్య రక్ష వంటి పథకాలను తీసుకొచ్చాము.

దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న కుటుంబాలవారు నెలకు రూ.100 చొప్పున సంవత్సరానికి రూ.1,200 కడితే వారికి రెండు లక్షల రూపాయలు బీమా వచ్చేటట్లుగా ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. అలాగే యూనివర్సల్ హెల్త్ స్కీమ్ ఏర్పాటు చేయడంద్వారా భారతదేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిన ఘనత మనది. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకుపోతున్నాము. ఈరోజు అన్ని ఆసుపత్రులను ప్రక్షాళన చేస్తున్నాం. బెడ్‌షీట్స్, టాయిలెట్స్, ఉద్యానవనం, పరికరాల మెయింటెనెన్స్ ఇలా అన్నింటినీ అవుట్‌సోర్సింగ్ చేశాము. దీనివల్ల పేదవారికి మెరుగైన సేవలందించడానికి

అవకాశముంటుంది. మామూలుగా పేదవాళ్ళకు వైద్యం, పిల్లల చదువుపైనే ఎక్కువగా ఖర్చు పెడ్తున్నారు. వాళ్ళు దీనికే ఎక్కువ ఇబ్బంది పడుతున్నారు. కనుక మనం చేసిన కార్యక్రమాలవల్ల కొన్ని లక్షలమంది డయాగ్నసిస్ అంతా ఉచితంగా చేసుకుంటున్నారు. వాళ్ళందరూ చాలా సంతోషంగా ఉన్నారు.

విద్యకు సంబంధించి పరిశీలిస్తే, ఈ రోజు కేంద్రప్రభుత్వ సహకారంవల్ల, మనం చేసిన కార్యక్రమాలవల్ల విద్యలో మనం మంచిస్థానంలోనే ఉన్నాము. డిజిటల్ క్లాసురూమ్స్, పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకువస్తున్నాము. అంతేగాకుండా 10,813 మంది ఉపాధ్యాయుల నియామకం జరిపాము. బడికి వస్తాం అనే ప్రోగ్రామ్‌ను పెట్టడంతోపాటు ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్ళు ఇప్పిస్తున్నాం. ఇవన్నీ చేసి ఎక్కడికక్కడ అన్ని పాఠశాలల్లో 46,138 మరుగుదొడ్లను నిర్మించాము. పాఠశాల భవనాలను కడుతున్నాం. వీటితోపాటు నర్సరీ ప్రోగ్రామ్ ఇచ్చాము. ఈ కార్యక్రమాలన్నింటినీ పెద్ద ఎత్తున చేస్తున్నాము.

అంతేగాకుండా, ఉన్నత విద్యలో National Institute of Technology (NIT) - West Godavari, Indian Institute of Management (IIM) - Visakhapatnam, Indian Institute of Information Technology (IIIT) – Kurnool, Indian Institute of Technology (IIT) - Tirupati, Indian Institute of Science Education & Research (IISER) – Tirupati, National Institute of Designs (NID) - Guntur, National Academy of Customs, Excise & Narcotics (NACEN) - Anantapur, National Institute of Disaster Management - Krishna, All India Institute of Medical Sciences (AIIMS) – Amaravati, Institute of Rice Research - Srikakulam, Disabled sports Institute – Visakhapatnam, Sensory Park – Kurnool, Central Institute of Plastic Engineering and Technology (CIPET) - Ibrahimpatnam, Moulana Azad National Urdu University campus - Cuddapah, Composite Regional Centre (CRC) – Guntur, Indian Institute of Foreign Trade - East Godavari, Indian Institute of Packaging (IIP) - East Godavari, Aqua culture Research - East Godavari, Floriculture Research Centre (FRC) – Vemagiri, Directorate of Rice Research Institute - East Godavari, Farmers Training Centre (FTC) – Anantapur, Indian Institute of Petroleum & Energy - Visakhapatnam, National Institute of Ocean Technology (ESSO-NIOT) - Nellore, National Institute of Mentally Handicapped (NIMH) – Nellore, National Council of Educational Research and Training – Nellore, Indian Institute of Tourism & Travel Management (IITTM) – Nellore, Tribal University – Vizianagaram, Indian Institute of plantation Research - West Godavari, Culinary Institute - Chittoor, Urdu University – Kurnool, Agricultural University – Guntur, Logistics University - East Godavari, Energy University - Anantapur, Indian Institute of Digital Technology - Tirupati ఈ విధంగా Mining, Sports, Water Resources universities ఇలా అన్ని విద్యాసంస్థలూ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: సార్, గత సంవత్సరం 1,100 యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టులను మంజూరు చేశారు. ఈరోజుకి ఒక్కపోస్టు కూడా భర్తీ చేయలేదు.

మిస్టర్ ఛైర్మన్: చంద్రశేఖరరావుగారూ, కూర్చోండి. చివర్లో అడగండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఆంధ్రప్రదేశ్‌ను ఒక నాలెడ్జ్ హబ్‌గా, ఎడ్యుకేషనల్ హబ్‌గా తయారుచేయాలనే సంకల్పంతో ఉన్నాము. ఏ సంస్థలైతే మనకు రాష్ట్ర విభజనలో పోయాయో వాటన్నింటినీ పునరుద్ధరించు కుంటున్నాము. కొన్నింటిని పిపిపి మోడ్‌లో తీసుకురాగా, కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. కొన్నింటిని మనం మొదలుపెట్టాము. నాకు తెలిసినంతవరకూ కేంద్ర విశ్వవిద్యాలయం రావాలన్నా, గిరిజన విశ్వవిద్యాలయం రావాలన్నా బిల్లు పెట్టాలి. అవికూడా పెడతామంటున్నారు. ఇన్ని విశ్వవిద్యాలయాలు ఒకే సమయంలో వచ్చిన అంశం గత చరిత్రలో ఎక్కడా జరిగిఉండదు. అది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగింది.

(గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

ఆరోగ్యంలో, విద్యలో మనం శ్రద్ధ పెట్టాము. అదే విధంగా నీటిపారుదల చాలా ముఖ్యమైనది.

సా. 06.00

అందరికీ అర్థం కావాల్సిన అవసరం ఉంది. నేను ఫౌండేషన్ వేసిన ప్రాజెక్టు. మా నాయకుడు శ్రీ నందమూరి తారక రామారావు గారు ఫౌండేషన్ వేసిన ప్రాజెక్టు మరలా తిరిగి నేనే పూర్తిచేసే అవకాశం వచ్చింది. ఇది నాకు ఆనందం, కానీ మరొప్రక్క బాధ. బాధ ఎందుకంటే అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ సక్రమంగా చేసి ఉంటే ఇప్పటికే ఆ ప్రయోజనాలు సాధారణ ప్రజలకు అందేవి. నీళ్ల చేయకుండా చాలా తప్పులు చేసి, కనీసం పెట్టిన డబ్బయినా సరే ఫోకస్డ్‌గా కొన్ని ప్రాజెక్టులపై ఖర్చు పెట్టి ఉంటే కొంతవరకైనా ఫలితాలు వచ్చేవి. అలా పెట్టకుండా మొత్తం వ్యవస్థను భ్రష్టు పట్టించి చాలా తప్పులు చేశారు. అవన్నీ ఇప్పుడు ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకున్నాను. విజయనగరం జిల్లాలో తోటపల్లి ప్రాజెక్టు చాలా మంచి ప్రాజెక్టు. ఆరోజున నేను ఫౌండేషన్ వేసి సంవత్సరంన్నరలో పూర్తి చేస్తానని చెప్పాను. అలాంటి ప్రాజెక్టు పూర్తి చేయకపోతే నేను అధికారంలోకి వస్తూనే ప్రయారిటీలో పెట్టి పూర్తిచేసి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో లక్షా నలభై వేల ఎకరాలకు నీళ్ల ఇచ్చే బాధ్యత తీసుకున్నాను.

మరో ప్రక్క మీరు చూస్తే గుండ్లకమ్మ ప్రాజెక్టు కూడా పెండింగ్‌లో పెట్టారు. అది కూడా పూర్తి చేశాము. మరోప్రక్క ఈ రెండు, మూడు సంవత్సరాలలో మీరు చూస్తే, పోలవరం రైట్ మెయిన్ కెనాల్‌కు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ కోసం రూ.700కోట్లు ఇచ్చాము. అదేవిధంగా కడపలో గండికోట ప్రాజెక్టుకు రూ.479 కోట్లు ఇచ్చాము. వంశధార ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద రూ.420 కోట్లు ఇచ్చాము. మరోప్రక్క పులిచింతల ప్రాజెక్టు క్రింద ల్యాండ్ అక్విజిషన్‌కు డబ్బులు ఇవ్వకపోతే ఆ డబ్బులు కూడా తెలంగాణాకు పూర్తిగా ఇచ్చి దానిని పూర్తి చేశాము.

మరో ప్రక్క నీరు–చెట్టుకు పెద్దఎత్తున ప్రాముఖ్యం ఇచ్చాము. వంశధార ఫేజ్ II పూర్తి చేస్తాము. హంద్రీనీవా, గాలేరు–నగరీ ప్రాజెక్టు ఈ రోజు ఒక స్టేజ్‌కు వచ్చింది. గాలేరు–నగరీ కడప వరకూ వచ్చింది. గండికోట పూర్తయ్యింది. ఔకు దగ్గర ఒక టన్నెల్ ఉంటే బైపాస్ నుండి పూర్తి చేశాము. గండికోట నుండి చిత్రావతి ఐదు లిఫ్ట్ ఇరిగేషన్లు ఉంటే అవి కూడా టైమ్‌లో పూర్తి చేశాము. ఇంకా తిరుపతి వరకూ వయా కోడూరు ద్వారా తీసుకువెళ్లాలి. దానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నాము. త్వరలోనే టెండర్లు పిలుస్తాము. ఆ ప్రక్కన హంద్రీనీవా ద్వారా ఈ సంవత్సరమే మే నెలలో మడకశిర, చిత్తూరు, కుప్పంకు నీళ్ల ఇస్తాము. అదేమాదిరిగా మరోవైపు చూస్తే బైరవానితిప్ప, పేరూరు రెండింటికి కూడా టెండర్లు ఈ సంవత్సరమే పిలుస్తాము.

ఇవి కాకుండా వెలుగొండ ప్రాజెక్టు చూస్తే చాలా బాధాకరం. దానికి నేనే ఫౌండేషన్ వేశాను. దానిని కూడా పూర్తి చేయలేకపోయారు. 2018వ సంవత్సరంకల్లా నీళ్ల ఇచ్చేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నాము. ఒకప్రక్క ఉండే టన్నల్ మాత్రమే కాకుండా, మరో ప్రక్క టన్నెల్ కూడా తీసుకుని దానిని కూడా ముందుకు తీసుకునిపోతాము. అన్నీ నాసిరకం పనులు చేశారు. వెలిగోడు ప్రాజెక్టు విషయంలో అన్నీ నాసిరకం పనులు చేస్తే ఇప్పుడు రిపేరులు చేస్తున్నాము. 17 టియంసిల నీళ్ల నిల్వ పెడతాము. గోరకల్లు చాలా భ్రష్టుపట్టించారు. దానిని కూడా రిపేరు చేస్తున్నాము. మరోప్రక్క చూస్తే పోతిరెడ్డిపాడు నీళ్ల గ్రావిటీతో వస్తాయి. పోతిరెడ్డిపాడులో రాలేనప్పుడు మల్యాల, హంద్రీనీవాకు నీళ్ల లిఫ్ట్ చేసి ఇస్తాము. ముచ్చుమర్రికి కొత్తగా లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి కర్నూలుకే కాదు, రాయలసీమలో ఉన్న అన్ని ప్రాజెక్టులకు ఇక్కడ నుండే నీళ్ల ఇచ్చే అవకాశం ఉంది. హంద్రీనీవా, గాలేరు–నగరీ, కె.సి కెనాల్ అన్నింటికి కూడా నీళ్ల ఇచ్చే

అవకాశం ఉంది. దీనిని కూడా పూర్తి చేస్తున్నాము. ఇవన్నీ పూర్తి చేస్తే రాబోయే రోజులలో ఫేజ్-1లో ఇవన్నీ చేస్తూనే, పురుషోత్తమపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ గానీ, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ గానీ పూర్తి చేస్తాము. ఇవి అయిన వెంటనే తరువాత ఫేజ్‌లో గోదావరి, పెన్నా నదుల అనుసంధానానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నాము. ఇది జరిగితే మన రాష్ట్రంలో ఏ సమస్యా లేకుండా చేసుకునే అవకాశం వస్తుంది. ఈ కౌన్సిల్ ద్వారా అందరికీ మనవి చేస్తున్నాను, మీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఫార్మ్ పాండ్స్ మీద దృష్టి పెట్టండి. చెరువులను డెవలప్ చేయడంలో శ్రద్ధ పెట్టండి. చెక్‌డ్యాంల మీద శ్రద్ధ పెట్టండి. ఏ ఊరిలో పడిన వర్షాలను ఆ ఊరిలోనే భూగర్భ జలాలుగా మార్చడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేయండి. ఆ తరువాత నదుల అనుసంధానం చేసుకుందాము. దీనివలన చాలా వరకు నీటి భద్రత కల్పించేందుకు అవకాశం ఉంటుంది.

ఇక వ్యవసాయం విషయానికి వస్తే, నీటి లభ్యత ఉన్నప్పుడు వ్యవసాయం ఎలా చేయాలో ముందుగానే వివరించాను. ఏం జరిగిందనేది కూడా చెప్పాను. ప్రభుత్వం ఒక స్ట్రాటజీని వర్కౌట్ చేస్తున్నది. వ్యవసాయం, హార్టీకల్చర్, లైవ్‌స్టాక్, ఫిషరీస్ ఈ నాలుగు సెక్టార్లు అగ్రికల్చర్‌లో ఉన్నాయి. అగ్రికల్చర్ కంటే కూడా లైవ్‌స్టాక్ ద్వారా ఈ రోజు రూ.60,000 నుండి రూ.70,000 కోట్ల వరకు జివిఏ వస్తున్నది. As on today, highest contribution is from live-stock. రెండవది హార్టీకల్చర్‌లో హయ్యెస్ట్ జి.వి.ఎ వస్తున్నది. ఏరియాల వారీగా చూస్తే 1/3వ వంతు వ్యవసాయంలో ఉంటున్నది. ఎక్కువ జి.వి.ఎ వస్తున్నది. రాబోయే రోజులలో హార్టీకల్చర్‌ను డెవలప్ చేసి రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేసుకోగలిగితే రాయలసీమలో కోస్తా కంటే బ్రహ్మాండమైన ఆదాయం వస్తుంది. నీళ్లు ఇస్తే బంగారం పండించే రైతాంగం ఉన్నారు. మంచి పంటలు వచ్చే వాతావరణం ఉంది. దానికోసం ఎన్నో సార్లు రాయలసీమను ఒక హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేస్తామని చెప్పడం జరిగింది. ఖచ్చితంగా అది తయారవుతుంది. నీళ్లు ఇస్తే ఆ ప్రాంతం ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలు వస్తాయి, దానికి ప్రాధాన్యం ఇస్తున్నాము.

హార్టీకల్చర్‌లో మహాత్మాగాంధీ నరేగా డబ్బులు ఖర్చుపెట్టుకోవచ్చు. రెండవ అడ్వాంటేజ్ ఒక్కసారి మీరు చూస్తే హార్టీకల్చర్ ద్వారా పర్యావరణం పరిరక్షించబడుతుంది. వ్యవసాయం కంటే హార్టీకల్చర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే ఇవన్నీ వస్తాయి. అందుకే డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాము. పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్నాము. మూడవ అంశం ఫిషరీస్. కోస్టల్‌లో ఫిషరీస్ ఎక్కువగా వస్తుంది. 30 శాతం గ్రోత్‌రేటు ఉంది. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ వస్తుంది. నా ప్రాధాన్యతలలో మొదటిది లైవ్‌స్టాక్. దాని ద్వారా పేదవారికి ఉపాధి వస్తుంది. రెండవది హార్టీకల్చర్, ఎన్విరాన్‌మెంట్ బాగుపడుతుంది. మూడవ అంశం ఫిషరీస్‌కు చాలా అవకాశాలు ఉన్నాయి. ఫిషరీస్ డెవలప్ చేసుకుంటూనే, అగ్రికల్చర్ మీద ఫోకస్ చేసి ఏ పంటలు వేస్తే మనకు ఆదాయం వస్తుందో ఆ యాంగిల్‌లో ఆలోచించి ముందుకు పోతున్నాము. అగ్రికల్చర్‌లో ఇప్పటికే పెద్దఎత్తున ఇన్నోవేషన్స్ చేశాము. చాలా ఇంటర్వెన్షన్ తీసుకొచ్చాము. పూర్తిగా రుణమాఫీ చేశాము. అర్హతలు కలిగిన ఆరువేల మంది అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లని నియమించాము. ఇన్‌పుట్స్ అన్నీ పద్ధతి ప్రకారం ఆధార్‌బేస్డ్ డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నాము. సాయిల్ హెల్త్ కార్డులన్నీ ఇచ్చేలా సాయిల్ టెస్టులు పూర్తి చేస్తున్నాము. మైక్రో న్యూట్రియెంట్స్ ఇచ్చి భూములను సారవంతం చేస్తున్నాము. కృష్ణా డెల్టా స్టెబిలైజేషన్ చేశాము. ఆర్గానిక్ ఫార్మింగ్ క్రింద విప్రో వాళ్లు రూ.100 కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పెద్దఎత్తున వాడుతున్నాము. డ్రౌట్ ప్రూఫింగ్‌లో భాగంగా రెయిన్‌గన్స్ వంటివి ఉపయోగించాము. అదేవిధంగా సమ్మర్ క్రాప్స్, ప్రీ కరీఫ్ వంటివన్నీ చేసి రైతులకు ఆదాయం రావడానికి రూ.200 కోట్లు తీసుకోవడానికి గ్యారెంటీ ఇవ్వడానికి చూస్తున్నాము. ఫార్మ్ మెకనైజేషన్‌కు వెళ్లాము. క్రాప్ ఇన్సూరెన్స్ ఇంకా పటిష్టం చేస్తాము. ఇన్‌పుట్ సబ్సిడీ ఈ సంవత్సరం ఎంత ఇచ్చినా రూ.1,700 కోట్లు వేరుశనగ రైతులు నష్టపోయారు. వారికి ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇన్సూరెన్స్ మరియు ఇన్‌పుట్ సబ్సిడీ

కలిపి రూ.1,700 కోట్లు పేద రైతులకు చెల్లిస్తున్నామని మీకు తెలియజేస్తున్నాను. ఇది కాకుండా కొత్తగా అగ్రికల్చర్ యూనివర్శిటీ కూడా వచ్చింది.

మరోప్రక్క చూస్తే, అగ్రికల్చర్ అయిన తరువాత ఇండస్ట్రీలు రావాలి. ఎప్పుడూ కూడా అగ్రికల్చర్‌లో సస్టైనబులిటీ రావాలంటే పరిశ్రమలు వస్తేనే తప్ప, ఆ సస్టైనబులిటీ రాదు. సర్వీస్ సెక్టారు రాదు. మనం ease-of-doing business చేయడంలో మొదటిస్థానంలో ఉన్నాము. అదేవిధంగా ఇటీవలి కాలంలో మనకు వచ్చిన పెట్టుబడులు చూస్తే 1,168 పెట్టుబడులు వచ్చాయి. రూ.16,24,262 కోట్ల మేరకు ఎం.ఓ.యులు చేసుకున్నాము. అవి వివిధ స్టేజ్‌లలో ఉన్నాయి. అన్నీ కూడా చాలావరకు మెటీరియలైజ్ అవుతున్నాయి. పకడ్బందీగా ఇవన్నీ సాధించడానికి ముందుకు పోతున్నాము. ఇవి రెండూ రావాలంటే కరెంట్ ఉండాలి. కరెంట్ విషయంలో, our State is No.1 in all parameters. కేంద్రప్రభుత్వం ఏ అవార్డు ఇచ్చినా మనకే ఇస్తున్నారు. దాని ఉద్దేశం మనం చాలా బాగా చేయగలిగాము. ఎల్.ఇ.డి. బల్బ్స్ వాడకంలో ముందుకు పోయాము. సోలార్ పార్కుల ఏర్పాటులో ముందుకు వెళ్లాము. ఎనర్జీ లాసెస్ చాలావరకు తగ్గించాము.

సా.6.20

అధ్యక్షా, వీటిని ఆసరాగా చేసుకుని ఈరోజున పెన్షన్లు గానీ, రేషన్, చంద్రన్న బీమా, ఇళ్ళు, టాయ్‌లెట్లు మొదలైన 20 కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. All addresses collect చేస్తాము. దాని తరువాత వారు మరింత సమాచారం ఇస్తారు. దాదాపు 750 సీట్లతో కాల్‌సెంటర్లను అభివృద్ధి చేశాము. ఆ తరువాత వాళ్ళు మిగిలిన ప్రోగ్రాములను ఏర్పాటు చేస్తారు. ఎక్కడ అవకతవకలు జరిగాయంటే, కాల్‌సెంటర్‌కు మెసేజ్ వెళ్ళి, అక్కడ నుంచి సమాచారం తీసుకుని, ఎవరు దీనిలో ఇన్‌వాల్వ్ అయినా వదిలిపెట్టను. ఒక్క పైసా అవినీతి లేకుండా ప్రక్షాళన చేసే బాధ్యతను కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అందుకే ఈవిధానం మంచి ఫలితాలు ఇస్తుందని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, తమ ద్వారా ప్రజానీకానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, అవినీతితో ఈ రాష్ట్ర ప్రజానీకం ఫెడప్ అయిపోయారు. నేను మొన్న దావూస్‌కి వెళితే, నేను ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రమోట్ చేస్తుంటే, ఒక ఇంటర్నేషనల్ ఇండస్ట్రియలిస్ట్ ఒక మాట అన్నారు – " మీరు ఆంధ్రా ఎంటర్‌ప్రెన్యూర్స్ గురించి పెద్దదిగా చెపుతున్నారు. మీ వాళ్ళు చాలా ప్రమాదకరం. మీ దగ్గరనే చాలా మంది జైలుకుపోయారు. మీకు జ్ఞాపకం లేదా" అని అన్నారు. అంటే వీళ్ళు చేసిన దుర్మార్గం చూస్తే అధ్యక్షా, వీళ్ళ ప్రతిష్ట వీళ్ళతో పోలేదు కానీ, రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా భ్రష్టుపట్టిపోయింది. 9 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ యుపిఏ పాలన అవినీతి ఇష్ట ప్రకారం పెరిగిపోయి, గందరగోళమయిపోయి, ప్రపంచం మొత్తం మీద మన దేశం యొక్క ప్రతిష్ట పోయింది. ఈ అవినీతిపరులంతా కలిసి ఇష్టప్రకారం చేసి, వీళ్ళు జైలుకు పోయేది కాకుండా, ప్రముఖ పారిశ్రామిక వేత్తలను, ఐఏఎస్ అధికారులను జైలుకు తీసుకుపోయారు. నేను ఏదన్నా మాట్లాడితే, ఈ రాష్ట్ర ప్రతిష్ట ఏమిటి? మీవాళ్ళు ఈ మాదిరిగా చేశారు కదా అని అవతలి వాళ్ళు మనల్ని అడిగే పరిస్థితికి వచ్చారంటే, అక్కడ నుంచి వర్కవుట్ చేయవలసి వస్తోంది. నేను ఉదయం సభలో ఒక మాట ఏదో పొరపాటున స్లిప్ అయ్యిందని అంటే, దానిని ఒక అవినీతి పత్రికలో ప్రచురించారు. మా కుటుంబంలో నేను కానీ, మా మామగారు గానీ దాదాపు 20 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నాము. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉంది. నేను పత్రిక పెట్టాలని, ఒక టి.వి. ఛానల్ పెట్టాలనే వెంచర్‌ను మేము చేయలేదు. ఎందుకంటే అధ్యక్షా, దానిని వేరే వాళ్ళు చేయాలి. మన పని రాజకీయం చేయాలి. మనం మంచి పనులు చేస్తే దానిని ఎవరైనా సపోర్ట్ చేస్తారు. తద్వారా మనం

ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. అటువంటిది ఈ రోజున మీరు గమనించినట్లయితే, ఒక పత్రికను పెట్టుకుని ఇదే పని. ఒక టి.వి. ఛానల్ పెట్టుకుని ఇదే పని. అసెంబ్లీకి వచ్చినా ఇదే పని. అధ్యక్షా, ఇవన్నీ కూడా ఇరిటేటివ్ పనులు. నేను దాదాపు సర్వశ్రీ మర్రి చెన్నారెడ్డిని, కోట్ల విజయభాస్కర రెడ్డిని, జనార్థన రెడ్డిని, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని, పి.వి. నరసింహారావులను చూశాను. వారితో కొన్ని సందర్భాలలో రాష్ట్ర అవసరాల కోసం పోరాడాము. అలాగే, రాజీవ్ గాంధీగారితోను, ఇందిరాగాంధీ గారితో కూడా పోట్లాడాము. అత్యవసర పరిస్థితి సమయంలో save democracy క్రింద పోరాడాము. ఎప్పుడూ ఈ విధంగా చాలా అట్టడుగు స్థాయిలో రాజకీయం అంటే ఈ విధంగా ఉంటుందా అనేవిధంగా పరిస్థితులు వస్తున్నాయి.

అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం పార్టీ తరపు నుంచి చాలా స్పష్టంగా చెపుతున్నదేమిటంటే – అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాము. ఇందులో రెండవ ఆలోచనే లేదు. ఎట్టి పరిస్థితులలోను అవినీతిని ప్రక్షాళన చేసి, పేదవారికి ఎవరికీ ఇబ్బంది లేకుండా, మెరుగైన పరిపాలన ద్వారా, అవినీతిరహిత సమాజం ద్వారా వారికి అన్ని రకాలుగా మేలు జరిగే విధంగా, పలు కార్యక్రమాలను చేపడతామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక మన రాష్ట్రానికి రెండున్నర సంవత్సరముల నుంచి వచ్చిన అవార్డులను గనుక ఒకసారి అందరూ గమనిస్తే, ఇంధన సామర్థ్యం పరిరక్షణకు గాను ఇంధన రంగంలో ఐదు అవార్డులు, అత్యుత్తమ నీటి నిర్వహణకు సంబంధించి సాగునీటి రంగంలో ఒకటి, సులభతర వాణిజ్య నిర్వహణకు సంబంధించి పారిశ్రామిక రంగంలో ఒక అవార్డు, మీకోసం పోర్టల్–ప్రజా ఇబ్బందుల నివారణ ఫోరంకు సంబంధించి రెవెన్యూ రంగంలో ఒక అవార్డు మరియు ఈ–పరిపాలన మరియు ఆర్థిక నిర్వహణకు సంబంధించి ఆర్థిక శాఖకు మూడు అవార్డులు పేరుకు ఇవి కొన్ని మాత్రమే. అలాగే, మన రాష్ట్రం ప్రైవేటు రంగ పెట్టుబడులను ఆకర్షించడంలో కూడా అగ్రస్థానంలో ఉంది. సిఎన్‌బిసి–టివి 18 వారి ప్రముఖ జ్యూరీ "స్టేట్ ఆఫ్ ద ఇయర్" అవార్డును ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం మరియు ఇండియా బిజినెస్ లీడర్ అవార్డును సొంతం చేసుకోవడం నిజంగా గొప్ప సంతృప్తికరంగా ఉన్నది. అలాగే, విద్యుత్ రంగంలో కూడా 26 అవార్డులు, బెస్ట్ నోడల్ ఏజన్సీ, సోలార్ విండ్ పవర్‌లో బెస్ట్ పాలసీలు, అలాగే, వ్యర్థపదార్థాల ద్వారా గరిష్ట అదనపు సామర్థ్యం, సోలార్ సెక్టారులోను, నేషనల్ బయోగ్యాస్ అండ్ మాన్యూర్ మేనేజ్‌మెంట్‌లో ఇంప్లిమెంటేషన్, నీటినిర్వహణలో నెం.1, వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ, మీ–కోసం పోర్టల్‌లో నెం.1, అలాగే, గ్రామీణాభివృద్ధిలోను, పట్టణాభివృద్ధిలోను ఈ రకంగా మనకు చాలా అవార్డులు వచ్చాయి.

అధ్యక్షా, ఈరోజున పవర్ సెక్టారులో చూస్తే, బెస్ట్ నోడల్ ఏజన్సీ అని చెప్పాను. SCCM has been adjudged the best SDI in the country. ఇటువంటివి చాలా అవార్డులు మనకు వచ్చాయి. ఈరోజే 5 అవార్డులు, ఆరోగ్య శాఖకు 6 అవార్డులు వచ్చాయి. దేశంలో వచ్చిన అవార్డులు అన్నీ కూడా మన రాష్ట్రానికే వచ్చాయి అంటే, ఈ సందర్భంగా అందరినీ అభినందిస్తున్నానని చెప్పి తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇందులో ఆయా డిపార్టుమెంట్లకు ప్లాటినమ్ అవార్డు, Highest independent honour in India on 18th March, 2017. అదేమాదిరిగా ప్రభుత్వానికి కూడా ప్లాటినమ్ అవార్డు ఇచ్చారు. Platinum Award for Inventory Management in e-Aushadhi, Platinum Award for Bio-medical Equipment Maintenance, Platinum Award for Swasth Vidya Vahini, ప్లాటినమ్ అవార్డు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో, ప్లాటినమ్ అవార్డు ఫ్రీ డయాగ్నస్టిక్ పాలసీ ఏ.పి. వైద్య పరీక్ష. ఇన్ని అవార్డులు మన రాష్ట్రానికి వస్తే, కొంతమంది పాపం కడుపు మంటతో మేమేదో తప్పులు వ్రాయించుకున్నామని అంటారు. అధ్యక్షా, ఎక్కడా లెక్కలు తప్పులు వ్రాయించుకోలేదు. ఇవన్నీ కూడా గుర్తుపెట్టుకోవలసింది. మనం చేసే పని

మంచి పని అయినప్పుడు, వినూత్నంగా ఉన్నప్పుడు ఎవరైనా సరే, రికగ్నైజ్ చేస్తారు. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, మరొక విషయాన్ని మీరు గమనించినట్లయితే, ఈ రోజున ఎన్‌డిఎ ప్రభుత్వంతో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్నాము. రెండు ప్రభుత్వాలలో అక్కడ మేము ఉన్నాము. ఇక్కడ బిజెపీలో ఎం.ఎల్.ఎ.లు మంత్రులుగా ఉన్నారు. అదే సమయంలో ఇద్దరికీ మెజారిటీ ఉన్నప్పటికీ, దేశ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రెండు పార్టీలు కలసి పనిచేస్తున్నాయి. ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, అదేమాదిరిగా, ఇటీవలి కాలంలో నిధులకు సంబంధించి ఒకసారి చూసినట్లయితే, రెవెన్యూ డెఫిసిట్‌కి రూ.3,980 కోట్లు, క్యాపిటల్ సిటీకి రూ.1,500 కోట్లు, బ్యాక్‌వర్డ్ రీజియన్‌కి రూ.1,050 కోట్లు, పోలవరం ప్రాజెక్టు కోసం రూ.2,915 కోట్లు కేటాయించాము. అంతేగాకుండా, 13వ ఆర్థికసంఘం యొక్క డబ్బులు మనకు సరైన సమయంలో రాకపోతే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, నేను గట్టిగా ప్రయత్నం చేసి, మనకు రావలసిన డబ్బులనే రూ.3,518 కోట్లను తీసుకురావడం జరిగింది. మరొక ప్రక్కన విజయవాడ, గుంటూరు రెండు మున్సిపాలిటీల డ్రైనేజి ఇంప్రూవ్‌మెంట్ కోసం దాదాపు రూ.1,000 కోట్లు, అలాగే నరేగాలో పెద్ద ఎత్తున డబ్బులు కానీ, ఈ విధంగా అన్ని డబ్బులను మనం తీసుకుని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది.

అధ్యక్షా, మరొక ప్రక్కన టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నాము. అలాగే, మరొక ప్రక్క కేంద్రం నుంచి ఎంత వరకు అవకాశం ఉంటే, అంత మేరకు నిధులను తెచ్చుకుంటున్నాము. ఇంకొక ప్రక్కన ఈ డబ్బులను జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ, మంచి ఫలితాలను రాబట్టుకుంటూ ముందుకు వెళుతున్నాము. అదేమాదిరిగా ఈ రెండున్నర సంవత్సరాలలో అన్ని పరిస్థితులను కనుక మీరు గమనించినట్లయితే, హుద్-హుద్ తుఫాను వస్తే, దానిని హ్యాండిల్ చేశాము. అలాగే, కరవు పరిస్థితులు వచ్చినా హ్యాండిల్ చేస్తున్నాము.

అధ్యక్షా, మన రాష్ట్రంలో అంతర్జాతీయ సదస్సులను కూడా ఏర్పాటు చేసుకున్నాము. International Naval Fleet Review and CII విశాఖపట్టణంలో కేంద్రప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసుకున్నాము. అలాగే, గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించుకున్నాము. National Science Congress, National Women's Parliament ను కూడా మనం సక్రమంగా నిర్వహించుకున్నాము. ఎందుకంటే, ఎక్కడ ఎటువంటి అవకాశం వచ్చినా నేను వదిలిపెట్టడం లేదు. ఎందుకోసమంటే – మన రాష్ట్ర గౌరవం పెరగాలి. మన రాష్ట్రానికి ప్రమోషన్ రావాలి. ఇప్పటివరకు అమరావతి రాజధాని ఒకటి ఉంది, ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు కాదు, అనే విషయం చాలామందికి గుర్తు రావడం లేదు. అలాంటప్పుడు మన రాష్ట్ర రాజధాని అమరావతి అని గుర్తింపు రావాలన్నా, వారికి రిజిస్టర్ కావాలన్నా ఇటువంటివి మనం ఎన్నో చేసుకోవలసిన అవసరం ఉంది. దానికోసం ఈ కార్యక్రమాలను వర్కవుట్ చేస్తున్నాము.

అధ్యక్షా, మన రాష్ట్రంలో మీరు చూస్తున్న పరిస్థితులను గమనించినట్లయితే, నేను చెప్పిన విషయాలే కాకుండా, ఇంకా దిగజారిన ప్రతిష్టను పెంచుకోవడం, అలాగే, నేను మీ ముందు ఇచ్చిన బ్రాడ్ విజన్‌ను కూడా ఒకసారి గౌరవ సభ్యులు ఆలోచిస్తే బావుంటుంది. దానిని నేను ఏదో రఫ్‌గా చెప్పడం లేదు. రాబోయే రోజుల్లో షార్ట్ టర్మ్, మిడ్ టర్మ్, లాంగ్ టర్మ్‌లను బేరీజు వేసుకుంటున్నాము. అలాగే, మరొక ప్రక్కన పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు ఏం చేయాలో దానిని వర్కవుట్ చేస్తూ, ఇంకొక ప్రక్క హ్యూమన్ యాంగిల్‌లో సస్‌స్టైన్ చేస్తూ, డెవలప్‌మెంట్ గోల్స్‌ను పెట్టుకున్నాము. అదే సమయంలో ఇంకొక ప్రక్కన కుటుంబ

వికాసం, సమాజ వికాసం పెట్టుకుంటూ, ఒక మెరుగైనటువంటి ఎకో సిస్టమ్‌ని తీసుకురావడానికి అన్ని డిపార్టుమెంట్లలో key performance indicators పెట్టి, అవినీతిని పూర్తిగా కంట్రోల్ చేసుకుని, దానికోసం టెక్నాలజీని ఉపయోగించుకోవడం, కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మరొక ప్రక్కన convergence of financial resourcesని తీసుకురావడం, అదేవిధంగా convergence of women resources ద్వారా మరియు డ్వాక్రా సంఘాల ద్వారా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. వీటన్నింటిని ఎక్కడికక్కడ తీసుకుని, మనం ఈ కార్యక్రమాలను ఒక పద్ధతి ప్రకారం చేసుకుంటే, అనుకున్న ఫలితాలు వస్తాయి.

అధ్యక్షా, మనం వ్యవసాయాన్ని కూడా పెద్దఎత్తున అభివృద్ధి చేసుకోవాలి. ఇప్పటికి కూడా జిడిపిలో 30 శాతం మనకు వ్యవసాయ రంగం నుంచే వస్తుంది. బాగా అభివృద్ధి చెందిన దేశాలు గమనిస్తే, కేవలం రెండు, మూడు, నాలుగు శాతం మాత్రమే ఉన్నాయి. మనకు 30 శాతం వరకు వ్యవసాయ రంగం నుంచి ఆదాయం ఉంది. దేశంలోనే దాదాపు 16 శాతం వరకు ఉంది. మనకు ఇంకా పరిశ్రమలు రాలేదు. రాయలసీమ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వస్తున్నాయి. మనకు ఇక్కడ పరిశ్రమలు రావడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. పరిశ్రమలు వచ్చినా కూడా సర్వీస్ సెక్టార్ రావాలి. ఎప్పుడైనా ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువ రావాలన్నా, సస్టైనబులిటీ రావాలన్నా కూడా సర్వీస్ సెక్టారు రావాలి. ఈ సర్వీస్ సెక్టారు రావాలంటే అర్బనైజేషన్ ఎక్కువ కావాలి.

సా.6.30

అధ్యక్షా, ఈ రెండు synchronize అవుతాయి. టూరిజం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి పరచాలి, బ్యాంకులు రావాలి, ఇలాంటి అనేకరకమైనటువంటి సర్వీస్ సెక్టార్‌లో షాపింగ్, హాస్పిటల్స్, కాలేజీలు రావాలి. ఇలాంటివన్నీ వస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. సస్టైనబుల్ ఎకానమీ వస్తుంది. సస్టైనబుల్ ఎకానమీ రావడానికి కొంత సమయం పడుతుంది. ఎందుకంటే మనం నూతన రాష్ట్రానికి వచ్చినప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా చాలా సమస్యలతో వచ్చాము. ముఖ్యంగా మీరు గుర్తు పెట్టుకోవాలి మళ్లీ మళ్లీ చెబుతున్నానంటే రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను కూడా దెబ్బతీశారు. ఆంధ్రప్రదేశ్ అంటే అవినీతి, ఎక్కడ చూసినా నేరాలు ఇలాంటి తప్పుడు సంకేతాలతో గడిచిన పది సంవత్సరాలలో దేశం ఏ విధంగా దెబ్బతిందో, అలానే మన రాష్ట్రం ఇమేజ్ పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. వీటన్నింటిని సరిచేసుకోవలసిన అవసరం వచ్చింది. వీటిని సరిచేసి అభివృద్ధిని సరైన మార్గంలో పెట్టాలి. అదే సమయంలో నేను అభివృద్ధి పరుస్తున్నానంటే ఏ కొద్ది మందికో కాదు. నాకు ఆ అవసరం లేదు. వంద మంది ఇండస్ట్రీలో వస్తే నాకు వచ్చేది ఏమి లేదు. 10 శాతం వరకు డబ్బులు వస్తే నాకు ఒరిగేదేమి లేదు. నా ఉద్దేశం ఏమిటంటే ఎవరికి దక్కనిది ఈ రాష్ట్రంలో నాకు దక్కింది. దీనిని నేను అదృష్టంగా భావిస్తున్నాను.

అధ్యక్షా, కంబైన్డ్ స్టేట్‌లో నాకు అవకాశం వచ్చింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో కూడా మొదటి అవకాశం నాకే ఇచ్చారు. ఈ అవకాశాన్ని అనునిత్యం గుర్తుపెట్టుకుంటున్నాను. నాకు రాగద్వేషాలు లేవు. మంచిని మంచిగా చూస్తాను, చెడును చెడుగా చూస్తాను. నాకు సహకరించే వారితో ముందుకు వెళతాను, సహకరించకపోయిన వారి మీద ఎలాంటి విరోధం లేదు, అడ్డుపడితే మాత్రం ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించను. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరైనా అడ్డుపడితే గట్టిగా చర్యలు తీసుకొని ముందడుగు వేస్తాము తప్ప అడ్డుపడుతున్నారని భయపడి వెనకడుగు వేసే సమస్యే లేదు. నా కమిట్‌మెంట్ పేదవారి అభివృద్ధి, సంక్షేమం. అది నెరవేర్చడం కోసం అన్ని విధాలుగా ముందడుగు వేస్తానని రాష్ట్ర ప్రజానీకానికి హామీ ఇస్తున్నాను.

అధ్యక్షా, అదే సమయంలో మీరు ఒకసారి ఆలోచిస్తే న్యాచురల్‌గా పోయి అభివృద్ధి చేస్తే, ఆ అభివృద్ధి ఫలితాలు పేదవారికి అందుతాయనే ఆలోచనలో నేను లేను. నేను ఎకనామిక్స్ స్టూడెంట్‌ని. ఇంతకుముందు ఆలోచించినప్పుడు జరుగుతుందేమోనని ఆలోచించాను కాని, మనం కాన్షియస్‌గా ఎఫర్ట్స్ పెడితే తప్ప ఆర్థిక సంస్కరణల అమలు సమయంలో పేదవారికి ఇబ్బందులు వస్తాయి. సఫర్ అవుతారు అలా సఫర్ కావడానికి వీలు లేదు. సంక్షేమ కార్యక్రమాలకి ప్రాధాన్యత ఇవ్వాలి. అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయాలి. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ రావాలి. సమర్థతకు పెద్ద పీట వేయాలి. గవర్నమెంట్ యూనివర్సిటి పెడితే వందల కోట్లు ఖర్చు అవుతుంది. ప్రైవేట్ వ్యక్తి పెడితే మనం ఎంత వరకు పెట్టాలో అంతవరకు పెడుతున్నాం, స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాం. కొంతమంది ప్రైవేట్ వాళ్లు పెట్టినప్పుడు విదేశాల నుండి వచ్చి ఇక్కడ చదువుకుంటే ఆదాయం పెరుగుతుంది, ఎకానమీ పెరుగుతుంది. అటువంటి ఆలోచనతో ముందుకు పోతున్నాము. ఉండే రిసోర్సెస్‌ని సమర్థవంతంగా లివరైజ్ చేయడం, నాకుండే రిసోర్సెస్‌ని ఫస్ట్ ప్రయారిటి పేదవారి కోసం చేయడం. చాలామంది ప్రెస్ వారు అడిగారు మీరు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని అడిగినప్పుడు నేను ఒకటి చెప్పాను. అవును నేను పేదవారి కోసం కష్టపడుతున్నాను. పేదవారి కళ్లలో వెలుగు, ఆనందం చూడాలనే ఏకైక కోరిక తప్ప, ఏ కోరిక లేదని చాలా స్పష్టంగా చెప్పాను అధ్యక్షా. ఆ డైరెక్షన్‌తో ముందుకు పోతున్నాను. ఈ రాష్ట్రంలో ఇంక్లూజివ్ గ్రోత్‌రేట్‌ని తప్పకుండా సాధిస్తాము. నేను ఏమేమి చెప్పానో ఎప్పుడూ నాకు జ్ఞాపకం ఉంటుంది. అందుకే దీనిని ఫైల్ చేసి పెట్టాను. గవర్నర్ ప్రసంగంలో వచ్చినప్పుడు “నా ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు చివరి పంక్తిలోని చివరి వ్యక్తివరకు చేరుకొనేలా చూడటం, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆరోగ్యవంతమైన, సమ్మిళిత, శాంతియుత, ప్రగతిశీలక, సుసంపన్నమయిన, ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తుంది”.

అధ్యక్షా, నెలకు రూ.10,000 కుటుంబానికి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాను. రూ.10,000 సాధిస్తే తరువాత రూ.20,000 చేసుకుంటాను. అదే ఇంక్లూజివ్ గ్రోత్‌రేట్. దీనితో మీరు తృప్తి చెందడం లేదు. ఫేజ్–1 . ఫేజ్–2లో మళ్లీ ఆలోచిస్తాను. దీనికి అవసరమైతే నిరంతర విద్య. హైదరాబాదులో ఒక లంబాడ మహిళ మా వద్దకు వచ్చింది. ఆమె నాకు స్ఫూర్తిదాయకమైయింది. 8వ తరగతి చదువుతున్నప్పుడు పెళ్లైంది. పెళ్లైన తరువాత భర్త చదువుకోవడానికి సహకరించాడు. భర్త చదువుకోవడానికి సహకరించడం వల్ల 10వ తరగతి, ఇంటర్మీడియట్, బి.ఎ., ఎం.ఎ, ఎల్ఎల్‌బి, పి.హెచ్.డి చేసింది. ఇన్ని కోర్సులు పూర్తి చేసుకొని, యూనివర్సిటీలో ఒక డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తోంది. ఈ కోర్సులన్నింటిని కూడా కాలేజీలకు వెళ్లకుండా ప్రైవేట్‌గానే ఉత్తీర్ణురాలై ప్రొఫెసర్‌గా పనిచేసే అవకాశం ఆమెకు వచ్చిదంటే అది మనకు ఉండే అవకాశాలు అధ్యక్షా, అటువంటి స్ఫూర్తిని ప్రతి ఒక్కరి నుండి తీసుకుంటూపోతే మనం అనుకున్న ప్రగతి వస్తుంది. రెండవ విషయం ఏమంటే నేను “happy Sunday” అనే నినాదాన్ని తీసుకున్నాను. దీనికి నాకు పెట్టుబడి లేదు. మీకు కూడా అప్పుడప్పుడు కల్చరల్ ప్రోగ్రామ్స్ పెట్టాలి. గదులలో కూర్చొని ఉపన్యాసాలు ఇవ్వడం ఎంత ముఖ్యమో, రిలాక్స్ అవ్వడం అంతే ముఖ్యం. అందుకనే అలాంటి కల్చరల్ ప్రోగ్రామ్స్ పెడితే బాగుంటుంది. అందుకే హ్యాపీ ఆదివారం. ఒక పైసా ఖర్చు లేదు అందుకనే విజయవాడతో ప్రారంభించాము. అన్ని మున్సిపాలిటీల్లో పెట్టమన్నాం. ఆదివారం ఉదయం పది గంటలకు అందరూ రోడ్ల మీదకి వస్తారు. కొంత మంది డ్యాన్స్ చేస్తారు, కొంతమంది పాటలు పాడుకుంటారు, మరి కొంతమంది ఆటలు ఆడుకుంటారు, కొంతమంది కేకలు వేస్తారు. సంతోషంగా 3 గంటల పాటు ఆడుకొని వారి యొక్క అలసటని పోగొట్టుకొని ఇంటికి వెళ్లి ఆనందంగా పనిచేసే పరిస్థితి వస్తుంది.

అధ్యక్షా, భారతదేశంలో సాంస్కృతిక, వారసత్వ సంపదని చూస్తే కుటుంబ వ్యవస్థ కూడా బ్రాండ్ ఇస్తుంది. అదేవిధంగా మనకుండే కల్చర్ గాని, వారసత్వం గాని, చాలా పెద్ద వారసత్వం ఉంది. వీటన్నింటిని ఉపయోగించుకొని ఆనందమైన సమాజం కోసం మనం కృషి చేయవలసిన అవసరం ఉంది. ఏ కార్యక్రమం చేసినా ఫస్ట్ ప్రయారిటీ పేదవారు, సెకండ్ ప్రయారిటీ హ్యాపీనెస్. ఆ తరువాత అన్ని వస్తాయి. రాష్ట్రంలో ప్రతిఒక్కరికి నేను ఒక విజన్ ఇచ్చాను. దీనికి బ్రాడ్‌గా యాక్షన్ ప్లాన్ చేశాను. అందుకే నేను చెప్పినటువంటి జివిఎ, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్, కుటుంబ వికాసం, సమాజ వికాసం, key performance indicators ఇవన్నీ పెట్టుకొని – ఇవన్నీ కూడా రాబోయే రోజుల్లో ఆన్‌లైన్‌లోకి వస్తాయి. ప్రతిఒక్కరు పని చేయాలని అకౌంటబులిటీ తీసుకొస్తున్నాం. అది తీసుకురాగలిగిన రోజున అనుకున్నది సజావుగా జరుగుతుంది. రాబోయే 15 సంవత్సరాలు రాష్ట్రంలో 10, 11 శాతం కాదు 15 శాతం గ్రోత్‌రేట్ రావాలని ఒక టార్గెట్ పెట్టుకొన్నాం. కనీసం 15 శాతం అంటే ప్రతి సంవత్సరం 12 శాతం వరకు 20 సంవత్సరాలు మనం చేయగలిగితే భారతదేశంలోనే నెంబర్‌వన్ అవుతాము. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవుతుంది. ఆ విధంగా తయారుచేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని రూపొందించుకొన్నాం. అలాంటి బ్రహ్మాండమైన గ్రాండ్ విజన్‌ని అసెంబ్లీలో ఈ రోజు పెట్టడం ఒక చరిత్ర. మొట్టమొదటిసారిగా చూస్తే మొదటి బడ్జెట్. మొదటి బడ్జెట్‌లో గవర్నర్ ప్రసంగంలో గ్రాండ్ విజన్ ఇచ్చాము. దీనిని జయప్రదం చేయడం కోసం, సాధించడం కోసం, సఫలీకృతం చేయడం కోసం మీరందరూ సహకరించవలసిందిగా మరొకసారి కోరుకుంటున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర ప్రజానీకం కూడా సహకరించవలసిన అవసరం ఉంది. ఈ విజన్ నా కోసం కాదు. కొంతమంది వ్యక్తుల కోసం కాదు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, భావితరాల భవిష్యత్ కోసం, మీ అందరి ప్రయోజనాల కోసం, మీ అందరి జీవన ప్రమాణాలు పెంచడానికి ఈ విజన్‌ను తయారు చేశాము. అందుకనే కోరుతున్నాను. అర్థం చేసుకోండి, ఆశీస్సులు ఇవ్వండి, సహకరించండి. అందుకనే ఒక మాట చెప్పాను అధ్యక్షా. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు చేసే పనుల వల్ల 80శాతం తృప్తిగా ఉండాలని టార్గెట్ పెట్టుకున్నాము. 80శాతం తృప్తిగా ఉండాలంటే చాలా కష్టపడాలి. నేను ఎప్పటికప్పుడు చెబుతున్నా. దానిని సాధించవలసిన అవసరం ఉంది. అది సాధించిన తరువాత సాధించామనే తృప్తి ఉంటుంది. మనకు టెక్నాలజీ వచ్చింది. అన్నీ చేద్దామని చెప్పాను.

సా.6.40

అప్పుడు వ్యక్తులు గాని, ప్రజాప్రతినిధులు గాని తిరుగులేని శక్తులుగా తయారవుతారు. అది చేయడం కోసం అన్ని విధాలుగా ప్రయత్నం చేయాలని కోరుకుంటూ, ప్రజలు కూడా మంచిని మంచిగా, చెడును చెడుగా విశ్లేషణ చేయవలసిన అవసరం వుంది. చట్ట సభల్లో ఏమి జరుగుతుంది, ప్రభుత్వం వల్ల ఏమి జరుగుతుంది అనేది కూడా గమనించుకోవలసిన అవసరం ఉంది. ఒక మంచి ప్రభుత్వం వుంటే ప్రజలకు చాలా వెసులుబాటు వస్తుంది. వాళ్ల ఆదాయం కూడా ఆటోమేటిక్‌గా పెరుగుతుంది. రూ.10 వచ్చే ఆదాయం రూ.13, 14 వరకూ పెరుగుతుంది. అదే ఒక చెడు ప్రభుత్వం వుంటే అసలు సంపదే సృష్టించకపోతే వీళ్ల ఆదాయం ఎక్కడ పెరుగుతుంది? సంపద అంటే ఏమిటి? వ్యక్తులు సంపాదించే సంపదను అంతా కలిపితే సమాజ సంపద. సమాజ సంపద అంతా కలిపి దేశ సంపదగా అవుతుంది. అదే రాష్ట్రంలో తీసుకుంటే రాష్ట్ర సంపద అవుతుంది. అసలు సంపదే లేకపోతే పరిశ్రమలు, వ్యవసాయం బాగాలేకపోతే ఆదాయం ఎక్కడ నుండి వస్తుంది? పేదరికం, దరిద్రం పెరుగుతుంది తప్ప, ఆదాయం వచ్చే అవకాశమే లేదు. అందుకనే అధ్యక్షా, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆలోచించుకుని ఎన్నుకోవాలి. మీ కోసం ఇవన్నీ చేసినప్పుడు మీరు కూడా నిండు మనస్సుతో భాగస్వాములు కండి దానివల్ల మనం అనుకున్న లక్ష్యాన్ని తొందరగా నెరవేర్చుకునే అవకాశం వస్తుంది. దీనికి పూర్తిగా సహకరించవలసిందిగా మరొక్కసారి అందరినీ

కోరుకుంటూ ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. ఈ తీర్మానాన్ని అందరూ యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుకుంటున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

మిస్టర్ ఛైర్మన్: వీర్రాజు గారు, ఇప్పటికే మీరు చాలా సార్లు మాట్లాడారు.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, టైము తీసుకోను, రెండు విషయాలు మాత్రమే చెబుతాను.

MR.CHAIRMAN: Somu Veerraju garu, please take your seat.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సమయం తీసుకుని అనేక విషయాల మీద ప్రసంగించినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ, మీరు బీద వారికి ప్రయారిటీ ఇవ్వడము, వారికి సంతోషం కలిగించడమనే దిశగా ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పినందుకు ధన్యవాదములు. అయితే దానికి తార్కాణంగా ఈ రాష్ట్రంలో అందరి కంటే చాలా బీదవారైనటువంటి అగ్రిగోల్డ్ బాధితులు 20 లక్షల మంది తీవ్రమైనటువంటి నష్టంతో, కష్టంతో, ఆందోళనతో వున్నారు. మీరు దయచేసి వారికి ప్రయారిటీ ఇచ్చి వెంటనే జోక్యం చేసుకుని ఈ సమస్యకు ఒక పరిష్కారం తీసుకురావడానికి సహాయపడాలని కోరుకుంటున్నాను.

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, చాలా సంతోషం. రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారు మద్యం విషయాన్ని గమనించాలి. ఈ రాష్ట్రంలో ప్రతి చోట పేదవారు కోటి మంది లిక్కర్ సేవిస్తుంటే ప్రతి రోజు వారి దగ్గర నుండి మినిమమ్ రూ.25 అదనంగా వసూలు చేసే పరిస్థితి వుంది. ఎమ్.ఆర్.పి. కంటే అదనంగా అమ్మే పరిస్థితి నెలకొని ఉన్నది. పేదవారు కోటి మంది త్రాగుతుంటే రోజుకు రూ.25కోట్లు అవుతుంటే నెలకు రూ.600కోట్లు అవుతుంది. ఈ విధంగా అయితే సంవత్సరానికి ఎన్ని కోట్లు అవుతాయి? ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు ఆలోచించి పేదవారి డబ్బు ప్రభుత్వానికైనా జమ చేయాలి. ఈ డబ్బు ఎవరి దగ్గరకు వెళుతుందనేది అధికారులకు తెలుసు. మనకందరకూ కూడా తెలుసు. పేద వారిని రక్షించాలని ముఖ్యమంత్రిగారు తెలిపినసందర్భంలో ఈ విషయాన్ని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. రెవెన్యూ జనరేట్ చేసేటువంటి అంశాలను మాత్రమే చెబుతాము. ప్రభుత్వానికి మేము మిత్రపక్షంగా వున్నాము. మీరు అర్థం చేసుకొని మాకు మాట్లాడడానికి కొంత సమయం ఇవ్వాలి.

శ్రీ ఎం.సుధాకర్ బాబు (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ఈ రోజు పింఛను రూ.1000లు ఇస్తున్నారు. కర్నూలులో 5,000 మందికి ఒకే సారి కొత్తగా పింఛను మంజూరు చేసిన సందర్భంలో మన పెద్దలు కృష్ణమూర్తిగారు, రాజ్యసభ సభ్యులు వెంకటేశ్వరరావుగారు వచ్చినప్పుడు అక్కడ ప్రజలతో మాట్లాడారు. అప్పుడు వారి అభిప్రాయం తెలుపుతూ, ముఖ్యమంత్రిగారిని ఒక పెద్ద కొడుకుగా భావించామని అన్నారు. నేను ఆరోజే అనుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారికి చిన్న మనవి చేయాలని. రాష్ట్రంలోని వృద్ధులందరూ ముఖ్యమంత్రిగారిని పెద్ద కొడుకుగా భావిస్తున్నారు కాబట్టి, వృద్ధుల పింఛను అనకుండా "అమ్మనాన్న చంద్రన్న కానుక" అంటే బావుంటుందని నా యొక్క మనవి. వితంతు పింఛను అనకుండా "అక్కచెల్లెళ్లకు చంద్రన్న కానుక" అంటే బావుంటుందని అదే విధంగా వికలాంగులకు ఇచ్చే పింఛనును "దివ్యాంగుల చంద్రన్న కానుక" అంటే బావుంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నాకు కొన్ని వారసత్వ సమస్యలున్నాయని చెప్పాను. అగ్రిగోల్డ్ కూడా ఒక వారసత్వ సమస్య. ఒక అగ్రిగోల్డ్ మాత్రమే కాకుండా రెడ్‌వుడ్, ఇసుక, మరియు చిట్‌ఫండ్స్ కంపెనీలు మోసం చేయడం ఇవన్నీ సమస్యలు ఉన్నాయి. ఇంతకు ముందున్న ప్రభుత్వంలో అంతా ఫ్రీ అయిపోయింది. Free for all. ఎవరైనా ఏమైనా చేయవచ్చు. ఎవరూ ఏమీ చెయ్యరనే పద్ధతిలో ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఈ రోజు అగ్రిగోల్డ్ కోర్టులో వుంది. మేము కూడా ప్రతీ ఒక్క క్యాబినెట్ మీటింగ్‌లో దాని గురించి మాట్లాడుతున్నాము. వీలైనంత తొందరలో ఆస్తులన్నీ కూడా వేలం వేసి ఎవరైతే బాధితులున్నారో వారికి న్యాయం చేయాలనేది ప్రభుత్వం యొక్క ధృడ సంకల్పం. కోర్టులో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించమన్నాము. ఎందుకంటే జ్యుడీషియల్ పరిశీలన కూడా వుంది. కోర్టు కూడా ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తుంది. ఆదేశాలిచ్చినప్పుడు మనం ఆ కోర్టులో వివరించి చర్యను ముమ్మరం చేయవలసిన అవసరం వుంది. We will get it done. ఎందుకంటే చాలా మంది ఇందులో ఇన్‌వాల్వ్ అయివున్నారు. రెండవది చాలా చిట్‌ఫండ్స్‌లో కూడా ఇదే మాదిరిగా జరిగాయి. నేను ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కొక్కసారి మనం ఎక్కువగా ఆశపడతాము. ఊరికే డబ్బులు ఇస్తామని చాలా మంది మోసం చేస్తున్నారు. మోసపోయేది పేదవారు కాబట్టి, ఎక్కువ డబ్బులు వస్తాయేమో, స్థలం వస్తుందేమో అని ఆశ పడి ఇలాంటి తప్పుడు వ్యక్తుల్ని నమ్ముతున్నారు. అది బాధవేస్తుంది. ఏది ఏమైనా కూడా దాని పైన కూడా శ్రద్ధ పెడతాను.

అధ్యక్షా, భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ఎవరైనా తప్పు చేస్తే మళ్లీ వారి ఆస్తులన్నీ తిరిగి తీసుకుని ఎవరైతే బాధితులున్నారో వారికి పంచివేయాలి. ఆ విధంగా జరిగితేనే తిరిగి అలాంటి వారు తప్పు పని చేయడానికి భయపడతారు. మనం అటువంటి పరిస్థితిని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎట్టి పరిస్థితులలోనూ దోషులను వదలి పెట్టే ప్రసక్తే లేదు. నూటికి నూరు శాతం ఈ సభలో మీకు హామీ ఇస్తున్నాను. అలాంటి వారివి వడ్డీతో సహా మొత్తం ఆస్తులన్నీ ప్రతీ ఒక్కరివి ఎంత వీలైతే అంత రికవరీ చేసి పేద వారికి, షేర్ హోల్డర్స్ కు ఇస్తామని చెప్పి కూడా హామీ ఇస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, సోము వీర్రాజు గారు చెప్పినట్లు ఎక్సైజ్‌కు కొత్త పాలసీ తీసుకొస్తున్నాము. నేషనల్ హైవేల మీద ఎక్కడా కూడా మద్యం షాపులు పెట్టకూడదని సుప్రీంకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చారు. దానిని ఏవిధంగా అదుపులో పెట్టాలనేదాని గురించి కొంత వరకూ ఆలోచించాము. ప్రతి ఒక్క షాపులోకూడా సి.సి.కెమెరా పెట్టి మానిటర్ చేస్తే ఎట్లా వుంటుందని కూడా ఆలోచించాము. కానీ, ఇది ఎంత వరకూ పనిచేస్తుందనేది కూడా చూస్తున్నాము. ఎవరైనా ఎక్కువ డబ్బులు వసూలు చేసినా, మ్యానిపులేషన్ చేసినా చాలా కఠినంగా వుంటాము. దానిలో రెండవ ఆలోచన లేదు. దానిపై కూడా చర్య తీసుకుంటాము.

అధ్యక్షా, మూడవది పింఛన్లు, ఎన్.టి.ఆర్. భరోసా అని పింఛను పేరు పెట్టాము. పేరులో కూడా భరోసా వుంది. ఎందుకంటే వారికి ఒక చేయూతనివ్వాలి, అండగా వుండాలని చెప్పి దీనిని తెచ్చాము. మిగిలిన పింఛన్ల పేర్లన్నీ చూసి వారి ఆత్మగౌరవానికి తగిన విధంగా ఈ పేర్లన్నీ పెడతామని చెప్పి మీకు తెలియజేసుకుంటూ ఈ రోజు ఈ సభలో వున్న మీ అందరినీ కోరేదేమంటే, మనమందరం ఒక హుందాతనంతో సభను నిర్వహించుకోవాలి. అదేవిధంగా ప్రజలు కూడా సభలో ఏమి జరుగుతుంది. గొడవలు చేస్తున్నారా, వ్యక్తిగత దూషణలు చేసుకుంటున్నారా, లేక ప్రజా సమస్యల పైన శ్రద్ధ పెడుతున్నారా, తప్పుడు ప్రచారాలకు దీనిని వేదికగా చేసుకుంటున్నారా అనేది చూస్తుంటారు. ఒకప్పుడు అబద్ధం అంటే unparliamentary. అసత్యం అంటే acceptable language in Parliament. పదే పదే అబద్ధం అని మాట్లాడడం, స్పీకర్ దగ్గరకు వచ్చి గొడవ చేయడం, అదే సందర్భంలో చెప్పినప్పుడు ఒకప్పుడు మేమంతా

చూశాము. మొదటిసారి నేను సభకు వచ్చినప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య, రాజేశ్వరరావు, గౌతు లచ్చన్న, వెంకయ్యనాయుడు, జైపాల్‌రెడ్డి, శ్రీరామమూర్తి లాంటి పెద్ద పెద్ద పార్లమెంటేరియన్స్‌ను చూశాము.

సా. 06.50

ఎప్పుడైనా హౌస్‌ని మీస్‌లీడ్ చేశారు, తప్పు జరిగింది, లేదంటే మనం చెప్పిన సమాచారం కరెక్టు కాదు అన్నప్పుడు సారీ చెప్పేవాళ్లం. కరెక్టు చేసుకునే వాళ్లం. నేను చెప్పింది కరెక్టు కాదు, I am sorry అనే వాళ్లం. కొన్ని కొన్ని సందర్భాల్లో నువ్వు చేసింది తప్పు అని అన్నప్పుడు, తప్పు చెప్పిన సభ్యుడు లేచి అపాలజీ కూడా చెప్పేవాళ్లు. తప్పు చెప్పానండి, కరెక్టు కాదు, I stand corrected అనే వాళ్లం. అలాంటి సాంప్రదాయాలన్నీ ఇప్పుడు పోయాయి. కొంతమంది సభలోకి వచ్చి ఎక్కడా లేని తప్పుడు సమాచారం తీసుకువచ్చి గవర్నమెంట్ రికార్డ్సు ఉంటే, ఈ గవర్నమెంట్ రికార్డులు కూడా తప్పు, నాదే కరెక్టు అని చెబుతుంటే వాళ్లకి ఇంకేం చెప్పాలి అధ్యక్షా?

ఏదేమైనా గవర్నమెంట్ ఒక పద్ధతి ప్రకారం పోతుంది. That is CAG. ఆడిటింగ్ జరుగుతుంది. అయినప్పటికీ కూడా కొన్ని ఓవర్‌లుక్స్ ఉంటాయి. అయినా ఒక పద్ధతి ప్రకారం గవర్నమెంట్ సమాచారం పైనే ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతారే తప్ప ఇంకొకటి కాదు. మీరు చెప్పాలనుకుంటే చెప్పొచ్చు కానీ, ఒకసారి గవర్నమెంట్ చెప్పిన తరువాత మీ దగ్గర ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉంటే తీసుకునివస్తే, ఎక్కడ తప్పు జరిగితే అక్కడ గవర్నమెంట్ సరిచేసుకోవడానికి సిద్ధంగా ఉంటుంది. అలాంటి ఉన్నతమైన సాంప్రదాయానికి ఈ హౌస్ ముందుకు రావాలని కోరుకుంటూ, అలా వస్తుందని ఆశిస్తున్నాము. ఎందుకంటే ఇక్కడి పరిస్థితి చూస్తే నాకనిపిస్తోంది. ఒక మంచి వాతావరణంలో డిబేట్ జరుగుతోంది. గవర్నమెంట్ తప్పు చేసినా మంచి సూచనలు ఉంటే మీరివ్వండి. అవన్నీ ఆమోదించడానికి ప్రభుత్వానికేమీ నామోషీ లేదు. ఉదాహరణకు నేను చాలాసార్లు చూస్తున్నాను. ఎక్కడికన్నా పోతే ఒక మామూలు వ్యక్తి, ఒక మంచి ఆలోచనిస్తే తప్పకుండా ఫాలో అవుతాను. నేను అందుకనే ఒక మాట చెప్పాను. నేను అనునిత్యం స్టూడెంట్‌ని అని చెప్పాను. I am an ever learning student. ఇది నా కోసం కాదు, ఈ రాష్ట్రం కోసం. మనం ఎక్కడికన్నా పోయామనుకోండి, అక్కడ ఒక మంచి విషయాన్ని చెప్పారనుకోండి, దాన్ని స్వీకరించడానికి మనకి ఇగో ఏముంది అధ్యక్షా? ఏమీ లేదు. మంచి విషయం ఎవరు చెప్పినా విని, అదిగానీ మనం ఆచరణలో పెట్టుకుంటే రాష్ట్రం కూడా బాగుపడుతుంది.

MR.CHAIRMAN: I am a lifelong learner అని చెప్పుకోవడమే your greatness.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, అది కాదు. నేను అనేదేమంటే – మనకు అనుభవమున్నప్పటికీ ఈ ప్రపంచంలో తెలియని విషయాలు చాలా ఉన్నాయి. అలాంటి విషయాలు మన దృష్టికి వచ్చినప్పుడు అవి కూడా తీసుకుని మనం ముందుకుపోతే ఆటోమ్యాటిక్‌గా దానివల్ల మెరుగైన ఫలితాలు వస్తాయి. అందుకనే నేను మళ్లీ కోరుతున్నాను. మీరిచ్చిన సూచనలన్నీ నేను చూడమంటాను, మేం కూడా చూసుకుంటాము. మంచి సూచనలు ఏమొచ్చినా కూడా ఆ సూచనలన్నీ కూడా ప్రభుత్వ పథకాలను అమలుచేయడంలో మేము ఆచరిస్తామని, అవన్నీ ఉపయోగించుకుంటామని మరొక్కసారి తెలియజేసుకుంటూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అందరూ సహకరించి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: నాకు ఒకటి అనిపిస్తోంది. అవకాశాలు తక్కువగా ఉన్నాయని, దాన్ని మొదలుపెట్టి మధ్యలో వదిలేసే వాళ్లు సామాన్యులు. అవకాశాలు తక్కువగా ఉన్నాయని, నిధులు తక్కువగా ఉన్నాయని భయపడకుండా కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయినటువంటి వాళ్లు సమర్థవంతమైన నాయకులు.

This is the sum and substance. Anyhow positive thinking and positive action is necessary for every work. రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మీరు తలపెట్టేటువంటి కార్యక్రమాలకు ఈ సభ ఎప్పుడూ సహకరిస్తుందని తెలియజేస్తున్నాను.

The Motion moved by Sri Gali Muddukrishnama Naidu is before the House. The question is:

"That the Members of Andhra Pradesh Legislative Council are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of the State Legislature on 6th March, 2017."

(PAUSE)

The motion was carried and adopted.

చాలా ధన్యవాదాలండీ. సావధానంగా విన్నందుకు, సమాధానాలు రాబట్టినందుకు. మరొక్కసారి అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then the House was adjourned at 6.54 p.m. to meet again on Tuesday, the 21st March, 2017 at 10.00 a.m.)

* * *